
ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHY



గుంటూరు

మంగళవారం 29 ఆగస్టు 2017 | 20 | ★★★★★★★



పందెం.. పోయే

9

- వైసీపీ శ్రేణులు డీలా
- రూ.75 లక్షలు పోగొట్టుకున్న ఓ క్లబ్ సభ్యుడు
- భారీ మెజార్టీతో టీడీపీలో ఇనుమడించిన ఉత్సాహం



మెయిన్‌లో..

పొగాకు బోర్డు సెక్రటరీగా అద్దంకి శ్రీధర్‌బాబు

కల్తీలు.. మిక్సింగ్

- బెల్లంకొండలో 113 బస్తాల కల్తీ ఎరువుల సీజ్

19

20



ఉత్సాహం.. ఆంధ్రజ్యోతి

అన్న అమృత హస్తంతో.. సంపూర్ణ ఆరోగ్యం

- అంగన్‌వాడీ కేంద్రంలో మంత్రి పరిటాల సునీత తనిఖీ

రూ.18.72 కోట్ల ఇన్‌పుట్ సబ్సిడీ విడుదల

ఉద్యాన శాఖ డీడీ జయచంద్రారెడ్డి



ఆఫీసర్స్ వాయిస్

ఆంధ్రజ్యోతి, గుంటూరు: జిల్లాలో 25వేల 915 మంది ఉద్యాన పంటల రైతులకు రూ.18.72 కోట్లు ఇన్‌పుట్ సబ్సిడీ విడుదల చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ఈ మేరకు రైతుల ఖాతాల్లోకి ఈ డబ్బు జమ చేస్తోంది. జిల్లాలో 2016 మార్చి నుంచి జూన్ వరకు కరువు వాతావరణం కొనసాగింది. ఆ సందర్భంగా వేసిన పంటలు దెబ్బ తినడంతో తెనాలి డివిజన్‌లో 450 మంది రైతులకు రూ.24.92 లక్షలు, నరసరావుపేట డివిజన్‌లో 52 మంది రైతులకు రూ.9.24 లక్షలు విడుదల చేశారు. మార్చి నుంచి జూన్ వరకు తెనాలి డివిజన్‌లో 97.25 హెక్టార్లు, నరసరావుపేట డివిజన్‌లో 37.69 హెక్టార్లలో పంట దెబ్బతిన్నది. 2016 సెప్టెంబరులో వచ్చిన అధిక వర్షాల వల్ల మిర్చి పంట గణనీయంగా దెబ్బతింది. తెనాలి డివిజన్‌లో 4,461 మంది రైతులు వేసిన 2,279.92 హెక్టార్లలోని పంట నష్టపోవడంతో ప్రభుత్వం రూ.342.04 లక్షలు విడుదల చేసింది. అదే విధంగా నరసరావుపేట డివిజన్‌లో 20,952 మంది రైతులు వేసిన 10,199.33 హెక్టార్లలో మిర్చి దెబ్బ తినడంతో 1,529.99 కోట్లు నష్టపరిహారంగా విడుదల చేశారు. ప్రభుత్వం విడుదల చేసిన డబ్బును నేరుగా రైతుల బ్యాంక్ ఖాతాలకు జమ చేస్తున్నారు. ఈ డబ్బు వారం రోజుల్లోపు నేరుగా బ్యాంక్ ఖాతాల్లోజమ చేస్తారు. ఏ రైతుకైనా పరిహారం అందకపోతే 7995086776, 7995086775, 7995086774కు ఫోన్ చేసి తెలుసుకోవాలి.

సర్కారు కారుణ్యం

- కారుణ్య నియామకాలపై నిబంధనలు సడలింపు
- జీఓ నెంబర్ 112 విడుదల
- ఐదేళ్లలో కనీస విద్యార్హత డిగ్రీని పూర్తి చేసే వెసులుబాటు
- ఉద్యోగ సంఘాల హర్షం



ఉద్యోగపర్వం

సత్తెనపల్లి: రాష్ట్ర ప్రభుత్వ శాఖల్లో కారుణ్య నియామకాలపై ప్రభుత్వం కరు ణ చూపింది. అందుకు సంబంధించి రాష్ట్ర ప్రభుత్వం జీఓ నెంబర్ 112ను విడుదల చేసింది. దీంతో రాష్ట్ర ప్రభుత్వ సర్వీసుల్లో పనిచేస్తున్న 10లక్షల ఉద్యోగ, ఉ పాధ్యాయ, పోలీసు శాఖ లో పనిచేస్తున్న లక్షా 10 వేల మందికి ప్రయోజనం చేకూరే అవకాశాలు ఉన్నా యి. ప్రభుత్వ ఉద్యోగి ఎవ రైనా చనిపోతే కారుణ్య నియామకం కింద కుటుంబసభ్యులకు కార్యాలయ సబార్డినేట్‌గా గాని, జూనియర్ అసిస్టెంట్ కం టైపిస్టు, జూనియర్ అసిస్టెంట్, సీనియర్ స్టెనోగ్రాఫర్, జూనియర్ స్టెనోగ్రాఫర్, ఎల్‌డీ టైపిస్టు, యూడీ టైపిస్టు పోస్టులకు కనీస విద్యార్హతను డిగ్రీ ప్రభుత్వం నిర్ణయించింది. గతంలో ఈ కనీస విద్యార్హత ఇంటర్మీడియట్ ఉండగా 2014లో దీన్ని డిగ్రీకి పెంచింది. 2014కు ముందు జూనియర్ సహాయకుడి నియామకం జరగాలంటే కనీసం ఇం టర్మీడియట్ ఉత్తీర్ణత చెంది ఉండాలి. ఒకవేళ ఈ విద్యార్హత లేకపోతే మూడేళ్లలో ఇంటర్ పూర్తిచేసి అర్హత సంపాదించాలి. ప్రస్తుతం విద్యార్హత డిగ్రీగా నిర్ణయించటం వల్ల కుటుంబ సభ్యుల్లో డిగ్రీ వరకు చదువుకొనే వారు లేకపోతే ఆ ఇంట్లో ఎవరికీ ఉద్యోగం లేనట్టే. దీనివల్ల వేలాది కుటుంబాలు వీధినపడే ప్రమాదం ఉందని ప్రభుత్వ ఉద్యోగ సంఘాలు ఆందోళన చేశాయి. అందుకు సంబంధించి రెవెన్యూ సర్వీస్ అసోసియేషన్‌తో పాటు పలు సంఘాలు కూడా రాష్ట్ర ప్రభుత్వానికి తమ గోడు విన్నవించుకున్నాయి. దీనిపై స్పందించిన ప్రభుత్వం కారుణ్య నియామకాలకు సంబంధించి ఉన్న నిబంధనలను కొన్ని షరతులు పెట్టి కాస్త సడలించింది. కారుణ్య నియామకం కింద ఉద్యోగంలోకి తీసుకున్న అభ్యర్థి కనీస అర్హత లేకుంటే ఐదేళ్లలో ఆ ఉద్యోగి డిగ్రీ పూర్తి చేసుకోవాల్సి ఉంటుంది. ఇలా హామీ ఇచ్చిన దానికి మాత్రమే నియామకం చేసుకొనే వీలు కల్పించింది. అలాగే నియామకం చేసిన వ్యక్తి రెండేళ్లలో కంప్యూటర్ పరిజ్ఞానాన్ని పెంపొందించుకోవాలి. రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగాల్లో చేరే ప్రతి ఒక్కరూ కంప్యూటర్ పరిజ్ఞానం కలిగి ఉండాలనే నిబంధనను విధించింది. ప్రభుత్వం ఈ జీవోను ఈ నెల 18న విడుదల చేయగా రాష్ట్రంలోని అన్ని ప్రభుత్వ కార్యాలయాలకు వాటి కాపీలను పంపింది.

కారుణ్య నియామకం కుటుంబానికి భరోసా



కారుణ్య నియామకం అనేది కుటుంబానికి భరోసా. ప్రభుత్వ ఉద్యోగం చేసే ఇంటి పెద్దదిక్కు కోల్పోతే ఆ కుటుంబం ఆర్థికంగా చితికిపోయే అవకాశం ఉంది. ప్రభుత్వం కరుణచూపి నిబంధనలు సడలించటం అభినందనీయం. కారుణ్య నియామకాల క్రింద నియామకం చేసిన వారిని 5 ఏళ్ళలో డిగ్రీ పూర్తి చేయాలని సడలించటాన్ని స్వాగతిస్తున్నాం.

- పెండెం మణిరావు,
సత్తెనపల్లి తాలూకా ఎన్జీవో అసోసియేషన్ అధ్యక్షుడు

1న జిల్లా స్పోర్ట్స్ మీట్ - 2017

గుంటూరు(క్రీడలు): యాక్టివిటీ అసోసియేషన్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ ఆధ్వర్యంలో వచ్చే నెల 1న బీఆర్ స్టేడియంలో తొలి గుంటూరు జిల్లా స్పోర్ట్స్ మీట్-2017 నిర్వహిస్తున్నట్లు అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి అజయ్ తెలిపారు. స్కేటింగ్, టెన్నిస్, అథ్లెటిక్స్ క్రీడాంశాల్లో పోటీలు నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు . ఈ సందర్భంగా స్పోర్ట్స్ బ్రోచర్‌ను విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ జాతీయ అధ్యక్షులు శివమ్ ఠాకూర్, సంతోష్, ప్రవీణ్, బర్కతుల్లా తదితరులు పాల్గొన్నారు. పోటీల్లో పాల్గొనే క్రీడాకారులు తమ పేర్లను 9515197355, 9705811300లో సంప్రదించాలని కోరారు.




బ్రోచర్‌ను అసోసియేషన్ సభ్యులు



దుర్గగుడిలో ఆర్జిత సేవలు

- తెల్లవారు జాము 3.00గంటలకు కవాట ఉద్ఘాటన. అనంతరం సుప్రభాత సేవ, ప్రాతఃకాలర్చాన, బాలభోగనివేదన, హారతి
- ఉదయం 6-7, 10.45-11.45, 4.45 నుంచి 5.45 గంటల వరకు త్రికాలార్చన
- 4 గంటలకు సర్వదర్శనం, 5 గంటల వరకు ఖడ్గమాల పూజ
- 6.30గం. అమ్మవారికి నివేదన
- ఉదయం 7 - 9గంటల మధ్య రుద్రహోమం
- ఉదయం 9 - 12.00 మధ్య లక్ష కుంకుమార్చన, శ్రీచక్రార్చన, చండీహోమం, శాంతి కల్యాణం
- 11 - 12 మధ్య సౌభాగ్య ప్రదాయనీ పూజ
- మధ్యాహ్నం 12 గంటలకు మహానివేదన
- సాయంత్రం 6- 6.30 గంటల మధ్య పంచహారతులు
- రాత్రి 10 గంటలకు ఆలయం మూసివేత

శ్రీవారి సమాచారం



తిరుమల తిరుపతి శ్రీవారి ఆర్జిత సేవలు వివరాలు టీటీడీ కళ్యాణ మండపం లోని ఈ దర్శనం కౌంటర్‌లో...

ప్రత్యేక దర్శనం : ఆగస్టు 30 నుంచి నవంబర్ 30 వరకు ఖాళీలు ఉన్నాయి.

ఆర్జిత సేవలు : కల్యాణం, ఊంజల్ సేవ, వసంతోత్సవం, ఆర్జిత బ్రహ్మోత్సవం,సహస్ర దీపాలంకరణ, విశేషపూజ సేవలకు సంబంధించి అక్టోబరు 28,29 తేదీలకు బుధవారం జారీ చేస్తారు.

కాటేజీలు: అక్టోబర్ 11 నుంచి డిసెంబర్ 23 వరకు ఖాళీలు ఉన్నాయి. రూ.300ల ప్రత్యేక దర్శకం టిక్కెట్లు ఒక్కరు ఎంత మందికైనా పొందవచ్చు. సేవా టిక్కెట్లు ఇద్దరికే జారీ చేస్తారు. టిక్కెట్ల కోసం వెళ్లే భక్తులు తమ ఆధార్ కార్డును, టిక్కెట్లు ఎవరికి తీసుకుంటున్నారో వారి ఆధార్ కార్డులను తీసుకు వెళ్లాలి. సేవా టిక్కెట్లు 60 రోజుల ముందుగా, ప్రత్యేక దర్శనం టిక్కెట్లు, కాటేజీలు 120 రోజుల ముందు జారీ చేస్తారు.

ఈదర్శన్ కౌంటర్‌లు పనిచేయు వేళలు : సోమవారం నుంచి శనివారం వరకు ఉదయం 9గంటలనుంచి మధ్యాహ్నం 1గంట వరకు, తిరిగి సాయంత్రం 3 గంటల నుంచి 6 గంటల వరకు, ఆదివారం సాయంత్రం 7 గంటల వరకు కేంద్రం పనిచేస్తుంది. ప్రతి మంగళవారం శెలవు

- చిలకలూరిపేట టౌన్

యోగా కోర్సు ప్రవేశాలకు దరఖాస్తుల ఆహ్వానం

ఏఎన్‌యూ : ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయంలో ఎమ్మెస్సీ యోగా కోర్సుల్లో ప్రవేశానికి ఆసక్తి గల అభ్యర్థులు సెప్టెంబర్ 5న ఉదయం 11 గంటలకు వర్సిటీలోని యోగా సెంటర్‌కు హాజరు కావాలని అధికారులు ఒక ప్రకటనలో తెలిపారు. అభ్యర్థులు తమ విద్యార్హత (ఏదైనా డిగ్రీ) సంబంధించిన ఒరిజినల్ సర్టిఫికెట్లను తీసుకురావాలని పేర్కొన్నారు. రెండేళ్ల వ్యవధిగల ఎమ్మెస్సీ యోగా రెగ్యులర్ కోర్సు ఎడ్మిషన్ పొందిన అభ్యర్థులు సంవత్సరానికి రూ. 10 వేలు చొప్పున చెల్లించాల్సి ఉంటుందని, విద్యార్థులకు ఈ కోర్సులో ఎలాంటి ఉపకారవేతనం లభించదని స్పష్టం చేశారు.

ఉద్ధరిస్తాడనుకుంటే వీధి పాల్జేశాడు

- చివరకు పంటను కూడా నాశనం చేశాడు
- న్యాయం కోసం రూరల్ ఎస్పీని ఆశ్రయించిన వెల్లటూరు వాసి


వెంకటరావు నుంచి వివరాలు తెలుసుకుంటున్న రూరల్ ఎస్పీ

గుంటూరు: కొడుకును ప్రయోజకుడిని చేస్తే చివరకు తనను రోడ్డుపాలు చేశాడని భట్టిప్రోలు మండలం వెల్లటూరుకు చెందిన గుడిపల్లి వెంకటరావు రూరల్ ఎస్పీ అప్పలనాయుడికి ఫిర్యాదు చేశారు. బాధితుడి ఫిర్యాదు మేరకు వివరాలు ఇలా ఉన్నాయి.

వెంకటరావుకు కుమారుడు, కుమార్తె ఉన్నారు. 17 ఏళ్ల పాటు దుబాయ్‌లో ఉద్యోగం చేసి వచ్చాడు. భార్య చనిపోవడంతో మరో పెళ్లి చేసుకున్నాడు. తన కుమారుడు లక్ష్మణ కుమార్‌కు కూడా దుబాయ్‌లో ఉద్యోగం ఇప్పించాడు. వివాహం అనంతరం కుమారుడు తిరిగి వచ్చేశాడు. గ్రామంలో రెండు అంతస్తుల్లో నాలుగు పోర్షన్ల భవనాన్ని వెంకటరావు నిర్మించాడు. ఆ ఇంటి నుంచి వెంకటరావు దంపతులను కుమారుడు బయటకు గెంటివేశాడు. దీంతో పోరంబోకు స్థలంలో గుడిసె వేసుకొని జీవనం సాగిస్తున్నామని వెంకటరావు వాపోయాడు. కాగా తన అక్క బెల్లంకొండ రామలక్ష్మికి, తనకు ఒక్కొక్కరికి 25 సెంట్‌ల పొలం ఉందని, అందులో వరి పంట వేశామని వెంకటరావు తెలిపాడు. ఈ నెల 14న కొడుకు తమ ఇద్దరి పొలాన్ని ధ్వంసం చేశాడని ఆవేదన వ్యక్తం చేశారు. తినడానికి తిండి లేదని, పంటను నాశనం చేశాడని ఆయన కన్నీరు పెట్టుకున్నాడు.

దివ్యాంగుడిని మోసం చేసి.. రూ. లక్షా 33 వేలు కాజేశారు

పుట్టుకతో చెవుడు, మూగ వాడైన తమ కుమారుడు ఆర్ల వినయ్ కుమార్‌తో ఏటీఎం కార్డు తెప్పించి దాని నుంచి రూ. లక్షా 33 వేల 500 నగదు కాజేశారని తుళ్లూరు మండలం నెక్కల్లుకు చెందిన బాధితుడి తల్లిదండ్రులు రూరల్ ఎస్పీకి ఫిర్యాదు చేశారు. వినయ్ స్నేహితులైన జాగర్లమూడి గోపి, పసుపులేటి ఫణి, శ్రీకాంత్ తదితరులు ఏటీఎం కార్డు తీసుకుని ఈ నెల 1 నుంచి 4వ తేదీల మధ్య నగదు డ్రా చేసుకున్నారని పేర్కొన్నారు.

రైలు కింద పడి యువకుడి మృతి


ఏసుబాబు పాతచిత్రం

వినుకొండ రూరల్: రైలు కింద పడి యువకుడు మృతిచెందిన సంఘటన మండలంలోని చీకటీగలపాలెం రైల్వేస్టేషన్ సమీపంలో సోమవారం చోటు చేసుకుంది. రైల్వే పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం... నూజెండ్ల మండలం పువ్వాడ గ్రామానికి చెందిన ఎండ్లవల్లి యోహాను, రూతమ్మల దంపతులకు ఇద్దరు కుమారులు, ఒక కుమార్తె ఉన్నారు. చిన్న కుమారుడైన ఏసుబాబు (19) అదే గ్రామంలో ఒక యువతితో శనివారం రాత్రి అసభ్యంగా ప్రవర్తించాడనీ, ఆమె బంధువులు అతడి ఇంటి వద్దకు వెళ్లి గొడవ చేశారనీ తెలిసింది. పెద్దలు సర్దిచెప్పడంతో గొడవ సద్దుమణిగింది. ఆదివారం మళ్లీ గొడవ జరగడంతో ఏసుబాబు రాత్రి పారిపోయాడు. ఈ నేపథ్యంలో చీకటీగలపాలెం రైల్వేస్టేషన్ సమీపంలో రైలుపట్టాలపై ఏసుబాబు మృతదేహం పడిఉండడాన్ని గుర్తించామని ఎస్ఐ వెంకటేశ్వర్లు తెలిపారు.

భవనం పైనుంచి పడి కార్మికుడి దుర్మరణం

మంగళగిరి రూరల్: మండలంలోని కాజ గ్రామ పరిధిలో నిర్మాణంలో ఉన్న భవనంపై నుంచి కిందపడి శ్రీకాకుళం జిల్లాకు చెందిన యువకుడు మృతిచెందిన ఘటన సోమవారం రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం... శ్రీకాకుళం జిల్లాకు చెందిన టి.పాపారావు(30) కాజ టోల్ గేట్ సమీపంలో నిర్మిస్తున్న ఓ అపార్టుమెంట్‌లో గత రెండు నెలల నుంచి కూలిపని పనిచేస్తున్నాడు. ఆదివారం రాత్రి భవనంపై నుంచి పడి మృతి చెందినట్లు రూరల్ ఎస్.ఐ. కె.వాసు తెలిపారు. వివరాలు సేకరించి కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు చెప్పారు.

బస్సు షెల్టర్‌లో వృద్ధుడి మృతి


భీమవరపు లక్ష్మీనారాయణ మృతదేహం

మంగళగిరి రూరల్: మండలంలోని పెదవడ్లపూడి గ్రామ బస్సు షెల్టర్‌లో ఓ వృద్ధుడు మృతి చెందిన ఘటన సోమవారం చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం... పెదవడ్లపూడి శివాలయం సెంటర్‌లోని బస్సు షెల్టర్‌లో భీమవరపు లక్ష్మీనారాయణ (60) మృతిచెందాడు. అతడు సైకిల్‌పై మొక్కలు అమ్ముకుంటూ ఉండేవాడని గ్రామస్థులు చెప్పారు. పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

విద్యుదాఘాతంతో వ్యవసాయ కూలీ...

పొన్నూరు: విద్యుత్ మోటార్ తిరగడం లేదని పరిశీలిస్తుండగా కరెంటు షాకుతో స్థానిక 12 వార్డు జయభారత్‌రెడ్డి కాలనీకి చెందిన పి.పౌలు (28) అనే వ్యవసాయ కూలీ ఆదివారం రాత్రి మృత్యువాతపడ్డాడు. మృతుడికి భార్య, ఇద్దరు పిల్లలున్నారు. కుటుంబ సభ్యులు స్థానిక అర్బన్ పోలీసులకు సమాచారం అందించారు. అర్బన్ పోలీస్‌స్టేషన్ ఎస్సై డి.కిషోర్‌బాబు కేసు దర్యాప్తు చేస్తున్నారు. శవపంచనామా నిర్వహించి భౌతిక కాయాన్ని బంధువులకు అప్పగించారు.

పురుగు మందు తాగి వృద్ధుడి ఆత్మహత్య

ధూళిపాళ్ళ (సత్తెనపల్లిరూరల్): పురుగు మందు తాగి వృద్ధుడు ఆత్మహత్య చేసుకున్న సంఘటన మండలంలోని ధూళిపాళ్ళలో సోమవారం జరిగింది. గ్రామ సమీపంలోని భృగుబండ వెళ్ళే అడ్డరోడ్డు వద్ద పొలాల్లో వృద్ధుడు పడిఉండటాన్ని స్థానికులు గుర్తించి రూరల్ పోలీసులకు సమాచారం అందించారు. ఎస్ఐ నజీర్‌బేగ్ ఘటనా స్థలానికి వెళ్ళి మృతదేహాన్ని పరిశీలించారు. మృతుడు కందుల వారిపాలెంకు చెందిన బూతుకూరి నాగిరెడ్డి (65)గా గుర్తించారు. పోలీసులు సమాచారాన్ని మృతుని కుటుంబ సభ్యులకు చేరవేశారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం సత్తెనపల్లి ఏరియా వైద్యశాలకు తరించారు. మృతుడికి భార్య ఉంది. అనారోగ్యంతోనే నాగిరెడ్డి పురుగుమందు తాగి ఆత్మహత్య చేసుకున్నట్లు సమాచారం.

మిస్టరీగా మారిన ఇద్దరి అదృశ్యం

- ఆచూకీ కోసం ఎస్పీలను ఆశ్రయించిన తల్లిదండ్రులు

గుంటూరు: జిల్లాలోని కొల్లిపర, మాచర్ల ప్రాంతాలకు చెందిన ఇద్దరి అదృశ్యం మిస్టరీగా మారింది. ఈ మేరకు ఆయా స్టేషన్లలో ఫిర్యాదు చేసినా స్పందన లేదని బాధితులు ఎస్పీలను ఆశ్రయించారు. బాధితుల ఫిర్యాదు మేరకు వివరాలు ఇలా ఉన్నాయి.

మాచర్ల నుంచి గుంటూరు వచ్చి...


చెన్నకేశవులు

తమ కుమారుడు మాచర్ల నుంచి గుంటూరు వచ్చి కనిపించకుండా పోయాడని మాచర్లకు చెందిన మంజుల నాగరాజు అర్బన్ ఎస్పీని ఆశ్రయించారు. తమ కుమారుడు చెన్న కేశవులు (16) మాచర్లలోని ఆదర్శ స్కూల్‌లో పదవ తరగతి చదువుతున్నాడన్నారు. గత నెల 17న ఉదయం స్కూల్‌కు వెళ్లి మధ్యాహ్నం ఇంటికి వచ్చి భోజనం చేశాక తిరిగి స్కూల్‌కు వెళ్లలేదన్నారు. ఆరా తీయగా 18న రాత్రి గుంటూరులోని సంగడిగుంటలో ఉంటున్న మామ బత్తుల వెంకటేశ్వర్లు ఇంటికి చేరాడని తెలిసిందని చెప్పారు. 19న ఉదయం 7 గంటలకు మాచర్ల వెళుతున్నానని చెప్పి బయటకు వెళ్లిన చెన్నకేశవులు మాచర్ల రాలేదన్నారు. అప్పటి నుంచి అతని కోసం అన్ని ప్రాంతాల్లో గాలించినా ఆచూకీ దొరకలేదన్నారు. జిల్లాలోనే ఏదో ఒక ప్రాంతంలో ఉంటాడని అనుమానం వ్యక్తం చేశారు. బాలుడు ఎర్రగా, 5.5 అడుగుల ఎత్తుతో ఉంటాడన్నారు. దీనిపై లాలాపేట స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా ఈ నెల 1న మిస్సింగ్ కేసు నమోదు చేశారన్నారు. ఇంత వరకు తమ కుమారుడు ఆచూకీ తెలియలేదన్నారు. ఆచూకీ తెలిసిన వారు లాలాపేట సీఐ తిరుమలరావుకు 9491067811లో కానీ, తనకు 9494521820లో కానీ తెలియజేయాలని కోరారు.

రాజమండ్రి వెళ్లి కనిపించకుండా పోయాడు...

తమ కుమారుడు పరిశ శ్రీనివాసరావు (27) జూలై 25న రాజమండ్రిలోని పెద్దమ్మ కుమారుడు వెంకట సుబ్బారావు వద్దకు వెళ్లి కనిపించకుండా పోయాడని కొల్లిపరకు చెందిన యువకుడి తల్లిదండ్రులు పరిశ సాంబయ్య, కుమారి రూరల్ ఎస్పీని ఆశ్రయించారు. తమ కుమారుడు గతంలో బ్రాందీ షాపులో పని చేసేవాడన్నారు. రాజమండ్రిలో ఉంటున్న అన్న వెంకట సుబ్బారావు వద్దకు వెళ్లి ఆగస్టు 5 వరకు అక్కడే ఉన్నాడనీ, తమకు పలుమార్లు ఫోన్ చేశాడనీ చెప్పారు. వెంకట సుబ్బారావు ఉద్యోగాలు ఇప్పిస్తానంటూ నిరుద్యోగులను మోసం చేస్తూ అనేక కేసుల్లో నిందితుడిగా ఉన్నాడన్నారు. పలు హత్యాయత్నం కేసులు కూడా అతడిపై ఉన్నాయన్నారు. హైదరాబాద్‌లో కొందరికి ఉద్యోగం ఇప్పించాలని చెప్పి శ్రీనివాసరావును అక్కడకు పంపాడని చెప్పారు. అక్కడ ఒక గది కూడా శ్రీనివాసరావుకు కేటాయించాడన్నారు. ఈలోగా చీటింగ్ కేసులో వెంకట సుబ్బారావును పోలీసులు అరెస్ట్ చేశారన్నారు. హైదరాబాద్ వెళ్లిన తమ కుమారుడు శ్రీనివాసరావు ఆచూకీ తెలియడం లేదనీ, కొల్లిపర స్టేషన్‌లో ఫిర్యాదు చేసినా పోలీసులు పట్టించుకోలేదనీ పేర్కొన్నారు.

30న అగ్రిగోల్డ్ బాధితుల చైతన్య యాత్ర: సీపీఐ

గురజాల: అగ్రిగోల్డ్ బాధితులకు న్యాయం చేయాలని సీపీఐ ఆధ్వర్యాన జరుగుతున్న అగ్రిగోల్డ్ బాధితుల చైతన్య యాత్రను జయప్రదం చేయాలని సీపీఐ పల్నాడు ఏరియా కార్యదర్శి షేక్ హుస్సేన్ కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ నెల 30న యాత్ర గురజాలకు చేరుతుందని, అగ్రిగోల్డ్ ఏజెంట్లు, ఖాతాదారులు పాల్గొనాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏజెంట్లు వందనపు మల్లికార్జునరావు, బండి నాగరాజు, జక్కా శ్రీనివాసరావు, మస్తాన్‌రావు, బండి శంకరయ్య తదితరులు పాల్గొన్నారు.

గందరగోళంగా సబ్‌ప్లాన్ రోడ్ల పనులు

వెల్దుర్తి: ఎస్సీ, ఎస్టీ సబ్‌ప్లాన్ కింద మంజూరైన సీసీ రోడ్ల పనులు గందరగోళంగా ఉన్నాయి. చెంచుగూడాల్లో 26 రోడ్ల నిర్మాణాలకు అధికారులు ప్రతిపాదనలు పంపగా, ప్రభుత్వం రూ. 2.3 కోట్లు మంజూరు చేసింది. జీవో.30 ప్రకారం రూ. 10 లక్షల వరకు వీటీడీఏ (విలేజ్ ట్రైబల్ డెవలప్‌మెంట్ ఏజెన్సీ) ప్రెసిడెంట్లు ఈ పనులు చేసే వెసులుబాటు ఉంటుంది. ఆపై ఉండే నిధులకు టెండర్ల ద్వారా పనులు చేపట్టాల్సి ఉంది. కాగా, ఐదు నెలల క్రితం సబ్‌ప్లాన్ పనుల నిర్వహణను పంచాయతీరాజ్ శాఖకు అప్పగిస్తూ ప్రభుత్వం జీవో జారీ చేసింది. 26 రోడ్లకు టెండర్లు పూర్తయ్యాయి. ఇందుకు ఇష్టపడని వీటీడీఏ ప్రెసిడెంట్లు ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లారు. దీంతో ప్రభుత్వం జీవో.227 ప్రకారం పనులు వీటీడీఏ ప్రెసిడెంట్లు చేసేలా ఉత్తర్వులు ఇచ్చారు. సదరు రోడ్లకు సంబంధించి పనులు చేపట్టేందుకు అగ్రిమెంట్లు కూడా పూర్తి చేసుకొని నిర్మాణ పనులు చేపట్టారు. మరలా జీవో.555 ద్వారా పంచాయతీ రాజ్ ద్వారానే పనులు చేసేలా ఉత్తర్వులు వచ్చాయి.



పనులకు సంబంధించిన అగ్రిమెంట్లను చూపుత్ను చెంచు సంఘ నేతలు

ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్తా..

26 రోడ్ల నిర్మాణాలకు అగ్రిమెంట్లు పూర్తయ్యాయి. పనులు కూడా జరుగుతున్నాయి. జీవో.555 ద్వారా పంచాయతీ ద్వారా పనులు చేపట్టేలా ఉత్తర్వులు వచ్చినట్లు తెలిసింది. ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి సమస్యను పరిష్కరిస్తాం.

- ఐటీడీఏ ఈఈ జ్యోతి

కోర్టుకు వెళ్తాం..

రోడ్ల పనులు చేసేందుకు లక్షల్లో వెచ్చించి మెటీరియల్ తెప్పించి పనులు కూడా చేపట్టాం. ఇప్పుడు పంచాయతీ రాజ్ ద్వారా పనులు చేపట్టాలని చూస్తున్నారు. దీనిపై కోర్టుకు వెళ్తాం.

- చెంచు సంఘం రాష్ట్ర కమిటీ సభ్యుడు మండ్లి పెద మల్లుస్వామి, వీటీడీఏ ప్రెసిడెంట్లు

వేసినా రోడ్డు పగుల గొడతామంటున్నారు..

గ్రామంలో సీసీ రోడ్డు వేసేందుకు ఐటీడీఏ ద్వారా అనుమతులు తెచ్చుకున్నా. మెటల్ వర్కులు పూర్తయ్యాయి. సిమెంట్ వేసేందుకు కావాల్సిన గుల్ల, ఇసుక, సిమెంట్ తదితర మెటీరియల్ కూడా తెప్పించడం జరిగింది. పంచాయతీరాజ్ శాఖకు చెందిన ఓ అధికారి మీరు రోడ్డు వేసినా పగులగొడతామని బెదిరిస్తున్నారు.

- జాలా ముత్తయ్య, హనుమాపురం తండా, వీటీడీఏ ప్రెసిడెంట్



వైభవంగా వినాయక నిమజ్జనం

దుర్గి: మండల గ్రామాల్లో సోమవారం వినాయక విగ్రహాల నిమజ్జన ఊరేగింపు వైభవంగా నిర్వహించారు. ముటుకూరు, కోలగుట్ల, ధర్మవరం, దుర్గి గ్రామాల్లో విగ్రహాలను బుగ్గవాగు రిజర్వాయర్‌కు తరలించి నిమజ్జనం చేశారు. దుర్గిలోని వాసవి కన్యకా పరమేశ్వరి మందిరంలోని వినాయకునికి నివేదించిన రెండు లడ్డూ ప్రసాదాలకు వేలం పాట నిర్వహించారు. మొదటి లడ్డూను వేముల ప్రవీణ్ రూ. 25,116 వేలకు, రెండో లడ్డూను శ్రీరాం సురేష్ రూ. 11516కు దక్కించుకున్నాడు.

రూ. 65 వేలు పలికిన గణేష్ లడ్డూ



లడ్డూ ప్రసాదాన్ని సొంతం చేసుకున్న సర్పంచ్ శ్రీనివాస్‌యాదవ్

లోయపల్లి (వెల్దుర్తి): మండలంలోని లోయపల్లిలో యాదవ సంఘం ఆధ్వర్యాన యాదవ బజారులో ఏర్పాటు చేసిన వినాయకుని విగ్రహానికి నివేదించిన లడ్డూ ప్రసాదానికి సోమవారం వేలంపాట నిర్వహించారు. సర్పంచ్ బలిగొడుగుల శ్రీనివాస్ యాదవ్ రూ. 65 వేలకు సొంతం చేసుకున్నారు. అనంతరం మేళాతాళాల నడుమ విగ్రహాన్ని ఊరేగించి మాచర్ల మండలం అనుపులో నిమజ్జనం గావించారు. ఈ కార్యక్రమంలో కుర్రా కొండలు, శ్రీను, కాయగోగుల పుల్లయ్య, పాలువాయి వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

21 కేజీల లడ్డూ రూ.46 వేలు



వేలంలో లడ్డూను కైవసం చేసుకున్న నందికొండ లక్ష్మయ్య

రెంటచింతల: మండలంలోని వివిధ గ్రామాల్లో ఏర్పాటు చేసిన గణేష్ లడ్డూ వేలం పాటలు పోటాపోటీగా జరుగుతున్నాయి. సోమవారం శ్రీఅమర వెంకట గణేష్ యూత్ ఆధ్వర్యంలో 6వ వార్షికోత్సవం సందర్భంగా ఏర్పాటు చేసిన 21 కేజీల లడ్డూను వేలం పాటలో నందికొండ లక్ష్మయ్య రూ.46వేలకు పాడుకున్నాడు. ఇందులో 2 గ్రాముల బంగారం కూడా ఉంది. కిందటేడాది నిర్వహించిన లడ్డూ వేలంలో రూ.64 వేలు పలికింది. వీఎంఎస్ యూత్ ఆధ్వర్యంలో నిర్వహించిన లడ్డు వేలం పాటలో గొట్టం లక్ష్మారెడ్డి రూ.42 వేలకు పాడి లడ్డును దక్కించుకున్నాడు. ఇక పల్నాడులోనే ఆనంద పేట లడ్డు రూ.4.90 లక్షలు పలికి సంచలనం కలిగించింది.

కృష్ణా నదిలో 80 విగ్రహాల నిమజ్జనం

రెంటచింతల: మండల గ్రామాల్లో ఏర్పాటు చేసిన వినాయక విగ్రహాలను సోమవారం సత్రశాలలోని కృష్ణానదిలో నిమజ్జనం చేశారు. మూడు రోజుల నుం చి నిమజ్జనం కొనసాగుతూనే ఉంది. పోలీసు రికార్డుల ప్రకారం 41 మంది దరఖాస్తు చేసుకోగా, అంతకు రెట్టింపు సంఖ్యలో విగ్రహాలను ఏర్పాటు చేశారు. సుమారు 80 దాకా విగ్రహాలను నిమజ్జనం చేశారు. పోలీసు శాఖ చేపట్టిన ముందస్తు జాగ్రత్తల వల్ల నిమజ్జనం కార్యక్రమం ప్రశాంతంగా ముగిసింది.



నిమజ్జనానికి తరలివెళ్తున్న విఘ్నేశ్వరుడు

ప్రజావాణికి రెండు అర్జీలు

దుర్గి: తహసీల్దారు కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణికి రెండు అర్జీలు అందాయి. కంచరగుంట గ్రామానికి చెందిన మాదాసు కొండలు తన పేరుతో అదే గ్రామానికి చెందిన వ్యక్తి తప్పుడు పత్రాలు సృష్టించి 2008లో పక్కా గృహం నిర్మించి రూ. 28 వేలు స్వాహా చేశాడని ఫిర్యాదు చేశాడు. దళిత బహుజన ఫ్రంట్ జిల్లా సమన్వయ కమిటీ సభ్యుడు కుక్కమూడి ప్రసాద్ మరో అర్జీ అందించాడు. ప్రస్తు తం కురుస్తున్న వర్షాలకు మండలంలోని అన్ని గ్రామాల్లో పారిశుధ్య పరిస్థితి క్షీణించిందని, చర్యలు తీసుకోవాలని కోరారు. సీజనల్ వ్యాధుల ప్రబలే అవకాశం ఉన్నందున గ్రామాల్లో వైద్య శిబిరాలు నిర్వహించాలని అర్జీలో కోరారు.

నూతన బోరు ప్రారంభం

విజయపురిసౌత్: స్థానిక డీటైపు కాలనీలో నూతనంగా ఏర్పాటు చేసిన బోరును టీడీపీ పట్టణ అధ్యక్షుడు బొల్లా వెంకటేశ్వర్లు సోమవారం ప్రారంభించారు. కొంతకాలంగా నిరుపయోగంగా ఉన్న బోరుకు మాచర్ల టీడీపీ నియోజకవర్గ ఇన్‌చార్జి కొమ్మారెడ్డి చలమారెడ్డి, ఎంపీడీవో శ్రీనివాసరావు సహకారంతో బోరుకు సామగ్రి అందించారు. విద్యుత్ సరఫరా నిలిచిపోయిన సమయంలో ఈ బోరు డీటైపు కాలనీ ప్రజలకు ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక మహిళలు పాల్గొన్నారు.

ఉత్తమ అవార్డు గ్రహీతలకు సన్మానం

దుర్గి: ఉత్తమ అధికారి అవార్డు స్వీకరించిన మాచర్ల పంచాయతీరాజ్ డీఈ గంగానాయక్, దుర్గి డిప్యూటీ తహసీల్దారు తులసీరామ్, దుర్గి ఎస్ఐ సుబ్బానాయుడులకు సోమవారం ఘన సన్మానం జరిగింది. స్థానిక ఎంపీడీవో కార్యాలయ మీటింగ్ హాల్లో జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా టీడీపీ మాచర్ల నియోజకవర్గ ఇన్‌చార్జి కొమ్మారెడ్డి చలమారెడ్డి, మార్కెట్‌యార్డు చైర్మన్ యాగంటి మల్లికార్జునరావు హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో అజ్మీరాదేవిక, తహసీల్దారు శివన్నారాయణమూర్తి, ఎంఈవో రామకృష్ణారావు, టీడీపీ మండల అధ్యక్షుడు యేచూరి రవి, సీనియర్ టీడీపీ నేత మునుగోటి రామలక్ష్మయ్య, ఎంపీపీ బీమా లక్ష్మికుమారి, కొనకంచి బాబు, కొప్పుల రంగారావు, పంచాయతీరాజ్ ఏఈ సురేందర్, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ రవినాయక్, ఈవోపీఆర్డీ సాంబశివరావు, ఎంపీటీసీ సభ్యులు, సర్పంచ్‌లు పాల్గొన్నారు.



అవార్డు గ్రహీతలను సన్మానిస్తున్న టీడీపీ నేతలు

ధ్యానం తప్పనిసరి

మాచర్ల రూరల్: ఉద్యోగులు ఒత్తిడిని అధిగమించడానికి తప్పనిసరిగా ధ్యానం చేయాలని బ్రహ్మ కుమారీస్ సమాజం సభ్యురాలు అర్చన పేర్కొన్నారు.పురపాలక సంఘ కార్యాలయంలో సోమవారం ఆమె మున్సిపల్ ఉద్యోగులకు ధ్యానంపై అవగాహన కల్పించారు. ఎంత ఒత్తిడిలో ఉన్నప్పటికీ రెండు, మూడు నిమిషాలు ధ్యానం చేస్తే ప్రశాంతంగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ గిరికుమార్, ఉద్యోగులు, డ్వాక్రా మహిళలుపాల్గొన్నారు.

ఇష్టానుసారంగా చెట్ల నరికివేత

మాచర్ల రూరల్: వృక్షో రక్షతి రక్షితః అనే నానుడి పుర ప్రజలు విస్మరిస్తున్నారు. పట్టణంలోని పీడబ్ల్యూడీ కాలనీ, చైతన్య గోదావరి బ్యాంకు సమీపంలోని భారీ వృక్షాలను స్థానికులు నరికివేశారు. పురపాలక సంఘ అధికారులు ఇవేమి పట్టనట్టు వ్యవహరిస్తున్నారు. పర్యావరణ పరిరక్షణలో భాగంగా చెట్లను కాపాడాల్సిన ఆవశ్యకతను ఫారెస్ట్, మున్సిపల్ అధికారులు గుర్తించాల్సిన అవసరం ఉంది.



జగన్‌కు బుద్ధి చెప్పిన నంద్యాల ప్రజలు

మాచర్ల: వైసీపీ అధినేత జగన్‌కు నంద్యాల ప్రజలు తగిన బుద్ధి చెప్పారని టీడీపీ నియోజకవర్గ ఇన్‌చార్జి చలమారెడ్డి అన్నారు. నంద్యాల ఉప ఎన్నికలో టీడీపీ విజయాన్ని పురస్కరించుకొని సోమవారం పార్టీ శ్రేణులు పట్టణంలో విజయోత్సవ వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా చలమారెడ్డి మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబుపై నోరు పారేసుకొని జగన్ తగిన మూల్యం చెల్లించుకున్నారన్నారు. ఇకనైనా నోరు అదుపులో పెట్టుకోవాలని హితవు పలికారు. నంద్యాల ప్రజలు అభివృద్ధిని దృష్టిలో పెట్టుకొని టీడీపీకి భారీ విజయం కట్టబెట్టారని చెప్పారు. అనంతరం బాణాసంచా కాల్చి స్వీట్లు పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో కొమెర అనంతరాములు, సానికొమ్ము పుల్లారెడ్డి, సుబాని, కొమ్మారెడ్డి శ్రీనివాసరెడ్డి, ప్రకాష్, రంగనాయకులు, షేక్ మోసిన్ తదితరులు పాల్గొన్నారు.

టీడీపీ నియోజకవర్గ ఇన్‌చార్జి చలమారెడ్డి



మాచర్ల: విజయకేతనం చూపుతున్న టీడీపీ నేతలు

ఈ కార్యక్రమాల్లో కంపసాటి కొండలు, సోముల వెంకటేశ్వర్లు, చిన నారాయణ, విద్యాకమిటి చైర్మన్ తంగిరాల శ్రీనివాసరావు, కళ్లం రామిరెడ్డి, ఉన్నం నాగిరెడ్డి, లక్ష్మారెడ్డి, నర్సిరెడ్డి, పాపిరెడ్డి, గజ్జలయ్య, వెంకటేశ్వర్లు తదితరులున్నారు.

విజయోత్సవ ర్యాలీ

విజయపురిసౌత్: నంద్యాల ఉప ఎన్నికల్లో టీడీపీ విజయం సాధించడంతో స్థానిక పార్టీ అధ్యక్షుడు బొల్లా వెంకటేశ్వర్లు ఆధ్వర్యాన సోమవారం విజయోత్సవ ర్యాలీ నిర్వహించారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు చేస్తున్న అభివృద్ధిపై నంద్యాల ప్రజలు విశ్వాసముంచారని ఆయన అన్నారు. 2019 ఎన్నికల్లో టీడీపీ విజయఢంకా మోగిస్తుందని ధీమా వ్యక్తం చేశారు. ఈ ర్యాలీలో మత్స్యకారుల సంఘం అధ్యక్షుడు ఎరుపల్లి వెంకటేశ్వర్లు, మాజీ అధ్యక్షుడు మైలపల్లి దేవుడు, రాజు, రామచందర్, పలుకూరి నాగేంద్రబాబు, అప్పలరాజు, హరినాయక్, నరసింహ, భగవాన్‌నాయక్ తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధికే పట్టం..

శిరిగిరిపాడు (వెల్దుర్తి): నంద్యాల ప్రజలు అభివృద్ధికే పట్టం గట్టారని టీడీపీ వెల్దుర్తి మండల నేతలు పేర్కొన్నారు. ఉప ఎన్నికలో టీడీపీ భారీ మెజార్టీతో గెలుపొందడాన్ని పురస్కరించుకొని పార్టీ శ్రేణులు మండలంలోని శిరిగిరిపాడులో సంబరాలు జరుపుకున్నాయి. బాణాసంచా కాల్చుతూ మిఠాయిలు పంచిపెట్టారు. ఈ సందర్భంగా జడ్పీటీసీ కళ్లం రామాంజనేయరెడ్డి, సీనియర్ నేత రాజబోయిన మధుసూదన యాదవ్ మాట్లాడుతూ 2019 అసెంబ్లీ ఎన్నికల్లో కూడా రాష్ట్రమంతటా ఇదే ఫలితం పునరావృతమవుతుందని ధీమా వ్యక్తం చేశారు. టీడీపీ మండల అధ్యక్షుడు కుర్రి శివారెడ్డి తన స్వగృహంలో కార్యకర్తలకు మిఠాయిలు పంచిపెట్టారు.

తెలుగు తమ్ముళ్ల సంబరాలు

రెంటచింతల: కర్నూలు జిల్లా నంద్యాల ఉప ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ అభ్యర్థి భూమా బ్రహ్మానందరెడ్డి భారీ మెజార్టీతో గెలవడంపై ఆ పార్టీ నేతలు, కార్యకర్తలు సంబరాలు జరుపుకున్నారు. మాచర్ల-గుంటూరు ప్రధాన రహదారిపై బాణసంచా కాల్చి హర్షాతిరేకాలు వ్యక్తం చేశారు. ఈ ఉప ఎన్నిక గెలుపు భవిష్యత్ ఎన్నికలకు నాంది పలుకుతుందని టీడీపీ మండల అధ్యక్షుడు చపారాపు అబ్బిరెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ మర్రి రాజ్‌కుమార్, రెంటచింతల పట్టణ అధ్యక్షుడు గాదె ఫాతిమామర్రెడ్డి, మార్కెట్‌యార్డు డైరక్టర్ మున్నా ప్రభురాజు, పీహెచ్‌సీ చైర్మన్ బోడపాటి రామకృష్ణ, ఎనిగండ్ల శ్రీనివాసరావు, గొట్టం పేర్రెడ్డి, సత్రశాల ట్రస్ట్‌బోర్డు అధ్యక్ష, ఉపాధ్యక్షులు త్రిపుర గోవర్ధనరావు, నీలం మల్లయ్య, వడితే తులశ్యానాయక్, హరిబాబు, బుజ్జి, గొట్టం పేర్రెడ్డి, బాలగాని రామారావు, మాజీ ఎంపీటీసీ రమేష్‌బాబు, పేరం సర్వారెడ్డి, వార్డు మెంబర్ జోజిరెడ్డి, కావూరి వెంకటేశ్వర్లు, మల్లయ్య, డేగల అన్నారావు, మాణ్యం శ్రీను, బాలునాయక్, మామిడి రవికుమార్ తదితరులున్నారు.

మంచికల్లులో...

నంద్యాల ఉప ఎన్నికల్లో టీడీపీ అభ్యర్థి భూమా బ్రహ్మానందరెడ్డి భారీ మెజార్టీతో విజయం సాధించడంపై గురజాల ఎమ్మెల్యే యరపతినేని శ్రీనినవాసరావు స్వగ్రామం మంచికల్లులో సోమవారం భారీగా వేడుకలు చేశారు. పురవీధుల్లో బాణసంచా కాలుస్తూ గులాంలు చల్లుకుంటూ కేరింతలు కొట్టారు. ఈ కార్యక్రమంలో శీలంనేని రమేష్, శివయ్య, అనంతరామయ్య, యరపతినేని రామారావు, . దర్శనబోయిన భద్రీ, ఢీకొండ నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.

● **గురజాల:** ఉప ఎన్నిక ఫలితాలు వెలువడడంతో సోమవారం స్థానిక పార్టీ కార్యాలయం వద్ద పార్టీ శ్రేణులు సంబరాలు జరుపుకున్నారు. మండలంలోని వివిధ గ్రామాల నుంచి పెద్ద సంఖ్యలో పార్టీ కార్యాలయానికి చేరుకొని బాణాసంచా కాల్చుతూ సందడి చేశారు. తెలుగుయువత మండల అధ్యక్షుడు ఐనాల నాగయ్య ఆధ్వర్యాన బైకు ర్యాలీ జరిపారు. పార్టీ కార్యాలయంలో కేక్ కట్ పంపిణీ చేశారు.

ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ పోటు నాగేశ్వరరావు, నల్లా లక్ష్మయ్య, చావా రామారావు, జాస్తి ప్రకాష్, చింతకాయల దానయ్య, నవులూరి పుల్లయ్య, పొత్తూరి శివనాగు, నలబోతుల రామాంజనేయులు, శరమాల హనుమంతు, మేడికొండ రాంబాబు, ఉప్పిడి నరసింహారావు, జినగా దావీదు, తోటిచర్ల పిచ్చయ్య, మరియబాబు, జాస్తి సుందరరామయ్య, మాలపాటి రత్నాకర్, అంజయ్య, బత్తుల మల్లారెడ్డి, దుగ్గిరాజు శివారెడ్డి, మాచర్ల నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

జగన్‌కు చెంపపెట్టు..

రెంటచింతల: నంద్యాల ఉప ఎన్నిక తీర్పు వైసీపీ అధినేత జగన్‌కు చెంపపెట్టులాంటిదని టీడీజీ సీనియర్ నేత, ఎమ్మెల్యే యరపతినేని సోదరుడు వెంకటేశ్వర్లు అన్నారు. ఉప ఎన్నిక ఫలితాలనంతరం ఆయన విలేకరులతో మాట్లాడుతూ జగన్ వల్ల రాజకీయాల్లో హుందాతనం లోపించిందన్నారు. రాష్ట్ర ప్రభుత్వ అధినేత ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడ్ని పట్టుకుని కాల్చేస్తాం.. చెప్పులతో కొట్టండనే భాషను పరిణతి చెందిన రాజకీయ నాయకులెవరూ ఉపయోగించరన్నారు. సామాన్య ఓటరు కూడా జగన్ భాషను అంగీకరించకుండా కసితో దేశం పార్టీకి ఓటు వేసి భారీ ఆధిక్యతను సంపాదించిపెట్టారన్నారు. ఇదే తీర్పు 2019 ఎన్నికల్లోరాష్ట్రమంతటా రాబోతుందని జోస్యం చెప్పారు. నంద్యాల ఓటర్లు అభివృద్ధికి పట్టం కట్టారన్నారు.







వెల్దుర్తి: స్వీట్లు తినిపించుకుంటున్న టీడీపీ నేతలు, గురజాలలో టీడీపీ శ్రేణుల సంబరాలు, విజయపురిసౌత్‌లో ర్యాలీ నిర్వహిస్తున్న టీడీపీ నేతలు

మలుపుల్లో ప్రమాద ఘంటికలు

రెంటచింతల: మండల కేంద్రమైన రెంటచింతలలోని వివిధ ప్రాంతాల్లో ఉన్న మూల మలుపులు ప్రమాద ఘంటికలుగా తయారయ్యాయి. ప్రధానంగా ఎంపీడీవో కార్యాలయం, వైఆర్ఎస్ హైస్కూల్ వద్ద ఉన్న మలుపుల వద్ద పలుమార్లు ప్రమాదాలు కూడా జరిగాయి. ఎదురుగా వచ్చే వాహనం దగ్గరకు వచ్చేంతవరకు కన్పించకపోవడంతో ప్రమాదాలు సంభవిస్తున్నాయి. ద్విచక్ర వాహన చోదకులు ఏ మాత్రం ఎక్కువ వేగంగా వెళ్లినా మలుపుల వద్ద కిందపడేపరిస్థితి నెలకొంది. ఎంపీడీవో కార్యాలయం సమీపంలో రోడ్డు పక్కనే ఎరువు దిబ్బలు ఉన్నాయి. గతంలో ఇక్కడ ఒకే రోజు రెండు ప్రమాదాలు జరిగిన సందర్భాలు కూడా ఉన్నాయి. ఆర్‌అండ్‌బీ అధికారులు మలుపుల వద్ద ప్రమాద హెచ్చరికలను ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉంది.



వైఆర్ఎస్ హైస్కూల్ వద్ద మూల మలుపు

నేడు మెప్మా బజారు

మాచర్లటౌన్: రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు మంగళవారం పురపాలక సంఘ పరిధిలో మెప్మా బజారు ఏర్పాటు చేయనున్నట్లు మున్సిపల్ కమిషనర్ గిరికుమార్ తెలిపారు. దీన్ని కూరగాయల మార్కెట్ వద్ద ఏర్పాటు చేస్తామన్నారు.

ఆఫీసర్స్ వాయిస్

ఖాళీ స్థలాలకు పన్ను చెల్లించాలి

మున్సిపల్ ఆర్ఐ ప్రసాద్



మాచర్ల: పురపాలక సంఘ పరిధిలో ఖాళీ స్థలాలకు పన్ను చెల్లించాలి. లేకుంటే ఆ స్థలాన్ని పురపాలక సంఘ స్థలంగా పరిగణించి బోర్డు ఏర్పాటు చేస్తాం. ఖాళీ స్థలంలో పిచ్చిమొక్కలు పెరిగి స్థానికులకు ఇబ్బందిగా ఉంటే చర్యలు తప్పవు. ఇంటి పన్ను కోటి రూపాయల మేర వసూలు చేశాం. నీటి పన్ను కోటి రూపాయలు డిమాండ్ ఉండగా రూ. 40 లక్షలు వసూలు చేయడం జరిగింది. పురప్రజలు విధిగా పన్నులు చెల్లించి పురపాలక సంఘం అభివృద్ధికి దోహదపడాలని కోరుతున్నాం.

దుర్గి మండల అధికారుల ఫోన్ నెంబర్లు

తహసీల్దారు	9949096527
ఎంపీడీవో	7032983490
ఎస్ఐ	9440796242
విద్యుత్ ఏఈ	9440812340
వ్యవసాయాధికారి	8886614203
హౌసింగ్ ఏఈ	9701451764
ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ	9100121471
పంచాయతీరాజ్ ఏఈ	9948646684
హార్టికల్చర్ అధికారి	8187890522
మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్	9160717540
ఎంఈవో	9000769334

సినిమా గైడ్

వెంకటేశ్వర	నేనే రాజు నేనే మంత్రి
నాగార్జున	లై
శ్రీరామ	జయ జానకి నాయక

మాచర్ల కూరగాయల ధరలు (రూ.) 1 కిలో


టమోటా:రూ.60, పచ్చిమిర్చి: రూ.35, బెండ:రూ.15, దొండ:రూ.15, బంగాళదుంప: రూ.20, దోస:రూ.15, వంకాయలు: రూ.20, బీర:రూ.20, క్యారెట్:రూ.50, బీట్‌రూట్:రూ.40, ఉల్లిగడ్డలు:రూ.30 కీర: రూ.40, కాకర:రూ.40, క్యాబేజి రూ20, మునక్కాయ(1):రూ.4, సొరకాయ:రూ.10.

హలో.. ఆంధ్రజ్యోతి

మీ ప్రాంతంలో సామాజికపరమైన (వ్యక్తిగతమైనవికాదు) సమస్యలు ఉన్నాయా? ఫోన్ చేసి ఆంధ్రజ్యోతికి తెలపండి. ఆ సమస్య పరిష్కారానికి సంబంధిత అధికారి దృష్టికి తీసుకువెళ్తాం.

సమయం : ప్రతిరోజు సాయంత్రం 6 నుంచి 8 గంటల మధ్య
ఫోన్ నెంబర్ : 08642 224949

అర్హత ఉంటేనే బోధన



- నాణ్యమైన విద్యే లక్ష్యంగా ప్రైవేటు విద్యాసంస్థల్లో ప్రక్షాళన
- కొత్త చట్టం తీసుకురానున్న కేంద్ర ప్రభుత్వం
- పెరగనున్న ప్రైవేటు టీచర్ల జీతాలు, అలవెన్సులు

గుంటూరు(విద్య): ఆమె చదివింది ఇంటర్ మాత్రమే... అయితే అక్కడ పదో తరగతి విద్యార్థులకు అన్ని సబ్జెక్టులూ బోధిస్తుంటుంది. మరో పాఠశాలలో టెన్త్ పాసైన వ్యక్తి చేత ఒకటి నుంచి 5వ తరగతి వరకు పాఠాలు చెప్పిస్తుంటారు. అనేక ప్రైవేటు విద్యా సంస్థల్లో ఇలాంటివన్నీ సర్వసాధారణం. అలాంటి ఉపాధ్యాయులకు ప్రైవేటు పాఠశాలలు చరమగీతం పాడాల్సిన సమయం ఆసన్నమైంది. పూర్తిస్థాయి విద్యార్హతలు ఉంటేనే ప్రైవేటు పాఠశాలల్లో బోధనకు ప్రభుత్వం అనుమతిస్తుంది. అంతేకాదు... సదరు ఉపాధ్యాయులకు ప్రభుత్వం నిర్దేశించిన జీతభత్యాలు చెల్లించాల్సి ఉంటుంది. ఈ దిశగా కేంద్ర ప్రభుత్వం నూతన చట్టం తీసుకురానుంది. దీంతో ప్రైవేటు విద్యాసంస్థల యాజమాన్యాల గొంతులో పచ్చివెలక్కాయ పడినట్లయింది.

జిల్లాలో ప్రాథమిక, ప్రాథమికోన్నత స్థాయిలో గుర్తింపు పొందిన పాఠశాలలు 300పైగా ఉన్నాయి. ఉన్నత పాఠశాల స్థాయిలో గుర్తింపు పొందినవి మరో 150 నుంచి 200 వరకు ఉంటాయని అంచనా. ఆయా పాఠశాలల్లో దాదాపు 15 వేల మందికిపైగా ఉపాధ్యాయులు పనిచేస్తున్నారు. ఇందులో అర్హత లేని వారు 70 శాతం ఉంటే అర్హతలున్న ఉపాధ్యాయులు 30 శాతమే ఉంటారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం డీఈడీ పూర్తిచేసిన వారు ప్రాథమిక, ప్రాథమికోన్నత పాఠశాలల్లో మాత్రమే బోధన చేయాలి. బీఈడీ పూర్తిచేసిన వారు ఉన్నత పాఠశాలల్లో బోధన చేయాలి. అయితే ఇటువంటి పరిస్థితి జిల్లాలో కనీసం 30 శాతం పాఠశాలల్లో కూడా లేదు. టెన్త్ పూర్తి అయిన వారిచేత 1 నుంచి 5 వరకు, ఇంటర్ పూర్తిచేసిన వారితో 6 నుంచి 8 వరకు... ఒక్కో పాఠశాలలో పదో తరగతికి పాఠాలు చెప్పిస్తున్నారు. డిగ్రీ, బీఈడీ అర్హతలు ఉన్న వారిచేత మాత్రం 9,10 తరగతుల్లో సైన్స్, గణితం బోధన చేయిస్తున్నారు. ఇంతచేసినా ఆయా ఉపాధ్యాయులకు చెల్లించే జీతభత్యాలు ఏ పాఠశాలలో కూడా రూ. 10 వేలు మించడం లేదు. కార్పొరేట్ స్థాయి పాఠశాల అయితే మెరిట్‌తోపాటు బీఈడీ, డీఈడీ ఉంటే రూ. 15 వేల వరకు జీతం చెల్లిస్తున్నారు. మిలిగిన చోట రూ. 3 వేల నుంచి రూ. 5 వేలలోపే! సెలవు రోజులు వస్తే జీతం కట్ చేస్తున్నారు. ఇక ఇటువంటి విధానాలకు కాలం చెల్లనుంది.

అర్హత ఉంటేనే బోధన...

ప్రైవేటు, ఎయిడెడ్ విద్యా సంస్థల్లో అర్హత ఉన్న వారితోనే బోధన చేయించేలా ప్రభుత్వం చట్టం తీసుకురానుంది. ప్రైవేటు విద్యా సంస్థల్లో బట్టీ విధానం అమలు చేస్తున్నారు. లాంగ్వేజ్, సైన్స్, సోషల్ సబ్జెక్టులతోపాటు గణితం కూడా బట్టీ పట్టిస్తున్నారంటే పరిస్థితి అర్థం చేసుకోవచ్చు. దీనికి ప్రధాన కారణం అర్హత ఉన్న ఉపాధ్యాయులు లేకపోవడమే. ఫలితంగా విద్యార్థుల్లో సబ్జెక్టు పట్ల అవగాహన రానురాను సన్నగిల్లుతోంది. ఉన్నత విద్యావకాశాల ను వారు అందిపుచ్చుకోలేకపోతున్నారని అనేక సర్వేలు స్పష్టం చేస్తున్నాయి. దీంతో కేంద్ర ప్రభుత్వం ప్రైవేటు పాఠశాలల్లో ప్రక్షాళనకు నడుం బిగించింది. కనీస విద్యార్హత ఉన్న వారినే ఉపాధ్యాయులుగా నియమించాలనే చట్టం తీసుకురాబోతోంది.

నాణ్యమైన బోధన... మెరుగైన జీతం

ప్రైవేటు పాఠశాలల్లో కనీస విద్యార్హతలున్న ఉపాధ్యాయుల్ని నియమించుకోడంతోనే సరిపోదు. సదరు ఉపాధ్యాయులకు బోధనకు అనుగుణంగా మెరుగైన జీతభత్యాలు ఇవ్వాల్సి ఉంటుంది. డీఈడీ, బీఈడీ పూర్తిచేసి ప్రభుత్వ పాఠశాలల్లో ఉపాధ్యాయులుగా చేరిన వారికి ప్రారంభంలోనే రూ. 25 వేలు పైన జీతం చెల్లిస్తున్నారు. సర్వీసు పెరిగేకొద్దీ రూ. 65 వేల నుంచి రూ. లక్ష వరకు జీతం తీసుకునే స్థాయికి ప్రభుత్వ ఉపాధ్యాయులు చేరుతున్నారు. అయితే ప్రస్తుతం ఇదే అర్హతలు ఉన్న వారికి ప్రైవేటు స్కూళ్లలో కేవలం రూ. 3 వేల నుంచి రూ. 5 వేలు, మహా అయితే రూ. 10వేలు జీతం చెల్లిస్తున్నారు. తాజాగా ప్రభుత్వం తీసుకువచ్చే చట్టంతో ప్రైవేటు పాఠశాలల్లో పనిచేసే ఉపాధ్యాయులకు కూడా కనీస వేతనం ఇవ్వాలని, నిబంధనల ప్రకారం ఇతర అలవెన్సులు ఇవ్వాలనే నిబంధన పొందుపరచనున్నారు. ఫలితంగా ప్రైవేటు పాఠశాలల్లో విద్యార్థులకు మెరుగైన బోధనతోపాటు ఉపాధ్యాయులకు మెరుగైన జీత భత్యాలు అందనున్నాయి.

వెల్లటూరు చెంచుకాలనీలో వైద్య శిబిరం

ఎఫెక్ట్

బొల్లాపల్లి: ఆంధ్రజ్యోతిలో సోమవారం ప్రచురితమైన 'విషజ్వరాలతో విలవిల' వార్తకు స్పందించిన వైద్యాధికారులు మండలంలోని వెల్లటూరు చెంచుకాలనీలో వైద్యశిబిరం ఏర్పాటు చేశారు. డిప్యూటీ డీఎంహెచ్‌వో శ్యామలాదేవి, డాక్టర్ సయ్యద్ ఇబ్రహీం కాలనీని సందర్శించి వైద్యశిబిరం ఏర్పాటు చేసి 70 మందికి వైద్యపరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు. తహశీల్దార్ కె.సాంబశివరావు, ఎంపీడీవో ఎం.అశోక్‌బాబు శిబిరాన్ని సందర్శించి జ్వరపీడితుల వివరాలు అడిగి తెలుసుకున్నారు. పంచాయతీ అధికారులు కాలనీలో బ్లీచింగ్ చల్లి సైడ్‌కాలువలు తీశారు. జ్వరాలు తగ్గేంతవరకు వైద్య శిబిరం కొనసాగుతుందని వారు తెలిపారు.

34 మంది హెడ్ కానిస్టేబుళ్లకు ఉద్యోగోన్నతి

- ఎస్పీలను మర్యాదపూర్వకంగా కలిసిన అర్బన్ ఏఎస్సైలు



రూరల్ ఎస్పీ అప్పలనాయుడిని కలిసిన అర్బన్ ఏఎస్సైలు

గుంటూరు: జిల్లాలో ఎంతో కాలంగా ఎదురు చూస్తున్న 34 మంది హెడ్ కానిస్టేబుళ్లకు ఏఎస్సైలుగా ఉద్యోగోన్నతి కల్పించారు. రూరల్ ఎస్పీ అప్పలనాయుడు ఈ మేరకు ఉత్తర్వులు జారీ చేశారు. ఇందులో 19 మంది హెడ్ కానిస్టేబుళ్లు అర్బన్‌లో పని చేస్తుండగా మరో 15 మంది రూరల్‌లో విధులు నిర్వహిస్తున్నారు. ఉద్యోగోన్నతి పొందిన 19 మంది అర్బన్ సిబ్బంది నుంచి నలుగురిని రూరల్‌కు కేటాయించారు. దీంతో 15 మంది ఏఎస్సైలు అర్బన్‌లో, 19 మంది ఎఎస్సైలు రూరల్‌లో విధులు నిర్వహించనున్నారు. ఇది ఇలా ఉంటే ఉద్యోగోన్నతి పొందిన అర్బన్ ఏఎస్సైలు సోమవారం అర్బన్, రూరల్ ఎస్పీలు సీహెచ్ విజయరావు, సీహెచ్ వెంకట అప్పలనాయుడులను మర్యాద పూర్వకంగా కలిసి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఎస్పీలు మాట్లాడుతూ ఉద్యోగోన్నతి పొందిన సిబ్బంది మరింత బాధ్యతగా విధులు నిర్వహించాలన్నారు. ప్రజలు, ఫిర్యాదుదారులతో మర్యాదగా మెలుగుతూ పోలీస్ శాఖకు మంచి పేరు తీసుకురావాలని వారు సూచించారు.

టీడీపీ శ్రేణుల్లో 'నంద్యాల' ఆనందం

ఆంధ్రజ్యోతి, గుంటూరు: నంద్యాల ఉపఎన్నికలో తెలుగుదేశం భారీ మెజార్టీతో గెలుపొందటంతో టీడీపీ శ్రేణుల్లో విజయానందం నెలకొంది. సోమవారం స్థానిక గుంటూరు బస్టాండ్ వద్దగల ఎన్టీఆర్ విగ్రహానికి పూల మాలలు వేసి ఘన నివాళులర్పించారు. అనంతరం నాయకులు మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ప్రవేశ పెట్టిన సంక్షేమ పథకాలు, అభివృద్ధి పనులు, రైతు రుణమాఫీ, డ్వాక్రా రుణ మాఫీ వంటి కార్యక్రమాలతో ప్రజలు టీడీపీకి బ్రహ్మరథం పట్టారని పేర్కొన్నారు. నంద్యాల గెలుపు నవ్యాంధ్రకు మలుపని నినదిస్తూ బాణ సంచాలు పేలుస్తు మిఠాలు పంచుకున్నారు. ఈ కార్యక్రమంలో గుంటూరు తూర్పు నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ మద్దాళి గిరి, మాజీ మంత్రి మహ్మద్ జానీ, రాష్ట్రమైనారిటీ కార్పొరేషన్ ఛైర్మన్ ఎండి హిదాయిత్, జిల్లా ప్రచార కార్యదర్శి చిట్టాబత్తిని చిట్టిబాబు, జిల్లా మహిళా పోతురాజు ఉమాదేవి, స్టాండింగ్ కమిటి మాజీ ఛైర్మన్ షేక్ షౌకత్ తదితరులు పాల్గొన్నారు.

వైసీపీ దుకాణం మూసుకోవాలి: మన్నవ

నంద్యాల ఓటమితో జగన్ పార్టీ దుకాణం మూసుకోవాలని గుంటూరు మిర్చి యార్డు ఛైర్మన్ మన్నవ సుబ్బారావు సూచించారు. నంద్యా ఉప ఎన్నికలలో టీడీపీ భారీ మెజారిటీతో విజయం సాధించిన సందర్భంగా సోమవారం జిల్లా పార్టీ కార్యాలయంలో విజయోత్సవం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో పాల్గొన్న మాజీ మంత్రి శనక్కాయల అరుణ మాట్లాడుతూ జగన్, రోజాలు నోరు దగ్గర పెట్టుకుని మాట్లాడాలన్నారు. నంద్యాల ప్రజలు అభివృద్ధికి పట్టం కట్టారన్నారు. కార్యాలయ సమన్వయ కార్యదర్శి కంచర్ల శివరామయ్య మాట్లాడుతూ అసెంబ్లీకి ఎన్నికైన శాసన సభ్యులు ఎవరైనా చనిపోతే అక్కడ పోటీ పెట్టడం సంప్రదాయం కాదని టీడీపీ చెప్పినా మొండిగా పోటీకి దిగిన జగన్‌కు నంద్యాల ప్రజలు తగిన సమాధానం చెప్పారన్నారు. కార్యక్రమంలో జిల్లా పార్టీ ప్రధాన కార్యదర్శి మానుకొండ శివప్రసాద్, ఉపాధ్యక్షులు సుఖవాసి శ్రీనివాసరావు, జిల్లా తెలుగు యువత మన్నెం శివనాగమల్లేశ్వరరావు, కసుకుర్తి హనుమంతరావు, జిల్లా మహిళా అధ్యక్షురాలు పోతురాజు ఉమాదేవి, జిల్లా లీగల్ సెల్ అధ్యక్షుడు చుక్కపల్లి రమేష్, తదితరులు పాల్గొన్నారు.



సోమవారం గుంటూరులో విజయ యాత్ర నిర్వహిస్తున్న టీడీపీ నాయకులు

8 నెలల నుంచి గౌరవ వేతనం ఇవ్వడం లేదు

- సర్పంచ్‌ల సంఘం ఆరోపణ

(ఆంధ్రజ్యోతి, గుంటూరు)

జిల్లాలో సర్పంచ్‌లకు 8 నెలల నుంచి గౌరవ వేతనం ఇవ్వడం లేదని ఆ సంఘం నేతలు పేర్కొన్నారు. సర్పంచ్‌ల సంఘం జిల్లా సర్వసభ్య సమావేశం గుంటూరులో సోమవారం నిర్వహించారు. సమావేశానికి జిల్లా అధ్యక్షుడు కాటూరి శ్రీనివాసరావు అధ్యక్షత వహించారు. సమావేశంలో చర్చించిన అంశాలను అఖిల భారత పంచాయతీ పరిషత్ జాతీయ కార్యదర్శి జాస్తి వీరాంజనేయులు విలేకరులకు తెలిపారు. పంచాయతీల్లో ఇళ్ల ప్లాన్, లే అవుట్స్ అనుమతులిచ్చే అధికారం గతంలో గ్రామ పంచాయతీలకే ఉంది. దానిని తిరిగి కొనసాగించాలని సమావేశంలో తీర్మానించారు. ఈ అనుమతులు పంచాయతీ పరిధిలో లేకపోతే ఆదాయం కోల్పోయి ప్రజలు తీవ్రంగా ఇబ్బందులు పడతారని పలువురు సర్పంచ్‌లు ప్రస్తావించారు. గ్రామాలలో ఉపాధి హామీ నిధులతో సీసీ రోడ్లతో పాటు సైడ్ డ్రెయిన్‌ల నిర్మాణానికి అనుమతులు ఇవ్వాలని కోరారు.

జిల్లా మహిళా సర్పంచ్‌ల సంఘం అధ్యక్షురాలు గోగినేని వసుధ, ఎస్సీ సర్పంచ్‌ల సంఘం అధ్యక్షురాలు మన్నె సుజాత కిషోర్, షేక్ గౌస్ సందాని, సీహెచ్ నారపరెడ్డి, చిరుమామిళ్ల కృష్ణారావు, గణేష్ మాధవరావు, ఏసోబులు మాట్లాడుతూ రాజధానిలోని 29 గ్రామాల్లో పారిశుద్ధ్యానికి ప్రత్యేక నిధులు కేటాయించాలని కోరారు. ఈ గ్రామాల్లో మౌలిక సదుపాయాలు మెరుగుపరిచి రాజధాని శోభ మెరుగు పడే విధంగా ప్రణాళికలు రూపొందించాలన్నారు. యర్రబాలెం సర్పంచ్ వెంకటప్పయ్య, సిహెచ్ వీరలతమ్మ, జిల్లా అధ్యక్షుడు శ్రీనివాసరావులు మాట్లాడుతూ గత కొద్ది రోజులుగా వర్షాలతో వాతావరణం తడిగా ఉందనీ, ప్రజలు అంటు వ్యాధుల బారిన పడకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. జిల్లాలో సర్పంచ్‌లకు ఎనిమిది నెలల గౌరవ వేతనం బకాయిలు 2 కోట్ల 42 లక్షల 64 వేల రూపాయలు విడుదల చేయాలని వారు కోరారు.

దసరా ఏర్పాట్లు షురూ


మహామండపం వద్ద గార్డెన్ నిర్మాణం

(ఆంధ్రజ్యోతి, విజయవాడ) దుర్గామల్లేశ్వర దేవస్థానంలో సెప్టెంబర్ 21 నుంచి ప్రారంభం కానున్న దసరా మహోత్సవాలకు ఏర్పాట్లు ప్రారంభమయ్యాయి. ఉత్సవాలకు సంబంధించిన పనులతో పాటు, ఇప్పటికే తలపెట్టిన మరి కొన్ని అభివృద్ధి పనులు కూడా చకచకా సాగుతున్నాయి

● సిమెంట్ రోడ్డుగా ఘాట్‌రోడ్డు నిర్మాణం

తారురోడ్డుగా ఉన్న ఘాట్‌రోడ్డును సిమెంట్‌రోడ్డుగా మారుస్తున్నారు. దాదాపు 80 శాతం పనులు పూర్తయ్యాయి. మిగతా పనులను దసరా నాటికి పూర్తి చేయనున్నట్టు అధికారులు పేర్కొన్నారు. ఈ ఏడాది మేలో సుమారు రూ.5 కోట్లతో పనులు ప్రారంభమయ్యాయి. ప్రత్యేకంగా ఫుట్‌పాత్ కూడా ఏర్పాటు చేస్తున్నారు. చైనావాల్ వద్ద వాహనాలు నిలిపేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. ఘాట్‌రోడ్డులో ఆంజనేయస్వామి గుడికి ఎగువన పిట్టగోడ నిర్మాణం కొనసాగుతోంది.

● ఘాట్ రోడ్డులో స్టీల్ బారికేడ్లు

ఘాట్‌రోడ్డులో క్యూల కోసం స్టీల్‌బారికేడ్లను వినియోగిస్తున్నారు. స్టీల్ బారికేడ్లు ఇప్పటివరకు మహామండపంలో 5, 4 అంతస్తుల్లో ఉన్నాయి. గతంలో క్యూల కోసం ఆర్అండ్‌బికి చెందిన ఇనుపబారికేడ్లను వాడేవారు. స్టీల్ బారికేడ్లు చూడడానికి అందంతో పాటు, గాయాలు కావడం, వస్త్రాలు చినగడం ఉండదని, స్టీల్ బారికేడ్లు దేవస్థానానికి చెందినవే కావడంతో అదనంగా వ్యయం చేయాల్సిన పనిలేదని అధికారులు పేర్కొన్నారు.

● పెర్గోలా పనులు ప్రారంభం

పెర్గోలా పనులు ప్రారంభమయ్యాయి. పురావస్తు శాఖ అభ్యంతరాల మేరకు అక్కన్న మాదన్న గుహల ఎదురుగా అర్జున వీధిలో ఎడమవైపు పెర్గోలా పనులను నిలిపివేశారు. దీనికి ఎదురుగా (అదర్‌సైడ్)రోడ్డులో కుడివైపున పెర్గోలా నిర్మాణాలు ఊపందుకున్నాయి. పెర్గోలా పూర్తయితే అర్జునవీధికి సరికొత్త హంగు వస్తుంది. అమ్మవారి ఆలయానికి మహామండపం మీదుగా వెళ్ళే ఈ మార్గం సుందరాకృతి దాల్చనున్నది. రూ.8 కోట్ల వ్యయంతో దాదాపు 350 మీటర్ల మేరకు పెర్గొలా నిర్మాణాలు చేపట్టాలని తొలుత నిర్ణయించారు. అయితే ఇప్పుడు వందమీటర్ల నిడివిలో అదర్ సైడ్ పెర్గొలాను నిర్మిస్తున్నారు. ఉత్సవాల సమయంలో పెర్గొలాను అందంగా అలంకరిస్తారు. రాతి స్తంభాలతో చక్కని డిజైన్‌తో నిర్మాణాలు చేస్తున్నారు.

● సీతమ్మవారి పాదాల వద్ద హోల్డింగ్, తలనీలాల పాయింట్

సీతమ్మవారి పాదాల వద్ద హోల్డింగ్ పాయింట్, తలనీలాల సమర్పణ పాయింట్లను ఏర్పాటు చేయాల్సి ఉంది. అక్కడ వున్న మట్టిని తొలగించాల్సి ఉందని అధికారులు చెబుతున్నారు. క్యూలలో భక్తజనం ఎక్కువైనపుడు హోల్డింగ్ పాయింట్‌కు తరలిస్తారు. అక్కడి నుంచి మరల భక్తజనాలను రెగ్యులర్ క్యూలోకి తరలిస్తారు. హోల్డింగ్ పాయింట్ పక్కనే తలనీలాల సమర్పణకు ఏర్పాట్లు చేస్తారు.

మహామండపం పక్కన మినీ గార్డెన్‌ను ఏర్పాటు చేయనున్నారు. భక్తులు ఎవరైనా సేద తీరాలనుకుంటే ఈగార్డెన్‌లోకి వెళ్ళవచ్చు. గార్డెన్‌ను సుందరంగా తీర్చిదిద్దేందుకు సన్నాహాలు చేస్తున్నారు. గ్రానైట్ రాళ్ళను అంచులుగా పేర్చి అందమైన పూల మొక్కలను ఇక్కడ ఏర్పాటు చేయనున్నారు. పనులు కొద్దిరోజుల క్రితం

పనులు ప్రారంభమయ్యాయి, దసరా నాటికి ప్రారంభించేలా పనులు చేస్తున్నారు. దీనికి రూ.75 లక్షల వ్యయం చేస్తున్నారు.

● రెండేళ్ల వరకు మల్లేశ్వరాలయం లేనట్టే..

మల్లేశ్వరాలయం మరో రెండు సంవత్సరాలకు గాని సిద్ధం కాదని తెలుస్తోంది. మల్లేశ్వరాలయం చుట్టూ ఉన్న నిర్మాణాలను ఇప్పటికే పడగొట్టారు. ముఖ్యంగా మల్లేశ్వరాలయం దక్షిణంవైపున ఉన్న ప్రాకారాలను కూల గొట్టారు. మూడు కోట్ల వ్యయంతో శివాలయ నిర్మాణ పనులను మే నెలలో ప్రారంభించారు. అయితే దిగువ నుంచి ఎగువకు ప్రత్యేక పిల్లర్లు వేసి, ఆలయాన్ని గతంలో కంటే ఎక్కువ వైశాల్యంతో తీర్చి దిద్దేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. మరో రెండు సంవత్సరాలకు గాని ఇది అందుబాటులోకి వచ్చే అవకాశం లేదు. ఈలోగా మల్లేశ్వరస్వామి అంశను చొప్పించి ప్రతిష్ఠించిన ప్రత్యేక స్పటికలింగాన్ని దర్శించుకోవాల్సి ఉంటుంది. ప్రస్తుతం ఉపాలయమైన నటరాజస్వామి ఆలయానికి ఎదురుగా స్ఫటికలింగంతో ప్రత్యేక మందిరం ఉంది..

● అండర్ గ్రౌండ్ సబ్‌వే

దుర్గాఘాట్‌లో కృష్ణానదిలో స్నానం చేసిన భక్తులు ఘాట్‌రోడ్డుకు చేరుకునేందుకు వీలుగా సబ్‌వేను నిర్మిస్తున్నారు. దీనిని కూడా దసరా ఉత్సవాల నాటికి సిద్ధం చేసేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయి. రోడ్డుపైన ట్రాఫిక్ ఇబ్బందులను ఎదుర్కొనకుండా, భక్తులు సబ్‌వే లోనుంచే కొండవద్దకు చేరుకునే అవకాశం ఉంది. అయితే ఈ సబ్‌వేకు అనుకుని ఉన్న కొండ భాగాన్ని పటిష్ట పరచాల్సిన అవసరం ఉందని చెబుతున్నారు.

● ఘాట్‌రోడ్డులో స్టీల్ బారికేడ్లు ● చురుగ్గా పెర్గోలా నిర్మాణం
● మహామండపం పక్కన గార్డెన్ ● సీతమ్మవారి పాదాల వద్ద హోల్డింగ్ ఏరియా



భక్తులకు ఇబ్బందులు లేకుండా ఏర్పాట్లు

దసరా ఉత్సవాల పనులను ప్రారంభించాం. భక్తులకు ఇబ్బందులు లేకుండా ఏర్పాట్లు చేస్తున్నాం. ఘాట్‌రోడ్డులో ఈసారి స్టీల్‌బారికేడ్లను ఏర్పాటు చేస్తున్నాం. యదావిధిగా కెనాల్‌రోడ్డులోని వినాయకుడి గుడినుంచి క్యూలు ఘాట్‌రోడ్డు వరకు, ఈతరువాత అమ్మవారి దర్శనం కోసం టికెట్ క్యూలు, ఉచిత క్యూలు ఉంటాయి. అశోక్‌స్తంభం ప్రాంతంలో పాదచారులకు ఇబ్బంది లేకుండా గతంలోలా ఇనుపమెట్ల బ్రిడ్జిని ఏర్పాటు చేస్తున్నాం. ఈసారి మంచినీటిని కూడా ప్యాకెట్లలో కాకుండా డ్రమ్ముల్లో ఉంచి పంపులద్వారా పట్టుకునే సదుపాయాన్ని కల్పిస్తున్నాం. విద్యార్థులు, పిల్లలు మంచినీటి విలువ తెలుసుకోకుండా పిచికారీ చేస్తూ అడుకుంటున్నారు. పైగా ప్యాకెట్ల కంటే డ్రమ్ముల ద్వారా నీరుచౌకగా కూడా ఉంటుంది. ఘాట్‌రోడ్డు నిర్మాణం త్వరలో పూర్తవుతుంది. రోడ్డు పటిష్టత దృష్ట్యా దసరా ఉత్సవాల వరకు రోడ్డునువినియోగంలోకి తీసుకురావడం లేదు. ఘాట్‌రోడ్డుతో పాటు పలు పనులు కూడా పూర్తవుతున్నాయి. ఒకటో తేదీ నుంచి కెనాల్‌రోడ్డులో బ్యారికేడ్లను, క్యూలను ఏర్పాటు చేసే అవకాశం ఉంది.

- దుర్గగుడి ఈఈ భాస్కర్

● పాత బొడ్డుబొమ్మ సెంటర్ వద్ద

పాతబొడ్డుబొమ్మ సెంటర్ వద్ద రోడ్డు అస్తవ్యస్తంగా మారింది. ఇక్కడ ఫ్లై ఓవర్ నిర్మాణం కోసం పిల్లర్లను ఏర్పాటు చేస్తున్నారు. ఇక్కడ రోడ్డంతా గండ్లు పడింది. ఇటుగానే కెనాల్‌రోడ్డులో వినాయకుడి గుడి వద్ద నుంచి ప్రారంభమైన క్యూలు వెళతాయి. ఈ రోడ్డును బాగు చేయాలంటే అటు ఆర్ అండ్ బి గాని, ఇటు జాతీయ రహదారి విభాగం గాని, ఎవరిదైతే వారు బాగు చేయాల్సి ఉంటుంది. సమన్వయ కమిటీ సమావేశం జరిగితేనే గాని రోడ్డును ఎవరు బాగుచేయాలన్నదానిపై స్పష్టత రాదని చెబుతున్నారు.

● కుమ్మరిపాలెం సెంటర్

ఫ్లై ఓవర్ కారణంగా కుమ్మరిపాలెం సెంటర్ అస్తవ్యస్తంగా మారింది. కుమ్మరిపాలెంలో పాత రోడ్డునుంచి వాహనాలను అనుమతించడం లేదు. ముఖ్యంగా ఫ్లై ఓవర్ నిర్మాణంలో భాగంగా దుర్గగుడి ఘాట్‌రోడ్డు పక్క నుంచి కుమ్మరిపాలెం వరకు ఉన్న రోడ్డులో ఒక భాగం బాగా మట్టిరోడ్డుగా మారింది. నిరంతరం వాహనాలు తిరుగుతూ రద్దీ ఎక్కువగా ఉంటుంది. దీంతో గిరిప్రదక్షణ చేయాలనుకునే భక్తులకు ఇబ్బంది కరంగా మారనున్నది. భక్తుల కోసం ఒక డెడికెటేడ్ మార్గాన్ని ఇప్పటి నుంచే రూపొందించకపోతే ఇబ్బందులు పడాల్సిందే.

● రామరాజ్యనగర్ సెంటర్

గట్టువెనుక సొరంగ మార్గానికి సమీపాన ఉన్న రామరాజ్యనగర్ సెంటర్ కూడా రోడ్డు అస్తవ్యస్తంగా ఉంది. గిరి ప్రదక్షణ చేసే భక్తులు ఈ మార్గం ద్వారానే కబేళారోడ్డువైపు, చనుమోలు వెంకట్రావ్ ఫ్లై ఓవర్ వైపు వెళ్ళి పాలఫ్యాక్టరీ మీదుగా కెటీరోడ్డు, బ్రాహ్మణవీధి, రథం సెంటర్‌ల మీదుగా తిరిగి కొండకు చేరుకోవాల్సి ఉంటుంది. దుర్గగుడి ఫ్లై ఓవర్ నిర్మాణం సందర్భంగా రామరాజ్యనగర్ సెంటర్ ట్రాఫిక్ రద్దీతో ఉంటోంది. గొల్లపూడి నుంచి వాహనాలు, వన్‌టౌన్ నుంచి సొరంగంలోంచి వచ్చే వాహనాలు అన్ని కూడా ఈ సెంటర్‌నుంచే వస్తాయి. దసరా సమయంలో భక్తులకు ఇబ్బంది లేకుండా ట్రాఫిక్‌ను నియంత్రించడం లేదా భక్తుల కోసం ఒక డెడికేటెడ్ లైనునుగాని ఏర్పాటు చేయాల్సి వుంది.


కుమ్మరిపాలెం సెంటర్‌లో ప్రస్తుత పరిస్థితి


పెర్గోలా పనులు


ఘాట్‌రోడ్డులో బారికేడ్లు

వచ్చే ఎన్నికలకు వైసీపీ ఖాళీ

● మంత్రులు అచ్చెన్నాయుడు, సోమిరెడ్డి, దేవినేని, నారాయణ ఆనందబాబు, ఉమ ● ఉండవల్లి కరకట్ట వద్ద టీడీపీ నేతల సంబరాలు





కరకట్ట వద్ద కార్యకర్తలకు అభివాదం చేస్తున్న సీఎం చంద్రబాబు, విలేకర్లతో మాట్లాడుతున్న మంత్రులు

తాడేపల్లి: తెలుగుదేశం పాలనపై నమ్మకంతోనే నంద్యాల ప్రజలు టీడీపీకి పట్టం కట్టారని మంత్రి అచ్చెన్నాయుడు అన్నారు. నంద్యాల ఫలితాల సందర్భంగా సోమవారం ఉండవల్లి సీఎం నివాసానికి విచ్చేసిన మంత్రులు అచ్చెన్నాయుడు, నక్కా ఆనంద బాబు, సోమిరెడ్డి చంద్రమోహనరెడ్డి ఉండవల్లి కరకట్ట వద్ద కొద్దిసేపు విలేకర్లతో మాట్లాడారు. ఈ సందర్భంగా కార్యకర్తలు, నేతలు భారీఎత్తున బాణాసంచా కాల్చి విజయోత్సవం నిర్వహించారు. మంత్రి అచ్చెన్నాయుడు మాట్లాడుతూ నంద్యాల ఫలితంతోనైనా ప్రతిపక్షం కళ్లు తెరవాలన్నారు. ముఖ్యమంత్రిని తిడితే ఓట్లు రాలవని వైసీపీ నేతలు గుర్తించాలని ఎద్దేవా చేశారు. వచ్చే ఎన్నికల్లోగా వైకాపా ఖాళీ అవ్వడం ఖాయమని ఆయన జోస్యం చెప్పారు. నంద్యాల ఫలితంతో ప్రభుత్వ బాధ్యత ఇంకా పెరిగిందని, ఇదే స్ఫూర్తితో 2019 ఎన్నికలకు సిద్ధమవుతామని చెప్పారు. మంత్రి నారాయణ మాట్లాడుతూ చంద్రబాబు చేపట్టిన సంక్షేమ అభివృద్ధి పథకాలే ఈ విజయానికి కారణమన్నారు. ప్రతిపక్ష నేత ఇంటింటికీ తిరిగినా ప్రజలు తిరస్కరించారని, జగన్ ఇప్పటికైనా తన ధోరణి మార్చుకుని హుందాగా వ్యవహరించాలన్నారు. మరోమంత్రి సోమిరెడ్డి చంద్రమోహనరెడ్డి మాట్లాడుతూ అభివృద్ధికి, అహంకారానికి మధ్య జరిగిన ఎన్నికల్లో ప్రజలు అభివృద్ధికి పట్టం కట్టారన్నారు. సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి నక్కా ఆనంద బాబు మాట్లాడుతూ చంద్రబాబు పాలనపై ప్రజలు సంతృప్తిగా వున్నారని మరోసారి స్పష్టమైందన్నారు. అరాచకాలు, అలజడులు సృష్టించే వారికి నంద్యాల ఫలితం తగిన గుణపాఠమన్నారు. జగన్ 15 రోజులు నంద్యాలలో మకాం వేసి ప్రచారం చేసినా ప్రజలు అతన్ని నమ్మలేదని వ్యాఖ్యానించారు. మరోమంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు మాట్లాడుతూ అభివృద్ధిని అడ్డుకుంటే ప్రజలు ఓట్లు వేయరని, అభివృద్ధికే ప్రజలు పట్టం కడతారని, ఇకనైనా జగన్‌మోహనరెడ్డి అండ్ కో పార్టీ గుర్తించాలన్నారు. నంద్యాల ఎన్నికలను 2019 రెఫరెండంగా జగన్ పేర్కొన్నారని, ఆయన అన్నట్టుగానే న్యాయం, ధర్మం వైపు నంద్యాల ఓటర్లు నిలబడి టీడీపీకి అఖండ మెజార్టీ చేకూర్చారన్నారు. ఈ కార్యక్రమంలో తాడేపల్లి మండల జడ్పీటీసీ దండమూడి శైలజారాణి, టీడీపీ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు దండమూడి మనోజ్‌కుమార్, షేక్ కాలేషా, మండల తెలుగు యువత అధ్యక్షురాలు వేములపల్లి మంజుషా శ్రీహరి, ఆయా ప్రాంతాల నుంచి విచ్చేసిన నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

కార్యకర్తల సంబరాలు

తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు ఉండవల్లి కరకట్ట వద్ద వున్న సీఎం చంద్రబాబు నివాస ప్రాంతానికి చేరుకుని సంబరాలు జరుపుకున్నారు. భారీ ఎత్తున బాణాసంచా కాల్చి నృత్యాలు చేశారు. ఇదే సమయంలో మంత్రులు, టీడీపీ నేతలు అక్కడకు రావడంతో కార్యకర్తల్లో ఉత్సాహం మరింత పెరిగింది. కొద్దిసేపటికి ముఖ్యమంత్రి సచివాలయం వెళ్లేందుకు కాన్వాయ్ ద్వారా ఉండవల్లి కరకట్ట వద్దకు రాగా అక్కడ వున్న కార్యకర్తలను చూచి ఆయన కారు దిగి అందరికీ అభివాదం చేసి వెళ్లిపోయారు.



సీఎం నివాసం సమీపంలో కార్యకర్తల సంబరాలు

రసవత్తరంగా ఎడ్ల బండలాగుడు పోటీలు

ప్రత్తిపాడు: ప్రత్తిపాడులోని కాకాని వెంకట్రామయ్య క్రీడా ప్రాంగణంలో ఎన్టీఆర్ మెమోరియల్ ఒంగోలు జాతి ఎడ్ల బండలాగుడు పోటీలు హోరా హోరీగా సాగుతున్నాయి. సోమవారం సాయంత్రానికి సబ్ జూనియర్స్, వ్యవసాయ విభాగాల్లో పోటీలు ముగిశాయి. వాటికి సంబంధించి విజేతల వివరాలను కమిటీ సభ్యులు ప్రకటించారు.

సబ్ జూనియర్స్ విభాగంలో

సబ్ జూనియర్స్ విభాగంలో గుంటూరు జిల్లా దాచేపల్లి మండలం కేశానుపల్లికి చెందిన గిత్తలు ప్రథమ స్థానాన్ని, కృష్ణా జిల్లా పెనమలూరుకు చెందిన కోయ జగన్‌మోహనన్‌రావు ఎడ్లు ద్వితీయ స్థానం, కృష్ణా జిల్లా పెనమలూరు మండలం కానూరుకు చెందిన డీవీఆర్ మెమోరియల్ దేవభక్తుని సుబ్బారావుకు చెందిన ఎడ్లు తృతీయ స్థానంలో నిలిచాయి. కృష్ణా జిల్లా మువ్వ గ్రామానికి చెందిన చేతన్ గిత్తలు నాలుగో, కృష్ణా జిల్లా గన్నవరం మండలం మెట్లపల్లికి చెందిన చిలకపాటి రాజీవ్‌కు చెందిన ఎడ్లు ఐదో స్థానంలో నిలిచాయి.



పోటీలో తలపడుతున్న ఎడ్లు

వ్యవసాయ విభాగంలో..

వ్యవసాయ విభాగంలో గుంటూరు జిల్లా దాచేపల్లి మండల కేశానుపల్లికి చెందిన నెల్లూరి రామకోటయ్య ఎడ్లు ప్రథమ, కృష్ణా జిల్లా పెనమలూరు మండలం కానూరుకు చెందిన దేవభక్తుని సుబ్బారావు ఎడ్లు ద్వితీయ, ప్రకాశం జిల్లా బల్లికురవ మండలం ఉప్పుమంగళూరుకు చెందిన తనుబోతు రవిశంకర్‌రెడ్డి ఎడ్లు తృతీయ స్థానాలను కైవశం చేసుకున్నాయి. గుంటూరు జిల్లా మాచవరం మండలం పిన్నెల్లికి చెందిన మోటమర్రి జక్రియ్య గిత్తలు నాలుగో, గుంటూరు జిల్లా పెదకాకాని మండలం వెనిగండ్ల గ్రామానికి చెందిన కొండముడుగుల హర్షవర్ధన్ గిత్తలు ఐదో స్థానంలో నిలిచాయి. విజేతలకు ఎమ్మెల్యే రావెల కిషోర్‌బాబు నగదు బహుమతులు అందజేశారు.

అడ్వాన్స్ ఇన్ ఇమేజ్ ప్రాసెసింగ్‌పై సెమినార్



ప్రసంగిస్తున్న డాక్టర్ పీవీవీ కిషోర్

పెదకాకాని : వాసిరెడ్డి వెంకటాద్రి ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీలో సోమవారం అడ్వాన్సెస్ ఇన్ ఇమేజ్ ప్రాసెసింగ్‌పై సెమినార్‌ను నిర్వహించామని కళాశాల ఛైర్మన్ వాసిరెడ్డి విద్యాసాగర్ తెలిపారు. కళాశాల ఈసీఈ విభాగం ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ సెమినార్‌కు కేఎల్ యూనివర్సిటీ ఈసీఈ విభాగం ప్రొఫెసర్ డాక్టర్ పీవీవీ కిషోర్ రిసోర్స్‌పర్సన్‌గా విచ్చేశారు. కార్యక్రమంలో విద్యార్థులు, అధ్యాపకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా డాక్టర్ కిషోర్ మాట్లాడుతూ కంప్యూటర్ విజన్, ఇమేజ్ ప్రాసెసింగ్ రంగాల్లో వచ్చిన తాజా ఆవిష్కరణల గురించి వివరించారు. అత్యాధునిక రంగంమైన ఇమేజ్ ప్రాసెస్‌లో మరిన్ని పరిశోధలు జరగాలన్నారు. మానవుల భావాలను అర్థం చేసుకోవడంలో, రైళ్లలోని స్టాక్ లికింగ్ సిస్టంలో, రోగ నిర్థారణ చేయడంలో వైద్యరంగంలో ఇమేజ్ ప్రాసెసింగ్ ఎంతో ఉపయోగపడుతుందన్నారు. కళాశాలలో దీనిపై విద్యార్థులకు శిక్షణ ఇచ్చారు. కార్యక్రమంలో ఈసీఈ విభాగాధిపతి కె గిరిబాబు, ప్రిన్సిపల్ డాక్టర్ వై మల్లికార్జున రెడ్డి, డాక్టర్ ఎంవై భానుమూర్తి, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు. అనంతరం డాక్టర్ కిషోర్‌ను డాక్టర్ కె భానుమూర్తి, డాక్టర్ ఎంవై భానుమూర్తి ఘనంగా సన్మానించారు.

వెల్లివిరిసిన విజయానందం



మిఠాయిలు పంచుకుంటున్న టీడీపీ నేతలు

ఆంధ్రజ్యోతి, గుంటూరు : నంద్యాల ఉపఎన్నికలో తెలుగుదేశం అభ్యర్థి భూమా బ్రహ్మానందరెడ్డి భారీ మెజారిటీతో విజయం సాధించడంతో గుంటూరులోని పార్టీ రాష్ట్ర కార్యాలయంలో సోమవారం విజయోత్సవం నిర్వహించారు. పార్టీ వ్యవస్థాపక అధ్యక్షుడు ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలు వేసి నివాళి అర్పించారు. అనంతరం నాయకులు, కార్యకర్తలు టపాసులు పేల్చి మిఠాయిలు పంచిపెడుతూ సంబరాలు చేసుకున్నారు. కార్యక్రమంలో రాష్ట్ర దివ్యాంగుల సంస్థ ఛైర్మన్ గోనగుంట్ల కోటేశ్వరరావు, ఎమెల్సీలు డొక్కా మాణిక్య వరప్రసాద్, కేఎస్ రామకృష్ణ, మిర్చి యార్డు ఛైర్మన్ మన్నవ సుబ్బారావు, రాష్ట్ర హస్తకళల డైరెక్టర్ వట్టికూటి హర్షవర్ధన్, జిల్లా ప్రధాన కార్యదర్శి లాల్‌వజీర్, ప్రచార కార్యదర్శి దారపనేని నరేంద్ర, బోనబోయిన శ్రీనివాసయాదవ్, కొవెలమూడి రవీంద్ర (నాని) తదితరులు పాల్గొన్నారు.

రాజా కృషి ఫలితమే సాగర్ ప్రాజెక్ట్

విజయపురిసౌత్‌లో ముక్త్యాలరాజా వర్ధంతి



రాజా విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న కేసీపీ ఉద్యోగులు

విజయపురిసౌత్: ముక్త్యాల రాజా కృషి ఫలితంగానే నాగార్జున సాగర్ ప్రాజెక్ట్‌పూర్తయిందని కేసీపీ సిమెంట్ ఫ్యాక్టరీ మాచర్ల సీనియర్ జనరల్ మేనేజర్ బీవీపీఎస్ చౌదరి అన్నారు. రాజావాసిరెడ్డి రామగోపాలకృష్ణ మహేశ్వరప్రసాద్ (ముక్త్యాలరాజా) 45వ వర్ధంతి సోమవారం విజయపురిసౌత్‌లో ఘనంగా నిర్వహించారు. డ్యాం ముఖద్వారం వద్ద గల పార్కులోని ముక్త్యాలరాజా విగ్రహానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా బీవీపీఎస్ చౌదరి మాట్లాడుతూ బంజరభూములుగా ఉండే పొలాలను సిరులు పండించే బంగారు భూములుగా మార్చేందుకు రాజా చేసిన కృషి మరువలేనిదన్నారు. ఖోస్లా కమిటీ ఈ ప్రాంతాన్ని సందర్శించేందుకు వారికి అటవీ ప్రాంతంలో రహదారులు ఏర్పాటు చేశారని తెలిపారు. ఈ కార్యక్రమంలో హెచ్‌ఆర్ఎస్ మేనేజర్ బి.వెంకటేశ్వరరావు, ఐఎన్‌టీయూసీ ప్రెసిడెంట్ చెన్నకేశవరావు, జనరల్ సెక్రటరీ లక్ష్మీనారాయణ, సీఐటీయూ ప్రెసిడెంట్ ఎన్.లక్ష్మయ్య, కేసీపీ ఉద్యోగులు పాల్గొన్నారు.

దసరా ఉత్సవాల నిర్వహణకు సమాయత్తం

- చీఫ్ సెక్రటరీతో సమావేశానికి సన్నద్ధం
- ఆ తర్వాతే దుర్గగుడి ట్రస్ట్‌బోర్డు సమావేశం
- అంతరాలయ దర్శన టికెట్ రూ.150కి తగ్గింపుపై చర్చ

ఆంధ్రజ్యోతి, విజయవాడ: రానున్న దసరా ఉత్సవాల నిర్వహణ, ఇతర అంశాలపైన రాష్ట్ర చీఫ్‌సెక్రటరీ వద్ద చర్చించేందుకు దుర్గగుడి అధికారులు సమాయత్తమవుతున్నారు. దేవస్థానం ట్రస్ట్‌బోర్డు అమ్మవారి అంతరాలయ దర్శనం టికెట్ ధర రూ.300 నుంచి రూ.150కు తగ్గించాలని ప్రతిపాదించింది. అయితే తొలి సమావేశంలో ఇదే అంశం ప్రస్తావనకు వచ్చినా తీర్మానం రూపంలో ఉంటే ఆలోచిద్దామని దేవస్థానం అధికారులు చెప్పుకొస్తున్నారు. ఇప్పుడు ఇదే అంశాన్ని చీఫ్ సెక్రటరీకి వివరిస్తే ఆయన రూ300 రుసుం కొనసాగిస్తారన్న అభిప్రాయంతో అధికారులున్నారు. ట్రస్ట్‌బోర్డు మాత్రం రూ.150 మాత్రమే ఉండాలని పట్టుబడుతున్నారు. చీఫ్ సెక్రటరీతో వచ్చేనెల ఒకటో తేదీన సమావేశం జరిగే అవకాశం ఉన్నట్టు దేవస్థానం వర్గాల సమాచారం. ఆతర్వాత 3, 4 తేదీల్లో ట్రస్ట్‌బోర్డు సమావేశాన్ని ఏర్పాటు చేయనున్నట్టు తెలిసింది. ఉత్సవాలలో భక్తులకు సదుపాయాలపై కూడా ట్రస్ట్‌బోర్డు సభ్యులు సమీక్షిస్తున్నట్టు తెలుస్తోంది. బోర్డుసభ్యులు అమ్మవారి ఉత్సవాలు ప్రతిష్ఠాత్మకంగా నిర్వహించాలని, సాధారణ సమయంలో కూడా భక్తులు మెచ్చేలా గుడిలో ఏర్పాట్లు ఉండాలనే అంశంపై వివిధస్థాయిల్లో నిపుణులతో చర్చిస్తున్నారు.

పందెం.. పోయే

- వైసీపీ శ్రేణులు డీలా
- రూ.75 లక్షలు పోగొట్టుకున్న ఓ క్లబ్ సభ్యుడు

(ఆంధ్రజ్యోతి - గుంటూరు)

విజయం పక్కా.. ఎంతకైనా పందేనికి సిద్ధం అంటూ బీరాలు పోయిన వైసీపీ శ్రేణులు నంద్యాల ఓటర్ల తీర్పుతో నిరుత్సాహానికి గురయ్యారు. చేతిలో డబ్బులు పోయినే జేబులు ఖాళీ ఆయనే.. పార్టీ పరాజయం పాలాయనే అనుకుంటూ వైసీపీ అభిమానులు విషాద వదనంతో కుమిలిపోతున్నారు. నంద్యాల ఉప ఎన్నికల నోటిఫికేషన్ వెలువడిన నాటి నుంచి కౌంటింగ్ జరిగే ముందు రోజు వరకు పందేల పరంపర కొనసాగింది. జిల్లాలో ఇంచుమించు వంద కోట్లకు పైగా పందేలు జరిగాయని సమాచారం. పెద్దపెద్ద పందాలకు జిల్లాలోని ప్రధాన క్లబ్‌లు వేదికలుగా మారాయి. జిల్లాలో పేరొందిన ఓ క్లబ్ సభ్యుడు తానొక్కడే రూ.75 లక్షలను వైసీపీ గెలుస్తుందని అనేక మందితో వేర్వేరు పందేలు వేసి పోగొట్టుకున్న ఉదంతం వెలుగులోకి వచ్చింది. పోలింగ్‌కు కొద్ది రోజుల ముందు రూపాయకు రూపాయి పందెం వేసిన ఈ పందేలరాయుడు గెలుపు ధీమా క్రమేణా సడలటంతో పోలింగ్‌కు ముందు రోజున లక్షకు రెండు లక్షలు ఇవ్వాలనే పందేలు వేశాడు. ఇక సాయంత్రానికి ఆర్జీ సర్వే వెలువడిన తర్వాత ఈ వీరాభిమాని పందేల పర్వం ఆపలేదు. కౌంటింగ్‌కు రెండు రోజుల ముందు ఇతడితో అనేక మంది రూపాయకు మూడు రూపాయలు ఇవ్వాలనే కోసు పందేలు వేశారు. ఆర్జీ సర్వే మాత్రం తెలుగుదేశం అభిమానులకు ఎంతో ధైర్యాన్ని ఇచ్చింది. సర్వే వెలువడక ముందు వైసీపీ తరుపున పందెం వేసినవారు లక్ష కలిపితే టీడీపీ గెలుస్తుందనే వారు లక్షన్నర నుంచి రెండు లక్షలు ఇచ్చే విధంగా పందేలు వేసుకున్నారు. అయితే 23న సాయంత్రం సర్వే ఫలితాలు వెలువడిన తర్వాత ఇక టీడీపీ అభిమానుల దూకుడుకు పట్ట పగ్గాలు లేకుండా పోయింది. పందేల చరిత్రలోనే ఎన్నడూ లేని విధంగా పతాకస్థాయికి చేరాయి. వైసీపీ వాళ్లు లక్ష ఇస్తే తాము మూడు లక్షలు ఇచ్చేవిధంగా పందేలు కాశారు. టీడీపీ శ్రేణుల అంచనా నిజమై పార్టీ అభ్యర్థి గెలిచాడు, వారు పందెం నెగ్గడంతో వారిలో ఉత్సాహానికి పట్టపగ్గాలు లేకుండా పోయాయి. సోమవారం సంబరాలు చేసుకున్నారు.

అంచనాలకు అందని మెజారిటీతో టీడీపీలో ఉత్సాహం

తెలుగుదేశం విజయం ఖాయమని తొలి నుంచీ టిడీపీ శ్రేణులలో ధీమా వ్యక్తం అయినప్పటికీ ఊహించని మెజారిటీ రావటంతో ఆనందంతో తబ్బిబ్బు అవుతున్నారు. ఇక 2019 ఎన్నికలలో కూడా తమ పార్టీ విజయం నల్లేరుపై నడకలాగే సాగిపోతుందనే ధీమా వ్యక్తం చేస్తున్నారు. దళితులు, మైనార్టీలు కూడా చంద్రబాబు చేస్తున్న అభివృద్ధిని చూసి పూర్తి స్థాయిలో తమ మద్దతు టీడీపీకేనని చాటడం మూలంగానే అంతటి మెజారిటీ వచ్చిందని పొంగిపోతున్నారు.

జిల్లా టేబుల్ టెన్నిస్ జట్ల ఎంపిక

గుంటూరు(క్రీడలు): జిల్లా టేబుల్ టెన్నిస్ సంఘం ఆధ్వర్యంలో గుంటూరు ఎన్టీఆర్ మున్సిపల్ స్టేడియంలో జిల్లా టేబుల్ టెన్నిస్ జట్లను ఎంపిక చేసినట్లు సంఘ కార్యదర్శి కడియాల ప్రవీణ్ కృష్ణ తెలిపారు. ఎంపికైన వారిలో పురుషుల విభాగంలో ఎ జగదీష్ కృష్ణ, ఎ గౌతమ్‌కృష్ణ, వంశీకృష్ణ, మురళి, తులసీరామ్, నరేంద్రనాథ్‌లు ఉన్నారు. మహిళల విభాగంలో పెద్ది శ్వేత, భవ్య, కీర్తి, లక్ష్మీ హారిక, రమ్యలు ఉన్నారు. బాలుర విభాగంలో భరత్, సురాజ్, తనోజ్, ప్రవీణ్‌లు ఉన్నారు. వీరు సెప్టెంబర్ 21 నుంచి 24 వరకు అనంతపురంలో జరిగే రాష్ట్ర స్థాయి టేబుల్ టెన్నిస్ ఛాంపియన్‌షిప్‌లో పాల్గొంటారని ఆయన తెలిపారు.

డీసీఎంఎస్‌లో సద్దుమణగని వివాదం

వచ్చే నెల 5న పాలకవర్గ సమావేశం?

(ఆంధ్రజ్యోతి - గుంటూరు)

డీసీఎంఎస్‌లో పాలకవర్గ సభ్యుల మధ్య వివాదం సద్దు మణగడంలేదు. ఇటీవల రెండు సార్లు పాలక వర్గ సమావేశం వాయిదా పడింది. ఇందుకు ప్రధాన కారణం కోరం లేకపోవడమేనని సమాచారం. ఈ పరిస్థితుల్లో వచ్చే నెల 5న పాలక వర్గ సమావేశం జరపాలని నిర్ణయించారు. చైర్మన్ సాంబశివరావు అధ్యక్షతన సమావేశం జరుగుతుందని సభ్యులకు నోటీసులు పంపనున్నట్లు సమాచారం. డీసీఎంఎస్‌లో ఏడుగురు పాలక వర్గ సభ్యులు ఉండగా వీరిలో చైర్మన్ ఒక వర్గంగా మిగిలిన వారు మరో వర్గంగా ఉన్నట్లు తెలిసింది. చైర్మన్ పాలనా వ్యవహారాల్లో బయట వ్యక్తులకు ప్రాధాన్యం ఇస్తున్నట్లు సభ్యులు ఆరోపిస్తున్నారు. కోడిగుడ్ల సరఫరాకు సంబంధించిన అంశం కూడా వీరి మధ్య విభేదాలకు కారణమని సమాచారం. ఈ క్రమంలో నెల క్రితం జరిగిన పాలక వర్గ సమావేశానికి మెజార్టీ సభ్యులు హాజరు కాలేదు. కోరం లేకపోవడంతో సమావేశాన్ని వాయిదా వేశారు. రెండు రోజుల క్రితం సమావేశాన్ని నిర్వహించగా సభ్యులు అజెండాను తిరస్కరించారని తెలిసింది. ఈ పరిస్థితుల్లో డీసీఎంఎస్ వైస్ చైర్మన్ నాగయ్య ఓ కీలక నేతతో సమావేశం అవడం ప్రాధాన్యం సంతరించుకుంది. ఆరుగురు పాలక వర్గ సభ్యులు మంగళ- బుధవారాల్లో గుంటూరులో భేటీ కానున్నట్లు సమాచారం. 2013 నుంచి ఇప్పటి వరకు డీసీఎంఎస్‌లో జరిగిన లావాదేవీలను చర్చించడానికి ఈ అంశాన్ని అజెండాలో చేర్చాలని జీఎంకు రిక్విజేషన్ నోటీసు అందజేసినా అజెండాల్లో ఆ అంశాన్ని చేర్చడంలేదని సభ్యులు ఆగ్రహం వ్యక్తం చేశారు. అందువల్లే పాలకవర్గ సమావేశాలకు గైర్హాజరువుతున్నటు వారు తెలుపుతున్నారు.



నంద్యాల ఉప ఎన్నికలలో టీడీపీ ఘనవిజయం సాధించటంపై టీడీపీ నాయకుడు రంగబాబు ముఖ్యమంత్రి చంద్రబాబుని కలిసి సోమవారం శుభాకాంక్షలు తెలిపారు. ఈసందర్భగా ముఖ్యమంత్రిని శాలువాతో రంగబాబు సత్కరించారు. ఈ కార్యక్రమంలో గురజాల ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు, ఎమ్మెల్సీ డొక్కా మాణిక్య వరప్రసాద్, రైల్వే బోర్డు మెంబర్ కనుమూరి బాజీ చౌదరిలు పాల్గొన్నారు.

ఖేల్.. జిగేల్

- క్రీడలకు పెద్దపీట వేస్తున్న ప్రభుత్వం
- వర్సిటీలో అత్యద్భుతంగా సింథటిక్ ట్రాక్
- గత నెలలో ఏఎన్‌యూలో జాతీయ అథ్లెటిక్స్ నిర్వహణ
- విజేతలకు ప్రోత్సాహకాలు
- నేడు జాతీయ క్రీడా దినోత్సవం

గుంటూరు (క్రీడలు)

నవ్యాంధ్ర రాజధానిలో క్రీడలకు పెద్దపీట వేసేందుకు ప్రభుత్వం సంకల్పంతో ఉంది. అంతర్జాతీయ ప్రమాణాలతో ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయంలో ఏర్పాటుచేసిన సింథటిక్ ట్రాక్‌పై గత నెలలో 57వ జాతీయ, అంతర్ రాష్ట్ర సీనియర్ అథ్లెటిక్స్ పోటీలు విజయవంతంగా జరగడమే ఇందుకు ఉదాహరణ. అమరావతి చరిత్రలో సింథటిక్ ట్రాక్‌పై క్రీడోత్సవాలు జరగటం ఇదే తొలిసారి. ఇదే స్ఫూర్తితో 2019 జాతీయ క్రీడలు నిర్వహించడానికి వేదికగా నవ్యాంధ్ర రాజధాని అమరావతిలో నిర్వహించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రణాళికలు సిద్ధం చేస్తోంది. జాతీయ స్థాయిలో స్టేడియాలు నిర్మించడానికి కావాల్సిన నిధులను సమకూర్చే పనులో ప్రభుత్వం ఉంది. క్రీడలకు పెద్దపీట వేయడంతో పాటు నిపుణులైన శిక్షకులతో పాటు క్రీడాకారులను తయారు చేయానికి తీసుకోవాల్సిన చర్యలను ముమ్మరంగా చేస్తోంది. ఇందులో భాగంగానే పీవీ సింధు మెడల్ సాధించగానే సీఎం ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ప్రోత్సాహకాలను అందించారు. బ్యాడ్మింటన్ శిక్షకుడు పుల్లెల గోపీచంద్‌కు భూమి కేటాయించడం కూడా ఇందులో భాగమే.

హాకీ మాంత్రికుడు ధ్యాన్‌చంద్

హాకీ అంటే భారత్.. భారత్ అంటే హాకీ అని గుర్తింపును సాధించి పెట్టిన ధ్యాన్ చంద్ పుట్టినరోజును పురస్కరించుకుని ఆగస్టు 29న జాతీయ క్రీడా దినోత్సవాన్ని నిర్వహిస్తున్నారు. ఉత్తరప్రదేశ్‌లోని అలహాబాద్‌లో 1905 ఆగస్టు 29న జన్మించిన ధ్యాన్‌చంద్‌కు చిన్ననాటి నుంచి హాకీ క్రీడ అంటే ప్రాణం. హాకీ స్టిక్ అతని చేతిలో మంత్రదండంగా మారిపోతుంది. బంతిపై నియంత్రణ, డ్రిబ్లింగ్ చాతుర్యం, పాసింగ్‌లో అసాధారణ నైపుణ్యం, ఉత్తమ ప్రతిభ కలిపి ధ్యాన్‌చంద్ హాకీ మాంత్రికుడిగా చేశాయి. 1928లో ఆమ్‌స్టర్‌డాంలో జరిగిన పోటీలో భారత హాకీ జట్టుకు బంగారు పతకం సాధించడం ప్రారంభమైంది. ఆ ఫైనల్ పోటీలో ఫార్వర్డ్ ఆటగాడుగా ఎంపికైన ధ్యాన్‌చంద్ భారత్ - హాలాండ్ మ్యాచ్‌లో 3-0 గోల్స్ తేడాతో విజయ కేతనం ఎగురవేశారు. 1936లో లాస్ ఎంజిల్స్‌లో జరిగిన పోటీలో ధ్యాన్ చంద్ 8 గోల్స్ చేయగా తమ్ముడు రూప్‌చంద్ 10 గోల్స్ చేశారు. ధ్యాన్ చంద్ ఆటకు ముగ్ధుడైన జర్మనీ నియంత హిట్లర్ ధ్యాన్‌చంద్‌ను జర్మనీలో స్థిరపడితే కల్నల్ హోదా ఇస్తామని కోరినా.. తన మాతృదేశాన్ని వీడనని చెప్పారు.

ఏఎన్‌యూ: రాష్ట్రాన్ని క్రీడల హబ్‌గా మార్చే లక్ష్యంతో సీఎం చంద్రబాబునాయుడు దూరదృష్టితో ఏఎన్‌యూకు నిధుల వర్షం కురిపించారు. దాదాపు రూ.27.60 కోట్లు మౌలిక వసతుల కల్పనకు రాష్ట్ర ప్రభుత్వం కేటాయించింది. దానికి అనుగుణంగా కేంద్రం, వర్సిటీ అంతర్గత నిదులతో మరిన్ని క్రీడా సదుపాయాలును కల్పిస్తున్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో 1992 సంవత్సరం హైదరాబాద్ గచ్చిబోలిలో జాతీయ గేమ్స్ జరగడం, సింథటిక్ ట్రాక్ ఏర్పాటు వంటి అంశాలు నాటి, నేటి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు హయాంలో జరిగింది. తాజాగా నవ్యాంధ్ర రాజధాని అమరావతిలోని ఏఎన్‌యూలో సింథటిక్ ట్రాక్ ఏర్పాటు, 57వ నేషనల్ ఇంటర్ స్టేట్ సీనియర్ అథ్లెటిక్ ఛాంపియన్ షిప్ పోటీలు జరిగాయి. కేంద్ర, యువజన, క్రీడల మంత్రిత్వ శాఖ సౌజన్యంతో రాష్ట్ర ప్రభుత్వం ఆర్థిక సహకారంతో రూపొందిన సింథటిక్ ట్రాక్ అమరావతి రాజధానిలో మణిహారంగా గుర్తింపు తెచ్చింది. 8 లైన్ల సింథటిక్ అథ్లెటిక్ ట్రాక్‌ను నేషనల్ బిల్డింగ్ కన్‌స్ట్రక్షన్, కార్పొరేషన్ లిమిటెడ్ (ఎన్‌బిసిసి) న్యూఢిల్లీ నిర్మించింది. సుమారు రూ.7 కోట్ల వ్యయంతో సింథటిక్ ట్రాక్ నిర్మాణం జరిగింది.


అమరావతికి మణిహారం సింథటిక్ ట్రాక్


హాకీ మాంత్రికుడు ధ్యాన్‌చంద్

అణుశక్తి వినాశనమే!

- నేడు అణు పరీక్షల వ్యతిరేక దినోత్సవం


అణు విధ్వంసానికి సంబంధించిన చిత్రాలు

బాపట్ల: అణుశక్తి అద్భుతమైనది.. వినాశకరమైనది కూడా..! అణుయుద్ధం కనుక సంభవిస్తే భూమిపై మానవాళి మనుగడే ప్రశ్నార్థకమవుతుంది. అయితే దేశాలు పోటీపడి అభద్రతాభావంతో అణ్వాయుధాలు పోగేసుకొంటున్నాయి. అమెరికావద్ద ఉన్న అణుశక్తితో ఒక్క భూగోళాన్నికాదు, మొత్తం సౌర మండలాన్ని ధ్వంసం చేయవచ్చు. అమెరికానే మొట్టమొదటి 1945 జూలై 16న న్యూమెక్సికోలో అణుపరీక్ష జరిపింది. 1949లో రష్యా, 1952లో ఇంగ్లాండు, 1960లో ఫ్రాన్స్, 1964లో చైనాలు అణుపరీక్షలు నిర్వహించాయి. అమెరికా మొత్తం 1,032 సార్లు పరీక్షలు జరిపింది. రష్యా 715సార్లు, ఫ్రాన్సు 210సార్లు అణుపరీక్షలు జరిపాయి. ఇప్పటికి ప్రపంచవ్యాప్తంగా మొత్తం 2వేల పైగా అణుపరీక్షలు జరిగాయి. అణుపరీక్షలతో భూగర్భ జలాలను కలుషితం చేస్తాయి. మానవుల ఆరోగ్యం, పర్యావరణంపై విపరీతమైన ప్రభావాన్ని చూపుతాయి. అణుధార్మిక కాలుష్యం వల్ల మానవులు కేన్సర్, చర్మ వ్యాధులు, కంటి వ్యాధులకు గురయ్యే అవకాశముంది. అణుపరీక్షల కోసం ప్రపంచ దేశాలు లక్షలాది కోట్ల రూపాయలు ఖర్చుపెడుతున్నాయి. దీనివల్ల ప్రయోజనం లేకపోగా, విపరీతమైన హాని జరుగుతున్నది. ప్రపంచవ్యాప్తంగా శాంతి కాముకులందరు ఈ అణుపరీక్షలను వ్యతిరేకించవలసి ఉంది. 1991 ఆగస్టు 29న కజకిస్తాన్ దేశం తన అణ్వాయుధ పరీక్షల కేంద్రాన్ని శాశ్వతంగా మూసివేసింది. అప్పటి నుంచి ఏటా ఆగస్టు 29వ తేదీని 'అణు పరీక్షల వ్యతిరేక దినోత్సవం'గా పాటించాలని ఐక్యరాజ్యసమితి పిలుపునిచ్చింది. భారతదేశం కూడా మొట్టమొదటి 1974లో తర్వాత 1998లో అణుపరీక్షలు నిర్వహించింది. వాజ్‌పేయి ప్రభుత్వం రాజస్థాన్ ఎడారిలోని పోఖ్రాన్‌లో అణుపరీక్షలు జరిపింది.

"గుసగుసల మసలు పసిగిసలయముల మసలెసగిన పదనిసల భాష...
పరవళ్ల వరదను పైకి రావద్దను గట్టుపై గల రావి చెట్టు భాష..
గంద్ర ఇసుక పక్క కడు మెత్తగా చేరి మంచి తెల్పెడు ఒంద్రు మట్టి భాష..
ఇచట అందదు లోతు ఎవరు రావద్దనీ ఎగిరి చెప్పడి చేప తెగల భాష...
వడిగ గిడిగ సందడిగ నానుడిగ సాగు బుడిబుడిబుడి సుడుల తిరుగుడుల భాష..
కాలచక్రమిపుడు నమస్కారమనగా తిరుగు లేకుండా తిరుగు నా తెలుగు భాష..
అక్షరాక్షరమందు ఆ సరస్వతి రూపు ప్రత్యక్షమొనరించు నా ప్రథమ భాష.."

'తెలుగదేలయన్న దేశంబు తెలుగేను..
తెలుగు వల్లభుండ తెలుగొకండ
ఎల్లనారు వినగ ఎరుగవే బాసాడి
దేశ భాషలందు తెలుగు లెస్స'..
- ఆంధ్రభోజుడు
శ్రీకృష్ణదేవరాయలు

తేనెలూరు తెలుగు



తెలుగు వెలుగుకు ఢోకా లేదంటూ తెలుగు భాష కమ్మదనాన్ని చాటి చెప్పిన పద్యమిది. నేడు తెలుగు భాషా దినోత్సవం సందర్భంగా ఆంధ్రజ్యోతి ప్రత్యేక కథనం.

- పిల్లలకు నేర్పితేనే భాష సజీవం
- ప్రభుత్వ కార్యాలయాల్లోనూ తెలుగుకి ప్రాధాన్యం ఇవ్వాలి
- తెలుగు భాషా ప్రేమికుల పిలుపు
- నేడు తెలుగు భాషా దినోత్సవం

(ఆంధ్రజ్యోతి, గుంటూరు)

తెలుగమ్మ.. తెలుగమ్మ నీకు వేనవేల దండాలోయమ్మ.. అంటూ కవుల నీరాజనాలందుకున్న తెలుగు భాష తేనె కన్నా తియ్యనైనది. ఖండ ఖండాంతరాల్లో జేజేలు అందుకున్న తెలుగు భాషకు శతాబ్దాల చరిత్ర ఉంది. వెన్నకన్న మెత్తనైన తెలుగు భాష వర్తమానంలో పతనావస్థ అంచులపై వేలాడుతోంది. తెలుగు వెలుగులు మసకబారకుండా చూడాల్సిన బాధ్యత ప్రతి తెలుగు వాడిపై ఉంది. తెలుగు భాష కోసం విశేష కృషి చేసిన గిడుగు రామ్మూర్తి పంతులు జయంతిని పురస్కరించుకుని ఏటా ఆగస్టు 29 తెలుగు భాషా దినోత్సవాన్ని జరుపుతున్నారు.

తెలుగు భాషను ఇటాలియన్ ఆఫ్ ది ఈస్ట్ అంటారు. కారణం ఇటాలియన్ తర్వాత ఎక్కువ అచ్చులున్న భాష తెలుగే. అంత గొప్పది కాబట్టే విదేశీయుడైన సీపీ బ్రౌన్ దొర తెలుగును నేర్చుకోవడమే కాకుండా నిఘంటువు కూడా రాశారు. మన పిల్లలకు సంస్కృతి, సంప్రదాయాలను తెలియజేయాలంటే ముందుగా వారికి మన తెలుగు భాషపై అభిమానం ఏర్పడేటట్లు చేయాలి. పిల్లలకు నైతిక విలువలు, నీతి సూక్తులు చెప్పాలంటే తెలుగులో ఎన్నో పద్యాలు, కథలు ఉన్నాయి. ఎంతో మంది మేధావులు తమ అనుభవాన్ని రంగరిస్తూ ఎన్నో రచనలు చేశారు. వీటన్నింటినీ అర్థమయ్యేట్లు చెబితే వారిలో మానసిక వికాసం జరుగుతుంది. అలానే పాఠశాలల్లో కూడా తెలుగుపై నిర్లక్ష్య ధోరణి వీడాలి. ఇక్కడే పిల్లలకు మాతృభాషపై బలమైన పునాది నిర్మించాలి. మాతృభాషలో పట్టు ఉన్నవారికి సృజనాత్మకత శక్తి కూడా ఎక్కువగా ఉంటుందని అనేక సందర్భాల్లో నిరూపితమైంది. పాలకులు కూడా సరైన నిర్ణయాలు తీసుకోవాలని సూచనలు వస్తున్నాయి. తెలుగును బతికించాలి ఇది భాషా ప్రేమికుల పిలుపు. సాక్షాత్తు ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు రెండ్రోజుల క్రితం తెలుగు భాషను కాపాడుకుందామని పిలుపునిచ్చిన విషయం తెలిసిందే.


గిడుగు రామమూర్తి

ప్రాధాన్యం కల్పించాలి..

తెలుగుభాషకు వాడుకలో ప్రాధాన్యం కల్పించాల్సిన అవసరం ఉందన్నది పెద్దల మాట. నేడు అనేక కార్యాలయాల్లో ఆంగ్లం మినహా మిగిలిన భాషల ఊసెత్తని పరిస్థితి నెలకుంది. దరఖాస్తుల మొదలు అన్నింటా ఆంగ్లంలోనే ఉంటున్నాయి. అధికారుల ఇంగ్లీషు ఎంత వరకు అంటే వారి పరిధిలో మాత్రమే ఉంటుంది. పోలీస్‌స్టేషన్‌లో రైటర్ ఫిర్యాదు అంతటినీ ఆంగ్లంలోనే టైప్ చేస్తున్నారు. వారు అందులో పండితులా అంటే వారి ఆంగ్ల భాషా ప్రావీణ్యం అంత వరకే. బ్యాంకులు, ప్రభుత్వ కార్యాలయాలు అన్నింటా వారి ఆంగ్ల ప్రావీణ్యం వారి వరకే పరిమితమవుతుంది. ఇతరులతో మాట్లాడాల్సి వస్తే మాత్రం అంతకు మించి ఒక్క ముక్క రాదు. అయినా అన్ని కార్యాలయాల్లో రాత కోతలన్నీ ఆంగ్లంలోనే సాగుతున్నాయి. ఇలా కాకుండా తెలుగులోనే రాత కోతలు జరిగేలా చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉంది. ఇలా వాడుకలోనూ తెలుగుకు ప్రాధాన్యం కల్పిస్తే నిజంగా తెలుగు వెలుగుకు ఢోకా ఉండదు.



తేట తెలుగే మేటి..!

మనసు భావమునకు అక్షరమిచ్చు
హృదయరాగమును మాటలుగ కూర్చు
అన్యభాషలలోన అచ్చ తెలుగే మేటి
తేట తెలుగుకన్న ఇలను లేదు సాటి

పసిడి పలుకు తెలుగు


అమృతము గాదె అన్య భాషలకన్న
తియ్యదనము కలదె తెలుగుకన్న
దేశమందు పిలుపులో ఎన్ని భాషలున్న
మిన్నలేదెందు పసిడి పలుకు తెలుగుకన్న

అఆఇఈ

అమృతమును తలపించు
ఆనందమును మది కురిపించు
ఇంతకన్న మధురమైన భాష ఏది
ఈ తియ్యనైన తెలుగుకు సాటి మరేది

- తాతినేని తులసీమోహన్
పెదకాకాని

దారి కనుక్కోండి



జంబ్లింగ్ వర్డ్స్

1. LBIL ▶ ....
2. DEIS ▶ ....
3. WLLA ▶ ....
4. DERI ▶ ....

జంతర్ మంతర్

1. బంనుఅధం ▶ ....
2. తరంనిరం ▶ ....
3. లపాొపాడి ▶ ....
4. చపందార ▶ ....

మీకు తెలుసా?



ఇంగ్లాండ్‌కు 600 ఏళ్లపాటు 'ఫ్రెంచ్' అధికార భాషగా కొనసాగింది.

టంగ్ ట్విస్టర్స్

1. A big black bug bit a big black bear and made the big black bear bleed blood.
2. Larry Hurley, a burly squirrel hurler, hurled a furry squirrel through a curly grill.
3. The king would sing, about a ring that would go ding.
4. National Sheepshire Sheep Association

ఔనా!



కవలలకు కూడా వేలిముద్రలు ఒకేలా ఉండవు.

సూక్తి

ఏ పనిలోనైనా అత్యుత్తమ ప్రదర్శన చూపించు. అప్పుడు ఒక విజయం మరో విజయానికి పునాదిగా నిలుస్తుంది.

ఆకాశమే హద్దుగా..



నిండైన ఆత్మవిశ్వాసంతో.. ఏదైనా చేయగలను.. ఎప్పటికైనా సాధించగలను అని అడుగు ముందుకు వేస్తే... విధి వెక్కిరించినా.. సంకల్పంతో అనుకున్నది సాధిస్తే.. ఈ ప్రపంచమే నీకు సలామ్ చేస్తుంది. సమాజం కీర్తిస్తుంది. ప్రతి ఒక్కరూ నిన్ను చూసి స్ఫూర్తి పొందుతారు. పుట్టుకతోనే రెండు చేతులు లేకపోయినా ఏనాడూ అధైర్యపడలేదా చిన్నారి. వెనక్కి తిరిగి చూసుకోలేదు. ఐదేళ్లకే సైకిల్ నేర్చుకుని ఔరా అనిపించుకుంది రూత్ ఎల్లిన్ ప్రాంకే.



ఆమె పేరు రూత్ ఎల్లిన్ ప్రాంకే. పుట్టుకతోనే చేతులు లేవు. కానీ ఆ చిన్నారిలో పట్టుదల మాత్రం కొండంత ఉంది. ఏదైనా చేయగలను అనే ఆత్మవిశ్వాసం ఆమె సొంతం. అందరిలానే తాను అన్ని పనులు చేసుకోగలదు. బ్రష్ చేసుకుంటుంది, బొమ్మలకు రంగులేస్తుంది, హోంవర్క్ అయితే సరేసరి! అన్నం కూడా తింటుంది. ఇటీవలే తాను సైకిల్ రైడ్ చేయడం కూడా నేర్చుకుంది. వైద్యులు ప్రత్యేకంగా రూపొందించిన 'బ్రేసెస్' ఆధారంగా రూత్ సైకిల్ హ్యాండిల్ చేస్తుంది. అమెరికాలోని మిన్నసోటాలో రూత్ కుటుంబం ఉంటుంది.

రూత్ సంకల్పానికి ఆమే కారణం

జెస్సికా కాక్స్‌కు కూడా పుట్టుకతోనే రెండు చేతులు లేవు. జీవితంలో ఎన్నో అవరోధాలు దాటి తనకంటూ ఓ స్థానం సంపాదించుకున్న ధీర వనిత ఆమె. ప్రపంచంలోనే తొలి 'ఆర్మ్‌లెస్ ఎయిరోప్లేన్ పైలట్'గా చరిత్ర సృష్టించింది. గ్రాడ్యుయేట్ డిగ్రీతో పాటు, తైక్వాండోలో బ్లాక్ బెల్ట్ సాధించింది. మోటివేషన్ స్పీకర్‌గా ఎంతోమందిలో స్ఫూర్తినింపుతోంది. 'దివ్యాంగుల'కు మెంటర్‌గా వ్యవహరిస్తోంది. పియానో అద్భుతంగా ప్లే చేస్తుంది. జెస్సికా జీవితకథ 'రైట్ ఫుటెడ్' పేరుతో డాక్యుమెంటరీగా వచ్చింది. రూత్ తల్లి కర్లీన్ 'జెస్సికా' గురించి చెప్పడంతో రూత్ ఆలోచనల్లో ఎంతో మార్పు వచ్చింది. ఆ చిన్నారి ఆ రోజు నుంచి జెస్సికాను కలవాలని ఉవ్విళ్లూరింది.


కల ఫలించింది.



కర్లీన్ తన కూతురు కోరిక తీర్చడానికి జెస్సికా గురించి గూగుల్‌లో ఎంతో శోధించింది. జెస్సికా ఫేస్‌బుక్ అకౌంట్ తెలుసుకుని తనతో మాట కలిపింది. తన కూతురు పరిస్థితి గురించి జెస్సికాకు వివరించింది. ఆ చిన్నారి కోరికనూ తెలియజేసింది. రూత్‌ను కలవడానికి జెస్సికా గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. అంతే కూతురిని తీసుకుని కర్లీన్ అరిజోనాకు బయలుదేరింది. రూత్ కల ఫలించే సమయం రానే వచ్చింది. రూత్‌కు వంద అడుగుల దూరంలో జెస్సికా నిలుచుంది. ఒకరినొకరు చూసుకున్న ఆ ఇద్దరూ కొన్ని సెకన్ల పాటు నిశ్శబ్దంగా ఉండిపోయారు. రూత్, జెస్సికా దగ్గరికి ఆప్యాయంగా పరుగెత్తింది. చేతులు లేకపోతేనేం.. ప్రేమతో ఇద్దరూ ఆలింగనం చేసుకున్నారు. ఈ ఫొటో నెట్‌లో ప్రస్తుతం వైరల్‌గా మారింది.

'రూత్‌ను చూడగానే నా చిన్నతనం గుర్తుకు వచ్చింది. నన్ను నేను మరోసారి తనలో చూసుకున్నాను. ఎంతో దూరం ప్రయాణించి నన్ను కలవడానికి వచ్చారు. ఆ ప్రేమను మాటల్లో చెప్పలేను. రూత్‌ను నాతో ఎంతో ఆప్యాయంగా మాట్లాడింది. "నువ్వు నడిపే ఎయిర్‌ప్లేన్ ఏదీ" అని అడిగింది. వెంటనే తనను అక్కడికి తీసుకువెళ్లాను. అది చూసి రూత్ ఎంతో ఆనందించింది.'

- జెస్సికా కాక్స్



నవ్వుల్ నవ్వుల్

శ్రీధర్ : అలా వర్షంలో తడిసి వచ్చేకంటే ఓ గొడుగు కొనుక్కొని రావచ్చు కదా!

మిస్టర్ మేధావి : కొన్నాను. కొత్తది కదా.. తీస్తే తడిసిపోతుందని... వాడలేదు.

శ్రీధర్ : !!!!!!!!

చెప్పగలరా?

చీరలో ఉన్నా కానీ
మూరలో లేను
కరువులో ఉన్నా కానీ
ఎరువులో లేను
తాటిలో ఉన్నా కానీ
తారులో లేను
అయితే ఇంతకీ నేనెవర్నో
చెప్పగలరా?

జవాబులు

చెప్పగలరా? : చీకటి

జంతర్‌మంతర్:
1. అనుబంధం 2. నిరంతరం
3. పాలపొడి 4. పంచదార

జంబ్లింగ్ వర్డ్స్:
1. BILL 2. SIDE
3. WALL 4. RIDE

చుక్కలు కలపండి



ఒక పదార్థ అయస్కాంతీకరణ అవధిని ఏమంటారు?

అయస్కాంతత్వం

1. కిందివాటిలో ఫెర్రో అయస్కాంత పదార్థాలు కానివి ఏవి ?
ఎ) లోహాలు బి) ఘన
సి) వాయు డి) మిశ్రమ లోహాలు
2. అయస్కాంతం చుట్టూ అయస్కాంతత్వం-----
ఎ) ఏక మితీయం బి) త్రిమితీయం
సి) ద్విమితీయం డి) పైవేవీకావు
3. ఒక సమదైశిక యానకంలో B, μ_0, H, M ల మధ్య ఉన్న సంబంధం?
ఎ) $H = \mu_0[B + M]$ బి) $M = \mu_0[B + H]$
సి) $B = \mu_0[H + M]$ డి) $B - M = \mu_0 H$
4. అయస్కాంత అభివాహాన్ని ఏ ప్రమాణంలో కొలుస్తారు?
ఎ) ఆంపియర్/ మీటర్ బి) ఆంపియర్ - మీటర్
సి) వెబర్ డి) న్యూటన్ - ఆంపియర్ /మీటర్
5. సర్వ సమానాలైన మూడు దండయస్కాంతాలను ఒక త్రిభుజంగా అమర్చారు. ఒక్కోదానికి M అయస్కాంత భ్రామకం ఉంది. ఒక అయస్కాంత ఉత్తర ధృవాన్ని తరవాతి దాని దక్షిణ ధృవంతో కలిసేటట్లుగా అమరిస్తే ఫలిత అయస్కాంత భ్రామకం?
ఎ) 0 బి) $\sqrt{3}$ M సి) 3 M డి) $\sqrt{2}$ M
6. 400 యూనిట్ల అయస్కాంత భ్రామకం ఉన్న ఒక దండయస్కాంతాన్ని రెండు ముక్కలుగా విభజించారు. అయితే ఇపుడు ఒక్కో ముక్క అయస్కాంత భ్రామకం ఎంత?
ఎ) 100 బి) 200 సి) 300 డి) 400
7. ఒక దండయస్కాంతంలో తటస్థ బిందువులు, దాని మధ్య లంబరేఖ మీద లభించాలంటే దాని ఉత్తర ధృవాన్ని ఉంచాల్సిన భూమి ధృవం?
ఎ) ఉత్తరం బి) దక్షిణం సి) తూర్పు డి) పడమర
8. రెండు అయస్కాంత బలరేఖలు--------
ఎ) ఒక చోట కలుసుకోవాలి
బి) ఒకదానినొకటి ఖండించుకోవు
సి) ఎప్పుడూ సమాంతరంగా ఉండాలి
డి) లంబంగా ఉండాలి
9. అయస్కాంత ససెప్టిబిలిటి ఉష్ణోగ్రత మీదగానీ, అనువర్తిత అయస్కాంత క్షేత్రం మీదగానీ ఆధారపడని పదార్థం?
ఎ) పారా అయస్కాంత బి) ఫెర్రో అయస్కాంత
సి) డయా అయస్కాంత డి) అనయస్కాంత
10. M అయస్కాంత భ్రామకం ఉన్న ఒక దండయస్కాంతాన్ని అర్ధ వృత్తాకారంగా వంచినపుడు దాని అయస్కాంత భ్రామకం------
ఎ) M/π బి) $M/2\pi$ సి) $4M/\pi$ డి) $2M/\pi$
11. అయస్కాంతత్వానికి అసలైన పరీక్ష?
ఎ) వికర్షణ బి) ప్రేరణ
సి) ఆకర్షణ డి) ఏకస్పర్శ
12. ఒక సాధారణ ఇనుప ముక్కలో-----
ఎ) అయస్కాంత ద్వి ధృవాలు ఒక నియమిత దిశలో అమరి ఉంటాయి
బి) అయస్కాంత ద్వి ధృవాలు క్రమరహితంగా అమరి ఉంటాయి
సి) అయస్కాంత ద్వి ధృవాలు ఉండవు
డి) పైవేవీకావు
13. అయస్కాంతీకరణ తీవ్రతకు అయస్కాంతీకరణ క్షేత్ర తీవ్రతకు గల నిష్పత్తి?
ఎ) ప్రవేశ్యశీలత బి) అయస్కాంత తీవ్రత
సి) ససెప్టిబిలిటి డి) అయస్కాంత ప్రేరణ
14. దండయస్కాంతం మధ్య లంబరేఖ మీద అయస్కాంత ప్రేరణ-----
ఎ) $B = (\mu_0/4\pi)(2M/d^3)$
బి) $B = (\mu_0/2\pi)(M/d^3)$
సి) $B = (\mu_0/2\pi)(2M/d^3)$
డి) $B = (\mu_0/4\pi)(M/d^3)$
15. లోడ్ స్టోన్స్ అంటే?
ఎ) ఇనుప ఖనిజాలు బి) వజ్రాలు
సి) ఆకర్షణ గల పదార్థాలు డి) బొగ్గు
16. విద్యుదయస్కాంతం తయారు చేయడానికి ఉపయోగించే పదార్థం?
ఎ) మెత్తని ఇనుము బి) గట్టి ఇనుము
సి) నికెల్ డి) పాస్ఫర్ బ్రాంజ్
17. కింది వాటిలో భిన్నంగా ఉన్న పదార్థం?
ఎ) నికెల్ బి) కోబాల్ట్
సి) క్రోమియం డి) ఉక్కు
18. ఆకర్షించే స్వభావం గల ఇనుప ఖనిజం?
ఎ) మాగ్నటైట్ బి) మాగ్నసైట్
సి) హెమటైట్ డి) డోలమైట్
19. శూన్యంలో అయస్కాంత ప్రవేశ్య శీలత(μ_0) = ----- హెన్రీ/ మీటర్
ఎ) $4\pi \times 10^{-7}$ బి) $4\pi \times 10^{7}$
సి) $2\pi \times 10^{-7}$ డి) 10^{-7}
20. ఒక పదార్థ అయస్కాంతీకరణ అవధిని ఏమంటారు?
ఎ) ప్రవేశ్య శీలత బి) అయస్కాంత సంతృప్తత
సి) రిటెంటివిటి డి) అయస్కాంతత్వం
21. I, V, H ల మధ్య సంబంధం?
ఎ) $H = I + V$ బి) $H^2 = I^2 + V^2$

పోటీ పరీక్షల ప్రత్యేకం - ఫిజిక్స్

సి) $I^2 = H^2 + V^2$ డి) $V^2 = I^2 + H^2$
22. ఏదైనా ఒక వైశాల్యంలో ఉన్న అయస్కాంత బలరేఖల సంఖ్య------
ఎ) అయస్కాంత ప్రేరణ
బి) అయస్కాంత అభివాహం
సి) అయస్కాంత క్షేత్ర తీవ్రత
డి) అయస్కాంత అభివాహ సాంద్రత
23. ఒక అయస్కాంత ధృవం, మరో అయస్కాంత ధృవాన్ని ఆకర్షించే లేదా వికర్షించే స్వభావాన్ని ఏమంటారు?
ఎ) ధృవసత్వం బి) అయస్కాంతత్వం
సి) అయస్కాంతీకరణం డి) ప్రవేశ్యశీలత
24. ఒక ధృవం నుంచి ఒక మీటర్ దూరంలో ఉన్న మరో సర్వ సమాన ధృవం 10^{-7} న్యూటన్ల బలంతో వికర్షిస్తే ఆ ధృవం ధృవసత్వం?
ఎ) 10^{-7} ఆంపియర్ - మీటర్
బి) 10^{7} ఆంపియర్ - మీటర్
సి) 1 ఆంపియర్ - మీటర్
డి) $1/10^4$ ఆంపియర్ - మీటర్
25. శూన్యంలో విలోమ వర్గ నియమం------
ఎ) $F = (\mu/4\pi)(m_1 m_2/r^2)$
బి) $F = (\mu_0/4\pi)(m_1 m_2/r^2)$
సి) $(4\pi/\mu)(m_1 m_2/r^2)$
డి) $F = m_1 m_2/r^2$
26. ఒక ప్రదేశంలోని భూ అయస్కాంత క్షేత్రాన్ని నిర్ణయించే రాశులు
ఎ) భూ అయస్కాంత అయస్కాంత రాశులు
బి) భూ అయస్కాంత మూల రాశులు
సి) భూ అయస్కాంత దిశా రాశులు
డి) భూ అయస్కాంత ఉప రాశులు
27. భూమి లోపల ఊహించిన దండయస్కాంత ఉత్తర ధృవం ఏ భౌగోళిక దిశ వైపు ఉంటుంది?
ఎ) ఉత్తరం బి) దక్షిణం సి) తూర్పు డి) పడమర
28. అయస్కాంతంలో అయస్కాంతత్వం ఎక్కువగా ఉండే ప్రదేశం?
ఎ) ధృవాల వద్ద బి) మధ్యలో
సి) కేంద్రం వద్ద డి) పైవన్నీ
29. అయస్కాంత భ్రామకం ఎస్ఐ ప్రమాణం
ఎ) ఆంపియర్ - మీటర్ బి) ఆంపియర్ / మీటర్
సి) ఆంపియర్ / మీటర్ ^{2}
డి) ఆంపియర్ - మీటర్ ^{2}
30. ఆంధ్రప్రదేశ్‌లో B_0 విలువ?
ఎ) 0.25×10^{-4} టెస్లా బి) 0.39×10^{-4} టెస్లా
సి) 0.29×10^{-4} టెస్లా డి) 0.35×10^{-4} టెస్లా
31. కింది వానిలో యానకం ఆధారపడనిది?
ఎ) అయస్కాంత ప్రేరణ
బి) అయస్కాంత క్షేత్ర తీవ్రత
సి) విలోమ వర్గ నియమం డి) పైవేవీకావు


శీలం దేవేందర్‌రెడ్డి
సీనియర్ ఫ్యాకల్టీ

32. ధృవసత్వం m, పొడవు 2l గల దండయస్కాంత భ్రామకం M ?
ఎ) m/2l బి) m x 2l
సి) 2l/m డి) 2m/l
33. భౌగోళిక ఉత్తర ధృవాన్ని చూస్తున్న ఒక దండయస్కాంత దక్షిణ ధృవం వల్ల ఏర్పడే తటస్థ బిందువుల సంఖ్య?
ఎ) 1 బి) 3 సి) 2 డి) 4
34. తటస్థ బిందువులు దండయస్కాంత మధ్య బిందువు 'o' నుంచి అక్షీయ రేఖపై 'd' దూరంలో ఉన్నపుడు అయస్కాంత భ్రామకం-----
ఎ) $M = 390 d^3$ ఆంపియర్ - మీటర్^{2}
బి) $M = 250 d^3$ ఆంపియర్ - మీటర్^{2}
సి) $M = 210 d^3$ ఆంపియర్ - మీటర్^{2}
డి) $M = 195 d^3$ ఆంపియర్ - మీటర్^{2}
35. స్వేచ్ఛగా వేలాడదీసిన దండయస్కాంతం సూచించే దిక్కులు?
ఎ) తూర్పు- పడమర బి) ఉత్తరం - దక్షిణం
సి) ఉత్తరం - తూర్పు డి) దక్షిణం - పడమర
36. 1 టెస్లా = -------గాస్
ఎ) 10^7 బి) 10^{-7} సి) 10^4 డి) 10^{-4}
37. అయస్కాంత వికర్షణకు లోనయ్యే పదార్థాలు?
ఎ) కాపర్ బి) బిస్మత్ సి) ఇనుము డి) ఎ, బి
38. అయస్కాంత ధృవాల ధృవసత్వాలు ఎలా ఉంటాయి?
ఎ) అసమానంగా
బి) కొన్ని సమానంగా, మరికొన్ని అసమానంగా
సి) సమానంగా డి) ఏదీకాదు
39. సాపేక్ష ప్రవేశ్య శీలత ప్రమాణాలు?
ఎ) హెన్రీ/ మీటర్ బి) హెన్రీ మీటర్
సి) ఉండవు డి) ఏదీకాదు
40. ఇనుప కడ్డీని అయస్కాంతంగా మారిస్తే దాని పొడవు?
ఎ) కొద్దిగా పెరుగుతుంది బి) పెరిగి తగ్గుతుంది
సి) కొద్దిగా తగ్గుతుంది డి) మారదు
41. భూమి భౌగోళిక అక్షానికి, అయస్కాంత అక్షానికి మధ్య గల కోణం?
ఎ) అవపాతం బి) దిక్పాతం
సి) అనుపాతం డి) క్షేత్ర తీవ్రత
42. భూ అయస్కాంత క్షేత్రం భూమి ఉపరితలం నుంచి ఎంత ఎత్తు వరకు విస్తరించి ఉంటుంది?
ఎ) 2,58,000 కి.మీ. బి) 2,85,000 కి.మీ.
సి) 5,28,000 కి.మీ. డి) 8,20,000 కి.మీ.
43. ఒకే అవపాతం గల ప్రాంతాలను కలుపుతూ గీసిన రేఖలను ఏమంటారు?
ఎ) ఐసోబార్లు బి) ఐసోక్లినిక్
సి) ఐసోగోనిక్ డి) ఐసోటోన్
44. పరమ శూన్య ఉష్ణోగ్రతను కొలిచేందుకు ఉపయోగించే అయస్కాంత ఉష్ణోగ్రత మాపకంలో దేనిని వాడతారు?
ఎ) నియాన్ బి) పాదరసం
సి) ద్రవస్థితిలోని హీలియం డి) ఆల్కహాల్
45. ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ జియో మేగ్నటిజం సంస్థ గల ప్రదేశం?
ఎ) బెంగళూరు బి) ముంబై
సి) ఢిల్లీ డి) చెన్నై
46. ఫెర్రైట్స్ అంటే?
ఎ) పారా అయస్కాంత పదార్థాలు
బి) ఫెర్రో అయస్కాంత పదార్థాలు
సి) డయా అయస్కాంత పదార్థాలు డి) ఎ, సి

సమాధానాలు

1) సి	9) సి	17) సి	25) బి	34) డి	43) బి
2) బి	10) డి	18) ఎ	26) బి	35) బి	44) సి
3) సి	11) ఎ	19) ఎ	27) బి	36) సి	45) బి
4) సి	12) బి	20) బి	28) ఎ	37) డి	46) బి
5) ఎ	13) సి	21) సి	29) సి	38) సి	
6) బి	14) డి	22) బి	30) బి	39) ఎ	
7) ఎ	15) సి	23) ఎ	31) బి	40) ఎ	
8) బి	16) ఎ	24) సి	32) బి	41) బి	
			33) సి	42) సి	

Jobs ఉద్యోగాలు

ఎల్ఐసి హౌసింగ్ ఫైనాన్స్

ఎల్ఐసి హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ - **అసిస్టెంట్స్, అసిస్టెంట్ మేనేజర్స్** పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది. **మొత్తం ఖాళీలు:** 264

అసిస్టెంట్ మేనేజర్

ఖాళీలు: 100 **ట్రైనింగ్ వ్యవధి:** ఏడాది
అర్హత: 60 శాతం మార్కులతో ఎంబిఏ ఉత్తీర్ణత + కంప్యూటర్ పరిజ్ఞానం ఉండాలి
వేతనం: నెలకు రూ.49,805

అసిస్టెంట్

ఖాళీలు: 164(తెలంగాణకు 5, ఆంధ్రప్రదేశ్‌కు 11 పోస్టులను కేటాయించారు)
ట్రైనింగ్ వ్యవధి: ఆరు నెలలు
అర్హత: 60 శాతం మార్కులతో డిగ్రీ ఉత్తీర్ణత + కంప్యూటర్ స్కిల్ ఉండాలి.
వయసు: జూలై 1 నాటికి 21 నుంచి 28 ఏళ్ల మధ్య ఉండాలి.
వేతనం: నెలకు రూ. 21,236
ఎంపిక: ఆన్‌లైన్ ఎగ్జామినేషన్, ఇంటర్వ్యూ, మెడికల్ ఎగ్జామినేషన్ ద్వారా
ఆన్‌లైన్ ఎగ్జామ్‌కు కాల్ లెటర్ డౌన్‌లోడింగ్: సెప్టెంబరు 26 నుంచి
ఆన్‌లైన్ ఎగ్జామ్: అసిస్టెంట్ మేనేజర్‌కు అక్టోబరు 10న, అసిస్టెంట్‌కు అక్టోబరు 12న
తెలుగు రాష్ట్రాల్లో పరీక్ష కేంద్రాలు: హైదరాబాద్, విజయవాడ, విశాఖపట్నం
దరఖాస్తు ఫీజు: రూ.500
ఆన్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ: సెప్టెంబరు 7
వెబ్‌సైట్: www.lichousing.com

ఇండియన్ కోస్ట్ గార్డ్

ఇండియన్ కోస్ట్ గార్డ్ - **నావిక్ (జనరల్ డ్యూటీ) 10 + 2** ఎంట్రీ పోస్టులకు దరఖాస్తులు కోరుతోంది.
అర్హత: కనీసం 50 శాతం మార్కులతో ఇంటర్ (మేథ్స్, ఫిజిక్స్) లేదా తత్సమాన పరీక్ష ఉత్తీర్ణులైన పురుషులు దరఖాస్తుకు అర్హులు.
వయసు: 18 నుంచి 22 ఏళ్ల మధ్య ఉండాలి
ఎంపిక: రాత పరీక్ష, ఫిజికల్ ఫిట్‌నెస్ టెస్ట్, మెడికల్ ఎగ్జామినేషన్ ద్వారా
పరీక్ష కేంద్రాలు: తెలుగు రాష్ట్రాల అభ్యర్థులకు సికింద్రాబాద్, విశాఖపట్నం కేంద్రాలను కేటాయించారు.
ఆన్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ: సెప్టెంబరు 4
వెబ్‌సైట్: www.joinindiancoastguard.gov.in

సిఎస్ఐఆర్ - సిఇఇఆర్ఐ

సిఎస్ఐఆర్ - సెంట్రల్ ఎలక్ట్రానిక్స్ ఇంజనీరింగ్ రీసెర్చ్ ఇన్‌స్టిట్యూట్ (సిఇఇఆర్ఐ) - కింది పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.
మొత్తం ఖాళీలు: 20

సైంటిస్ట్ **ఖాళీలు:** 16
వయసు: దరఖాస్తు నాటికి 32 ఏళ్ల మించరాదు
వేతనం: రూ.77178

సీనియర్ సైంటిస్ట్ **ఖాళీలు:** 2
వయసు: దరఖాస్తు నాటికి 37 ఏళ్ల మించరాదు
వేతనం: రూ.89832

ప్రిన్సిపల్ సైంటిస్ట్ **ఖాళీలు:** 2
వయసు: దరఖాస్తు నాటికి 45 ఏళ్ల మించరాదు
వేతనం: రూ.135090

అర్హత: సంబంధిత విభాగంలో ఎంఇ/ ఎంటెక్/ పిహెచ్‌డి పూర్తిచేసి ఉండాలి
ఎంపిక: అనుభవం, ఇంటర్వ్యూ ద్వారా
దరఖాస్తు ఫీజు: రూ.100
ఆసక్తిగల అభ్యర్థులు వెబ్‌సైట్‌లో ఇచ్చిన దరఖాస్తు ఫారం నమూనాను డౌన్‌లోడ్ చేసుకొని నింపి కింది చిరునామాకు పంపుకోవాలి
దరఖాస్తు స్వీకరణకు ఆఖరు తేదీ: సెప్టెంబరు 11
చిరునామా: Controller of Administration, CSIR - Central Electronics Engineering Research Institute, Pilani - 333031
వెబ్‌సైట్: www.ceeri.res.in

The new Chairman of Railway Board?

Current Affairs & GK



A. Ravi Prakash Reddy
Senior Faculty

1. Who is the winner of World Food Prize for 2017?
1) David Grossman
2) Alvin Carl Plantinga
3) Yves Meyer 4) Akinwumi Adesina
5) None of these

2. Find the correct statement?
1) Ram Nath Kovind is the 14th President of India, assumed office on 25 July 2017.
2) Venkaiah Naidu is the 13th Vice-President of India, assumed office on 11 August 2017.
3) Justice Dipak Mishra is the 45th Chief Justice of India, assumed office on 28 July 2017.
4) Achal Kumar Jyoti is the 21st Chief Election Commissioner of India, assumed office on 6 July 2017. 5) All of the above

3. Shanghai Cooperation Organisation (SCO) summit 2017 was held in Astana, Kazakhstan. Who is the President of Kazakhstan?
1) Nursultan Nazarbayev
2) Almazbek Atambayev
3) Emomali Rahmon
4) Shavkat Mirziyoyev 5) None of these

4. International Day Against Drug Abuse and Illicit Trafficking is observed on…
1) June 26 2) July 26 3) August 26
4) September 26 5) October 26

5. Which state government has launched an exclusive 24×7 helpline '181' for women?
1) Andhra Pradesh 2) Karnataka
3) Kerala 4) Tamil Nadu 5) Telangana

6. Which state chief minister has been chosen for the National Agriculture Leadership Award-2017 by the Indian Council of Food and Agriculture (ICFA) under the chairmanship of well known agriculture scientist Prof.M.S. Swaminathan?
1) Uttar Pradesh 2) Madhya Pradesh
3) Telangana 4) Maharashtra
5) Andhra Pradesh

7. The ONGC board recently approved the acquisition (51.11% equity stake) of which of the following public sector companies?
1) IOC 2) BPCL 3) HPCL 4) OIL 5) None

8. Who is the author of the book "I am HIV positive, so what"?
1) Ch.Pradip Kumar Singh
2) Jayanta Kalita 3) Arundhati Roy
4) Chetan Bhagat 5) Salman Rushdie

9. At present the number of Regional Rural Banks (RRBs) in India?
1) 36 2) 46 3) 56 4) 66 5) None of these

10. The winners of Rajiv Gandhi Khel Ratna Award for 2017?
1) Viswanathan Anand and Karnam Malleswari
2) Sachin Tendulkar and Mahendra Singh Dhoni
3) P.V.Sindhu and Dipa Karmakar
4) Jitu Rai and Sakshi Malik
5) Devendra Jhajharia and Sardara Singh

11. The first regional office of New Development Bank (NDB) was opened in..
1) Sao Paulo 2) Moscow 3) Mumbai
4) Shanghai 5) Johannesburg

12. Who is the Pakistan's new High Commissioner to India?
1) Shahid Khaqan Abbasi
2) Sohail Mahmood
3) Khawaja Muhammad Asif
4) Mamnoon Hussain
5) Khurram Dastgir Khan

13. The Government of India's Disin vestment Target for 2017-18?
1) Rs 42,500 crore 2) Rs 52,500 crore
3) Rs 62,500 crore 4) Rs 72,500 crore
5) None of these

14. The Andhra Pradesh Grameena Vikas Bank(APGVB) is a regional rural bank sponsored by….
1) State Bank of India 2) Andhra Bank
3) Syndicate Bank 4) Indian Bank
5) None of these

15. Which of the following countries is NOT a member of G7 group?
1) Germany 2) Britain 3) France
4) Italy 5) Sweden

16. Who is the winner of Men's Singles in 2017 Rogers Cup?
1) Alexander Zverev 2) Roger Federer
3) Pierre-Hugues Herbert
4) Nicolas Mahut 5) None of these

FOR ALL COMPETITIVE EXAMS

17. Match the following?

Summit	Hosting Place
A. G7 Summit 2017	(i) Taormina, Italy
B. G20 Summit 2017	(ii) Hamburg, Germany
C. SCO Summit 2017	(iii) Astana, Kazakhstan
D. APEC Summit 2017	(iv) Da Nang, Vietnam
E. BRICS Summit 2017	(v) Xiamen, China

	A	B	C	D	E
1)	(ii)	(iii)	(iv)	(v)	(i)
2)	(v)	(i)	(iii)	(ii)	(iv)
3)	(iv)	(ii)	(i)	(v)	(iii)
4)	(iii)	(iv)	(ii)	(i)	(v)
5)	(i)	(ii)	(iii)	(iv)	(v)

18. Which city will host the Summer Olympics in 2028?
1) Rio de Janeiro 2) Tokyo 3) Paris
4) Los Angeles 5) None of these

19. Who is Hun Sen?
1) The Prime Minister of Singapore
2) The Prime Minister of Australia
3) The Prime Minister of Bhutan
4) The Prime Minister of Cambodia
5) The Prime Minister of China

20. The new Chairman of Railway Board?
1) Suresh Prabhu 2) Ashwani Lohani
3) K.K.Venugopa 4) Achal Kumar Jyoti
5) Rajiv Kumar

21. Which of the following is the Super Regulatory Body and the idea to create was first mooted by the Raghuram Rajan Committee on Financial Sector Reforms in 2008?
1) Reserve Bank of India (RBI)
2) Securities and Exchange Board of India (SEBI)
3) Insurance Regulatory and Development Authority of India (IRDAI)
4) Pension Fund Regulatory and Development Authority (PFRDA)
5) Financial Stability and Development Council (FSDC)

22. Who occupies top place in the Forbes' list of highest paid female athletes of 2017, with $27 million in earnings between June 2016 and June 2017?
1) Serena Williams 2) Maria Sharapova
3) Venus Williams 4) Martina Hingis
5) Garbine Muguruza

23. World's largest Gold consuming country?
1) China 2) India 3) USA 4) Turkey
5) None of the above

24. Who resigns as MD & CEO of Infosys?
1) Vishal Sikka 2) U.B.Pravin Rao
3) Natarajan Chandrasekaran
4) Rajesh Gopinathan 5) None of these

25. Which of the following statements is correct regarding 2017 Global Retirement Index?
1) This Index is published by French asset management company Natixis Global.
2) Norway topped the list followed by Switzerland and Iceland.
3) India was ranked last at 43rd position.
4) The index ranks 43 countries on the basis of four factors viz. the material means to live comfortably in retirement (Material Well-being); access to quality health services (Health); access to quality financial services to help preserve savings value and maximize income (Finances) and a clean and safe environment (Quality of Life).
5) All of the above

26. Who is the President of Argentina?
1) Mauricio Macri 2) Michel Temer
3) Raul Castro 4) Michelle Bachelet
5) Enrique Pena Nieto

27. Which of the following statements is correct about Vice-President of India?
1) The Vice-President of India (article 63) is the second-highest constitutional office in India after the President of India.
2) The Vice-President of India is also ex officio Chairperson of the Rajya Sabha.
3) The Vice-President is elected indirectly by members of an electoral college consisting of the members of both Houses of Parliament.
4) The Vice-President holds office for five years. 5) All of the above.

28. As per Census 2011 Final data, India's Literacy Rate?
1) 72.98% 2) 80.9% 3) 64.6% 4) 94%
5) 61.8%

29. The day which is celebrated as the Good Governance Day in India is...
1) 28 February 2) 21 April 3) 29 June
4) 31 October 5) 25 December

30. Who is the new non-executive Chairman of Infosys?
1) N.R.Narayana Murthy
2) Nandan Nilekani 3) S. Gopalakrishnan
4) S. D. Shibulal 5) Vishal Sikka

31. Which of the following novel won the 2017 Man Booker International Prize?
1) A Horse Walks into a Bar
2) The Vegetarian
3) A Brief History of Seven Killings
4) The Sellout 5) None of the above

32. The Union government has recently hiked OBC creamy layer ceiling limit to how much for central government jobs?
1) Rs 6 lakh 2) Rs 8 lakh 3) Rs 10 lakh
4) Rs 12 lakh 5) None of the above

33. Who is the author of book "I Do What I Do: On Reform, Rhetoric & Resolve"?
1) Urjit Patel 2) Raghuram Rajan
3) D.Subbarao 4) Y.V.Reddy
5) Bimal Jalan

34. As per 2017 UNWTO report on least-visited countries, which is the least visited country in 2016?
1) Tuvalu 2) Kiribati
3) Sao Tome and Principe
4) Montserrat 5) Comoros

35. As per 2017 UNWTO report on most-visited countries, which is the most visited country in 2016?
1) France 2) USA 3) Spain
4) China 5) Italy

36. Who is the new Chairman and Managing Director of Air India?
1) Rajiv Kumar 2) Rajiv Bansal
3) Shashi Shanker 4) Ashwani Lohani
5) None of the above

37. The 8th World Renewable Energy Technology Congress summit was held in..
1) New Delhi 2) Mumbai 3) Kolkata
4) Chennai 5) Bengaluru

38. Rural Infrastructure Development Fund (RIDF) was set up by the Government in 1995-96 for financing ongoing rural Infrastructure projects. RIDF is maintained by..
1) RBI 2) SBI 3) NABARD
4) NHB 5) None of these

39. The current member countries of Asia Pacific Economic Cooperation (APEC)?
1) 17 2) 19 3) 21 4) 23 5) None of these

40. Which of the following countries has topped the sustainable development goals (SDGs) index 2017?
1) Sweden 2) Denmark 3) Finland
4) Norway 5) None of the above

Answers

1) 4	7) 3	13) 4	19) 4	27) 5	35) 1
2) 5	8) 2	14) 1	20) 2	28) 1	36) 2
3) 1	9) 3	15) 5	21) 5	29) 5	37) 1
4) 1	10) 5	16) 1	22) 1	30) 2	38) 3
5) 5	11) 5	17) 5	23) 1	31) 1	39) 3
6) 3	12) 2	18) 4	24) 1	32) 2	40) 1
			25) 5	33) 2	
			26) 1	34) 1	

స్కాలర్‌షిప్స్

పోస్ట్ మెట్రిక్ స్కీమ్

మైనారిటీ వర్గాలకు చెందిన విద్యార్థులు పిహెచ్‌డి వరకు అన్ని రకాల ఉన్నత విద్య అభ్యసించడానికి వీలు కల్పిస్తూ వారి ప్రతిభ ఆధారంగా ప్రోత్సహించేందుకు ఉద్దేశించిన **పోస్ట్ - మెట్రిక్ స్కాలర్‌షిప్ స్కీమ్‌**కు ప్రకటన వెలువడింది. ఈ స్కీమ్‌లో బాలికలకు 30 శాతం రిజర్వేషన్ వర్తిస్తుంది.

అర్హత: గుర్తింపు పొందిన పాఠశాలల్లో పదోతరగతి చదువుతున్న విద్యార్థులు దరఖాస్తు చేసుకోవచ్చు. అయితే ఇప్పటివరకు అన్ని తరగతుల్లో కనీసం 50 శాతం మార్కులు సాధించి ఉండాలి. కుటుంబ వార్షికాదాయం రూ.2 లక్షల లోపు ఉండాలి.

రివార్డు: విద్యార్థులు అభ్యసించే కోర్సును అనుసరించి అడ్మిషన్ ఫీజు, ట్యూషన్ ఫీజు, మెయింటెనెన్స్ ఫీజు చెల్లిస్తారు.

ఆన్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ: ఆగస్టు 31
వెబ్‌సైట్: www.b4s.in/edge/PMS21

మెరిట్ కం మీన్స్

మినిస్ట్రీ ఆఫ్ ఎలక్ట్రానిక్స్ అండ్ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ, భారత ప్రభుత్వం ఉమ్మడిగా నిర్వహిస్తున్న **మెరిట్ కం మీన్స్ స్కాలర్‌షిప్‌**నకు ప్రకటన వెలువడింది. అసమాన ప్రతిభ గల మైనారిటీ వర్గాల విద్యార్థులకు ఆర్థికంగా తోడ్పాటు నందించేందుకుగాను ఈ స్కాలర్‌షిప్‌ను ఉద్దేశించారు.

అర్హత: గుర్తింపు పొందిన కళాశాలల్లో టెక్నికల్ & ప్రొఫెషనల్ కోర్సులు చదువుతున్న విద్యార్థులు దరఖాస్తు చేసుకోవచ్చు. ఇంటర్/ పన్నెండో తరగతి స్థాయిలో కనీసం 50 శాతం మార్కులు సాధించి ఉండాలి. కుటుంబ వార్షికాదాయం రూ.2.5 లక్షలకు మించరాదు

రివార్డు: హాస్టల్ విద్యార్థులకు మెయింటెనెన్స్ అలవెన్స్ కింద ఏడాదికి రూ.10,000, డే స్కాలర్స్‌కు రూ.5000 ఇస్తారు. కోర్సు ఫీజు కింద రూ.20,000/ కళాశాల ఫీజు రెంటిలో ఏది తక్కువగా ఉంటే ఆ మొత్తాన్ని చెల్లిస్తారు.


ఆన్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ: ఆగస్టు 31
వెబ్‌సైట్: www.b4s.in/edge/MCM9

'వనిత'కు వన్నె తెచ్చిన యరపతినేని

● ఒకేసారి 6 వేల వనిత కార్డుల కొనుగోలు
● నియోజకవర్గంలోని నిరుపేదలకు పంపిణీ చేయాలని ఆదేశం
● సుమారు 30 వేల మందికి ప్రయోజనం
● ఏపీఎస్ ఆర్టీసీకీ ఊతం

పిడుగురాళ్ల : గురజాల ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు ఏ నిర్ణయం తీసుకున్నా ప్రజాప్రయోజనం ముడిపడి ఉంటుంది. తాజాగా ఆయన తీసుకున్న మరో నిర్ణయంతో ఆర్టీసీ అధికారులు అవాక్కయ్యారు. ఒకేసారి 6 వేల వనితా కార్డులు కొనుగోలు చేసి అబ్బురపరిచారు. గురజాల నియోజకవర్గంలోని నిరుపేదలకు వాటిని పంపిణీ చేయాలని ఆదేశించారు. ఎమ్మెల్యే తాజా నిర్ణయంతో పిడుగురాళ్ల అర్బన్, పిడుగురాళ్ల రూరల్, మాచవరం, దాచేపల్లి, గురజాల మండలాలకు చెందిన 30 వేల మందికి లబ్ధి చేకూరనుంది. వనిత కార్డు వినియోగించడం ద్వారా బస్‌చార్జీలో పదిశాతం రాయితీ లభించటంతోపాటు, ఒక్కొక్కరికి రూ.లక్ష వరకు ప్రమాద బీమా లభిస్తుంది. వీటిని ఏపీఎస్ ఆర్టీసీ సులభ ఆదాయ, ఆక్యుపెన్సీరేటు (ప్రయాణించేవారి సంఖ్య పెంచటం) పెంచే మార్గాలుగా భావిస్తుంది. ఈ కార్డు విలువ రూ.100లు. ప్రతిడిపోకు ఏటా టార్గెట్లు ఇచ్చి మరీ అమ్మకాలు జరిపిస్తుంటారు. పిడుగురాళ్ల డిపోకు కూడా 6 వేల వనిత కార్డులు విక్రయించాలని అధికారులు లక్ష్యం నిర్దేశించారు. డిపో మేనేజర్ అబ్దుల్ సలాం వనితాకార్డుల ప్రయోజనాన్ని గురజాల ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు దృష్టికి తీసుకొచ్చారు. ప్రజలకు మేలు జరుగుతుందని చెప్పటంతో ఆర్టీసీ అధికారులను సోమవారం గుంటూరులోని తన కార్యాలయానికి రావాలని ఎమ్మెల్యే సూచించారు. కార్యాలయానికి వచ్చిన ఆర్టీసీ అధికారులతో చర్చించిన ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు 6 వేల కార్డులు తానే తీసుకుంటానని, తన పేరుతో ప్రజలకు అందజేయాలని సూచించారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ ప్రజలతోపాటు అన్ని వర్గాలకు చెందిన పేద ప్రజలకు వాటిని అందజేయాలని చెప్పారు. కార్డులు కొనుగోలు చేసేందుకు అవసరమైన రూ.6 లక్షలను ఆర్టీసీ డీఎంకు ఎమ్మెల్యే అందజేశారు.





ఆర్టీసీ అధికారులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే యరపతినేని, (ఇన్‌సెట్‌లో) వనిత కార్డు

ఒకేసారి 6 వేల కార్డులకు ఎమ్మెల్యే నగదు అందజేయటంతో ఆర్టీసీ అధికారులు ఆశ్చర్యం వ్యక్తం చేశారు.

సంస్థకు కూడా ప్రయోజనం..

వనిత కార్డు వినియోగించటం ప్రయాణికుడికి ఎంత లాభమో ఆర్టీసీకి కూడా అంతే ప్రయోజనకరం. నష్టాల బాటలో ఉన్న ఆర్టీసీని గట్టెక్కించేందుకు ప్రయాణికులకు ఈ విధమైన తాయిలాలను సంస్థ అందజేస్తోంది. ప్రయాణ చార్జీల్లో పది శాతం రాయితీ ఇవ్వడంతో ఎక్కువ మంది ఆర్టీసీ బస్సులు ఎక్కేందుకు ఆసక్తి చూపుతారు. గురజాల ఎమ్మెల్యే యరపతినేని నిర్ణయంతో నియోజకవర్గంలోని 6 వేల కుటుంబాలకు ఈ కార్డు అందుబాటులోకి వస్తుంది. ఒక్కొక్క కార్డు కుటుంబంలోని ఐదుగురు సభ్యులు వినియోగించుకునే అవకాశముంది. సుమారు 30 వేల మందికి వనిత కార్డులతో ప్రయోజనం చేకూరనుంది. ఈ విషయాన్ని ఆర్టీసీ అధికారులు వారి ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లారు.

బెదిరించి బస్సులు పెట్టించిన వాళ్లను చూశా కానీ..



నేను ఏపీఎస్ ఆర్టీసీలో అనేక హోదాల్లో పనిచేశా. చాలా మంది నాయకులను చూశా. కొందరు కనీస డిపాజిట్ కూడా చెల్లించకుండా బెదిరించి బస్సులు పెట్టించేవాళ్లు. మొట్టమొదటిసారి ప్రజలకు ఉపయోగపడే పని అని చెప్తే మరో ఆలోచన చేయని నాయకుడిని చూశా. గురజాల ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు సహకారంతో 30 వేల మందికి మేలు జరుగుతుంది.

- ఎస్‌కే అబ్దుల్‌సలాం, పిడుగురాళ్ల డిపో మేనేజర్

సంస్థకు ప్రాణం పోశారు..



నష్టాల ఊబిలో ఉన్న ఆర్టీసీ సంస్థకు గురజాల ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు ప్రాణం పోశారు. వనిత కార్డులు ప్రజలకు ఇవ్వటమంటే బస్సులు ఎక్కమని వారిని ప్రోత్సహించటమే. నియోజకవర్గ ప్రజలకు ఎమ్మెల్యే ఎన్నో మేళ్లు చేశారు. ఈ రోజు వందలాది ఆర్టీసీ కుటుంబాలకు కూడా ఆయన మేలు చేశారు.

- వై.గురవయ్య , డిపో అధ్యక్షుడు, ఎన్‌ఎంయూ

చాలా ప్రయోజనకరమైన నిర్ణయం..



ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు ఒకేసారి 6వేల వనిత కార్డులు కొనుగోలు చేసిన నిర్ణయం మమ్మల్ని ఆశ్చర్యపరిచింది. ఇది ప్రజలతోపాటు, సంస్థకు చాలా ప్రయోజనకరమైన నిర్ణయం. రాజకీయనాయకులందరూ ప్రజలను ఇదే విధంగా ప్రోత్సహించాలి. అప్పుడు మాత్రమే అప్పుల ఊబిలో ఉన్న ఆర్టీసీ లాభాల బాట పడుతుంది.

- బంగారు శ్రీను, ఎంప్లాయీస్ యూనియన్

పాఠశాలల్లో పుస్తకాల హుండీల ఏర్పాటు

● రాష్ట్ర గ్రంథాలయ సంస్థ డైరెక్టర్ పార్వతి

చిలకలూరిపేట అర్బన్ : ప్రతి పాఠశాలలో పుస్తకాల హుండీని ఏర్పాటు చేసి దాతల నుంచి పుస్తకాలు సేకరించి ప్రతి విద్యార్థి చదివే విధంగా చర్యలు చేపడతామని రాష్ట్ర గ్రంథాలయ సంస్థ డైరెక్టర్ పయ్యావుల పార్వతి తెలిపారు. పట్టణంలోని శారదా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు సోమవారం వచ్చిన ఆమె విద్యార్థులతో కొద్దిసేపు మాట్లాడారు. అనంతరం ఆమె మాట్లాడుతూ పుస్తక పఠనం ద్వారా సమాచార నైపుణ్యాన్ని పెంపొందించుకోవచ్చని, ప్రతి విద్యార్థి వారానికి రెండు,మూడు గంటలు దగ్గరలోని గ్రంథాలయంలో గడపాలన్నారు. గ్రంథాలయాల్లో అందుబాటులో ఉన్న పుస్తకాలను విద్యార్థులు చదివేలా చూడాల్సిన బాధ్యత ఉపాధ్యాయులదేనన్నారు. పాఠశాల గ్రంథాలయంలోని పుస్తకాలను ఆమె పరిశీలించారు. ఈ సందర్భంగా సీనియర్ ఉపాధ్యాయిని మేరిసరోజని సత్కరించారు. సమావేశంలో పాఠశాల హెచ్‌ఎం ధనలక్ష్మి, పీఆర్టీయూ జిల్లా అధ్యక్షుడు మణి, ఉపాధ్యాయులు వెంకటేశ్వరరావు, రఘు, నాగకోటేశ్వరరావు, పద్మావతి తదితరులు పాల్గొన్నారు.



సీనియర్ ఉపాధ్యాయిని మేరిసరోజను సన్మానిస్తున్న గ్రంథాలయ సంస్థ డైరెక్టర్ పార్వతి

నాలుగు వసంతాల ప్రజ్వలిత

● నేడు తెనాలి కవిరాజా పార్కులోని వీజీకే భవనంలో వార్షికోత్సవం
● హాజరుకానున్న సాహితీ, కళారంగ ప్రముఖులు



ప్రజ్వలిత ఆధ్వర్యంలో ఈశాన్య రాష్ట్రాల జానపద కళాకారుల ప్రదర్శన (ఫైల్‌ఫొటో)

తెనాలి కల్చరల్ : కళలకు కాణాచి, రాష్ట్ర సాంస్కృతిక రాజధానిగా పేరుగాంచిన తెనాలిలో ఏర్పాటైన సామాజిక, సాంస్కృతిక, సాహిత్య సంస్థ ప్రజ్వలిత నాలుగు వసంతాలు పూర్తి చేసుకుంది. పట్టణ రంగస్థల కళాకారుల సంఘం మాజీ అధ్యక్షుడు నాగళ్ల వెంకటదుర్గాప్రసాద్ సంస్థ వ్యవస్థాపకుడు. అధ్యక్షుడిగా కొనసాగుతూ పట్టణంలో జాతీయ స్థాయి వర్క్‌షాప్‌లు, సాహితీ ప్రక్రియలు, తెలుగు భాషా వికాసం కోసం రచయితల సమ్మేళనాలు నిర్వహించి నవ సమాజ నిర్మాణం కోసం నేను సైతం అంటూ సేవలందిస్తున్నారు. 2014లో రాష్ట్రవ్యాప్తంగా ఉన్న రచయితలతో సాహితీవేత్తలతో తెలుగు భాషా వికాసం, సాహితీ ప్రక్రియలు సదస్సు నిర్వహించారు. అదే సంవత్సరం రాష్ట్ర భాషా, సాంస్కృతిక శాఖ సహకారంతో ఈశాన్య రాష్ట్రాల జానపద కళారూపాల ప్రదర్శన నిర్వహించారు. 2015లో కథతో ఒక రోజు సాహితీ కార్యక్రమం, పత్రికా రంగ ప్రముఖులు ఖాదర్ మొహీద్దీన్‌కు సాహితీ సేవా మూర్తి పురస్కారం అందజేశారు. వీటితోపాటు వివిధ రంగాల్లో కృషి చేసిన ప్రముఖులను గుర్తించి జీవితకాల సాధన పురస్కారాలను అందించి కవులను, రచయితలను, కళాకారులను ప్రోత్సహిస్తూ సాంస్కృతిక వారసత్వాన్ని ప్రోత్సహిస్తున్నారు. మంగళవారం సాయంత్రం స్థానిక కవిరాజా పార్కులోని వీజీకే భవనంలో ప్రజ్వలిత నాల్గో వార్షికోత్సవం జరగనుంది. వెంకటదుర్గాప్రసాద్ అధ్యక్షతన జరగనున్న ఈ కార్యక్రమానికి సాహితీ, కళారంగ ప్రముఖులు హాజరు కానున్నారు.

ప్రధాన తపాలా కార్యాలయాల్లో ఆధార్ సవరణల కేంద్రాలు



ఆధార్ అప్‌డేషన్ కేంద్రాన్ని ప్రారంభిస్తున్న పోస్టల్ సూపరింటెండెంట్ శ్రీనివాసులు

నరసరావుపేట లీగల్ : ప్రధాన తపాలా కార్యాలయాల్లో ఆధార్ కార్డు వివరాల సవరణల కేంద్రాలు ఏర్పాటయ్యాయని, ఈ కేంద్రాల్లో ఆధార్ వివరాల్లో మార్పులు, తప్పులు సరిదిద్దుకునే సౌకర్యం కల్పించినట్టు నరసరావుపేట సూపరింటెండెంట్ జీ శ్రీనివాసులు సోమవారం తెలిపారు. నరసరావుపేట, సత్తెనపల్లి ప్రధాన తపాలా కార్యాలయాల్లో అప్‌డేషన్ కేంద్రాలు సోమవారం ప్రారంభించినట్టు ఆయన పేర్కొన్నారు. ఈ సౌకర్యాన్ని ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

సాధారణ జ్వరాలే.. భయపడాల్సిన పని లేదు

● డిప్యూటీ డీఎంఅండ్‌హెచ్‌వో శ్యామల



రోగులను పరిక్షిస్తున్న డీఎంఅండ్‌హెచ్‌వో శ్యామల

ఈపూరు: వాతావరణంలో మార్పులతో జలుబు, దగ్గు, జ్వరాలు సోకుతున్నాయని, ప్రస్తుతం సాధారణ జ్వరాలేనని డిప్యూటీ డీఎంఅండ్‌హెచ్‌వో శ్యామల అన్నారు. ఆంధ్రజ్యోతిలో ప్రచురితమైన జ్వరాల బారిన పల్లెలు కథనానికి స్పందించిన ఆమె ప్రభుత్వాసుపత్రిని సందర్శించి రోగులను పరీక్షించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రస్తుత జ్వరాలు సాధారణ జ్వరాలేనని, ఎవరూ భయపడాల్సిన అవసరం లేదన్నారు. దోమల వృద్ధిని అరికట్టేందుకు వైద్య,ఆరోగ్య శాఖ ప్రత్యేక చర్యలు తీసుకుంటుందన్నారు. ఈపూరులో మలేరియా బృందం ఇంటింటి సర్వే నిర్వహిస్తోందని, వైద్య, ఆరోగ్యశాఖ సిబ్బంది రక్త నమూనాలను సేకరిస్తారన్నారు. గ్రామస్థాయి ఆరోగ్య సిబ్బందికి ఎంఆర్ టీకాల బాధ్యత అప్పగించడంతో జ్వరాల బారిన పడిన వారి సంఖ్య పెరిగిందన్నారు. ఆమె వెంట ఆసుపత్రి వైద్యాధికారి విజయ దుర్గాచారి, డాక్టర్ మురళీ, మలేరియా అసిస్టెంట్ సూపర్‌వైజర్ రమణమూర్తి ఉన్నారు.

కొచ్చర్లలో సైడు కాలువల ఆక్రమణల తొలగింపు..

కొచ్చర్ల(ఈపూరు): మండలంలోని కొచ్చర్లలో సోమవారం సైడు కాలువపై ఆక్రమణలను తొలగించే కార్యక్రమం చేపట్టారు. సర్పంచ్, అధికారులు దగ్గరుండి ఆక్రమణలు తొలగిస్తూ సైడు కాలువలను ఎక్స్‌కవరేటర్‌తో తీయించారు. అయితే కాలువకు ఒకవైపు మాత్రమే ఆక్రమణలు తొలగించారని విమర్శలు వినిపిస్తున్నాయి.

రేపు నరసరావుపేటలో బ్యాంకర్ల సమావేశం

గుంటూరు : నరసరావుపేటలో బుధవారం బ్యాంకర్ల సమావేశం నిర్వహిస్తున్నట్లు లీడ్ బ్యాంక్ మేనేజర్ మానం సుదర్శనరావు ఒక ప్రకటనలో తెలిపారు. మధ్యాహ్నం 3.30 గంటలకు నరసరావుపేట ఎంపీడీవో కార్యాలయంలో సమావేశం జరుగుతుందని, నరసరావుపేట పురపాలక సంఘం, ఫిరంగిపురం, రొంపిచర్ల, నకరికల్లు, నరసరావుపేట మండలాల పరిధిలోని బ్యాంకుల మేనేజర్లు, అధికారులు, జిల్లా స్థాయి అధికారులు పాల్గొంటారని పేర్కొన్నారు. సమావేశంలో 2016-17 సబ్సిడీ రుణాల పంపిణీ, ఖరీఫ్‌లో పంట రుణాలు, పంటల బీమా పథకం, బ్యాంక్ ఖాతాలకు ఆధార్ కార్డు అనుసంధానం, జన్‌ధన్ ఖాతాలు, తదితర అంశాలు సమావేశంలో చర్చించనున్నట్లు తెలిపారు.

నేడు నిరుద్యోగ యువతీ యువకులకు ఇంటర్వ్యూలు

మాచవరం: కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సహకారంతో ఈ నెల 29న మండల పరిషత్ కార్యాలయంలో నిరుద్యోగ యువతీయువకులకు శిక్షణ ఇచ్చేందుకు ఇంటర్వ్యూలు జరుగుతాయని శ్రీటెక్నాలజీస్ జిల్లా మొబలైజర్ షేక్ బాషా ఆదివారం తెలిపారు. పదో తరగతి, ఇంటర్, డిగ్రీ ఉత్తీర్ణులై, 19 నుంచి 27ఏళ్లలోపువారికి దీన్‌దయాల్, ఉపాధ్యాయ గ్రామీణ కౌసల్య యువజన పథకాల కింద మూడు నెలలపాటు శిక్షణ ఇస్తారన్నారు. సొసైటీ రిటైల్ ట్రైనింగ్ ప్రోగ్రాం రిక్యూరిటీ సర్వీసెస్ హోటల్ మేనేజ్‌మెంట్, హౌస్‌కీపింగ్ అటెండెంట్, డోర్ కీపర్, డాక్యుమెంట్ రైటర్ తదితరాలకు ఉచిత శిక్షణ ఉంటుందన్నారు. అర్హత కలిగినవారు మార్కుల లిస్టు, రేషన్, ఆధార్ కార్డుల నకళ్లు, ఫొటోలతో హాజరుకావాలని సూచించారు.వివరాలకు నెం.8500433312లో సంప్రదించాలన్నారు.

ఘనంగా వినాయక నిమజ్జనం



పిడుగురాళ్లలో కూరగాయలతో అలంకరించిన వినాయకుడు



కారంపూడిలో లడ్డూ చేతబూనిన పోలూరి సత్యనారాయణ, ఆర్యవైశ్యసంఘ నేతలు



బెల్లంకొండలో నిమజ్జనానికి తరలివెళ్తున్న గణపతి

పిడుగురాళ్ల టౌన్: పట్టణంలోని ఆంధ్రాబ్యాంకు సెంటర్‌లో గణేష్ మిత్రమండలి ఆధ్వర్యంలో 23వ వార్షికోత్సవం సందర్భంగా వినాయక మండపంలో సోమవారం ప్రత్యేక పూజలు, అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. సుమారు 7వేల మందికి పైగా అన్నదానం చేశారు. మహిళల కోలాట ప్రదర్శన ఏర్పాటుచేశారు. వడ్డవల్లి సాంబశివరావు, నూతి నారాయణ, కొల్లి రామకృష్ణ, అల్లు హనిమిరెడ్డి, నల్లబాటి శ్రీను, కొమ్మూరి విశ్వరూపాచారి, తదితరులు పాల్గొన్నారు. బ్రహ్మంగారి గుడివద్ద తారకరామ కాకతీయ సేవా సంఘం మండపంలో ఆదివారం రాత్రి డ్యాన్స్‌బేబీ డ్యాన్స్, సోమవారం సంగీత విభావరి నిర్వహించారు. మున్సిపల్ వైస్‌చైర్మన్ రత్నాకరరావు, భవనాశి యల్లారావు, కొమ్మినేని రామచంద్రరావు, దియ్యా రామకృష్ణ, వడ్డవల్లి కోటి, బశ్వల చంద్రశేఖర్ అజాద్ తదితరులు పాల్గొన్నారు. పట్టణంలోని గుంటూరు బస్టాండ్ సెంటర్‌లో గణేష్ యూత్ ఆధ్వర్యంలో స్వామిని సోమవారం 50కేజీల కూరగాయలతో అలంకరించారు. పిడుగురాళ్లలో ఏర్పాటుచేసిన మండపాల్లో గణపతి లడ్డూలకు భలే గిరాకీ వచ్చింది. ఏడుకొట్ల సెంటర్‌లోని లడ్డూని వేలంలో గుండా పూర్ణయ్య కుమారుడు శ్రీను రూ.51వేలకు, పోస్టాఫీసు పక్కవీధిలో 8కేజీల లడ్డూని విజయపురి రామారావు రూ.21వేలకు, ఆక్స్‌ఫర్డ్ పాఠశాల, హనుమాన్ టవర్స్ వద్ద లడ్డూలను బెల్లం రామకృష్ణ ఫ్రెండ్ సర్కిల్ రూ.51,116లకు పాడుకున్నారు. పట్టణంలో పలు వార్డుల్లో ఏర్పాటుచేసిన చిన్నా, పెద్ద గణనాథులను, సృజన-సహస్ర వాటర్‌ప్లాంట్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన భారీ గణనాథుడిని ఊరేగించి, నిమజ్జనానికి గోవిందాపురం ఘాట్‌కు తరలించారు.

కారంపూడి: మండల ఆర్యవైశ్యసంఘ ఆధ్వర్యంలో వినాయక విగ్రహాన్ని సోమవారం నిమజ్జనం చేశారు. డప్పు వాయిద్యాలు, భాజాభజంత్రీలతో, గులాంలు చల్లుకుంటూ పట్టణంలో ఊరేగింపు నిర్వహించారు. వినుకొండ రహదారిలో ఉన్న చిన్న పీర్ల చావిడి గణేష్ విగ్రహం వద్ద సోమవారం అన్నదానం చేశారు. సాయంత్రం నిమజ్జన ఊరేగింపును ఎంపీపీ రామావత్‌నాగుల్‌నాయక్, ఏఎస్‌ఐ ఫైంబర్ ప్రారంభించారు. అన్ని పురవీధుల్లో ఊరేగింపు అనంతరం పొందుగుల కృష్ణానదీతీరంలో నిమజ్జనం చేశారు. స్థానిక గాంధీబొమ్మ సెంటర్‌లోని విగ్రహం వద్ద లడ్డూని వేలం వేయగా, ఆర్యవైశ్య సంఘ నేత పోలూరి సత్యనారాయణ రూ.80వేలకు కైవసం చేసుకున్నారు. సంఘం పట్టణ అధ్యక్షుడు జక్కా ఆంజనేయులు, గౌరవాధ్యక్షుడు ఇమ్మడి వీరేశ్వరరావు, ప్రధాన కార్యదర్శి ఉమామహేశ్వరరావులు లడ్డూని సత్యనారాయణకు అందజేసి, వినాయకుడి ప్రతిమ గల జ్ఞాపికను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్యసంఘ సభ్యులు పాల్గొన్నారు.

బెల్లంకొండ: మండలంలోని పలు గ్రామాల్లో వినాయకుడి నిమజ్జన వేడుకలు ఘనంగా నిర్వహించారు. స్థానిక యాదవబజారులో విగ్రహం వద్ద టీడీపీ జిల్లా ఉపాధ్యక్షుడు పీఎస్‌కె మస్తాన్‌షరీఫ్, ఇన్‌చార్జి సర్పంచ్ సయ్యద్ జాని ప్రత్యేక పూజలు చేశారు. లడ్డూని వేలం వేయగా బెల్లంకొండకి చెందిన బుచ్చయ్యగారి శ్రీను రూ.52వేలకు పాడుకున్నారు. అనంతరం విగ్రహాన్ని నిమజ్జనానికి తరలించారు. మాచాయపాలెంలో సర్పంచ్ కొండయ్య, పాఠశాల చైర్మన్ పూర్ణయ్య ఆధ్వర్యంలో, నాగిరెడ్డి పాలెం, చంద్రాజుపాలెం, పాపాయపాలెం, మన్నెసుల్తానపాలెం, వెంకటాయపాలెం తదితర గ్రామాల్లోని వినాయక విగ్రహాలు డప్పు, మేళతాళాలతో నిమజ్జనానికి తరలివెళ్లాయి.

టీడీపీలో చేరిన వైసీపీ నేతలు



టీడీపీ కండువా కప్పి ఆహ్వానిస్తున్న స్థానిక నేతలు

కారంపూడి: స్థానిక తోట బజారుకు చెందిన వైసీపీ నేతలు అడ్డగిరి సుబ్బారావు, శివనాగేశ్వరరావు, తగరపు శ్రీను, తట్టబోయిన వెంకటేశ్వర్లు, బండారు కోటేశ్వరరావు, వెంపరాల మల్లి, అడ్డగిరి నాగేశ్వరరావు, బెల్లం మణికంఠ, అన్నంరెడ్డి శివకోటేశ్వరరావు, గుండు అంజి తదితర వైసీపీ నేతలు తెలుగుదేశం పార్టీలో చేరారు. సోమవారం స్థానిక చెన్నకేశవాలయ ఆవరణలో టీడీపీ జిల్లా ఉపాధ్యక్షుడు లక్ష్మీనారాయణ, పార్టీ సీనియర్ నేత లింగయ్య, ఎంపీపీ నాగుల్‌నాయక్, జడ్పీటీసీ బాలస్వామి, మాజీ మునసబు కోటేశ్వరరావు, మార్కెట్ యార్డు డైరెక్టర్ షేక్ మోదింసాలు వారికి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా లక్ష్మీనారాయణ మాట్లాడుతూ మాచర్ల నియోజకవర్గ ఇన్‌చార్జి కొమ్మారెడ్డి చలమారెడ్డి అంగీకారం మేరకు వైసీపీ నేతలను పార్టీలోకి ఆహ్వానించామన్నారు. కార్యక్రమంలో టీడీపీ పట్టణ ప్రధాన కార్యదర్శి రాఘవ, మండల మాజీ అధ్యక్షుడు నాగిరెడ్డి, మండల మాజీ ప్రధాన కార్యదర్శి వెంకటప్పారావు, తెలుగు యువత జిల్లా మాజీ ఉపాధ్యక్షుడు కోటేశ్వరరావు, మాజీ ఎంపీటీసీ సుబ్బయ్య, మాదల సత్యనారాయణ, నీళ్ల అంజయ్య, తోట శ్రీను, బొమ్మిన శేషగిరి, తదితరులు పాల్గొన్నారు.

మిలీనియం మార్చ్ సభను జయప్రదం చేయండి

• ఉపాధ్యాయ సంఘాల పిలుపు

పిడుగురాళ్లటౌన్: సీపీఎస్ ఉద్యోగులు తలపెట్టిన సెప్టెంబర్1 మిలీనియం మార్చ్ సభను జయప్రదం చేయాలని ఉపాధ్యాయ సంఘాలు కోరాయి. ఆ మేరకు స్థానిక జడ్పీ పాఠశాలలో సోమవారం పిడుగురాళ్ల ఉపాధ్యాయ సంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో గోడ ప్రతులను హెచ్‌ఎం రామతులసమ్మ, యూటీఎఫ్ నాయకులు విజయసారథి, ఎస్టీయూ నాయకులు మల్లారెడ్డి ఆవిష్కరించారు. సీపీఎస్ విధానాన్ని రద్దుచేసి, పాత పెన్షన్ విధానాన్నే కొనసాగించాలని కోరుతూ విజయవాడలో జరిగే మిలీనియం మార్చ్‌లో పల్నాడు ప్రాంత ఉపాధ్యాయులు అధిక సంఖ్యలో హాజరు కావాలని ఉపాధ్యాయులు నాగరాజు, సైదారెడ్డి, ఆర్.శ్రీనివాసరావు, మరియదాసు, గంగాధర్, నరసింహారావు, గురుస్వామి, వెంకటేశ్వరరెడ్డి, జ్యోతి కోరారు.

'గడపగడపకు టీడీపీని' విజయవంతం చేయండి

• టీడీపీ మండల అధ్యక్షుడు రాము

కారంపూడి: అన్ని గ్రామాల్లో సెప్టెంబర్ 1వ తేదీ నుంచి గడపగడపకు తెలుగుదేశం కార్య క్రమం జరుగుతుందని పార్టీ మండల అధ్యక్షుడు చప్పిడి రాము అన్నారు. అన్ని గృహాలకు వెళ్లి, చంద్రబాబునాయుడు చేస్తున్న అభివృద్ధి పనులను వివరించే ఈ కార్యక్రమాన్ని పార్టీ నేతలు విజయవంతం చేయాలని తెలిపారు. సోమవారం స్థానిక పార్టీ కార్యాలయంలో జరిగిన కార్యకర్తల సమావేశం జరిగిందిజ పట్టణ అధ్యక్షుడు చొప్పవరపు రత్తయ్య అధ్యక్షత వహించారు. జిల్లా మాజీ ఉపాధ్యక్షుడు పంగులూరి అంజయ్య మాట్లాడుతూ, మూడేళ్లగా తెలుగుదేశం ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు తెలియపరచడమే గడపగడపకు టీడీపీ ముఖ్య ఉద్దేశమన్నారు. పార్టీ కార్యకర్తలందరూ సమన్వయంతో విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. నంద్యాలలో పార్టీ విజయం సందర్భంగా స్వీట్లు పంపిణీ చేశారు. సమావేశంలో పార్టీ మండల, పట్టణ ప్రధాన కార్యదర్శులు శ్రీను, రాఘవ, ఉపాధ్యక్షుడు షేక్ జానీబాషా, మండల పరిషత్ కో ఆప్షన్ సభ్యుడు మస్తాన్‌జాని, తెలుగు యువత మండలాధ్యక్షుడు బొల్నేడి మల్లి, కోదాటి బాలయ్య, కాకానివారి పాలెం వీరయ్య తదితరులు ప్రసంగించారు.



సమావేశంలో మాట్లాడుతున్న రాము

హలో.. ఆంధ్రజ్యోతి

మీ ప్రాంతంలో సామాజికపరమైన (వ్యక్తిగతమైనవికాదు) సమస్యలు ఉన్నాయా? ఫోన్ చేసి ఆంధ్రజ్యోతికి తెలపండి. ఆ సమస్య పరిష్కా రానికి సంబంధిత అధికారి దృష్టికి తీసుకువెళ్తాం.

సమయం : ప్రతిరోజు సాయంత్రం
6 నుంచి 8 గంటల మధ్య
ఫోన్ నెంబర్ : 9908622915

రేషన్ షాపుల్లో సామాజిక తనిఖీలు

• సిబ్బందికి డీలర్లు సహకరించాలి • తహసీల్దార్ ఫణీంద్రబాబు

మాచవరం: మండలంలోని అన్ని గ్రామాల్లో మంగళవారం నుంచి రేషన్‌షాపులపై సామాజిక తనిఖీలు జరుగుతాయని తహసీల్దారు ఫణీంద్రబాబు తెలిపారు. సోమవారం మండలపరిషత్ కార్యాలయంలో డీలర్లతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, డీలర్లు సామాజిక తనిఖీ బృందాలకు సహకరించాలని సూచించారు. అన్ని గ్రామాల్లో డీలర్లు రేషన్ సరుకులు సక్రమంగా ఇస్తున్నారా, లేదా అని విచారణ జరుపుతారన్నారు. తనిఖీ బృందంలో ఎస్సార్పీ, తొమ్మిది మంది డీఆర్పీలు, మరికొంత మంది వీఎస్‌ఐలు ఉంటారని తెలిపారు. తనిఖీల అనంతరం మండల కేంద్రంలో ప్రజావేదిక జరుగుతుందన్నారు. సమావేశంలో ఆర్‌ఐలు రమేష్, మహాలక్ష్మమ్మ, వీఆర్వోలు, ఎస్సార్పీ పున్నయ్య, డీఆర్పీలు పాల్గొన్నారు.

పత్తిలో గులాబిరంగు రెక్కల పురుగులు

• సీనియర్ శాస్త్రవేత్త నగేష్

కారంపూడి: పత్తి చేలో పెట్టిన లింగాకర్షక బుట్టల్లో ఐదు తల్లి రెక్కల పురుగులను గమనించామని డాట్ సెంటర్ సీనియర్ శాస్త్రవేత్త జి.నగేష్ తెలిపారు. సోమవారం కారంపూడిలోని పత్తి క్షేత్రప్రదర్శనలో పాల్గొన్న ఆయన రైతులతో మాట్లాడుతూ, గులాబిరంగు పురుగునకు చెందిన తల్లిరెక్కల పురుగుల ఉధృతి మొదలైందని దానికి రైతులు తప్పకుండా ఎకరానికి 8 లింగాకర్షక బుట్టలు పెట్టాలని సూచించారు. బుట్టలో మూడు రోజులు తల్లిరెక్కల పురుగులు పడడం గమనిస్తే వెంటనే సస్యరక్షణ చర్యలు చేపట్టాలని సూచించారు. లీటర్ నీటికి క్వినాల్ ఎంఫాస్ 2మిల్లీ లీటర్లు, క్లోరిఫైరీఫాస్ 2.5మిల్లీ లీటర్లు కలిపి పిచికారి చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏవో బి.శ్రీనివాసనాయక్, వ్యవసాయ విస్తరణాధికారులు షేక్ ఆరీఫ్, షేక్ సైదా, ప్రాజెక్టు ప్రోగ్రాం ప్రమోటర్ అబ్దుల్ రహీం, రైతులు పాల్గొన్నారు.

గ్రామాల అభివృద్ధే దేశాభివృద్ధి

- సత్తెనపల్లి నియోజకవర్గంలో రూ.137కోట్ల అభివృద్ధి
- నెమలిపురిలో ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు
- స్పీకర్ డాక్టర్ కోడెల శివప్రసాదరావు

నెమలిపురి(రాజుపాలెం): గ్రామీణ ప్రాంతాలు అభివృద్ధి చెందితేనే దేశాభివృద్ధి సాధ్యమని స్పీకర్ డాక్టర్ కోడెల శివప్రసాదరావు అన్నారు. సోమవారం రాత్రి నెమలిపురిలో శంకుస్థాపనలు, ప్రారంభోత్సవ కార్యక్రమాలకు ఆయన హాజరయ్యారు. ఈ సందర్భంగా జరిగిన సభలో డాక్టర్ కోడెల మాట్లాడుతూ, సత్తెనపల్లి నియోజకవర్గంలో గతంలో ఎన్నడూ లేనంతగా ఈ మూడేళ్లలో రూ.137కోట్ల అభివృద్ధి పనులు జరిగాయన్నారు. గ్రామాల్లో ప్రజలకు కావాల్సిన మౌలిక వసతులు ఏర్పాటు చేయడంలో ముందుంటున్నాన్నారు. ప్రతి ఇంటికి ఇంకుడుగుంత, మరుగుదొడ్డి; స్వర్ణపురి గ్రామాల్లో సత్తెనపల్లి, నర్సరావుపేట నియోజకవర్గాలకు మంచి పేరు దక్కిందన్నారు. అదేవిధంగా మిగిలిన ప్రాంతాల్లోనూ కార్యక్రమాలు చేపట్టాలని సూచించారు. గ్రామస్థాయిలో పార్టీ నాయకులు ఐక్యతతో పనిచేస్తుంటే అభివృద్ధికి నిధులిచ్చేందుకు నేను కూడా ముందుంటానని స్పష్టం చేశారు. చిన్నచిన్న మనస్పర్థలతో పార్టీకి, గ్రామాభివృద్ధికి నష్టం కలిగించే వ్యక్తులుంటే పద్ధతి మార్చుకోవాలని సూచించారు. చిన్నారుల పౌష్టికాహారం, విద్యకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కోట్లాది రూపాయలు అందిస్తున్నాయని తెలిపారు. అంగన్‌వాడీ కేంద్రాల పనితీరు సక్రమంగా లేదని అన్నారు. కోట్లాది రూపాయల ఖర్చు చేస్తున్నా ఫలితం ఉండడం లేదని తెలిపారు. నాణ్యమైన విద్య ప్రభుత్వ పాఠశాలల్లోనే అందుతోందన్నారు. ఎస్సీ, ఎస్టీల సంక్షేమానికి సబ్‌ప్లాన్ కింద సీసీ రోడ్లు, మౌలిక వసతులు ఏర్పాటవుతున్నాయని వివరించారు. ప్రతి గ్రామానికి తాగునీరు అందేలా చూడడమే లక్ష్యమన్నారు. అనంతరం ఆయన నెమలిపురిలో సీసీ రోడ్డుకు శంకుస్థాపన చేసి, అంగన్‌వాడీ భవనాన్ని ప్రారంభించారు. వర్షాకాలంలో వ్యాధులు ప్రబలకుండా పరిసర ప్రాంతాలు శుభ్రంగా ఉంచుకోవాలని ప్రజలకు సూచించారు. మండల అభివృద్ధి కమిటీ చైర్మన్ నర్రా బాబురావు, మార్కెట్ కమిటీ చైర్మన్ పూజల వెంకట కోటయ్య, సర్పంచ్ గుత్తా సత్యనారాయణ తదితరులు ప్రసంగించారు. కార్యక్రమంలో గుత్తా వెంకట్రావు, అంచుల నరసింహారావు, ఎ.ప్రభుదాసు, జి.రామలక్ష్మణరావు, వర్ల శ్రీనివాసరావు, ఎస్.నరసింహారావు, సరళ సుబ్బారెడ్డి, వి.రమేష్, డి.అనంతలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

'కస్యపు పథకానికి దరఖాస్తు చేసుకోండి'

దాచేపల్లి: బ్రాహ్మణ వెల్ఫేర్ కార్పొరేషన్ ద్వారా కస్యపు పథకానికి అర్హులైన బ్రాహ్మణులు దరఖాస్తు చేసుకోవాలని దాచేపల్లి మండల బ్రాహ్మణ సంఘం అధ్యక్షుడు పోతరాజు ప్రసాదరావు సోమవారం కోరారు. వృద్ధులు, వితంతువులు, వికలాంగులు, వృద్ధాశ్రమంలో ఉండేవారికి ఏపీ బ్రాహ్మణ కార్పొరేషన్ ద్వారా పెన్షన్లు ఇవ్వనున్నట్లు తెలిపారు. దరఖాస్తుతో పాటుగా కుల, ఆదాయ, నివాస ధ్రువీకరణ, వృద్ధాశ్రమాల్లోనివారు ధ్రువీకరణ, వితంతువులు భర్త డెత్‌సర్టిఫికెట్ ఇవ్వాలన్నారు. 2017 జూలై 31నాటికి 60ఏళ్ల నిండి ఉండాలన్నారు. దరఖాస్తుకు సెప్టెంబర్ 15 చివరి తేదీగా పేర్కొన్నారు.

ఒకటికల్లా గ్రీవెన్స్ అర్జీలను పరిష్కరించండి

- వీడియో కాన్ఫరెన్స్‌లో కలెక్టర్ శశిధర్

కారంపూడి: ఇప్పటివరకు గ్రీవెన్స్‌లో వచ్చిన అర్జీలన్నింటిని సెప్టెంబర్ 1వ తేదీకల్లా పరిష్కరించాలని కలెక్టర్ కోన శశిధర్ అధికారులకు సూచించారు. సోమవారం మండల రెవెన్యూ కార్యాలయంలో జరిగిన వీడియో కాన్ఫరెన్స్‌లో ఆయన పలు సూచనలను చేశారు. ఈ సందర్భంగా జరిగిన గ్రీవెన్స్‌లో నాలుగు అర్జీలను అందజేశారు. 760/1సర్వే నెంబర్‌లో విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ పక్కనే ఆక్రమణలు జరిగాయని అధికారుల దృష్టికి ఆ ప్రాంత రైతులు తెచ్చారు. అదేవిధంగా 760 సర్వే నెంబర్‌లో భార్యాభర్తలకు ఒకటే నెంబర్ పట్టాలిచ్చారని సర్వే నెంబర్లు తప్పుపడ్డాయని ఇండ్ల శ్రీనివాసరావు అనే రైతు అర్జీ అందజేశారు. ఇలా మరో నాలుగు అర్జీలను సమావేశంలో అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో కె.హీరాలాల్, సూపరింటెండెంట్ శ్రీనివాసశర్మ, ఆర్‌వ కొండారెడ్డి, ఎంఈవో కె.వీరయ్యచౌదరి, హౌసింగ్‌ఏఈ జె.కోటయ్య, ఏపీవో వీరవెంకటరాజు, ఏవో శ్రీనివాసనాయక్, తదితర అధికారులందరూ పాల్గొన్నారు.

బీసీలంతా ఐక్యంకండి

- పల్నాడు జేఏసీ

మాచవరం: బీసీలు రాష్ట్ర జనాభాలో 50శాతం ఉన్నప్పటికీ అన్ని రంగాల్లో వెనుకబడే ఉన్నారని పల్నాడు బీసీ జేఏసీ నాయకుడు ముప్పన వెంకటేశ్వర్లు అన్నారు. సోమవారం మండలంలోని మల్లవోలులో మాజీ సర్పంచ్ అంజమ్మ, మల్లికార్జునరావు అధ్యక్షతన జరిగిన సమావేశానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ సెప్టెంబర్ 3వ తేదీన పిడుగురాళ్లలో జరిగే బీసీ ర్యాలీ, సభలను విజయవంతం చేయాలన్నారు. సమావేశంలో కొక్కెర కొండలు, నలబోతుల నరసింహారావు, దాసరి నాగరాజు, అంజిబాబు, మంగళగిరి కోటేశ్వరరావు, గడిశల శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

భాషలన్నింటిలో తెలుగు లెస్స

- ఎంఈవో కె. వీరయ్యచౌదరి

కారంపూడి: అన్ని భాషల్లో తెలుగులెస్స అని ఎంఈవో కె. వీరయ్యచౌదరి అన్నారు. సోమవారం ప్రభుత్వ గుర్తింపు పొందిన సెయింట్ జాన్స్ ఇంగ్లీష్ మీడియం హైస్కూల్లో జరిగిన తెలుగుభాషా దినోత్సవాలను ఆయన జ్యోతి ప్రజ్వలనచేసి, ప్రారంభించారు. విద్యార్థినీ విద్యార్థులకు తెలుగు ఆటలు, వేమన పద్యాలు, పొడుపుకథలపై పోటీలు నిర్వహించారు. కార్యక్రమంలో తెలుగు ఉపాధ్యాయుడు నరసింహారావు, కరస్పాండెంట్ పాదర్ భరత్‌రెడ్డి, ప్రిన్సిపాల్ రేష్మీ, తదితరులు పాల్గొన్నారు.

ఎరువుల దుకాణంలో విజిలెన్స్ తనిఖీ

- శ్యాంపిల్స్ సేకరణ
- 113 బ్యాగుల ఎరువుల అమ్మకాలు నిలిపివేత

బెల్లంకొండ: స్థానిక సాయిచరణ్ ఎరువుల దుకాణంలో విజిలెన్స్ అధికారులు మంగళవారం తనిఖీలు చేపట్టారు. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు తనిఖీలు నిర్వహించినట్లు విజిలెన్స్ ఏవో వెంకట్రావు పేర్కొన్నారు. వినాయక ఫర్టిలైజర్స్‌లో కొనుగోలు చేసిన 191919, 20200, 143514 ఎరువులను పరిశీలించి, శ్యాంపిల్స్ సేకరించినట్లు తెలిపారు. వీటి విలువ రూ.67వేలు ఉంటుందని, 113 బ్యాగుల అమ్మకాలను నిలిపివేశామన్నారు. శ్యాంపుల్స్‌ను ల్యాబ్‌కు పంపి, విచారించి తుది నివేదికను ఉన్నతాధికారులకు పంపిస్తామన్నారు. బెల్లంకొండ గ్రామానికి విజిలెన్స్ అధికారులు వచ్చారని తెలియగానే బెల్లంకొండ, మాచాయపాలెం, చండ్రాజుపాలెం, పాపాయపాలెం గ్రామాల్లోని ఎరువుల దుకాణాలు మూసివేశారు. ఈ తనిఖీల్లో విజిలెన్స్ సీఐ, బెల్లంకొండ ఏవో పాపకుమారి, తదితరులు పాల్గొన్నారు.

నంద్యాల గెలుపుతో టీడీపీ సంబరాలు


టీడీపీ పిడుగురాళ్ల కార్యాలయంలో కేక్ కట్‌చేస్తున్న పార్టీ శ్రేణులు

పిడుగురాళ్లటౌన్: నంద్యాల ఉప ఎన్నికల్లో టీడీపీ భారీ విజయం సాధించడంతో పిడుగురాళ్లలో టీడీపీ శ్రేణులు సోమవారం సంబరాలు చేసుకున్నారు. లెక్కింపు ప్రక్రియ ప్రారంభం నుంచే ప్రతి రౌండ్‌లోనూ పార్టీ ఆధిక్యతలో ఉండడం ఆనందాన్నిచ్చిందని టీడీపీ నాయకుడు భవనాశి యల్లారావు, అద్దంకి రత్నాకరరావు, షేక్ బాబావలిలు తెలిపారు. సోమవారం పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. తెలుగు ప్రజలు టీడీపీనే ఆదరిస్తున్నారనడానికి ఈ గెలుపు నిదర్శనమన్నారు. అనంతరం పార్టీ కార్యాలయంలో కేక్ కట్ చేసి, పంపిణీ చేశారు. 200మంది పార్టీ శ్రేణులు, యువత పట్టణంలో ద్విచక్ర వాహన ర్యాలీ నిర్వహించి, ఐలాండ్ సెంటర్‌లో స్వీట్లు పంచిపెట్టారు. ఈ కార్యక్రమాల్లో వి.సర్వేశ్వరరావు, సయ్యద్ అమీర్‌అలీ, వై.నారాయణ, కోట హరి, ఫరీద్‌మేస్త్రీ, రాంమూర్తి, బాషా, కొక్కెర కొండలు, కొలిశెట్టి సుబ్బారావు, తదితరులు పాల్గొన్నారు. కోనంకి గ్రామంలో ఊరేగింపు నిర్వహించారు. మార్కెట్ యార్డు డైరెక్టర్ శ్రీనివాసరెడ్డి, దగ్గుల వెంకటేశ్వర్లరెడ్డి, పార్టీ శ్రేణులు ఎన్టీఆర్ విగ్రహానికి పూల మాలలు వేశారు. అనంతరం మహిళలకు, చిన్నారులకు స్వీట్లు పంపిణీ చేశారు.

మాచవరం: నంద్యాల ఉప ఎన్నికలో టీడీపీ ఊహించని మెజార్టీతో గెలుపొందడంతో మాచవరం మండలంలోని దేశం పార్టీ శ్రేణుల్లో ఆనందోత్సాహాలు వెల్లువిరిశాయి. మోర్జంపాడు, మాచవరం, వేమవరం గ్రామాల్లో కేక్‌లు కట్ చేసి, బైక్ ర్యాలీలు, పులిహోర పంపిణీ కార్యక్రమాలు నిర్వహించారు. మాచవరం, వేమవరం, మోర్జంపాడు గ్రామాల్లో ఉన్న ఎన్టీఆర్ విగ్రహాలకు పూల మాలలు వేసి, నివాళి అర్పించారు. ఈ కార్యక్రమాల్లో టీడీపీ మండల కన్వీనర్ జీవీఆర్ చౌదరి, మార్కెట్ యార్డు వైస్ చైర్మన్ కృష్ణమూర్తి, జిల్లా కార్యనిర్వాహక సభ్యుడు రామారావు, మార్కెట్ యార్డు మాజీ వైస్‌చైర్మన్ వెంకట్రావు, గుర్రం రామారావు, మండల ఉపాధ్యక్షురాలు విజయలక్ష్మీ, మాలపాటి మల్లయ్య, సర్పంచులు జయకుమారి, రాంబాబు, అంజయ్య, ఎంపీటీసీ నరసింహారావు, మార్కెట్ యార్డు డైరెక్టర్ ఆనందరావు, చిట్టిప్రోలుశివ, డీసీ చైర్మన్ రామయ్య, టీఎన్‌ఎస్‌ఎఫ్ మండలాధ్యక్షులు నెల్లూరి నరసింహారావు, నవలూరి నరసింహారావు, ముంగి నాగాంజనేయులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.


మోర్జంపాడులో సంబరాలు చేసుకుంటున్న పార్టీ శ్రేణులు

కారంపూడి: పట్టణంలో బైక్ ర్యాలీ నిర్వహించారు. ఒప్పిచర్ల, చింతపల్లి, పేటసన్నెగండ్ల గ్రామాల వరకు కార్యకర్తలు బాణసంచాలు కాలుస్తూ, రంగులు చల్లుకుంటూ సాగారు. పార్టీ పట్టణ, మండల అధ్యక్షులు రత్తయ్య, రాము ఎన్టీరామారావు విగ్రహానికి పూల మాలలు వేసి, నివాళి అర్పించారు. కార్యక్రమంలో మండల కార్యదర్శి శ్రీనివాసరావు, జిల్లా మాజీ ఉపాధ్యక్షుడు పంగులూరి అంజయ్య, ఉప ఎంపీపీ వీరాంజనేయులు, మాజీ ఉప ఎంపీపీ పుల్లయ్య, గ్రామ కమిటీ అధ్యక్షుడు నాగేశ్వరరావు, కరణం మధు, కాపు సంఘ నేతలు నరసింహారావు, వీరయ్య, తోట శ్రీను, పలిశెట్టి కొండ, వెచ్చా అంజి, బత్తుల రాముడు, ఆశం నరసింహారెడ్డి, పార్టీ ఉపాధ్యక్షులు షేక్ జానీబాషా, కో ఆప్షన్ సభ్యులు తండా మస్తాన్‌జానీ, ఆర్యవైశ్యసంఘనేత ఎస్వీఆర్ కృష్ణబీసీ నేత తడికల బాలకృష్ణ, తెలుగు యువత నేత ప్రసన్నాంజనేయులు, కొండపల్లి రవి, మరో వంద మంది పాల్గొన్నారు.


కారంపూడిలో..

అభివృద్ధికే ప్రజల పట్టం

- నాయీబ్రాహ్మణ ఫెడరేషన్ రాష్ట్ర చైర్మన్ నాగేశ్వరరావు

దాచేపల్లి: అభివృద్ధికే ప్రజలు పట్టం కట్టారని నాయీ బ్రాహ్మణ ఫెడరేషన్ రాష్ట్ర చైర్మన్ గుంటుపల్లి నాగేశ్వరరావు అన్నారు. సోమవారం నంద్యాల అసెంబ్లీ ఉప ఎన్నికల్లో టీడీపీ అభ్యర్థి బ్రహ్మానందరెడ్డి అధిక మెజార్టీతో గెలుపొందడంతో దాచేపల్లిలో టీడీపీ నాయకులు, కార్యకర్తలు సంబరాలు చేసుకున్నారు. పంచాయతీ కార్యాలయంలో కేక్‌కట్ చేశారు. లైబ్రరీ సెంటర్‌లో బాణసంచా కాల్చారు. నారాయణపురంలో డీసీ చైర్మన్ నర్రా పుల్లయ్య ఆధ్వర్యంలో భారీ ర్యాలీ నిర్వహించారు. మిఠాయిలు పంపిణీ చేశారు. బంగ్లా సెంటర్‌లో చంద్రబాబు, యరపతినేని శ్రీనివాసరావులకు అనుకూలంగా నినాదాలు చేశారు. తంగెడ, తదితర గ్రామాల్లో బాణసంచా కాల్చారు.

కార్యక్రమాల్లో ఎంపీపీ నవకుమార్, యార్డు చైర్మన్ నిమ్మయ్య, మాజీ చైర్మన్ వినోద్‌రెడ్డి, మండల కన్వీనర్ కొండలు, మాజీ జడ్పీటీసీ శివన్నారాయణ, డీసీ చైర్మన్ హసాన్ అహ్మద్, శ్రీనగర్‌లో కుర్రె శంకరరెడ్డి, కేశానుపల్లిలో నెల్లూరు రామకోటయ్య, కర్నాటి సతీష్, నెల్లూరి కోటయ్య, షేక్ జానయ్య, దాచేపల్లిలో నాయకులు వైస్ ఎంపీపీ షేక్ మజీద్, సర్పంచ్ షేక్ చాంద్‌బీ, వలి, బొమ్మిరెడ్డి సత్యం, వట్టెపు దాసు, తిప్పా మస్తాన్‌రావు, పల్లపు వెంకటేశ్వర్లు, వేముల కృష్ణ, బి.నారాయణ, మునగా హుస్సేనమ్మ, విద్యాకమిటీ చైర్మన్ వలి, దుర్గారావు పాల్గొన్నారు.

2019 ఎన్నికలకు నాంది

పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు పీఎస్‌కె షరీఫ్



బెల్లంకొండ: నంద్యాల ఉప ఎన్నిక విజయం 2019 ఎన్నికలకు నాంది అని జిల్లా పార్టీ ఉపాధ్యక్షుడు పీఎస్‌కె మస్తాన్ షరీఫ్ పేర్కొన్నారు. బెల్లంకొండలో సోమవారం నంద్యాల ఉప ఎన్నిక గెలుపు సందర్భంగా బాణసంచా కాల్చారు. టీడీపీ నాయకులు కేక్ కట్‌చేసి స్వీట్లు పంపిణీ చేశారు. మండలంలోని పాపాయపాలెంలో నందిరాజుపాలెం సొసైటీ చైర్మన్ గుర్రం కల్పన డిసింధర్‌రెడ్డి, మరికొంత మంది టీడీపీ నాయకులు ఎన్టీఆర్ విగ్రహానికి పూల మాలలు వేసి, నివాళులర్పించారు. అనంతరం స్వీట్లు పంపిణీ చేశారు. కార్యక్రమాల్లో పార్టీ మండల అధ్యక్షుడు వెంకటేశ్వర్లు, తెలుగుయువత మండల అధ్యక్షుడు సయ్యద్ జబ్బార్, అక్కల వెంకట్రామిరెడ్డి, వెన్నా సీతారామిరెడ్డి, బెల్లంకొండ ఇన్‌చార్జి సర్పంచ్ సయ్యద్‌జానీ, ఎన్.పిచ్చయ్య, రజాక్, ముస్తఫా, షైనార్టీ సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి సయ్యద్ హసాన్, టీడీపీ నాయకులు, కార్యకర్తలు తదితరులున్నారు.


దినఫలాలు



అదృష్టసంఖ్యలు : 2, 9



మేషరాశి: (మార్చి21-ఏప్రిల్20): సమావేశాలు, వేడుకల్లో ఆశాభంగం కలుగుతుంది. వృత్తి, వ్యాపారాల్లో లక్ష్య సాధనకు ఆటంకాలు ఎదురయ్యే అవకాశం ఉంది. ఉన్నత విద్య కోసం చేసే ప్రయత్నాలు ఫలించకపోవచ్చు.



వృషభరాశి: (ఏప్రిల్21-మే20): ప్రియతముల ఆరోగ్యం కలవరపెడుతుంది. ఖర్చులు అంచనాలు మించుతాయి. పెట్టుబడులు, పొదుపు పథకాల విషయంలో ఆచితూచి వ్యవహరించాలి. ఆర్థిక లావాదేవీల్లో గత అనుభవం ఉపయోగపడుతుంది.



మిథునరాశి: (మే21-జూన్21): శ్రీవారు, శ్రీమతి వైఖరి ఆవేదన కలిగిస్తుంది. వేడుకలకు ఏర్పాట్లలో ఇబ్బందులు ఎదురయ్యే అవకాశం ఉంది. బంధుమిత్రుల కారణంగా మనస్తాపానికి గురవుతారు. అనుబంధాలు విస్తరిస్తాయి.



కర్కాటకరాశి: (జూన్22-జూలై23): ఇంటర్వ్యూలలో నిరాశ ఎదురవుతుంది. వైద్యం, పరిశ్రమలు, హోటల్, రిటైల్ రంగాల వారికి ఒక సమాచారం కలవరం కలిగిస్తుంది. సన్నిహితుల ఆరోగ్యం పట్ల శ్రద్ధ చూపాలి. విందుల్లో ఖర్చులు అధికం.



సింహరాశి: (జూలై24-ఆగస్ట్23): ప్రియతముల కోసం ఖర్చులు అంచనాలు మించుతాయి. పెట్టుబడుల్లో ఆచితూచి వ్యవహరించాలి. విద్యార్థులకు అవసరమైన నిధులు అందడంలో ఇబ్బందులు ఎదురవుతాయి. విలువైన వస్తువులు కొనుగోలు చేస్తారు.



కన్యారాశి: (ఆగస్ట్24-సెప్టెంబర్23): బదిలీలు, మార్పులు అసౌకర్యం కలిగిస్తాయి. రియల్ ఎస్టేట్, గృహనిర్మాణ రంగాల వారు కీలక నిర్ణయాలు వాయిదా వేయడం మంచిది. కుటుంబ సభ్యుల వైఖరి గురించి ఆలోచిస్తారు.




తులారాశి: (సెప్టెంబర్24-అక్టోబర్23): ఉన్నత విద్య, విదేశీ వ్యవహారాలకు ఆటంకాలు ఎదురయ్యే అవకాశం ఉంది. ప్రేషనరీ, రవాణా, బోధన, రచనా రంగాల వారికి ఆటంకాలు ఎదురవుతాయి. వాగ్వివాదాలకు దూరంగా ఉండాలి.



వృశ్చికరాశి: (అక్టోబర్24-నవంబర్22): ఆర్థిక సంస్థలతో పనులు పూర్తి కావడంలో ఇబ్బందులు ఎదురవుతాయి. ఖర్చులు అంచనాలు మించే అవకాశం ఉంది. బృందకార్యక్రమాలకు అవసరమైన నిధులు సర్దుబాటు కావడంలో ఆలస్యం జరుగుతుంది.



ధనూరాశి: (నవంబర్23-డిసెంబర్21): కొత్త ప్రాజెక్టుల ప్రారంభానికి తగిన సమయం కాదు. వృత్తి, వ్యాపారాల్లో ప్రయోగాలను వాయిదా వేయండి. పెద్దల వైఖరి మనస్తాపం కలిగిస్తుంది. కొత్త ఆలోచనలు స్ఫురిస్తాయి.



మకరరాశి(డిసెంబర్22-జనవరి21): ఉన్నత విద్య, విదేశీ వ్యవహారాల్లో ఊహించని అవాంతరాలు ఎదురవుతాయి. ప్రయాణాలు, చర్చలు ఫలించకపోవచ్చు. దూరంలో ఉన్న వ్యక్తులకు సంబంధించిన సమాచారం కలవరపెడుతుంది.



కుంభరాశి: (జనవరి22-ఫిబ్రవరి18): సమావేశాలు, వేడుకలు, బృందకార్యక్రమాల కోసం ఖర్చులు అధికం. ఆర్థిక విషయాల్లో ఆచితూచి వ్యవహరించాలి. పూర్వ మిత్రులను గుర్తు చేసుకుంటారు. విలువైన వస్తువుల కొనుగోలు సమయంలో జాగ్రత్త అవసరం.



మీనరాశి:(ఫిబ్రవరి19మార్చి20): ఉన్నత పదవుల విషయంలో నిరాశకు గురవుతాయి. పెద్దలు, పైఅధికారుల వైఖరి మనస్తాపం కలిగిస్తుంది. సమావేశాల్లో ఈ గౌరవ, మర్యాదలకు భంగం కలిగే పరిణామాలు చోటుచేసుకుంటాయి.

-విజయమళ్ళ బిందుమాధవ శర్మ

గన్నవరం విమాన సమాచారం

ఎయిర్ పోర్టు ఫోన్ నెంబర్: 0866- 2846729

- **హైదరాబాద్** : ఉదయం 9:35, సాయంత్రం 5:20, 5:35, రాత్రి 9:55 (ప్రతి రోజు), మధ్యాహ్నం 1:20 (బుధవారం మినహా)
- **విశాఖపట్నం** : ఉదయం 10:55 (బుధవారం మినహా), మధ్యాహ్నం 3:35 (బుధవారం మాత్రమే)
- **బెంగళూరు** : ఉదయం 7:45, రాత్రి 8:00 (ప్రతిరోజు), మధ్యాహ్నం 2:00 (మంగళవారం మినహా)
- **ఢిల్లీ** : ఉదయం 9:05, సాయంత్రం 5:20 (హైదరాబాద్ మీదుగా), రాత్రి 8:40 (ప్రతిరోజు)
- **చెన్నై** : ఉదయం 7:55, సాయంత్రం 5:20 (ప్రతిరోజు)
- **తిరుపతి** : ఉదయం 7:55 (బుధవారం మినహా)

జిల్లాలో 30 శాతం అధిక వర్షపాతం

● రాజుపాలెంలో అత్యధిక వర్షపాతం, దుర్గిలో అత్యల్పం

ఆంధ్రజ్యోతి - గుంటూరు: నెలాఖరు వరకు జిల్లాలో 152 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదు కావాలి. ఈ నెల 28 తేదీ ఉదయం 8 గంటల వరకు 142.9 మిల్లీ మీటర్ల వర్షం కురవాల్సి ఉండగా, 186.3 మిల్లీమీటర్లు కురిసి 30 శాతం ఎక్కువగా ఉంది.

రాజుపాలెంలో 46.2 మి.మీ వర్షపాతం..

జిల్లాలో సోమవారం ఉదయం 8 గంటల వరకు 36 మండలాల్లో 8.2 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదైంది. అధికంగా రాజుపాలెంలో 46.2 మిల్లీమీటర్లు, తక్కువగా దుర్గిలో 0.4 మిల్లీమీటర్ల వర్షం కురిసింది.

తక్కువ వర్షపాతం నమోదైన మండలాలు ఇవే

జిల్లాలో గుంటూరు, కారంపూడి, తుళ్లూరు, తాడికొండ, తాడేపల్లి, దుగ్గిరాల, కాకుమాను, మాచవరం, నూజెండ్ల, ప్రత్తిపాడు, మండలాల్లో తక్కువ వర్షపాతం నమోదైనట్లు అధికారులు తెలిపారు. జిల్లాలో అధికంగా శావల్యాపురంలో 130, బొల్లాపల్లిలో 101 శాతం వర్షపాతం నమోదైంది. జిల్లా వ్యాప్తంగా ఇప్పటి వరకు 30 శాతం వర్షపాతం ఎక్కువగా నమోదైనట్లు వారు తెలిపారు.

నేటి నుంచి జిల్లాస్థాయి చెస్, సైక్లింగ్ పోటీలు

పొన్నూరుటౌన్: పట్టణంలోని ధూళిపాళ్ళ వీరయ్యచౌదరి మెమోరియల్ ఇండోర్ స్టేడియంలో మంగళవారం చెస్, సైక్లింగ్ పోటీలు నిర్వహిస్తున్నట్లు వ్యాయామ ఉపాధ్యాయులు షేక్ కరిముల్లా, మాచవరం జడ్పీ హైస్కూల్ హెచ్ఎం గోగినేని సుమతి సోమవారం తెలిపారు. అండర్-14, అండర్-17 విభాగాల్లో జరిగే ఈ పోటీలను ఎమ్మెల్యే ధూళిపాళ్ళ నరేంద్రకుమార్, మున్సిపల్ చైర్పర్సన్ డాక్టర్ సజ్జా హేమలత ప్రారంభించనున్నట్లు తెలిపారు. ఈ పోటీలను రోటరీ క్లబ్ అధ్యక్షుడు ఎండీ.ఖుద్దూస్, పచ్చల యశోదాకుమారి, యలవర్తి వెంకటేశ్వరరావు, స్కూల్ గేమ్స్ సెక్రటరీ టీ.వీరంగాచారి పర్యవేక్షించనున్నట్లు తెలిపారు. ఈ జిల్లాస్థాయి పోటీల్లో ప్రతిభ కనపర్చిన క్రీడాకారులను రాష్ట్రస్థాయికి ఎంపిక చేయబోతున్నట్లు తెలియజేశారు.

జాతీయ ఉత్తమ ఉపాధ్యాయుడిగా శ్రీనివాసరావు ఎంపిక

● వచ్చేనెల 5న రాష్ట్రపతి నుంచి అవార్డు స్వీకరణ



కాకుమాను: మండల పరిధిలోని బీకే పాలెంలో ప్రాథమికోన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయుడిగా పనిచేస్తూ, బదిలీపై యడ్లపాడు మండలం కొండవీడులో గోరంట్ల శ్రీనివాసరావుకు విధులు నిర్వర్తిస్తున్నారని, ఆయన జాతీయ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డుకు ఎంపికయ్యారని మండల విద్యాశాఖ అధికారి కె.ఎఫ్.కెన్నడీ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. రాష్ట్రంలో ఆరుగురు ఉపాధ్యాయులు ఈ పురస్కారానికి ఎంపికయ్యారని, అందులో గోరంట్ల శ్రీనివాసరావు ప్రథమస్థానంలో నిలిచారని పేర్కొన్నారు. సెప్టెంబర్ 5వ తేదీన రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్ నుంచి ఈ అవార్డును స్వీకరించబోతున్నట్లు తెలిపారు. పొన్నూరులోని నిడుబ్రోలుకు చెందిన గోరంట్ల శ్రీనివాసరావు 1989లో ఉపాధ్యాయుడిగా ఉద్యోగ బాధ్యతలు స్వీకరించారని, రాష్ట్ర జిల్లావ్యాప్తంగా 67 బహుమతులు అందుకున్నారని పేర్కొన్నారు.

1 నుంచి నృసింహుని పవిత్ర ఉత్సవాలు

మంగళగిరి టౌన్: మంగళాద్రి శ్రీలక్ష్మీనృసింహస్వామి క్షేత్రంలో పవిత్రోత్సవాలు ఈ ఏడాది సెప్టెంబరు 1వ తేదీ నుంచి నాలుగు రోజులు జరుగనున్నాయి. తొలిరోజు ఉదయం అకల్మష హోమం, సాయంత్రం విష్వక్సేనారాధన, అఖండ దీపారాధన, ఋత్విగ్వరణం, నవకుంభారోపణ జరుగుతాయి. 2న ఉదయం 7.20 నిమిషాలకు అగ్నిమథనం, పంచగవ్యారాధన, పంచగవ్య ప్రాశన, పంచాగ్ని ప్రణయనం, ఉక్తహోమాలు, పవిత్రాలతో గ్రామోత్సవం, మంగళ హారతి, సాయంత్రం నిత్య, దిక్పాల్క హోమం, రాత్రి శయనాధివాసం నిర్వహిస్తారు. 3న తెల్లవారుజాము మూలవరులకు స్నపన, నిత్య హోమం, స్వామివార్లకు పవిత్ర సమర్పణ, సాయంత్రం నిత్య హోమం తదితరాలు జరుగుతాయి. చివరిరోజు శ్వేత పుష్పాలంకరణతో రథ గ్రామోత్సవం తదితరాలు నిర్వహిస్తారు.

బ్రాయిలర్ ధరలు

అమరావతి


బ్రాయిలర్ బర్డ్	94.00, 102.00, 113.00
చికెన్ విత్ స్కిన్	182.00
చికెన్‌స్కిన్‌లెస్	192.00

బ్రాయిలర్ ధరలు

వెన్‌కాబ్

రైతు ధర	88.00
రిటైల్ లైవ్	103.00
విత్‌స్కిన్	144.00
స్కిన్‌లెస్	170.00

జిల్లాలో నేటి వాతావరణం



గుంటూరు: జిల్లాలో మంగళవారం ఉష్ణోగ్రతలు ఈ విధంగా ఉండవచ్చు. గుంటూరులో పగలు అత్యధికంగా 31 డిగ్రీల సెల్సియస్, రాత్రి అత్యల్పంగా 26 డిగ్రీల సెల్సియస్. జిల్లాలో కొన్ని ముఖ్య ప్రాంతాల్లో గరిష్ఠ, కనిష్ఠ ఉష్ణోగ్రతలు. జంగమహేశ్వరపురం 31-25, తెనాలి 32-26, మాచర్ల 30-24, బాపట్ల 33-27, నరసరావుపేట 32-25 డిగ్రీల సెల్సియస్ ఉండవచ్చు.

ఆర్టీసీ సమాచారం

గుంటూరు : స్థానిక ఎన్‌టీఆర్ బస్టాండ్ నుంచి మంగళవారం రాత్రి బయలుదేరు దూరప్రాంత సర్వీసుల సీట్ల ఖాళీల వివరాలను ఆర్ఎం జ్ఞానంగారి శ్రీహరి తెలిపారు. రిజర్వేషన్ కోసం సెల్ నం: 9959061597కు సంప్రదించాలని కోరారు. రాత్రి 11.00 - గుంటూరు -కేపీహెచ్‌బీ- గరుడ (ఏసీ) - 38, రాత్రి 10.50 -గుంటూరు- కేపీహెచ్‌బీ-అమరావతి(ఏసీ)- 33, రాత్రి 10.15 - గుంటూరు - కెపిహెచ్‌బి - ఇంద్ర (ఏసీ) - 34, రాత్రి 9.45 - గుంటూరు -కేపీహెచ్‌బీ- ఇంద్ర(ఏసీ)-0, రాత్రి 8.30 -గుంటూరు- చెన్నై-సూపర్‌లగ్జరీ - 28 అని ఆర్ఎం తెలిపారు.

సాగర్‌లో 500.00 అడుగులకు చేరిన నీటిమట్టం

విజయపురిసౌత్: నాగార్జున సాగర్ నీటి మట్టం సోమవారం నాటికి 500.00 అడుగులుంది. ఇది 115.31 టీఎంసీలకు సమానం. ఎస్ఎల్‌బీసీ ద్వారా 324 క్యూసెక్కులు, మొత్తం ఔట్‌ఫ్లో వాటర్‌గా 471 క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తున్నారు. శ్రీశైలం నీటిమట్టం 783.50 అడుగులుంది. ఇది 21.74 టీఎంసీలకు సమానం.

సత్రశాల టెయిల్ పాండ్ సమాచారం

రెంటచింతల: సత్రశాలలోని కృష్ణానదిపై నిర్మితమైన నాగార్జునసాగర్ టెయిల్ పాండ్ విద్యుత్ ప్రాజెక్టులో 4.76 టీఎంసీల నీరు నిల్వ ఉన్నట్లు ప్రాజెక్టు ఎస్ఈ శేషారెడ్డి తెలిపారు. దిగువకు నీటి విడుదలను నిలిపివేశామని పేర్కొన్నారు.

పులిచింతలలో 4.99 టీఎంసీల నీటి నిల్వ

అచ్చంపేట: పులిచింతల ప్రాజెక్టులో సోమవారం 4.99 టీఎంసీల నీటి నిల్వ ఉన్నట్లు పులిచింతల ప్రాజెక్టు ఏఈ జీవీవీ ప్రసాద్ తెలిపారు. ఎగువ నుంచి సగటున 1,582 క్యూసెక్కుల నీరు పులిచింతల ప్రాజెక్టుకు చేరుతుందని పేర్కొన్నారు. పులిచింతల వద్ద స్లూయిజ్‌లను మూసివేసి, దిగువకృష్ణకు నీటిని నిలిపివేశామని తెలిపారు.

పశ్చిమ డెల్టాకు 4,513 క్యూసెక్కుల నీరు

దుగ్గిరాల: కృష్ణాపశ్చిమడెల్టాకు విజయవాడ ప్రకాశం బ్యారేజీ నుంచి 4513 క్యూసెక్కుల నీటిని సోమవారం విడుదల చేసినట్లు ఆ శాఖ అధికారులు తెలిపారు. బ్యారేజీ వద్ద 11.2 అడుగుల నీటిమట్టం ఉందని, దుగ్గిరాల సబ్‌డివిజన్ నుంచి హైలెవెల్ చానల్‌కు 200, తూర్పుకాల్వకు 124, పశ్చిమకాల్వకు 229, నిజాంపట్నంకాల్వకు 229, రేపల్లెకాల్వకు 611, కొమ్మమూరుకాల్వకు 1850 క్యూసెక్కుల నీటిని విడుదల చేశారని వారు పేర్కొన్నారు.

రాయపూడి మార్కెట్‌లో నిమ్మ ధరలు

పొన్నూరు: రాయపూడి నిమ్మకాయల మార్కెట్‌లో సోమవారం జరిగిన లావాదేవీలు ఈ 10 విధంగా ఉన్నాయి. పచ్చికాయ లావు రకం టిక్కీ రూ.1400 నుంచి 1600లు పలుకుతోంది. పండుకాయ, సన్న రకం రూ. వెయ్యి నుంచి 1200లు పలికాయి.

మిర్చియార్డుకు 59,973 టిక్కీల రాక

ఆంధ్రజ్యోతి-గుంటూరు : గుంటూరు వ్యవసాయ మార్కెట్ కమిటీకి సోమవారం 59,973 మిర్చి టిక్కీలను రైతులు విక్రయానికి తీసుకొచ్చినట్లు యార్డు ఉన్నతశ్రేణి అధికారి ఎం. దివాకర్ తెలిపారు. యార్డులోని నిల్వ తో కలుపుకొని 58,918 టిక్కీలు విక్రయం జరగగా, ఇంకా 24,418 టిక్కీలు ఉన్నట్లు వెల్లడించారు. యార్డులో సోమవారం నాన్ ఏసీ కామన్ వెరైటీ రకం క్వింటాల్ ధర కనిష్ఠంగా రూ. 1,800, గరిష్ఠంగా రూ. 8,200, నాన్ ఏసీ స్పెషల్ వెరైటీ రకం రూ. 1,500, రూ. 11,300, తెల్లకాయలు రూ. 800, రూ. 4,500, ఏసీ కామన్ వెరైటీ రకం రూ. 3,000, రూ. 8,200, ఏసీ స్పెషల్ వెరైటీ రూ. 3,200, రూ. 8,400, ఏసీ తెల్లకాయలు రూ. 1,800, రూ. 3,500 ధర లభించినట్లు తెలిపారు.

పసుపు 330 బస్తాల విక్రయం

దుగ్గిరాల: స్థానిక పసుపుమార్కెట్‌యార్డులో 330 బస్తాల పసుపును సోమవారం ఈ-నామ్‌ద్వారా రైతులు వ్యాపారులకు విక్రయించారు. కొమ్ములు క్వింటాల్‌కు కనిష్ఠధర రూ.5200, గరిష్ఠధర రూ. 6875, మోడల్‌ధర రూ. 6875 పలికింది. కాయ క్వింటాల్‌కు కనిష్ఠధర రూ. 5500, గరిష్ఠధర రూ. 6800, మోడల్‌ధర రూ. 6761 పలికింది.

కల్తీలు.. మిక్సింగ్

● బెల్లంకొండలో 113 బస్తాల కల్తీ ఎరువుల సీజ్

● ప్రముఖ కంపెనీల ఎరువుల్లో ఇసుక అవశేషాలు

ఆంధ్రజ్యోతి - గుంటూరు: రైతులకు నాణ్యమైన ఎరువులను అందించాల్సిన మిక్సింగ్ కేంద్రాలు కల్తీలకు కేంద్రాలుగా మారుతున్నాయి. ప్రముఖ కంపెనీలు కొన్ని సందర్భాల్లో సూటి ఎరువులను తయారు చేయడంలో జాప్యం అవుతుందని మిక్సింగ్ యూనిట్లకు ప్రభుత్వం అనుమతించింది. ఇక్కడే కల్తీలు జరుగుతున్నట్లు విజిలెన్స్ అధికారులు గుర్తించారు. ఈ కల్తీ ఎరువులను నరసరావుపేట, సత్తెనపల్లి తదితర ప్రాంతాల్లో ఏటా సుమారు 25 - 30 వేల మెట్రిక్ టన్నుల వరకు విక్రయిస్తున్నారు. సత్తెనపల్లి, నరసరావుపేటలోని ఇద్దరు పెద్ద వ్యాపారులు కల్తీ వ్యవహారాలకు కేంద్ర బిందువుగా ఉన్నారని సమాచారం. నెల్లూరు, కడప, గోదావరి జిల్లాలోని మిక్సింగ్ యూనిట్‌ల నుంచి సూటి రకాలైన 14-35-14, 19-19-19, 20-20-0, సూపర్ ఫాస్పేట్ కాంప్లెక్స్ ఎరువులను వ్యాపారులు తక్కువ ధరకు తెచ్చి అసలైన ఎరువులుగా అమ్ముతున్నట్లు అధికారులు గుర్తించారు. విజిలెన్స్ అధికారులు ఐదారు నెలల నుంచి నిఘా ఉంచారు. ఈ క్రమంలో సోమవారం ఈ వ్యవహారాన్ని బెల్లంకొండలో బహిర్గతం చేశారు. బెల్లంకొండలో ఎరువుల షాపుల్లో సూటి రకాలైన 14-35-14, 19-19-19, 20-20-0, సూపర్ పాస్పేట్ కాంప్లెక్స్ ఎరువులను సోమవారం గుంటూరు విజిలెన్స్ అధికారులు పరిశీలించారు. రూ.68 వేల విలువైన 113 ఎరువుల బస్తాలను సీజ్ చేశారు. విజిలెన్స్ సీఐ సామినేని అంతోని రాజు, ఏవో వెంకటరావు, కోటేశ్వరరావు, భూపతిలు ఈ దాడుల్లో పాల్గొన్నారు. ఎరువును నీటి గ్లాస్‌లో తీసి పరిశీలించగా అడుగున



ఎరువుల షాపులను తనిఖీ చేస్తున్న విజిలెన్స్ అధికారులు



బెల్లంకొండలో కల్తీ సూటి ఎరువుల బస్తాలు

ఇసుక తేలింది. దాంతో పాటు ఇతర రకాల 50 కిలోల ఎరువుల బస్తాలను, మిక్సింగ్ యూనిట్‌ల నుంచి తెచ్చిన ఎరువుల బస్తాలను తూకం వేశారు. మిక్సింగ్ యూనిట్ల నుంచి వచ్చిన సూటి ఎరువుల పరిమాణం, ఇతర ఎరువుల కంటే తక్కువగా ఉందని గుర్తించారు. జిల్లా వ్యాప్తంగా సూటి రకాలైన 14-35-14, 19-19-19, 20-20-0, సూపర్ ఫాస్పేట్ కాంప్లెక్స్ ఎరువులలో పెద్ద ఎత్తున కల్తీలు వస్తున్నట్లు తేలింది.

సూటి ఎరువులలో శాంపిల్స్ మాయ

జిల్లా వ్యాప్తంగా ఎరువుల షాపులు, గిడ్డంగుల్లో ఉన్న సూటి ఎరువుల నుంచి శాంపిల్స్ సేకరించడం లేదు. వ్యవసాయ శాఖ అధికారులు, ఉద్యోగులు కల్తీ వ్యాపారులతో చేతులు కలిపారు. సూటి ఎరువుల నుంచి శాంపిల్స్ సేకరించి పరీక్షకు పంపితే దానిలోని నాణ్యత బహిర్గతం అవుతుంది. కింద స్థాయి నుంచి పై స్థాయి వరకు కల్తీ వ్యాపారులు పెద్ద ఎత్తున ముడుపులు అందిస్తుండటంతో వీటి గురించి ఎవరూ పట్టించుకోవడంలేదనే విమర్శలున్నాయి. రాష్ట్ర వ్యాప్తంగా పలుకుబడి, పరపతి కలిగిన కీలక నేతలు మిక్సింగ్ యూనిట్‌లను ఏర్పాటు చేసి కల్తీల ద్వారా రూ.కోట్లలో సంపాదిస్తున్నారు. మిక్సింగ్ యూనిట్లలో తనిఖీలు లేకపోవడం, శాంపిల్స్ సేకరించి నాణ్యతను నిర్ధారించే వ్యవస్థ నిర్వీర్యం కావడంతో రైతులు పెద్ద ఎత్తున నష్టపోతున్నారు. బెల్లంకొండలో స్వాధీనం చేసుకున్న శాంపిల్స్‌ను లేబరేటరిలో నాణ్యత నిర్ధారణ కోసం పంపుతున్నట్లు విజిలెన్స్ సీఐ విలేకర్లకు చెప్పారు.

కొనసాగుతున్న అండర్ 16 క్రికెట్ పోటీలు

నరసరావుపేట లీగల్: స్థానిక ఆంధ్రా పబ్లిక్ స్కూల్‌లో ఏసీఏ ఎస్‌కేఆర్‌బీఆర్ క్రికెట్ గ్రౌండ్‌లో ఏసీఏ ఆధ్వర్యంలో జరుగుతున్న అండర్ - 16 అంతర్ జిల్లాల బాలుర క్రికెట్ మ్యాచ్‌లో భాగంగా సోమవారం గుంటూరు, ప్రకాశం జట్ల మధ్య రెండో రోజు ఆట ప్రారంభమైనట్టు కో-ఆర్డినేటర్ పురుషోత్తమరావు తెలిపారు. మొదటి ఇన్నింగ్స్ ప్రారంభించిన ప్రకాశం జట్టు 160 పరుగులకు ఆల్ అవుట్ అయింది. ప్రకాశం జట్టులో కిరణ్ 37 పరుగులు చేయగా గుంటూరు జట్టులో అభిషేక్ మూడు వికెట్లు, హర్ష మూడు వికెట్లు సాధించారు. దీంతో గుంటూరుకు 51 పరుగుల మొదటి ఇన్నింగ్స్ ఆధిక్యత లభించింది. రెండో ఇన్నింగ్స్ ప్రారంభించిన గుంటూరు జట్టు 138 పరుగులకు రెండు వికెట్లు కోల్పోయింది. గుంటూరు జట్టులో జీ కార్తిక్‌రెడ్డి 68 పరుగులతో నాటౌట్‌గా నిలిచారు. షేక్ రషీదు 36 పరుగులు, ఎం మహిమ 15 పరుగులు నాటౌట్‌గా నిలిచారు. మంగళవారం మూడో రోజు కూడా ఆట కొనసాగనున్నట్టు తెలిపారు. కార్యక్రమంలో కేఎన్‌వీ కృష్ణ మోహన్, సీతాపతిరావు, వీ కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

కాంట్రాక్టు కార్మికుల సమస్యలు పరిష్కరించకుంటే సమ్మె

● విద్యుత్ ఎస్ఈకి నోటీసు అందజేత

గుంటూరు: విద్యుత్ కాంట్రాక్టు కార్మికుల సమస్యలను సెప్టెంబరు 30వ తేదీ లోగా పరిష్కరించకపోతే సమ్మె తప్పదని కాంట్రాక్టు కార్మిక సంఘాల నాయకులు స్పష్టం చేశారు. ఈ సందర్భంగా కార్మిక సంఘాల నాయకులు సోమవారం పొన్నూరు రోడ్డులోని విద్యుత్‌భవన్‌లో ఎస్ఈ బి జయభారతరావుకు సమ్మె నోటీసును అందజేశారు. తొలుత పాతగుంటూరులోని సీఐటీయూ కార్యాలయంలో జరిగిన సమావేశంలో కార్మిక సంఘం రీజనల్ కార్యదర్శి జె రాజశేఖర్ , సంఘం అధ్యక్షుడు కె జాన్‌కుమార్ మాట్లాడుతూ కాంట్రాక్టు కార్మికులందరినీ వెంటనే క్రమబద్ధీకరించాలని డిమాండ్ చేశారు. సుప్రీంకోర్టు తీర్పు మేరకు సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలన్నారు. అక్రమంగా తొలగించిన కాంట్రాక్టు కార్మికులందరిని వెంటనే విధుల్లోకి తీసుకోవాలన్నారు. తొలుత బీ ఆర్ స్టేడియం నుంచి నల్లచొక్కాలతో నిరసన ప్రదర్శనగా వెళ్ళి ఎస్ఈకి సమ్మె నోటీసు అందజేశారు.

మైనార్టీలందరికీ రుణాలు ఇవ్వాలి

● స్పీకర్ డాక్టర్ కోడెల శివప్రసాదరావు



మహిళలకు కుట్టు మిషన్‌లు పంపిణీ చేస్తున్న స్పీకర్ కోడెల, మైనార్టీ కార్పొరేషన్ చైర్మన్ హిదయ తుల్లా

నరసరావుపేట టౌన్: ముస్లిం మైనార్టీలు ఎంతమంది వస్తే అంత మందికి సబ్సిడీతో కూడిన రుణాలు ఇవ్వాలని మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ అధికారులకు స్పీకర్ డాక్టర్ కోడెల శివప్రసాదరావు సూచించారు. సోమవారం భువనచంద్ర టౌన్‌హాల్‌లో 78 మంది ముస్లిం మహిళలకు కుట్టు మిషన్ల పంపిణీ జరిగింది. ఈ సందర్భంగా స్పీకర్ మాట్లాడుతూ ప్రభుత్వ పరంగా వచ్చే కుట్టు సంబంధిత పనులు నేర్చుకున్న ముస్లిం మహిళలకే కేటాయిస్తారని, ఉపాధికి ఇబ్బంది ఉండదన్నారు. దుల్హన్ పథకం కింద రూ.50 వేలు ప్రభుత్వం అందిస్తుందని తెలిపారు. హిందూ, ముస్లింలు అన్నదమ్ముల్లా జీవించాలన్నారు. నంద్యాలలో టీడీపీ అభ్యర్థి అత్యధిక మెజార్టీ రావటానికి ప్రధాన కారణం ముస్లిం మైనార్టీలేనన్నారు. ముస్లిం మైనార్టీల కోసం ఏదైనా చేయటానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందని, ఇలాంటి ప్రభుత్వాన్ని కాపాడుకోవాలన్నారు. ముస్లిం మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ హిదయతుల్లా మాట్లాడుతూ దేశంలో ముస్లిం మైనార్టీల సంక్షేమ విషయంలో ఆంధ్రప్రదేశ్ ఆదర్శంగా నిలిచిందన్నారు. రాష్ట్రంలో ముస్లిం మైనార్టీల కోసం 25 రెసిడెన్షియల్ స్కూల్స్ మంజూరు చేశారని, ఒక్కొక్క పాఠశాలలో నాలుగు వందల నుంచి 450 మంది విద్యార్థులు ఉంటారని చెప్పారు. వారికి ప్రభుత్వమే యూనిఫాం ఇస్తుందని, ఆ యూనిఫాం కుట్టడానికి నేర్చుకున్న ముస్లిం మహిళలకే కేటాయించాలని ముఖ్యమంత్రి నిర్ణయించా రన్నారు. ఉన్నత చదువుల కోసం విదేశాలకు వెళితే ప్రభుత్వం రూ.10 లక్షలు మంజూరు చేస్తుందని చెప్పారు. అనంతరం ఇమామ్‌లు, మేజ్‌లు స్పీకర్‌ను సత్కరిం చారు. కార్యక్రమంలో మునిసిపల్ చైర్మన్ నాగసరపు సుబ్బరాయ గుప్తా, వైస్ చైర్మన్ షేక్ మీరావలి, కార్పొరేషన్ ఈడీ విజయకుమార్, ఆర్డీవో గంధం రవీంద్ర, తహసీల్దార్ సీహెచ్ విజయ జ్యోతి కుమారి, అంజుమన్ కమిటీ చైర్మన్ షేక్ అబ్దుల్ మన్నాన్ షరీఫ్ తదితరులు పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారానికే.. మీ కోసం

● కలెక్టర్ కోన శశిధర్

ఆంధ్రజ్యోతి - గుంటూరు: ప్రజా సమస్యల పరిష్కారం కోసమే ప్రతీ సోమవారం 'మీ కోసం' కార్యక్రమాన్ని ప్రభుత్వం నిర్వహిస్తున్నదని కలెక్టర్ కోన శశిధర్ తెలిపారు. జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో ఆయన మీ కోసం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజల నుంచి అర్జీలు స్వీకరించి వాటి పరిష్కారానికి చర్యలు తీసుకోవాల్సిందిగా సంబంధిత అధికారులను ఆదేశించారు. వివిధ శాఖలకు సంబంధించి 248 వినతులు వివిధ ప్రాంతాలకు చెందిన ప్రజల నుంచి కలెక్టర్‌కు అందాయి. ఆయా వినతులను సంబంధిత శాఖల అధికారులకు పరిష్కారం నిమిత్తం అక్కడికక్కడే కలెక్టర్ అందజేసి సమస్య పరిష్కారానికి ఆదేశాలు జారీ చేశారు. అన్ని శాఖలు కలిసి కట్టుగా పరస్పరం సహకరించుకుంటూ, సమన్వయంతో కలిసి పని చేస్తే జిల్లా అభివృద్ధి చెందడమే కాక ప్రజలకు అవసరమైన సేవలు అందించడం సులభతరం అవుతుందన్నారు. హిందూ కాలేజి విద్యార్థి పొన్నూరు మండలం దండమూడి గ్రామానికి చెందిన పరుచూరి గోపిచంద్ తన డిగ్రీ సర్టిఫికెట్‌లో పేరు సరి చేయాలని రెండేళ్లుగా ప్రయత్నిస్తున్నా ఇప్పటి వరకు సరి చేయలేదన్నారు. ఏటా రెవెన్యూ శాఖ ఉద్యోగులకు నిర్వహించే జిల్లా క్రీడల పోటీలలో ఈసారి అన్ని శాఖల ఉద్యోగులు భాగస్వాములు కావాలని కలెక్టర్ తెలిపారు. డిసెంబర్‌లో జిల్లా స్థాయి క్రీడా పోటీలు ఉద్యోగుల కోసం నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ట్రైనీ కలెక్టర్ స్వప్నిల్, డీఆర్వో నాగబాబు, జడ్పీ సీఈవో వెంకట సుబ్బయ్య, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.



జిల్లాపరిషత్తులో అర్జీలు స్వీకరిస్తున్న కలెక్టర్ కోన శశిధర్



మృత్తికా శివలింగానికి మహారుద్రాభిషేకం

మంగళగిరి టౌన్: మంగళగిరి పూలమార్కెట్ సెంటరులో ఏర్పాటు చేసిన మృత్తికా శివలింగానికి స్థానిక వ్యాపారస్తులు సోమవారం రాత్రి మహారుద్రాభిషేకం నిర్వహించారు. రుద్రునికి ప్రీతికరమైన పవిత్ర పుణ్య నదీ జలాలు, విశేష ద్రవ్యాలు, విశేష పుష్పాలు, మధుర ఫలరసాలతో ప్రత్యేక పూజలు చేశారు. శంకు, ఢమరుక, ఘంట తదితర వాయిదాలతో రుద్ర, మహా భస్మాభిషేకాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ గంజి చిరంజీవి, సంకా బ్రదర్స్ పాల్గొన్నారు.



మృత్తికా శివలింగానికి పూజలు చేస్తున్న సాధువులు, భక్తులు

అన్న అమృత హస్తంతో సంపూర్ణ ఆరోగ్యం



● అంగన్‌వాడీ కేంద్రంలో మంత్రి పరిటాల సునీత తనిఖీ
● గర్భిణులు అవస్థలపై స్పందించిన మంత్రి

మంగళగిరి టౌన్: తల్లీబిడ్డలకు పోషకాహారం అందించి వారి సంపూర్ణ ఆరోగ్యాన్ని కాపాడాలనే ఉద్దేశ్యంతోనే అన్న అమృతహస్తం పథకాన్ని ప్రభుత్వం ప్రారంభించిందని మంత్రి పరిటాల సునీత తెలిపారు. అన్న అమృతహస్తం పథకంపై సోమవారం జిల్లా సంచికలో వచ్చిన కథనంపై మంత్రి స్పందించారు. ఈ క్రమంలో మంగళగిరి ఐసీడీఎస్ ప్రాజెక్టు పరిధిలోని పాత బ్యాంకుకాలనీ అంగన్‌వాడీ మోడల్ ప్రీస్కూల్‌ను సోమవారం ఆమె తనిఖీ చేశారు. పాఠశాల ఆవరణ, వంటశాల, కోడిగుడ్లు, కందిపప్పు, బియ్యం, చిన్నారులకు అందుతున్న సౌకర్యాలను మంత్రి సునీత పరిశీలించారు. కొన్నిచోట్ల గర్భిణీలు అంగన్‌వాడీ కేంద్రాలకు వచ్చి భోజనం చేయడం ఇబ్బందికరంగా ఉండడంతో రాలేకపోతున్నారని, ఈ విషయాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లే ప్రత్యామ్నాయ మార్గాలను అన్వేషిస్తున్నట్టు తెలిపారు. 8, 9 నెలల గర్భిణీలకు ఆ రెండు నెలలతో పాటు ప్రసవం తరువాత మరో నెలరోజులపాటు అంగన్‌వాడీ టీచర్లే వారి ఇంటి వద్దకు వెళ్లి భోజనం అందించాలని, వారు భుజించే వరకు అక్కడే ఉండాలనే నిబంధనతో ప్రత్యామ్నాయ ఆలోచన చేస్తున్నామని చెప్పారు. గుడ్లు పక్కదారి పట్టకుండా వివిధ రంగుల్లో సీల్ వేస్తున్నట్టు చెప్పారు. పాలు, గుడ్లు, ఇతర సరుకుల్లో నాణ్యత లోపిస్తే తక్షణమే వాటిని వాపస్ ఇచ్చే బాధ్యత సీడీపీవోలదేనని, అవే సరుకులను కేంద్రాలకు పంపిస్తే ఆ తరువాత జరిగే పరిణామాలకు సీడీపీవోలే బాధ్యత వహించాల్సి ఉంటుందని హెచ్చరించారు. చిన్నారులకు నాణ్యమైన విద్య, భోజనం, గర్భిణీలు, బాలింతలకు రుచికరమైన పౌష్టికాహారం అందించాలని సూచించారు. గుడ్డు, అన్నం పూర్తిగా ఉడికించి మెనూ ప్రకారం వడ్డించాలన్నారు. ప్రభుత్వం అంగన్‌వాడీలకు జీతాలు పెంచడమే కాకుండా ప్రతినెలా వారి అకౌంటులోకే డబ్బు జమ చేసే ఆలోచన చేస్తుందని తెలిపారు. అంగన్‌వాడీ కేంద్రాల్లో వంటపాత్రలు, కుర్చీలను దాతల సహకారంతో సమకూర్చేందుకు స్థానిక సంస్థలు, అధికారులు చర్యలు తీసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో మునిసిపల్ చైర్మన్ గంజి చిరంజీవి, కమిషనర్ ఎన్‌వీ నాగేశ్వరరావు, డీఈ పంచుమర్తి ఏడుకొండలు, సీడీపీవో భారతి తదితరులు పాల్గొన్నారు.



అంగన్‌వాడీ ప్రీస్కూల్‌ను పరిశీలిస్తున్న మంత్రి సునీత

టీడీపీతోనే క్రైస్తవులు

● ఎమ్మెల్యేల ఫిలిప్ త్రోచర్



ఆంధ్రజ్యోతి - గుంటూరు: క్రైస్తవులు టీడీపీతోనే ఉన్నారని... దానికి నంద్యాల ఉప ఎన్నికల ఫలితాలే నిదర్శనమని నామినేటెడ్ ఎమ్మెల్యే ఫిలిప్ త్రోచర్ తెలిపారు. సోమవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ జగన్ క్రైస్తవులకు, దళితులకు ప్రతినిధిగా తనకు తానే ప్రచారం చేసుకున్నారన్నారు. కాని ఆయనను క్రైస్తవులు నమ్మలేదన్నారు. ఇందుకు నంద్యాల ఉప ఎన్నికల తీర్పే నిదర్శనమని తెలిపారు. రాష్ట్రాభివృద్ధి కోసం పాటు పడుతున్న చంద్రబాబుకు దళితులు, క్రైస్తవుల పూర్తి సహకారం ఉంటుందన్నారు. క్రైస్తవులు శాంతిని, అభివృద్ధిని కాంక్షిస్తారని అందుకే నంద్యాల ప్రజలు టీడీపీకి పట్టం కట్టారని తెలిపారు.

31న జిల్లా రైఫిల్ షూటింగ్ జట్ల ఎంపిక

గుంటూరు(క్రీడలు): జిల్లా స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో ఈ నెల 31న గురువారం ఉదయం 10 గంటలకు గుంటూరు అమరావతి రోడ్డులోని ఇండియన్ షూటింగ్ అకాడమీలో జిల్లా స్కూల్ గేమ్స్ అండర్ - 14, 17 బాలబాలికల రైఫిల్ షూటింగ్ జట్లను ఎంపిక చేయనున్నట్లు స్కూల్ గేమ్స్ కార్యదర్శి చిరంజీవి ఒక ప్రకటనలో తెలిపారు. వివరాలకు 9949579893లో సంప్రదించాలని కోరారు.



సమావేశంలో ప్రసంగిస్తున్న ఎమ్మెల్యే యరపతినేని

సీమలో జగన్‌కు దిమ్మతిరిగే షాక్

● ఫాయింట్ బ్లాంక్ రేంజ్‌లో కాల్చిన నంద్యాల ఓటర్లు
● కాకినాడ కార్పొరేషన్ ఎన్నికల్లోనూ మాదే విజయం
● ఎమ్మెల్యే యరపతినేని

ఆంధ్రజ్యోతి - గుంటూరు: సీమ మాదంటూ ప్రగల్భాలు పలికిన వైసీపీ అధినేత జగన్ మోహన్‌రెడ్డికి నంద్యాల ప్రజలు దిమ్మ తిరిగే షాకిచ్చారని గురజాల ఎమ్మెల్యే యరపతినే శ్రీనివాసరావు తెలిపారు. సోమవారం ఆయన టీడీపీ జిల్లా కార్యాలయంలో విలేకర్లతో మాట్లాడుతూ నంద్యాల ప్రజలు ఓటు అనే ఆయుధంతో జగన్‌ను ఫాయింట్ బ్లాంక్ రేంజ్‌లో కాల్చారని తెలిపారు. గెలిస్తే ఎంచేస్తామో చెప్పకుండా... 40 సంవత్సరాల సుధీర్ఘ రాజకీయ అనుభవం ఉన్న చంద్రబాబుపై వ్యక్తిగత విమర్శలు చేసిన జగన్‌కు నంద్యాల ప్రజలు దుస్తులు విప్పదిశారని వ్యాఖ్యానించారు. రాజకీయాలో ప్రత్యర్థులు తప్ప శత్రువులు ఉండరని... ఆ విషయం మరిచి వ్యక్తిగత విమర్శలకు దిగటం వైసీపీ నేతల రాజకీయ అనుభవరాహిత్యానికి నిదర్శనమన్నారు. నంద్యాల ఉప ఎన్నికలలో తెలుగుదేశం పార్టీకి అనుకూలంగా ప్రజలిచ్చిన తీర్పు చంద్రబాబు నాయుడి ముందు చూపు, రాష్ట్రాన్ని అభివృద్ధి చేయగల నేత అన్న విశ్వాసానికి ప్రతిక అన్నారు. కాకినాడ కార్పొరేషన్ ఎన్నికల్లోనూ విజయం సాధిస్తామని ఆయన దీమా వ్యక్తం చేశారు. సమావేశంలో నాయకులు గుంటుపల్లి వీరభుజంగరాయ, మద్దాలి గిరిధర్, చిట్టాబత్తిని చిట్టిబాబు, కంచర్ల శివరామయ్య, బొబ్బిలి రామారావు, జిల్లా తెలుగు మహిళ పోతురాజు ఉమాదేవి పాల్గొన్నారు.

నైపుణ్యాన్ని పెంపొందించుకోవాలి

గుంటూరు(విద్య): విద్యార్థులు వ్యక్తిగత నైపుణ్యాలను పెంపొందించుకోవాలని ఎక్ ఎంచెర్ కంపెనీ బిజినెస్ అపరేషన్స్ అసోసియేట్ తవ్వా నాగమణికంఠ తెలిపారు. చేబ్రోలు ఇంజనీరింగ్ కళాశాలలో సోమవారం ఏర్పాటు చేసిన సదస్సులో ఆయన మాట్లాడారు. ఇంజనీరింగ్ కళాశాలల్లో విద్యార్థులు మూడు, నాలుగు సంవత్సరాల నుంచే ఉద్యోగ ప్రయత్నాలను ముమ్మరం చేయాలన్నారు. ఇందుకు సంబంధించి నైపుణ్యాలను పెంపొందించుకోవాలని సూచించారు. కష్టపడే తత్వం ఉంటే ఏ రంగంలో అయినా విజయం సాధించవచ్చునని చెప్పారు. కార్యక్రమంలో డైరెక్టర్ రావెళ్ళ వెంకటకృష్ణయ్య, డైరెక్టర్లు నిమ్మగడ్డ వెంకటరావు, గొట్టిపాటి బాలమాస్తానయ్య, ప్రిన్సిపాల్ డాక్టర్ హరిబాబు తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న మణికంఠకార్తీక్



నాగులపాడులో కరెన్సీ నోట్లతో అలంకరించిన వినాయకుని విగ్రహం

రూ. 66 లక్షల కరెన్సీతో గణనాథునికి అలంకరణ

పెదనందిపాడు: మండల పరిధిలోని నాగులపాడు రామాలయం సెంటర్ వద్ద శ్రీరామా యూత్ వారు ఏర్పాటు చేసిన గజనాథుడికి రూ. 66 లక్షలా 66 వేలా 666ల కరెన్సీ నోట్లతో సోమవారం అలంకరించారు. అర్చకులు పాటిబండ్ల టి.త్రినాథ్‌శర్మ విశేష పూజలు నిర్వహించారు. ఆరు సంవత్సరాలుగా గణేషుడి విగ్రహానికి కరెన్సీ నోట్లతో సర్వాంగ సుందరంగా అలంకరిస్తూ పూజలు నిర్వహిస్తున్నామని తెలిపారు. దర్శనార్థం భక్తులు విచ్చేస్తున్నారు. గ్రామస్థుల, దాతల సహకారంతో అన్నదాన మహోత్సవం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమాలను కమిటీ నిర్వాహకులు పర్యవేక్షించారు.

విద్యార్థులకు రక్తగ్రూపు నిర్ధారణ పరీక్షలు

నాదెండ్ల : మండలంలోని అమీన్‌సాహెబ్‌పాలెంలో గల జడ్పీ ఉన్నత పాఠశాల విద్యార్థులకు సోమవారం రక్తగ్రూపు నిర్ధారణ పరీక్షలు నిర్వహించారు. నరసరావుపేటలో ల్యాబోరేటరీ నిర్వహిస్తున్న సురేష్ తన పెళ్లిరోజును పురస్కరించుకొని 250మంది విద్యార్థులకు రక్తగ్రూపు నిర్ధారణ పరీక్షలు నిర్వహించారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు భాస్కరరావు, గుర్రం నాగపూర్ణయ్య, సీహెచ్ వెంకయ్యచౌదరి, పెద్దారావు పాల్గొన్నారు.

ఆఫీసర్స్ వాయిస్

నేడు ఆటో డ్రైవర్లకు బ్యాడ్జీ మేళా

అమర్‌నాయక్, ఎంవీఐ



చిలకలూరిపేట టౌన్ : రాష్ట్ర రవాణా కమిషనర్ ఉత్తర్వుల మేరకు నాన్ ట్రాన్స్‌పోర్ట్ ఆటో రిక్షా లైసెన్సు కలిగి ఒక సంవత్సరం అనుభవం ఉన్న వారికి ట్రాన్స్‌పోర్ట్ ఆటోలు నడుపుటకు బ్యాడ్జీలు అందించేందుకు మంగళవారం పట్టణంలోని ఎంవీఐ కార్యాలయంలో బ్యాడ్జీ మేళా నిర్వహిస్తున్నాం. చిలకలూరిపేట పట్టణం, మండలం, యడ్లపాడు, నాదెండ్ల, ప్రత్తిపాడు, పెదనందిపాడు మండలాల పరిధిలోని ఆటో డ్రైవర్లు ఈ సదవకాశాన్ని సద్వినియోగించుకోవాలి. తమ డ్రైవింగ్ లైసెన్సు ఒరిజినల్, నకలు కాపీతోపాటు స్వీయ ధ్రువీకరణ పత్రం, దరఖాస్తుఫారం 1, ఫారం 1ఏ(వైద్యుడి ధ్రువీకరణ పత్రం), ఫారం2, ఆధారన్ కార్డు ఒరిజినల్, నకలు, రెండు పాస్‌పోర్టు సైజు ఫొటోలు, 260 రూపాయల ఫీజు నగదుతో ఆటోరిక్షా బ్యాడ్జి ఎల్ఎల్ఆర్ పొందాలి.

నిబంధనలు పాటిస్తేనే స్వచ్ఛ పట్టణం

లక్ష్యసాధనలో వెనుకబడుతున్న తీరు

ఈ సారైనా మెరుగైన ర్యాంక్ సాధిస్తుందా..?

చిలకలూరిపేట టౌన్ : దేశంలోని అన్ని ప్రాంతాల్లో స్వచ్ఛత నెలకొల్పాన్నదే ప్రభుత్వ లక్ష్యం. ఇందులో భాగంగా దేశవ్యాప్తంగా పలు రాష్ట్రాల్లోని కొన్ని పట్టణాలు ఎంపిక చేసి అక్కడ పారిశుధ్య నిర్వహణ, వ్యక్తిగత మరుగుదొడ్ల నిర్మాణం, బహిరంగ మలవిసర్జన రహిత విధానం తదితర అంశాల పరిశీలన చేసి పాయింట్ల ఆధారంగా స్వచ్ఛ పట్టణాలను ఎంపిక చేస్తున్నారు. అయితే ఆశించిన రీతిలో చిలకలూరిపేట మున్సిపాలిటీ స్వచ్ఛత పాయింట్లలో మెరుగైన స్థానం సాధించలేకపోతోంది. అధికారులు, ప్రజాప్రతినిధులు దృష్టిసారిస్తే స్వచ్ఛత అంశంలో జాతీయ, రాష్ట్రస్థాయిలలో పట్టణం మొదటి పది స్థానాల్లో మెరిసే అవకాశం ఉంది. ఈ ఏడాది డిసెంబర్‌లో స్వచ్ఛభారత్ మిషన్ ప్రత్యేక బృందం మరోసారి ఇక్క స్వచ్ఛత పరిశీలించి మార్కులు వేయనున్నారు. ఈ నేపథ్యంలో మున్సిపల్ అధికారులు ఇప్పటినుంచే స్వచ్ఛతపై దృష్టిసారించి ప్రత్యేక కార్యచరణకు శ్రీకారం చుట్టాల్సిన అవసరం ఉంది.

గతేడాది ప్రత్యేక బృందం అసంతృప్తి

కేంద్ర ప్రభుత్వం స్వచ్ఛ సర్వేక్షణ్ పథకంలో గత ఏడాది దేశవ్యాప్తంగా 434 పట్టణాల్లో పరిశీలించగా రాష్ట్రంలోని 32 పట్టణాలు ఉన్నాయి. ఈ పట్టణాల్లో స్వచ్ఛభారత్ మిషన్ బృంద అధికారుల పరిశీలన చేశారు. అప్పట్లో నిర్దేశిత పథకాల తీరుపై నివేదిక సిద్ధం చేసేందుకు ఇంటింటా సర్వే, ప్రజల నుంచి అభిప్రాయాల సేకరణ చేయడంతోపాటు పట్టణాలు బహిరగ మలవిసర్జన రహితంగా రూపుదిద్దుకున్నాయా? లేదా? అనే విషయాలను బృందం పరిశీలిచింది. స్వచ్ఛ సర్వేక్షన్ పథకంలో భాగంగా పట్టణానికి 2 వేల మార్కులు కేటాయించి అందులో చెత్త నిర్వహణకు, వ్యక్తిగత మరుగుదొడ్ల నిర్మాణం, ఇంటింటా చెత్త సేకరణ తదితర విభాగాలుగా మార్కులు కేటాయించారు. ఎక్కడపడితే అక్క ప్రజలు చెత్త వేయకుండా, వ్యక్తిగత మరుగుదొడ్లను నిర్మించుకొని ఉపయోగించడం, బహిరంగ మలవిసర్జన రహిత విధానం పాటిస్తే ఈ ఏడాది పదిలోపు స్వచ్ఛ పట్టణాల్లో ఒకటిగా నిలవడం ఖాయం.

తొలగని అడ్డంకులు

మున్సిపాలిటీలో 98 శాతం వ్యక్తిగత మరుగుదొడ్ల నిర్మాణం పూర్తయినప్పటికీ కొం దరు బహిరంగ మలవిసర్జన కొనసాగించ డం సిగ్గుచేటుగా ఉంది. ఇక పట్టణంలోని పలు ముఖ్య కూడళ్లలో సామాజిక మరుగుదొడ్లు నిర్మించినా వాటిని ఉపయోగించుకోవడంలో విఫలమవుతున్నారు. కొన్ని రహదారుల వెంట ప్రయాణించాలంటే చెత్తతోపాటు దుర్వాసనతో ముక్కు మూసుకోవాల్సిన పరిస్థితులు కూడా ఉన్నాయి.

పట్టణంలో లక్షకుపైగా జనాభా ఉన్నారు. నిత్యం 60 టన్నుల వ్యర్థాలు వస్తున్నాయి. ఇంటింటికీ చెత్త సేకరించి డంపింగ్‌యార్డుకు తరలిస్తున్నా కొన్ని ప్రాంతాల్లో చెత్త నిల్వలు కనిపిస్తున్నాయి. వీటిపై అధికారులు దృష్టిసారించవలసిన అవసరం ఉంది.



చిలకలూరిపేట- నరసరావుపేట రహదారి ప్రక్కన పోలిరెడ్డిపాలెం వద్ద జరుగుతున్న సామాజిక మరుగుదొడ్డి నిర్మాణం

అందమైన పట్టణంగా..



పట్టణంలో రహదారులు, డ్రైయిన్ల అభివృద్ధి పనులు పూర్తి కావస్తున్నాయి. ఇటువంటి తరుణంలో అందమైన పట్టణంగా చిలకలూరిపేటను మలచుకునేందుకు ప్రతి ఒక్కరూ సహకరించాలి. వ్యక్తిగత, పరిసరాల పరిశుభ్రతతోనే మంచి ఆరోగ్యం చేకూరుతుంది.

- గంజి చెంచుకుమారి, మున్సిపల్ చైర్‌పర్సన్

ప్రజలు సహకరించాలి



ప్రజలు ఎక్కడపడితే అక్కడ చెత్త వేయకుండా సహకరించాలి. సిబ్బంది క్రమం తప్పకుండా ఇంటింటి నుంచి చెత్త సేకరించాలని ఆదేశించాం. సాంకేతిక పరిజ్ఞానం అందుబాటులోకి వచ్చి ముందుకు వెళుతున్న తరుణంలో అవగాహన లోపంతో కొందరు వ్యవహరించడం తగదు. దీని వల్ల స్వచ్ఛత ఎలా ఉన్నా ప్రజలు అనారోగ్యం పాలవుతారు. స్వచ్ఛ సర్వేక్షణ్‌లో ముందుండాలంటే అందరి సహకారం అవసరం అందుకే పాఠశాల స్థాయి నుంచి అందరికీ అవగాహన కల్పించే దిశగా కృషి చేస్తున్నాం.

- నామా కనకారావు, మున్సిపల్ కమిషనర్

చిలకలూరిపేట కూరగాయల ధరలు 1 కిలో రూపాయల్లో

టమోటా - రూ.44, వంకాయ- రూ.32, బెండకాయలు- రూ.28, పచ్చిమిర్చి- రూ.26, కాకరకాయలు - రూ.34, బీరకాయలు - రూ.22, దొండకాయలు - రూ.24, గోరుచిక్కుళ్లు -రూ.28, పెద్దచిక్కుళ్లు -రూ.44, దోసకాయలు -రూ.20, పొట్లకాయ- 1రూ.20, సొరకాయ -1రూ. 10, మునగకాయ- 1రూ.5, అరటి- 1రూ.10, బంగాళదుంప- రూ.18, క్యారెట్- రూ.56, క్యాబేజి- రూ.24, క్యాలీఫ్లవర్- రూ.34, బీట్‌రూట్- రూ.40, చేమదుంప -రూ.40, ఉల్లిపాయలు - రూ.30

బెట్టింగ్ రాయుళ్లకు డబ్బులే..డబ్బులు

చిలకలూరిపేట : నంద్యాల ఉప ఎన్నికలో టీడీపీ అభ్యర్థి విజయం, మెజార్టీపై బెట్టింగులు కాసిన వారి పంట పండింది. అధికార టీడీపీ, ప్రతిపక్ష వైసీపీలు ప్రతిష్ఠాత్మకంగా తీసుకున్న నంద్యాల ఉప ఎన్నిక పోటా పోటీగా ఉంటుందని భావించినప్పటికీ ప్రధానంగా బెట్టింగ్స్‌న్నీ టీడీపీ గెలుపు, మెజార్టీ పైనే సాగాయి. ఎన్నిక వరకు లక్షకు లక్ష రూపాయలు ఇచ్చే విధంగా కొనసాగిన బెట్టింగ్‌లు ఎన్నిక అనంతరం పలు సంస్థలు ఎగ్జిట్ పోల్స్ ప్రకటించడంతో బెట్టింగుల తీరు మారింది. టీడీపీ అభ్యర్థి గెలుపుపై రూ.లక్ష పందెం పెట్టిన వారికి వైసీపీ గెలిస్తే రూ.1.5 లక్షల నుంచి రూ.2లక్షల వరకు ఇచ్చేవిధంగా, అదే టీడీపీ గెలిస్తే మాత్రం ఎదుటివారు రూ.లక్ష ఇచ్చేవిధంగా ఒప్పందాలు కుదుర్చుకున్నారు. గెలుపుతోపాటు మెజార్టీపై కూడా ఇదేవిధంగా బెట్టింగులు కాశారు. టీడీపీ అభ్యర్థికి 20 నుంచి 25వేల మెజార్టీ వస్తుందన్న బెట్టింగ్‌లు ఎక్కువగా నడిచాయి. ఇలా పెద్ద మొత్తంలో బెట్టింగ్ రాయుళ్లకు సోమవారం సాయంత్రానికి డబ్బులు వచ్చాయి. దీనిని ఆసరగా తీసుకొని కాకినాడ నగరపాలక సంస్థ ఎన్నికలపై కూడా బెట్టింగ్‌లకు సిద్ధమవుతున్నారు.

పోటాపోటీగా లడ్డు వేలంపాటలు

యడ్లపాడు : స్థాని ఎన్టీఆర్ స్టేజిలో ఏర్పాటు చేసిన గణేష్ లడ్డుప్రసాదం వేలం సోమవారం పోటాపోటీగా జరిగింది. స్వామి వారి ప్రసాదాన్ని గ్రామ ఉపసర్పంచి ముత్తవరపు సుబ్బారావు రూ.1.25 వేలకు దక్కించుకున్నారు. లడ్డు ప్రసాదాన్ని ఊరేగింపుగా మేళతాళాలతో ఇంటికి తీసుకువెళ్లి పంపిణీ చేశారు. కారుచోలలో రెడ్డి యూత్ (వైసీపీ) ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వినాయక విగ్రహంవద్ద లడ్డు రూ.21,500 పలుకగా, రెడ్డియూత్(టీడీపీ)ల ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వినాయక లడ్డు 14,000 పలికింది. కాగా శ్రీకృష్ణ యాదవ యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసినవినాయక పందిరిలోని లడ్డు రూ.11,500 పలికింది. జగ్గాపురంలో తెలుగుయువత ఆధ్వర్యంలో లైబ్రరీ సెంటర్‌లో ఏర్పాటు చేసిన వినయక విగ్రహం వద్ద లడ్డును రూ.15వేలు పలుకగా మిట్టమీద 50 కేజీల భారీ లడ్డును వేలం వేయకుండా భక్తులకు పంపిణీ చేశారు.

చిలకలూరిపేట టౌన్: పట్టణంలోని పురుషోత్తమపట్నం విఘ్నేశ్వరస్వామి దేవస్థానం పందిరి వద్ద ఏర్పాటు చేసిన లడ్డూను వేలం పాటలో గ్రామానికి బైరా వీరాంజనేయులు కుమారుడు బైరా పవన్‌కుమార్ రూ.60,500కు వేలంలో దక్కించుకున్నారు. ఈ సందర్భంగా లడ్డూ ప్రసాదాన్ని గ్రామంలో ఊరేగించి భక్తులకు పంచిపెట్టారు.

ముఖ్యమైన ఫోన్ నంబర్లు

యడ్లపాడు మండలం

తహసీల్దార్	: 9849904026
ఎంపీడీవో	: 9849903371
మండల వ్యవసాయాధికారి	: 8886614172
మండల విద్యాధికారి	: 9440240602
యడ్లపాడు ఎస్ఐ	: 9440796256
పోలీస్‌స్టేషన్	: 08647-276633
ఎలక్ట్రికల్ ఏఈ	: 9440817542
ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ	: 9966510314
పీహెచ్‌సీ డాక్టర్ -1	: 9440465388
పీహెచ్‌సీ డాక్టర్-2	: 9441479789

సినిమా గైడ్

కృష్ణమహల్	నిన్నుకోరి
విజయభాస్కర్	నేనేరాజు నేనే మంత్రి
కేఆర్ మినీ	గౌతమ్‌నంద
భాస్కర్	వివేకం
మంగాడీలక్స్	అర్జున్‌రెడ్డి
శ్రీనివాసా	కాటమరాయుడు
విజయలక్ష్మి	రెడ్‌లైట్
విశ్వనాథ్	లై
రామకృష్ణ	జయ జానకీ నాయక
కళామందిర్	బాహుబలి 2
వెంకటేశ్వర	దువ్వాడజగన్నాథం
సిటి సెంటర్‌స్క్రీన్-1	ఫిదా
సిటి సెంటర్‌స్క్రీన్-2	ఆనందోబ్రహ్మ

యడ్లపాడులో..

జయలక్ష్మి మూవీల్యాండ్	వివేకం

చౌక దుకాణాలకు

ఖచ్చితమైన తూకంతో బియ్యాన్ని అందించాలి

సీఎస్‌డీటీ పోలా నాగేశ్వరరావు

చిలకలూరిపేట అర్బన్ : ఎంఎల్ఎస్ పాయింట్ల నుంచి చౌక దుకాణాలకు సరఫరా చేసే బియ్యాన్ని ఖచ్చితమైన తూకంతో అందించాలని సివిల్ సప్లైస్ డీటీ పోలా నాగేశ్వరరావు సూచించారు. సోమవారం స్థానిక కొత్త వ్యవసాయ మార్కెట్‌యార్డు ఆవరణలోని ఎంఎల్ఎస్ పాయింట్‌ను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా గోడౌన్ లోని స్టాకును తనిఖీ చేశారు. గోడౌన్ ఇన్‌చార్జి నరసింహారావును అడిగి వివరాలు తెలుసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఎంఎల్ఎస్ పాయింట్‌ల నుంచి చౌక దుకాణాలకు సరఫరా అయ్యే బియ్యం బస్తాల్లో తరుగు వస్తుందని ఫిర్యాదులు వస్తున్న నేపథ్యంలో ప్రభుత్వం ఈ నెల నుంచి ఈ-పోస్ విధానాన్ని అమలులోకి తీసుకువచ్చినట్టు తెలిపారు. ఎంఎల్ ఎస్ పాయింట్‌లు అన్నింటికీ ఈ-పోస్ యంత్రాలను సరఫరా చేసి వాటిని వేబ్రిడ్జిలకు అనుసంధానం చేస్తామన్నారు. దీని వల్ల డీలర్లకు ఎలాంటి తరుగు లేకుండా ఖచ్చితమైన తూకంతో బియ్యం సరఫరా అవుతున్నాయని చెప్పారు. డీలర్లు కూడా బియ్యం సరఫరా చేసే సమయంలో ఎంఎల్ఎస్ పాయింట్ల వద్దకు వచ్చి సరుకు దగ్గర ఉండి తీసుకెళ్లాలని అన్నారు. సరుకులో తరుగు వచ్చిందని డీలర్లు ఫిర్యాదులు చేస్తే వారిపైనే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. కాగా ప్రస్తుతం వసతిగృహాలకు, ఐసీడీఎస్ అంగన్‌వాడీ కేంద్రాలకు, మధ్యాహ్న భోజనానికి నాణ్యమైన బియ్యాన్ని అందిస్తున్నట్లు తెలిపారు. ఇందుకు ఉన్న స్టాకులో బియ్యం నాణ్యతను పరిశీలించి వాటికి ప్రత్యేక ముద్ర వేయనున్నట్టు వివరించారు. సీఎస్‌డీటీ వెంట పౌరసరఫరాల సిబ్బంది రమేష్ పాల్గొన్నారు.



ఎంఎల్‌ఎస్ పాయింట్‌లో బియ్యాన్ని తనిఖీ చేస్తున్న సీఎస్‌డీటీ నాగేశ్వరరావు

ఆర్యవైశ్య కార్పొరేషన్ ఏర్పాటు నిర్ణయం హర్షణీయం

చిలకలూరిపేట : ఆర్యవైశ్యుల్లో ఉన్న పేదల సంక్షేమం కోసం ఆర్యవైశ్య కార్పొరేషన్ ఏర్పాటు చేస్తామని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు హామీ ఇవ్వడం హర్షణీయమని ఆదర్శగృహకల్ప ప్రత్తిపాటి నగర్ కార్యవర్గ సభ్యుడు అన్నారు. సభ్యుల కార్యవర్గ సమావేశం పట్టణంలోని వీజేఎల్ పెరల్స్‌లో సోమవారం వెలంపల్లి రవిశంకర్ అధ్యతన జరిగింది. ఈ సందర్భంగా రవిశంకర్ మాట్లాడుతూ త్వరగా కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని కోరారు. ఈ విషయాన్ని సీఎం దృష్టికి తీసుకెళ్లిన మంత్రులు పుల్లారావు, శిద్దా రాఘవరావు, ఎమ్మెల్సీ వెంకటేష్‌లకు కృతజ్ఞతలు తెలిపారు.

కోలాహలంగా గణేశ్ నిమజ్జనోత్సవం


నిమజ్జనానికి బయలుదేరిన పురుషోత్తమపట్నంకు చెందిన 26 విగ్రహాలు

చిలకలూరిపేట అర్బన్ : వినాయకచవితి పర్వదినాన్ని పురస్కరించుకొని పట్టణంలోని పలు ప్రాంతాల్లో చలువ పందిళ్లలో నెలకొల్పిన గణనాథులను సోమవారం నిమజ్జనానికి తరలించారు. ఈ సందర్భంగా పట్టణంలో పండుగ వాతావరణం నెలకొంది. తీన్‌మార్ కళాకారుల డప్పు విన్యాసాలు, సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. విద్యుత్‌శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణనాథుడిని తీన్‌మార్ డప్పుల విన్యాసాలు, పెద్దఎత్తున బాణసంచా కాలుస్తూ పట్టణంలో ఊరేగించారు. అనంతరం విగ్రహాన్ని నిమజ్జనం చేసేందుకు చీరాల సముద్ర తీరానికి తరలించారు. కార్యక్రమంలో ఏడీఈ వై. ఏడుకొండలు, ఏఈ ఆనందరావు, శ్రీనివాసరావు, సిబ్బంది పాల్గొన్నారు. పద్మశాలిపేటలో ఏర్పాటు చేసిన వినాయక విగ్రహానికి చైర్‌పర్సన్ గంజి చెంచుకుమారి ప్రత్యేక పూజలు జరిపారు. ప్రత్యేక ఆకర్షణగా అలంకరణలు చేసి విగ్రహాన్ని ఊరేగిస్తూ వేడుకగా నిమజ్జన కార్యక్రమాన్ని నిర్వహించారు. పలు దేవతామూర్తుల వేషదారణలు, కళాకారుల విన్యాసా లు ఆకట్టుకున్నాయి. మోడరన్ విద్యాసంస్థల ఆధ్వర్యంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు కలిసి గణనాథుని ఊరేగింపుగా నిమజ్జనానికి తరలించారు. గాంధీపేట యాదవుల వీధిలో ఏర్పాటు చేసిన వినాయకుణ్ని హైదరాబాద్ నుంచి వచ్చిన డీజే బృందంతో సందడిగా నిమజ్జనానికి తరలించారు. పండరీపురం 5వ లైనులో కాళహస్తి హరిబాబు ఆధ్వర్యంలో, రాయల్ బిల్డింగ్ వద్ద చౌదరియూత్ ఆధ్వర్యం లో ఏర్పాటుచేసిన విగ్రహాన్ని, చలివేంద్రంబజారు, మెయిన్ రోడ్, తవ్వాబాపనయ్యవీధి, చౌత్రాసెంటర్, కళామందిర్, గడియారస్థంభం, అడ్డరోడ్డు, కృష్ణమహల్, వేజెండ్లరాములవీధి, బోసురోడ్డు, సుబ్బయ్యతోట, రాగన్నపాలెం, సూదావారిపాలెం, పోలిరెడ్డిపాలెం, జిడ్డుకాలనీ, సాంబశివనగర్, బావనారుషినగర్, మార్కండేయ నగర్, మద్దినగర్, రజకకాలనీ, ఎన్టీఆర్ కాలనీ తదితర ప్రాంతాల్లోని పందిళ్లలో ఉంచిన విగ్రహాలను నిర్వాహకులు పెద్ద ఎత్తున బాణ సంచా కాలుస్తూ అట్టహాసంగా నిమజ్జనానికి తరలించారు. ఇదిఇలా ఉంటే చైతన్య లిటిల్స్ సమీపంలో ఏర్పాటు వినాయకపందిరి వద్ద చిన్నారులు ఉట్టికొట్టే కార్యక్రమాన్ని చేపట్టారు. వసంతోత్సవం, సాంస్కృతిక ప్రదర్శనల అనంతరం విగ్రహాన్ని నిమజ్జనానికి తరలించారు.

హైదరాబాద్ ట్యాంక్‌బండ్‌ను తలపించిన జాతీయ రహదారి

గణేష్ నిమజ్జనం కార్యక్రమాన్ని స్థానిక పురుషోత్తమ పట్నంవాసులు వైభవంగా నిర్వహించి తమ ప్రత్యేకతను చాటుకున్నారు. గ్రామంలో 26 పందిళ్లలో నెలకొన్న గణనాధులను భారీర్యాలీతో నిర్వాహకులు నిమజ్జనానికి ఓగేరువాగుకు తరలించారు. ఈ సందర్భంగా పురుషోత్తమపట్నం నుంచి ట్రాక్టర్లపై పట్టణవీధుల్లో ఉత్సవం నిర్వహించారు. పురుషోత్తమపట్నం యూత్ ఆధ్వర్యంలో చిరంజీవి, పవన్‌కళ్యాణ్ కటౌట్‌లను ర్యాలీలో ప్రదర్శిస్తూ పాలాభిషేకం చేశారు. అర్బన్ సీఐ బి.సురేష్‌బాబు ఆధ్వర్యంలో ట్రాఫిక్ అంతరాయం కలుగకుండా ఎస్‌ఐలు ఉమామహేశ్వరరావు, కోటయ్య చర్యలు చేపట్టారు.

యడ్లపాడు మండలంలో..

యడ్లపాడు : వినాయకచవితి ఉత్సవాల్లో భాగంగా నాలుగో రోజైన సోమవారం గణేశ్ నిమజ్జనోత్సవాలు మండలంలో కోలాహలంగా నిర్వహించారు. జగ్గాపురం తెలుగుయువత ఆధ్వర్యంలో, మిట్టమీద లైబ్రరీవద్ద, ఎరుకల కాలనీ, రామాలయం వద్ద ఏర్పాటు చేసిన వినాయక విగ్రహాలను తీన్‌మార్ వాయిద్యాలతో, బాణసంచా కాలుస్తూ ఊరేగింపుగా నిమజ్జనానికి తీసుకుని వెళ్లారు. కారుచోలలో శ్రీకృష్ణయాదవయూత్, రెడ్డిబ్రదర్స్ యూత్‌ల ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన విగ్రహాలు కూడా భారీ ఊరేగింపుగా నిమజ్జనానికి తరలివెళ్లాయి. యడ్లపాడులోని సవళ్ళలో, జై గణేష్ యూత్ ఆధ్వర్యంలో రాజుల వీధిలో ఏర్పాటు చేసిన వినాయక విగ్రహాలు నిమజ్జనానికి తరలి వెళ్లాయి. తీన్‌మార్ వాయిద్యాలతో, రంగులు, పూలు చల్లుకుంటూ, ప్రసాదాలను పంపిణీచేస్తూ గణపతిని ఆనందోత్సవాలతో నిమజ్జనానికి తీసుకెళ్లారు.


యడ్లపాడులో నిమజ్జనానికి ఊరేగింపుగా బయలుదేరిన మిట్టమీద గణనాథుడు

నాదెండ్ల మండలంలో..

నాదెండ్ల : మండలంలోని పలు గ్రామాల్లో వినాయక విగ్రహాల నిమజ్జన కార్యక్రమాలు సోమవారం కొనసాగాయి. గణపవరంలోని ము వ్వావారి వీధిలో ఏర్పాటు చేసి న వినాయక విగ్రహాన్ని, గణేష్‌యూత్ ఆధ్వర్యంలో ఏర్పా టుచేసిన విగ్రహాలను ఊరే గింపుగా నిమజ్జనం చేశారు. నాదెండ్లలోని మిట్టమీది విగ్రహాన్ని, ఇర్లపాడు, తూబాడు లోని విగ్రహాలను వైభవంగా నిమజ్జనం చేశారు.


గణపవరంలో నిమజ్జనానికి తరలిస్తున్న వినాయక విగ్రహం

1న జరిగే మిలియన్ మార్చ్‌ను విజయవంతం చేయాలి


పోస్టర్‌లను ఆవిష్కరిస్తున్న టి.నారాయణస్వామి, తహసీల్దార్ పీసీహెచ్ వెంకయ్య తదితరులు

చిలకలూరిపేట : సీపీఎస్ పెన్షన్ విధానాన్ని రద్దు కోరుతూ సెప్టెంబర్ 1న నిర్వహించ తలపెట్టిన మిలియన్ మార్చ్‌ను విజయవంతం చేయాలని ఏపీ ఏఈఈ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు టి.నారాయణస్వామి కోరారు. ఈ మేరకు సోమవారం రెవెన్యూ కార్యాలయంలో మిలియన్ మార్చ్ పోస్టర్‌లను తహసీల్దార్ పీసీహెచ్ వెంకయ్యతో కలసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉద్యోగులు పెన్షన్ విధానానికి వ్యతిరేకంగా పోరాడాల్సిన అవసరం ఉందన్నారు. సీపీఎస్ అంతం చేయడానికి భారీ సంఖ్యలో జన సమీకరణ, నిరసనలు, ర్యాలీలు నిర్వహించబోతున్నట్టు చెప్పారు. ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించేలా కృషి చేయాలని పిలుపునిచ్చారు. దీనికోసం విజయవాడ వేదికగా 50 వేలమంది ఉద్యోగులతో ఉద్యమాన్ని ప్రారంభిస్తున్నట్లు తెలిపారు. 13 జిల్లాలలో సంవత్సరకాలం నుంచి ర్యాలీలు, నిరాహార దీక్షలు సమావేశాలు నిర్వహించినప్పటికీ ప్రభుత్వం స్పందించక పోవడంతో మిలియన్ మార్చ్ కార్యక్రమాన్ని చేపడుతున్నట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ కార్యదర్శి కె.రామకృష్ణ, వీఆర్వోలు ఇంటూరి అనిల్‌కుమార్, రమేష్, జగన్ తదితరులు పాల్గొన్నారు.

2019 ఎన్నికలకు నంద్యాల గెలుపు నాంది : కరిముల్లా

● నియోజకవర్గ టీడీపీ శ్రేణుల సంబరాలు ● టపాకాయలు కాల్చి మిఠాయిలు పంచి పెట్టిన నాయకులు

చిలకలూరిపేట టౌన్ : 2019 ఎన్నికలలో టీడీపీ రాష్ట్రంలోని 175 నియోజకవర్గాలలో విజయబావుటా ఎగురవేసేందుకు నంద్యాల ఉప ఎన్నికల ఘన విజయం నాంది కాబోతుందని టీడీపీ జిల్లా ఉపాధ్యక్షుడు షేక్ కరిముల్లా పేర్కొన్నారు. నంద్యాల ఉప ఎన్నికల్లో టీడీపీ ఘనవిజయం సాధించడంతో స్థానిక కార్యాలయం వద్ద పార్టీ శ్రేణులు సంబరాలు జరుపుకున్నారు. పెద్దఎత్తున బాణసంచా కాల్చి మిఠాయిలు పంచిపెట్టుకున్నారు. ఒకరికొకరు ఆలింగనాలతో హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా కరిముల్లా మాట్లాడుతూ వైసీపీ నాయకులు ఎన్ని అబద్ధాలు చెప్పినా నంద్యాల ప్రజలు నమ్మలేదన్నారు. జనం అభివృద్ధివైపే ఉన్నారని నిరూపితమయిందన్నారు. 2049 వరకు రాష్ట్రంలో టీడీపీ అధికారంలో కొనసాగుతుందని అన్నారు. యడ్లపాడు మండల టీడీపీ అధ్యక్షుడు ముద్దన నాగేశ్వరరావు మాట్లాడుతూ నంద్యాల ఎన్నికల్లో జగన్ పన్నిన కుట్రలు, కుంతంత్రాల మంత్రాలు పనిచేయలేదన్నారు. రాష్ట్రమంత్రి ప్రత్తిపాటి పుల్లారావు నాయకత్వంలో కాకినాడ కార్పొరేషన్ ఎన్నికల్లో అన్ని స్థానాల్లోనూ టీడీపీ, బీజేపీలు కైవసం చేసుకోబోతున్నాయన్నారు. కాగా టీడీపీ నియోజకవర్గ సమన్వయకర్త నెల్లూరి సదాశివరావు, జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ అందెలశౌరి తదితరులు నంద్యాల గెలుపుపై ఒక ప్రకటనలో హర్షం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో పఠాన్ సమద్‌ఖాన్, జవ్వాజి మదన్, గంజి మోహన్, కౌన్సిలర్ షేక్ అబ్దుల్ రజాక్, చింతలపూడి వెంకయ్య చౌదరి, గోరంట్ల సింగరకొండ్య చౌదరి, ఎస్సీసెల్ నాయకులు పుల్లగూర భక్తవత్సలరావు, ఎస్టీసెల్ నాయకులు విష్ణునాయక్, వివిధ హోదాలలోని నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

యడ్లపాడు మండలంలో..

యడ్లపాడు : రాష్ట్రంలో జరిగిన అభివృద్ధిని చూసే ప్రజలు నంద్యాలలో టీడీపీని గెలిపించారని మండల నాయకులు పేర్కొన్నారు. నంద్యాల అసెంబ్లీ ఉప ఎన్నికల్లో టీడీపీ భారీ మెజార్టీతో విజయం సాధించడంతో మండలంలోని పలు గ్రామాల్లో పార్టీ శ్రేణులు సోమవారం సంబరాలు జరుపుకున్నాయి. యడ్లపాడులోని స్టేజీసెంటర్‌లోని ఎన్టీఆర్ విగ్రహానికి నాయకులు పూలమాల వేసి నివాళులర్పించారు. కేక్‌ను కట్‌చేసి స్వీట్లు పంపిణీచేశారు. లింగారావుపాలెం పాలకేంద్రం సమీపంలోని ఎన్టీఆర్ విగ్రహం జరిగిన విజయోత్సవ కార్యక్రమం లో నాయకులు, కార్యకర్తలు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.


టీడీపీ కార్యాలయం వద్దమిఠాయిలు తినిపించుకుంటున్న నాయకులు

రెండు గ్రామాల్లో సంబరాలు

నాదెండ్ల : నంద్యాల ఎన్నికల్లో టీడీపీ అభ్యర్థి గెలుపొందడంతో గణపవరం, సంకురాత్రిపాడులో టీడీపీ నాయకులు సోమవారం సంబరాలు జరుపుకున్నా రు. గణపవరంలో బాణసంచా పేల్చి స్వీట్లు పంపిణీ చేశారు. ఎన్టీఆర్ విగ్రహానికి నివాళి అర్పిం చారు. సంకురాత్రిపాడులో సోమవారం రాత్రి ప్రధాన వీధుల్లో టీడీపీ శ్రేణులు విజయోత్సవ ర్యాలీ నిర్వహించాయి. కార్యక్రమాలలో సర్పంచి జాన్‌బాబు, గంగా శ్రీను, పోతురాజు, గరికపాటి సుబ్బారావు, ఎంపీటీసీలు రామాంజనేయులు, గగారిన్, శ్రీనివాసరావు, రాయపాటి రామయ్య తదితరులు పాల్గొన్నారు.


యడ్లపాడులో ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పిస్తున్న టీడీపీ నాయకులు

సమస్యల పరిష్కారం కోసం ప్రజావాణి

పెదకూరపాడు : సమస్యల పరిష్కారం కోసం నిర్వహించిన ప్రజావాణిలో మండలశాఖల అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా తహసీల్దార్ ఎస్వీ శ్రీనివాసులు మాట్లాడుతూ ప్రజల సమస్యల కోసమే ప్రజావాణిని నిర్వహిస్తున్నామని, సమస్యలు ఉన్నవారు కార్యాలయంలో ప్రతి సోమవారం జరిగే ప్రజావాణిలో దరఖాస్తులను ఇవ్వొచ్చు అన్నారు. కార్యక్రమంలో ఎంపీడీవో కావూరి గీతారాణి, ఈఓపీఆర్డీ సూర్యారావు, ఎంఈవో ఏకుల ప్రసాదరావు, ఉద్యానవన శాఖ అధికారి పి.శిరీష, గృహ నిర్మాణశాఖ అధికారి ఓబుల్‌రెడ్డి, సూపర్‌వైజర్ నిర్మల, వెలుగు ఏపీఎం సునీత, విద్యుత్ ఏఈ చిలక రాజు, ఏపీవో కోటేశ్వరరావు, అధికారులు పాల్గొన్నారు.

నంద్యాల గెలుపు అభివృద్ధికి మలుపు

శాసనసభ్యుడు కొమ్మాలపాటి శ్రీధర్



నంద్యాల గెలుపు ఉత్సవాలలో పాల్గొన్న ఎమ్మెల్యే కొమ్మాలపాటి



పెదకూరపాడు మండల టీడీపీ అధ్యక్షుడు రామగోపాలరావుకు స్వీట్లు తినిపిస్తున్న ప్రధాన కార్యదర్శి వాసు



క్రోసూరులో విజయోత్సవ కేక్‌ను కట్ చేస్తున్న టీడీపీ నాయకులు



స్వీట్లు పంచిపెడుతున్న మండల యువత అధ్యక్షుడు జంపాని నాని

పెదకూరపాడు : నంద్యాల గెలుపు అభివృద్ధికి మలుపు అని పెదకూరపాడు శాసనసభ్యుడు డాక్టర్ కొమ్మాలపాటి శ్రీధర్ అన్నారు. సోమవారం నంద్యాల ఉప ఎన్నికల్లో తెలుగు దేశంపార్టీ అభ్యర్థి విజయం సాధించటంతో కాకినాడ మున్సిపాలిటీ ఎన్నికల అభ్యర్థుల విజయంపై ఇన్‌చార్జిగా ఉన్న కొమ్మాలపాటి సోమవారం తెలుగుదేశంపార్టీ నాయకులకు సీట్లు తినిపించా రు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైసీపీ ఎన్ని కుయుక్తులు పన్నిన, కల్లబొల్లి మాటలు చెప్పిన ఆ పార్టీ అధినేత మాటలు ప్రజలు నమ్మే స్థితి లో లేరన్నారు. ఆ పార్టీ నేతలు, ప్రజలు విషయాలను తెలుసుకొని అనవసరపు మాటలు మాట్లాడాలకుండా ఉండాలన్నారు. ఆయన వెంట క్రోసూరు మార్కెట్‌యార్డు కమిటీ చైర్మన్ ఏపూరి నాగేశ్వరరావు ఉన్నారు.

వైసీపీ నేతలకు చెంపపెట్టు

నంద్యాల ఉప ఎన్నికలు వైసీపీ నేతలకు చెంప పెట్టని టీడీపీ మైనార్టీ సెల్ మండల అధ్యక్షుడు షేక్ దిలీప్, టీడీపీ నేతలు షేక్ రఫిలు అన్నారు. పెదకూరపాడు బస్టాండ్ సెంటర్లో నంద్యాల ఉప ఎన్నికల్లో టీడపీ విజయం సాధించటంపై బాణసంచా కాల్చి స్వీట్లు పంచుకున్నారు. ఈ సందర్భంగా జరిగిన విలేకరుల సమావేశంలో మైనార్టీ సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి షేక్ పప్పు, ఉప సర్పంచ్ షేక్ మస్తాన్‌షరీఫ్‌లు మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీకి అన్ని వర్గాల ప్రజలతో పాటు ముస్లింలు కూడా అండగా ఉండాలన్నారు. కార్యక్రమంలో మండల నేతలు షేక్ మాబు, కరణం శ్రీను, షేక్ నన్నేబచ్చే, బాను తదితరులు ఉన్నారు.

రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధికి నంద్యాల ఓటర్లు పట్టం కట్టారని టీడీపీ మండల అధ్యక్షుడు బెల్లంకొండ రామగోపాలరావు అన్నారు. పెదకూరపాడులో సోమవారం నంద్యాల ఉప ఎన్నికల్లో తెలుగుదేశంపార్టీ అభ్యర్థి విజయం సాధించటంపై టీడీపీ ఆధ్వర్యంలో సంబరాలు చేశారు. ఈ సందర్భంగా తెలుగు రైతు జిల్లా కార్యదర్శి భాష్యం ఆంజనేయులు మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు నిరంతరం గ్రామాల అభివృద్ధికి చేస్తున్న కృషి ప్రజలు మరువలేరన్నారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ గల్లా బాబురావు, టీడీపీ మండల ప్రధాన కార్యదర్శి కూరపాటి వాసు, మండల నాయకులు వేమూరి వెంకటప్పయ్య, టీడీపీ నాయకులు కర ణం వెంకటేశ్వరరావు, ఎంపీటీసీ షేక్ ముంతాజ్, ఎంపీటీసీ కొండమీది వెంకటేశ్వరరావు, పమిడాల వెంకటరావు, బాలినేని సుబ్బారావు, పఠాన్ సుబాని, గుండపనేని బాషా, షేక్ నాగుల్‌మీరా ఉన్నారు. ఈ సందర్భంగా ఎన్‌టీఆర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు.

క్రోసూరు మండలంలో..

క్రోసూరు : నంద్యాల అసెంబ్లీ ఉప ఎన్నికల్లో తెలుగుదేశంపార్టీ ఘన విజయం సాధించటంపై కొమ్మవరం క్రోసూరులో ఆ పార్టీ నాయకులు విజయోత్సవం జరుపుకున్నారు. ఎన్‌టీఆర్ విగ్రహం వద్ద పార్టీ నాయకులు, ప్రజా ప్రతినిధులు విజయోత్సవ కేక్‌ను కట్ చేశారు. వీధుల్లో బాణసంచా కాల్చి కేరింతలు కొడుతూ ర్యాలీ నిర్వహించారు. మార్కెట్ యార్డు మాజీ చైర్మన్ కాంద్రు కాశయ్య, టీడీపీ మండల అధ్యక్షుడు కూరపాటి సైదా ఈ సందర్భంగా మాట్లాడుతూ నంద్యాల ఉప ఎన్నికల్లో తెలుగుదేశం అభ్యర్థి భూమా బ్రహ్మానందరెడ్డి విజయం 2019 ఎన్నికలకు నాంది ప్రస్తావనగా భావించవచ్చునని అన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ వల్లాల సుభాషిణి, మండల కార్యదర్శి నలజాల కోటేశ్వరరావు, నాయకులు మన్నెం శ్రీనివాసరావు, తోకా వెంకటరావు, పంచాయతీ ఉప సర్పంచి షేక్ ముస్తఫా, మాజీ ఎంపీపీ అనుముల వెంకట రామిరెడ్డి, బండారు మైసూరుబాబు పలువురు పాల్గొన్నారు.

అచ్చంపేట మండలంలో..

అచ్చంపేట : నంద్యాలలో తెలుగుదేశంపార్టీ భారీ మెజార్టీతో గెలవటంపై అచ్చంపేట మండల నాయకులు ర్యాలీ నిర్వహించారు. అచ్చంపేటలో సోమవారం ఆంజనేయుడి విగ్రహం సెంటర్లో తెలుగుదేశంపార్టీ నాయకులు బాణసంచా కాల్చి ప్రజలకు స్వీట్లు పంచిపెట్టారు. కార్యక్రమంలో తెలుగుదేశంపార్టీ మండల అధ్యక్షుడు బత్తుల శ్రీనివాసరావు, క్రోసూరు మార్కెట్‌యార్డు వైస్ చైర్మన్ నందిగం ఆశీర్వాదం, అచ్చంపేట పీఏసీఎస్ అధ్యక్షుడు రాయిడి విశ్వేశ్వరరావు, మండల పరిషత్ ఇన్‌చార్జి అధ్యక్షుడు పొన్నెకంటి రామారావు, టౌన్‌పార్టీ అధ్యక్షుడు బత్తుల కోటేశ్వరరావు, జంపాని నాని, సందెపోగు శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

సూపర్‌వైజర్ పోస్టులకు వయోపరిమితి వద్దు



మంత్రి పరిటాల సునీతకు వినతిపత్రాన్ని అందిస్తున్న తెలుగు మహిళా జిల్లా ప్రధాన కార్యదర్శి వేగుంట రాణి, లక్ష్మీనర్సమ్మ

పెదకూరపాడు : దశాబ్దాల కాలంగా అంగన్‌వాడీ కార్యకర్తలుగా పనిచేస్తున్న సిబ్బందికి వయోపరిమితిని తొలగించాలని తెలుగు మహిళా జిల్లా ప్రధాన కార్యదర్శి వేగుంట రాణి, తెలుగునాడు అంగన్‌వాడీ ట్రేడ్ యూనియన్ జిల్లా కన్వీనర్ కొల్లి లక్ష్మీనర్సమ్మ కోరారు. సోమవారం సచివాలయంలో రాష్ట్ర మంత్రి పరిటాల సునీతను కలిసి వినతిపత్రం అందించారు. కార్యక్రమంలో తెలుగునాడు అంగన్‌వాడీ ట్రేడ్ యూనియన్ ప్రతినిధులు పి.రేవతి, బి.పద్మ, రమీజు, ఆర్‌వీఎన్ కుమారి తదితరులు ఉన్నారు.

నూతన రేషన్ షాపులకు తీర్మానం



ఆహార సలహా సంఘ సమావేశంలో పాల్గొన్న ఎంపీపీ శివమ్మ, శ్రీనివాసరావు, గోపాల్‌రావు తదితరులు

పెదకూరపాడు : జనాభా నిష్పత్తిని బట్టి గ్రామాల్లో అవసరమైన రేషన్‌షాపుల అనుమతి కోరుతూ ఆహార సలహా సంఘ సమావేశం సభ్యులు తీర్మానం చేశారు. పెదకూరపాడులోని తహసీల్దార్ కార్యాలయంలో సోమవారం మండల ఆహార సలహాసంఘ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పెదకూరపాడులో మూడు రేషన్‌షాపులు, పాటిబండ్లలో ఒక షాపును నూతనంగా ఏర్పాటు చేసేందుకు తీర్మానం చేశారు. సమావేశంలో తహసీల్దార్, ఎంపీపీ, రేషన్‌షాపు డీలర్ల సంఘం మండల అధ్యక్షుడు, ఎంపీడీవో, సివిల్ సప్లయి డీటీ శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

పెచ్చులూడుతున్న తహసీల్దార్ భవనం



అచ్చంపేట : మండల కేంద్రమైన అచ్చంపేటలోని తహసీల్దార్ కార్యాలయ భవనం అవసాన దశకు చేరుకుంది. నిత్యం శ్లాబ్ పెచ్చులూడి ముక్కలుగా పడుతోంది. గతంలో పలుసార్లు అధికారుల టేబుళ్లపై పెచ్చులు పడిన సంఘటనలు ఉన్నాయి. రెండు, మూడేళ్లుగా ఉన్నప్పటికి ఎలాంటి మరమ్మతులకు నోచుకోలేదు. అధికారులు తక్షణమే మరమ్మతులు చేపట్టాల్సి ఉంది.

రైతు సమస్యల పరిష్కారానికే గ్రామసభలు

పెదకూరపాడు : రైతుల సమస్యల పరిష్కారానికే గ్రామసభలు నిర్వహిస్తున్నట్లు ఎన్నికల డిప్యూటీ తహసీల్దార్ భీమవరపు సుశీల అన్నారు. మండలంలోని కంభంపాడులో సోమవారం రైతు సేవలో రెవెన్యూశాఖ ద్వారా నిర్వహించిన గ్రామసభలో ఎంపీటీసీ అర్తిమళ్ళ పద్మావతికృష్ణ మాట్లాడుతూ రైతుల వద్దకు వచ్చి వారి సమస్యలను తెలుసుకొని సమస్యల పరిష్కారానికి గ్రామసభలు నిర్వహిస్తున్నారన్నారు. .

ముఖ్యమైన ఫోన్ నంబర్లు

పెదకూరపాడు మండలం	
తహసీల్దార్	9949098618
ఎస్ఐ	9440796269
ఎంపీడీవో	7032983509
ఎంఈవో	9110331798
వ్యవసాయాధికారి	8886614096
వైద్యాధికారి	8121943623
క్రోసూరు మండలం	
ఎంపీడీవో	7032983498
ఎంఈవో	9502423782
ఎస్ఐ	9440796235
ఏడీఏ	8886614114
ఏఈ (ఎలక్ట్రికల్)	9440812336
అచ్చంపేట మండలం	
తహసీల్దార్	9949098611
ఎస్ఐ	9440796234
ఎంపీడీవో	7032983482

పేదరికాన్ని నిర్మూలించడమే ప్రభుత్వ లక్ష్యం



సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీడీవో గీతారాణి

పెదకూరపాడు : పేదరికాన్ని అన్ని కోణాల నుంచి అంతమొందించటమే టీడీపీ ప్రభుత్వ లక్ష్యమని ఎంపీడీవో కావూరి గీతారాణి అన్నారు. పెదకూరపాడులో సుస్థిర అభి వృద్ధి లక్ష్యాలపై జరిగిన జనచైతన్యసమితి ఆధ్వర్యంలో పీపుల్స్ మానిటరింగ్ కమిటీ సహకారంతో అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో ఎంపీడీవో కావూరి గీతారాణి మాట్లాడుతూ అన్నిరకాల ప్రజల్లో ఆరోగ్యకరమైన వాతావరణాన్ని నెలకొల్పాలని ఆమె అన్నారు. ఎన్‌జీవో జిల్లా కన్వీనర్ అజహర్ మాట్లాడుతూ శాంతియుత సమాజ స్థాపనను ప్రజల్లో కల్పించే విధంగా అందరూ ఉండాలని, ఆహార భద్రత, సుస్థిర వ్యవసాయం, ఆరోగ్యకరమైన జీవితాన్ని సంక్షేమాన్ని పెంపొందించేలా చేయాలన్నారు. ఎంపీటీసీ షేక్ ముంతాజ్ మాట్లాడుతూ శుభ్రమైన నీరు, పారిశుధ్యం అందరికీ అందుబాటులో ఉండే విధంగా, నీరు, పారిశుధ్య నివారణకు సుస్థిర యాజమాన్య పద్ధతులు పాటించాలన్నారు. కార్యక్రమంలో 75 తాళ్ళూరు స్త్రీ, శిశు సంక్షేమశాఖ సూపర్‌వైజర్ సీహెచ్ నిర్మలా, కాకతీయ విద్యాసంస్థల ప్రిన్సిపాల్ ఈ అశోక్‌లు ప్రకృతితో మమేకమయ్యే ఫలభరితమైన నిండు జీవితాన్ని సాధించాలన్నారు.

దొడ్లేరులో శిశు ఆధార్ కేంద్రం ప్రారంభం

క్రోసూరు : మండలంలోని దొడ్లేరులో శిశు ఆధార్ కేంద్రం సోమవారం ప్రారంభమైంది. గ్రామంలోని పెద్ద బాలకేంద్రం పక్కన గల కామన్ సర్వీసెస్‌లో ఈ కేంద్రాన్ని ప్రారంభించినట్లు నిర్వాహకురాలు చొప్పరపు నాగమణి తెలియజేశారు. ఐదేళ్లలోపు పిల్లలకు ఉచితంగా ఆధార్ నమోదు చేస్తారన్నారు. చిన్నారి జనన ధ్రువీకరణ పత్రం, తల్లిదండ్రుల్లో ఒకరి ఆధార్‌కార్డు వారి ఫోన్ నెంబర్‌తో నమోదు కేంద్రం వద్దకు హాజరుకావాలన్నారు. వివరాలకు 08640-248852ను సంప్రదించాలన్నారు.


పిల్లలకు ఆధార్ నమోదు చేస్తున్న నిర్వాహకులు

భక్తులను ఆకట్టుకుంటున్న లడ్డూల ఆకారాలు


శివలింగాకారంలో లడ్డు


కలశాకారంలో ఉన్న లడ్డు

క్రోసూరు : శివలింగం, పూర్ణకుంభం, కలశం, గణపతిబొజ్జ, మంచి గుమ్మడికాయ మొదలైన ఆకారాల్లో గణపతి విగ్రహాల వద్ద ఉంచిన లడ్డూలు భక్తులను విశేషంగా ఆకట్టుకుంటున్నాయి. క్రోసూరులోని వేణుగోపాలస్వామి దేవాలయం వద్ద ఏర్పాటుచేసిన వినాయకుని విగ్రహం వద్ద ఉంచిన శివలింగాకారపు లడ్డూ భక్తులను విశేషంగా ఆకర్షిస్తోంది. ఈ లడ్డూలు ఒక్కొక్కటి 50 నుంచి 100 కిలోల బరువుతో, వేల రూపాయల ఖర్చుతో విగ్రహాల వద్ద ఏర్పాటు చేశారు. వర్షాలకు, ఎండలకు, తేమ వాతావరణానికి లడ్డూలు చెడిపోకుండా ప్రత్యేకమైన ప్యాకింగ్‌లలో విగ్రహాల వద్ద వీటిని భద్రంగా ఉంచారు. కిలోలకొద్ది జీడిపప్పు, కిస్‌మిస్‌లు, నెయ్యితో లడ్డూలను తయారుచేయటం వల్లనే అవి రోజులతరబడి చెడిపోకుండా ఉంటున్నాయన్న అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. క్రోసూ రు ప్రాంతం ఎక్కువగా వ్యవసాయ ఆధారిత ప్రాంతం కావటంవల్ల వేలంపాటలో లడ్డూలను దక్కించుకున్న భక్తులు కొంతభాగాన్ని పొలాల్లో చల్లుకోవటం కూడా ఆనవాయితీగా వస్తుంది. ఈ విధంగా చేస్తే పంటలు బాగా పండుతాయన్న నమ్మకం రైతుల్లో ఉంది. మొత్తం మీద గణపతి విగ్రహాల వద్ద లడ్డూల ఆకారాలు ప్రత్యేకతను సంతరించుకుంటున్నాయి.

వేల్పూరులో రైతుసేవలో రెవెన్యూశాఖ


వేల్పూరులో రైతు సేవలో రెవెన్యూశాఖ గ్రామసభలో మాట్లాడుతున్న మండల పరిషత్ ఇన్‌చార్జి అధ్యక్షుడు పొన్నెకంటి రామారావు

అచ్చంపేట : రైతుసేవలో రెవెన్యూశాఖ గ్రామసభలో రైతులు వారి భూములకు సంబంధించిన సమస్యలను దరఖాస్తుల ద్వారా అధికారులకు తెలియజేయాలని అచ్చంపేట మండల పరిషత్ ఇన్‌చార్జి అధ్యక్షుడు పొన్నెకంటి రామారావు అన్నారు. సోమవారం వేల్పూరు పంచాయతీ కార్యాలయంలో గ్రామసభ జరిగింది. గ్రామసర్పంచి పొన్నెకంటి వెంకయ్య అధ్యక్షతన జరిగిన గ్రామసభలో అడంగుళ్‌లో తప్పులు సరిచేయాలని నాలుగు దరఖాస్తులు, సర్వే కొలతలు కావాలని ఒక దరఖాస్తు అందించారు. సమావేశంలో జువ్వా శంకర్, ఆర్‌ఐ ప్రణతి, సర్వేయర్ మాధవి, జువ్వా రామారావు తదితరులు ఉన్నారు.

డీలర్లు సమయపాలన పాటించాలి

● విద్యార్థులకు సన్న బియ్యాన్నే వాడాలి ● పొన్నెకంటి రామారావు


సమావేశంలో మాట్లాడుతున్న ఇన్‌చార్జి ఎంపీపీ పొన్నెకంటి రామారావు

అచ్చంపేట : డీలర్లు సమయపాలన పాటిస్తూ ప్రతి పాఠశాలల్లో సన్నబియ్యాన్ని వాడాలని మండల పరిషత్ ఇన్‌చార్జి అధ్యక్షుడు పొన్నెకంటి రామారావు అన్నారు. సోమవారం తహసీల్దార్ కార్యాలయంలో మండల ఆహార సలహా సంఘ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా మండల తహసీల్దార్ సాంబశివరావు మాట్లాడారు. మండలంలో 19,050 రేషన్‌కార్డులు ఉన్నాయని, నాలుగు విడతలుగా జరిగిన జన్మభూమి కార్యక్రమంలో 2,812 కార్డులు మంజూరు చేశామన్నారు. మండలానికి ప్రతి నెలా 2,382.32 క్వింటాళ్ల బియ్యం అందిస్తున్నామని తెలిపారు. అచ్చంపేటలో 5 రేషన్‌షాపులు ఉండగా మరొకటి పెంచేందుకు ప్రతిపాదనలు పంపామని అన్నారు. చిగురుపాడు గ్రామంలో 3 రేషన్‌షాపులు చేసేందుకు జిల్లా ఉన్నతాధికారులకు ప్రతిపాదనలు పంపించినట్లు తెలిపారు. సలహా సంఘ సమావేశంలో గౌడౌన్ సామర్థ్యం పెంచేందుకు అదనంగా గదులు కట్టాలని, ప్రస్తుతం ఉన్న గోడౌన్‌లకు మరమ్మతులు చేపట్టేందుకు ప్రతిపాదనలు సిద్ధం చేశామని తెలిపారు. ఈ సమావేశంలో సీపీఐ నాయకులు పున్నా కోటేశ్వరరావు, బోదెల సాంబిరెడ్డి, పసుపులేటి పాపిరెడ్డి, పలు పార్టీలకు చెందిన నాయకులు పాల్గొన్నారు.

కాకతీయ యూత్ ఆధ్వర్యంలో గణనాథుడికి పూజలు

అచ్చంపేట : మండల కేంద్రమైన అచ్చంపేటలోని ఎన్‌టీఆర్ విగ్రహం సెంటర్‌లో కాకతీయ యూత్ ఆధ్వర్యంలో సోమవారం గణనాధునికి ప్రత్యేక పూజలు చేశారు. 4వ రోజు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. అనంతరం కమిటీ సభ్యులు భక్తులకు ప్రసాదాలు అందించారు.


అచ్చంపేటలో కాకతీయ యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన గణనాథుడు

వీఆర్వోల నిర్లక్ష్యంతో పొలం కబ్జా


అర్జీని చూపుతున్న బాధితుడు కోటేశ్వరరావు

క్రోసూరు : మండలంలోని పీసపాడు గ్రామ రెవెన్యూ అధికారుల నిర్లక్ష్యం తో తమ పొలం ఆన్‌లైన్‌లో నమోదుకాకుండా వేరేవారు కబ్జా చేశారని పారుపల్లి గ్రామానికి చెందిన చిన్న కోటేశ్వరరావు సోమవారం జరిగిన గ్రీవెన్స్‌లో ఫిర్యాదు చేశారు. తాను అందుకూరుకు చెందిన గుంటుపల్లి కృష్ణమూర్తి, కోటయ్యల వద్ద ఎకరం 50 సెంట్ల పొలాన్ని కొనుగోలు చేశానన్నారు. దానిలో తమ్ముడు వాటాగా వచ్చిన ఎకరం 26 సెంట్లు మాత్రమే ఆన్‌లైన్‌లో చూపించారన్నారు. మిగతా 24 సెంట్లు కబ్జాకు గురైనట్లు చెప్పారు. మరో సర్వే నెంబర్‌తో 31 సెంట్లు ఉండాల్సి ఉండగా 20 సెంట్లు మాత్రమే చూపించారన్నారు. పేదనైనా తన పొలం 35 సెంట్లు నష్టపోవాల్సి వచ్చిందన్నారు. దీనికంతటికి కారణం ఏడేళ్లక్రితం వీఆర్వోగా పనిచేసిన పేరయ్య, ప్రస్తుతం వీఆర్వోగా పనిచేస్తున్న కల్యాణబాబులేనని ఆయన ఆరోపించారు. దళిత కులానికి చెందిన తమ పొలంపై నిర్లక్ష్యంగా వ్యవహరించిన ఉద్యోగులపై కేసు నమోదుచేయాలని ఆయన కోరారు.

కుటుంబాలకు ఆసరా చంద్రన్నబీమా


చంద్రన్నబీమాను పంపిణీ చేస్తున్న వెంకటేశ్వరరాజు, సుమలత

పెదకూరపాడు : చంద్రన్నబీమా ద్వారా కుటుంబాలకు ఆసరాగా ఉంటుందని 75 తాళ్ళూరు వ్యవసాయ సహకార సంఘం డైరెక్టర్ కల్లేపల్లి వెంకటేశ్వరరాజు అన్నారు. మండలంలోని బలుసుపాడులో సోమవారం తాళ్ళూరి శ్రీను మృతిచెందటంతో భార్య మంగకు చంద్రన్నబీమా ద్వారా 5 వేల రూపాయలను అందించారు. ఈ సందర్భంగా బీమామిత్ర సుమలత మాట్లాడుతూ ప్రభుత్వం చంద్రన్నబీమా ద్వారా ఇన్స్యూరెన్స్ చేసుకున్న వారందరికి సాధారణంగా మృతి చెందితే 30 వేల రూపాయలు, ప్రమాదవశాత్తు మృతి చెందితే 5 లక్షల రూపాయలను చంద్రన్నబీమా ద్వారా వారి ఖాతాలలో జమ అవుతాయన్నారు. కార్యక్రమంలో వీవో అధ్యక్షురాలు శ్రీపతి వెంకటేశ్వరమ్మ, యానిమేటర్ అన్నపూర్ణ పాల్గొన్నారు.

బీసీ సంక్షేమ సంఘం
జిల్లా యువజన ప్రధాన కార్యదర్శిగా నరేంద్ర


బీసీ సంక్షేమ సంఘం కోర్‌కమిటీ చైర్మన్ బుల్లెట్ సురేష్ నుంచి యువజన సంఘ ప్రధాన కార్యదర్శిగా ఉత్తర్వులు అందుకుంటున్న ముక్కరాల నరేంద్ర

అచ్చంపేట : మండల కేంద్రమైన అచ్చంపేటకు చెందిన ముక్కరాల నరేంద్ర బీసీ సంక్షేమ సంఘం జిల్లా యువజన సంఘ ప్రధాన కార్యదర్శిగా సోమవారం నియమితులైనారు. జాతీయ అధ్యక్షుడు ఆర్ కృష్ణయ్య ఆదేశాల మేరకు ఆంధ్రప్రదేశ్ సంక్షేమ సంఘం కోర్ కమిటీ చైర్మన్ బుల్లెట్ సురేష్ ఉత్తర్వులను జారీచేసి ఉత్తర్వుల కాపీని ముక్కరాల నరేంద్రకు అందజేశారు. ఈ సందర్భంగా బీసీ యువజన సంఘ ప్రధాన కార్యదర్శి కందుకూరి నాగరాజు తదితరులు ఉన్నారు. అచ్చంపేటలో నాయీ బ్రహ్మణ సంఘం సభ్యులు హర్షం వ్యక్తం చేశారు.

అచ్చంపేట ఏవోగా విప్పర్ల ప్రసాద్



అచ్చంపేట : మండల కేంద్రమైన అచ్చంపేట ఏవోగా విప్పర్ల ప్రసాద్ సోమవారం బాధ్యతలు స్వీకరించారు. ఫిరంగిపురం మండలంలో ఏఈవోగా పనిచేసి పదోన్నతిపై ఏవోగా అచ్చంపేటకు వచ్చారు.

ఆంధ్రజ్యోతి
4
బాపట్ల
గుంటూరు ● మంగళవారం 29, ఆగస్టు 2017
బాపట్ల, కర్లపాలెం, పిట్టలవానిపాలెం

గోవధ చేస్తే చర్యలు : కమిషనర్ రమేష్‌బాబు

బాపట్ల : బక్రీద్ పండుగ సందర్భంగా మాంసం విక్రయం కోసం సామూహికంగా ఆవులు, దూడలను పెంచడం, వధించడాన్ని నిషేధించినట్లు మున్సిపల్ కమిషనర్ ఎం.రమేష్‌బాబు తెలిపారు. కావున కసాయి పనివారలు దీనికి భిన్నంగా వ్యవహరిస్తే 1977 ఆంధ్రప్రదేశ్ గోవధ నిషేధం, పశు సంరక్షణ చట్టం ప్రకారం చర్యలు తీసుకుంటామన్నారు. అలాగే జరిమానా విధించనున్నట్టు చెప్పారు.





బాపట్లలో నిమజ్జనానికి తరలి వెళుతున్న గణనాథుడు, పటేల్‌నగర్ 4వ లైన్‌లో గణపతి ఊరేగింపులో చిందులు వేస్తున్న భక్తులు, పిట్టలవానిపాలెం మండలం అల్లూరులో నిమజ్జనానికి తరలివెళ్తున్న గణపతి



బోలాయపాలెంలో..

వైభవంగా గణేష్ నిమజ్జనం

బాపట్ల టౌన్ : పట్టణంలో 22వ వార్డు సంజీవ్‌గాంధీ కాలనీలో ఏర్పాటు చేసిన గణపతి విగ్రహాన్ని సోమవారం నిజ్జనం చేశారు. ముందుగా జరిగిన పూజా కార్యక్రమానికి ఉత్సవ కమిటీ సభ్యులు హాజరయ్యారు. జైబోలు గణేష్ మహరాజ్‌కు జై అంటూ యువత, చిన్నారులు నినాదాలు చేస్తూ నిమజ్జనానికి తరలివెళ్ళారు. పట్టణంలోని కారుస్టాండింగ్, రైలుపేట 3వ వార్డులో ఉన్న గణనాథులను నిమజ్జనానికి తరలించారు. ఈ కార్యక్రమాల్లో పిండిమర కృష్ణ, జి.శ్రీను, రాంబాబు, శేషగిరి, శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

బాపట్ల రూరల్ : పట్టణం, మండలంలో సోమవారం గణనాథుల విగ్రహాలకు ప్రజలు ప్రత్యేక పూజలు చేసి, నిమజ్జనం చేశారు. పటేల్‌నగర్ 4వ లైన్ గణనాథుడి విగ్రహం వద్ద దంపతులు ఉదయం పూజలు చేసి, అన్నప్రసాద వితరణ గావించారు. అనంతరం భక్తులు విగ్రహాన్ని కోలాటాలు, కనకతప్పెట్లతో ఊరేగింపుగా తీసుకెళ్లి, నల్లమడ డ్రెయిన్‌లో నిమజ్జనం చేసేందుకు తరలివెళ్లారు.

పిట్టలవానిపాలెం : మండలంలోని అన్ని గ్రామాల్లో విఘ్నేశ్వరుడికి సోమవారం భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించారు. గ్రామోత్సవం జరిపారు. వినాయకుడికి ఇష్టమైన పండ్లు, పింటివంటలను ప్రత్యేకంగా తయారుచేసి, నైవేద్యంగా పెట్టారు. అల్లూరులోని కుమ్మరిపాలెం, గౌడపాలెం, సంగుపాలెం కోడూరులో ఏర్పాటు చేసిన విఘ్నేశ్వర విగ్రహాలను సమీపంలో ఉన్న కాల్వల్లో నిమజ్జనం చేశారు.

కర్లపాలెం : మండలంలోని బోలాయపాలెంలో అన్నం యూత్ ఆధ్వర్యంలో వినాయక విగ్రహ నిమజ్జన వేడుకలను టీడీపీ గ్రామ అధ్యక్షుడు కె.ఏసుబాబు ఆధ్వర్యంలో సోమవారం ఘనంగా నిర్వహించారు. వీధుల్లో మేళతాళాలు, కనకతప్పెట్లు, ఊరేగింపు జరపగా, యువకులు గులాం జల్లుకొని, చిందులు వేశారు. ఊరేగింపు అనంతరం విగ్రహాన్ని కాల్వలో నిమజ్జనం చేశారు. ఈ సందర్భంగా భక్తులకు ప్రసాదాలు పంపిణీ చేశారు.

బాపట్ల కూరగాయల ధరలు (రూ.) 1 కిలో

వంకాయలు: 30, బీర: 22, బెండ: 30, టమోట: 40, దొండ: 30, దోస: 20, కాకర: 30, క్యారెట్: 45, క్యాబేజి: 30, పచ్చిమిర్చి: 30, బీట్‌రూట్: 40, చేమ: 30, బంగాళదుంప: 25, ములక్కాయ: 05, సొరకాయ: 15, కీరదోస: 25 గోరుచిక్కుడు: 30.

శిక్షణ తరగతులు సద్వినియోగ పర్చుకోవాలి

- ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల ప్రిన్సిపాల్ శారానివేదిత



బాపట్ల టౌన్ : ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న శిక్షణ తరగతులను విద్యార్థులు సద్వినియోగ పర్చుకోవాలని ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల ప్రిన్సిపాల్ ఎం.శారానివేదిత అన్నారు. సోమవారం కళాశాలలో నైపుణ్యాభివృద్ధిపై శిక్షణ తరగతులు నిర్వహించారు. తాళ్ళూరి మధుబాబు, హాజరై విద్యార్థులకు నైపుణ్యాభివృద్ధిపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో నైపుణ్యాభివృద్ధి జిల్లా కో ఆర్డినేటర్ రమేష్, జిల్లా ఇన్‌ఫర్మేషన్ అధికారి సతీష్‌కుమార్, కో ఆర్డినేటర్ ప్రసన్నకుమార్, వీరాంజనేయులు, అధ్యాపకులు బి.రత్నేశ్వరరావు, డాక్టర్ అనురాధాకుమారి, డాక్టర్ ఆనందరావు, మధుబాబు తదితరులు పాల్గొన్నారు.

పంచాయతీల్లో పారిశుధ్యం మెరుగ్గా ఉండాలి : ఎంపీడీవో



కార్యదర్శులతో మాట్లాడుతున్న ఎంపీడీవో ప్రశాంతి

కర్లపాలెం : మండలంలోని 20 పంచాయతీల్లో పారిశుధ్యం మెరుగ్గా ఉండేలా చర్యలు తీసుకోవాలని ఎంపీడీవో ప్రశాంతి అన్నారు. స్థానిక మండలపరిషత్ కార్యాలయంలో సోమవారం కార్యదర్శులతో సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామాల్లో నిల్వ ఉన్న వాననీటిని బయటకు పంపించే చర్యలు చేపట్టాలన్నారు. తాగునీటిని ఎప్పడికప్పుడు క్లోరినేషన్ చేయాలని సూచించారు. మురికి ప్రాంతాలున్నచోట బ్లీచింగ్, సున్నం చల్లాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఈవోపీఆర్డీ శరత్ బాబు, కార్యదర్శులు రాంబాబురెడ్డి, సుబ్బారావు, పద్మావతి, సాంబశివరావు, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ దిలీప్, సువర్చలా, రవి, విజయసారథి పాల్గొన్నారు.

'మీ కోసం'కు ఒక అర్జీ

పిట్టలవానిపాలెం : మండల రెవెన్యూ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన మీ కోసం కార్యక్రమానికి ఒక అర్జీ వచ్చినట్లు తహసీల్దార్ సిహెచ్.సుధారాణి తెలిపారు. మంతెనవారిపాలెం గ్రామానికి చెందిన ఓ మహిళ వితంతు పింఛన్ కోసం అర్జీ ఇచ్చినట్టు చెప్పారు. కార్యక్రమంలో ఎంపీడీవో కాళీవరప్రసాద్, ఈవోపీఆర్డీ సుజాత, హౌసింగ్ ఏఈ శ్రీనివాసరావు, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ బాషా, ట్రాన్స్‌కో ఏఈ శ్రీనివాసరావు, ఏవో లోకేశ్వరి, ఎంఈవో వెంకటేశ్వరరావు, ఇంకా వివిధ శాఖలకు చెందిన అధికారులు పాల్గొన్నారు.

సబ్ డివిజన్‌లో 15 చంద్రన్న రైతు క్షేత్రాలు

ఆఫీసర్స్ వాయిస్



ఏవీఎస్ శాస్త్రి, ఏడీఏ

సబ్‌డివిజన్ పరిధిలోని నాలుగు మండలాల్లో 15 చంద్రన్న రైతు క్షేత్రాలు ఏర్పాటుచేశాం. బాపట్ల మండలానికి మూడు, కర్లపాలెంకు రెండు, పిట్టలవానిపాలెంకు నాలుగు, కాకుమానుకు ఆరు చొప్పున కేటాయించాం. రైతులకు పచ్చిరొట్ట విత్తనాలతోపాటు జింకు, విత్తనశుద్ధి చేసే మందులు ఇచ్చే అవకాశం ఉంది. రైతులను ప్రోత్సహిస్తూ ఆధునిక వ్యవసాయ పద్ధతులు నేర్పించేందుకే ఈ క్షేత్రాల ఏర్పాటు. పొలంబడి కార్యక్రమం కింద బాపట్ల, కర్లపాలెం, కాకుమాను మండలాలను; ఆంధ్రప్రదేశ్ వాటర్ సెక్టార్ ఇనిస్టిట్యూషన్ ప్రోగ్రాం కింద కాకుమాను మండలంలో 200హెక్టార్ల వరి, 10ఎకరాల పత్తి క్షేత్రాలను ఎంపికచేశాం. (బాపట్ల)

పశువులకు ఉచితంగా గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు | డాక్టర్ రామకృష్ణ ప్రసాద్

బాపట్లరూరల్ : పశువులకు వచ్చే వైరస్ వ్యాధుల్లో గాలికుంటు ఒకటి. దీని నివారణకు టీకాలను ఉచితంగా అందిస్తున్నట్లు బాపట్ల పశువైద్యశాల సహాయ సంచాలకులు డాక్టర్ టి.రామకృష్ణ ప్రసాద్ తెలిపారు. సోమవారం ఆయన కార్యాలయంలో మాట్లాడుతూ, గాలికుంటువ్యాధి సోకిన పశువులు విపరీతమైన జ్వరంతో, నోటిలో, గిట్టల మధ్య నీటిబొబ్బలతో బాధపడతాయన్నారు. పాడిపశువులైతే పాలఉత్పత్తి గణనీయంగా తగ్గిపోతుందని, సూడిపశువులైతే ఈసుకుపోయే ప్రమాదం ఉందన్నారు. ఈ వ్యాధి సోకిన పశువుల పాలు తాగితే దూడలు చనిపోతాయని అందువలన దూడలు పాలు తాగకుండా చూడాలన్నారు. పనిచేసే ఎద్దుల్లో శక్తి పూర్తిగా తగ్గిపోయి ఎండలోకి వెళ్ళినప్పుడు విపరీతంగా రొప్పుతాయన్నారు. ఈ వ్యాధి వల్ల పశువుల మరణ శాతం తక్కువగా ఉన్నప్పటికి, ఉత్పత్తి సామార్థ్యాన్ని పూర్తిగా కోల్పోతాయన్నారు. అందవల్ల రైతులు ఆర్థికంగా నష్టపోతారన్నారు. అంతేకాకుండా, విదేశీ మారకద్రవ్యం రాకుండా నిలిచిపోతుందన్నారు. మన ప్రభుత్వం ఈ వ్యాధిని పూర్తిగా నివారించేందుకు ప్రతి సంవత్సరం ఆరు నెలల కొకసారి ఉచితంగా గాలికుంటు నివారణ టీకాలను ప్రతి పశువుకు వేసే కార్యక్రమాన్ని చేపట్టిందన్నారు. దీనిలో భాగంగా 24వ విడత గాలికుంటు నివారణటీకాలను సోమవారం నుంచి సెప్టెంబర్ 25వ తేదీ వరకు ప్రతి గ్రామంలో పశువైద్యసిబ్బంది టీకాలు వేస్తారని ఆయన తెలిపారు.



గాలికుంటువ్యాధి నివారణ టీకాను వేస్తున్న డాక్టర్

సినిమా గైడ్

విజయకృష్ణ - నేనే రాజు నేనే మంత్రి
అన్నపూర్ణ - అర్జున్‌రెడ్డి
శ్రీనివాస - జయ జానకి నాయక
అలంకార్ - ఆనందో బ్రహ్మ
తిరుమల పిక్చర్ ప్యాలెస్ (కర్లపాలెం) - నేనే రాజు నేనే మంత్రి
విజయలక్ష్మి(ఖాజీపాలెం) (పిట్టలవానిపాలెం)- జయ జానకి నాయక
వెంకటరమణ ఫిక్చర్ ప్యాలెస్ (పిట్టలవానిపాలెం)- జయ జానకి నాయక

నంద్యాల విజయంతో సంబరాలు

- ఎన్టీఆర్ విగ్రహాల వద్ద నివాళి
- విజయోత్సవ ర్యాలీలు
- కేక్ కటింగ్, మిఠాయిల పంపిణీ



బాపట్ల టీడీపీ కార్యాలయంలో కేక్ కట్‌చేస్తున్న చైర్‌పర్సన్ మల్లేశ్వరి, నాయకులు

బాపట్ల : నంద్యాల ఉపఎన్నికలో తెలుగు దేశం విజయం సాధించడంతో ఆ పార్టీ శ్రేణులలో సర్వత్రా హర్షం వ్యక్తమౌతున్నది. మూడున్నర సంవత్సరాల పాలనలో అభివృద్ధికి నంద్యాల ఓటర్లు పట్టం కట్టారని పలువురు పేర్కొన్నారు. తెలుగుదేశం పార్టీకి ఒక విజన్ ఉందని 2019 నాటికి మేనీపెస్టోలో పెట్టిన ప్రతి అంశాన్ని అమలు చేస్తామన్నారు. బాపట్ల నియోజకవర్గ టీడీపీ కార్యాలయంలో పార్టీ శ్రేణులతో కలిసి చైర్‌పర్సన్ తోట మల్లేశ్వరి ఎన్టీఆర్ విగ్రహానికి పుష్పాంజలి ఘటించి, విజయోత్సవ కేక్ కట్ చేశారు. యువకులు భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. బాణాసంచా కాలుస్తూ పార్టీ శ్రేణులు ర్యాలీలో పాల్గొన్నారు. కార్యక్రమంలో పార్టీ పట్టణ, మండల అధ్యక్షులు తానికొండ దయాబాబు, కావూరి శ్రీనివాసరెడ్డి, వైస్‌చైర్మన్ లేళ్ళ రాంబాబు, ఆసోది పోలిరెడ్డి, నంగు ఏడుకొండలురెడ్డి, దగ్గుమల్లి సుభాషణరావు, మందపాటి ఆంద్రేయ, తాతా చినబాబు, చేజర్ల సతీష్, గుడిపూడి శారద, జిల్లా కార్యదర్శులు తోట నారాయణరావు, బడుగు నాగేశ్వరరావు, చెన్నుపాటి కిషోర్, కౌన్సిలర్లు, నాయకులు పాల్గొన్నారు. ఎంపీపీ మానం విజేత ఆధ్వర్యంలో విజయోత్సవ వేడుకలను సోమవారం ఘనంగా నిర్వహించారు. కేక్ కట్‌చేసి, మిఠాయిలు పంచిపెట్టారు. కార్యక్రమంలో లీగల్ సెల్ నాయకులు ఊట్ల రామారావు, భీమా లీలాకృష్ణ, మురళి, ముక్కామల శివ, శ్రీను, జీవన్ తదితరులు పాల్గొన్నారు. భర్తిపూడి గ్రామంలో నిర్వహించిన కార్యక్రమంలో ఆచంట అమరేష్, సర్పంచ్ కె.నాగరాజు, ఎంపీటీసీ డి.నిర్మల తదితరులు పాల్గొన్నారు.

కర్లపాలెం : నంద్యాలలో జరిగిన ఉపఎన్నికలో తెలుగుదేశంపార్టీ ఘన విజయం సాధించడంతో కర్లపాలెం మండలంలోని పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు ఎమ్మెల్సీ అన్నం సతీష్ ప్రభాకర్ ఆధ్వర్యంలో సోమవారం మధ్యాహ్నం జరిపిన సంబరాలు అంబరాన్నంటాయి. పార్టీ మండల అధ్యక్షుడు నక్కల వెంకటస్వామి, బాపట్ల వ్యవసాయ మార్కెట్ యార్డ్ చైర్మన్ పెనుమత్స అంజనేయరాజు, మండల కార్యదర్శి మంతెన నాగరాజు, కర్లపాలెం సర్పంచ్ బొద్దుకూరి విజయ, పలు గ్రామాల నుంచి విచ్చేసిన నాయకులు, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, కార్యకర్తలు పచ్చ జెండాలు చేతబూని పార్టీ కార్యాలయం నుంచి సెంటర్ వరకు ర్యాలీ నిర్వహించారు. కర్లపాలెం సెంటర్‌లో భారీగా నక్కల వెంకటస్వామి, అంజనేయులు ఆధ్వర్యంలో మిఠాయిలు పంపిణీ చేశారు. బాణసంచా కాల్చారు. కార్యక్రమంలో ఎంపీటీసీలు కట్టా సుజాత, షేక్‌బాజి, మల్లారపు వీరయ్య, నాయకులు హేమచంద్ర, అంగలకుదురు ప్రకాష్‌రావు, మాజీ ఎంపీపీ తాతా లీలా వరప్రసాదరావు, పసుపులేటి సుబ్బారావు, షేక్ బాషా, అంబేద్కర్ యూత్ అధ్యక్షుడు ధనుంజయ, దొప్పలపూడి రాజశేఖర్, కె.నాగాంజనేయులు, పిట్టు వెంకటేశ్వరరెడ్డి, సూర్యనారాయణ, జోగి సజ్జనరావు, జోగి దాసు, పెదమల్లు ఉదయచంద్రరావు, సుభానీ, ఎండీ అజిజుల్లాబేగ్, పీటా శ్రీనివాసరావు, నాగేంద్రరెడ్డి, రౌతు మల్లికార్జునరావు, హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు.



సంగుపాలెం కోడూరులో విజయోత్సవాలు జరుపుకుంటున్న టీడీపీ నాయకులు

సంగుపాలెం కోడూరు (పిట్టలవానిపాలెం) : మండలంలోని టీడీపీ నాయకులు, కార్యకర్తలు గ్రామాలలో స్వీట్లు మిఠాయిలు పంచిపెట్టి, అంబరాన్ని అంటేలా సంబరాలు జరుపుకున్నారు. సంగుపాలెం కోడూరు, పిట్టలవానిపాలెం, ఖాజీపాలెం, తదితర గ్రామాల్లోని ఎన్టీఆర్ విగ్రహాలకు, చిత్రపటాలకు పూలమాలలు వేశారు. బాణసంచా కాల్చి, ఆనందంతో కేరింతలు కొట్టారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ గోకరాజు శ్రీధర్, జాలాది అశోక్, ఐనంపూడి శ్రీనివాసరావు, జి.ఆనందరావు, పారే ధనుంజయ, నీలా సురేష్, ధీనబాబు, మేకల ఏలీషా, మార్పు జక్రయ్య, నాగరాజు తదితర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

టీడీపీ గెలుపు జగన్‌కు చెంపపెట్టు

- జిల్లా అధికార ప్రతినిధి అల్లం గోపీకృష్ణ

బాపట్లటౌన్ : నంద్యాలలో టీడీపీ అభ్యర్థి గెలుపు జగన్‌కు చెంపపెట్టు అని జిల్లా అధికార ప్రతినిధి అల్లం గోపీకృష్ణ అన్నారు. సోమవారం ఆయన పార్టీ కార్యాలయంలో జరిగిన సమావేశంలో మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు, చంద్రబాబుపై విశ్వాసంతో అక్కడి ప్రజలు భూమా బ్రహ్మానందరెడ్డికి ఓట్లు వేసి అత్యధిక మెజార్టీతో గెలుపించారన్నారు. 2019 ఎన్నికల్లోనూ ఇవే ఫలితాలు వస్తాయని తెలిపారు.



కర్లపాలెంలో టీడీపీ మండల అధ్యక్షుడు వెంకటస్వామి, మార్కెట్ యార్డ్ చైర్మన్ అంజనేయరాజులకు మిఠాయిలు తినిపిస్తున్న తెలుగు తమ్ముళ్లు

అభివృద్ధికే ప్రజల ఓటు : కొల్లా

బాపట్లటౌన్ : చంద్రబాబుపై నమ్మకంతో నంద్యాల ప్రజలు తెలుగుదేశం పార్టీని అత్యధిక మెజార్టీతో గెలుపించారని, అభివృద్ధి, సంక్షేమం వైపై వారు నిలిచారని సంగం డెయిరీ మాజీ చైర్మన్ కొల్లా వీరయ్యచౌదరి అన్నారు. నంద్యాల ఓటర్లు తమ ఓటుతో జగన్‌కు రాజకీయంగా ఉరివేశారని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ కార్యక్రమాలు పూర్తిస్థాయిలో అమలుజరుగుతుండడం వలన నంద్యాల ఓటర్లు తెలుగుదేశం పార్టీని ఆదరించారని కొల్లా అన్నారు.

చంద్రబాబు పనితీరుకు నంద్యాల గెలుపే నిదర్శనం

- కల్లుగీత కార్పొరేషన్ చైర్మన్ తాతా జయప్రకాష్ నారాయణ

నందిరాజుతోట (బాపట్లరూరల్) : ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు పనితీరుకు నంద్యాల విజయమే నిదర్శనమని కల్లుగీత కో ఆపరేటివ్ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ తాతా జయప్రకాష్ నారాయణ అన్నారు. సోమవారం నంద్యాల ఉపఎన్నిక ఫలితాల అనంతరం మండలంలోని నందిరాజుతోటలో ఆయన స్వగృహంనందు విజయోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నంద్యాల ఉపఎన్నికలో తెలుగుదేశం అభ్యర్థి భూమా బ్రహ్మానందరెడ్డి విజయం సాధించటం తెలుగుదేశంపార్టీపట్ల ప్రజలు చూపుతున్న అభిమానానికి నిదర్శనమని అన్నారు. ముందుగా విజయోత్సవ కేక్‌ను కట్‌చేసి అందరికి మిఠాయిలను పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో ఎస్.కిషోర్, చెన్నారావు, జోసఫ్, పి.రవీంద్రప్రసాద్, మేకా వెంకయ్య, ఉప్పాల సాంబశివరావు, ఇవి.శివరావు, భాస్కర్‌గౌడ్, తాతా శ్రీనివాసరావు, ఇ.నాగేశ్వరరావు, డి.వెంకటేశ్వరరావు, బాబు, సూరగాని అంకారావు, కె.శివయ్య, జంపని సాంబయ్య, కె.సాంబయ్య తదితరులు పాల్గొన్నారు.




కేక్ కట్‌చేస్తున్న తాతా జయప్రకాష్ నారాయణ తదితరులు

తెలుగుభాషార్చన చేసిన బాపట్ల కవులు

- నేడు తెలుగుభాషా దినోత్సవం సందర్భంగా..

బాపట్ల : తెలుగుభాష ఖ్యాతిని దశదిశలా వ్యాపింపజేసిన అనేక మంది సారస్వత మూర్తులు బాపట్ల ప్రాంతానికి చెందినవారు కావడం విశేషం. పాత బాపట్ల తాలూకా గార్లపాడు గ్రామానికి చెందిన మహాకవి రాయప్రోలు సుబ్బారావు 'తెనుగుతల్లి' భావనకు అంకురార్పణ చేసి, ఈ పదాన్ని తొలిసారిగా ప్రయోగించారు. అందువల్ల బాపట్ల తెలుగుతల్లి పుట్టినిల్లయింది. తెలుగుభాషా ప్రాశస్త్యాన్ని, మాధుర్యాన్ని రాయప్రోలు తన ఖండకావ్యం 'ఆంధ్రావళి'లో ప్రస్తుతించారు. తెలుగు భాషలో మీగడలు, వెన్నపూసలు, తేనేచుక్కలు, పూలమాధుర్య లావణ్యాలు, సెలయేటి వయ్యారాలు ఉన్నాయన్నారు. ఆయన తెలుగుతల్లి అంటే ఆంధ్రభాష జననీయేనని చెప్పారు. తెలుగంటే రాయప్రోలుకు అభిమానం మెండు. తెలుగు నేల, తెలుగు జాతి, తెలుగ సంస్కృతి, తెలుగు వాణి, తెలుగు కత్తి, తెలుగు చరిత్ర అనే అనేక మాటలను ప్రయోగించి, తెలుగు నదులను తెలుగు రాజుల శౌర్యపరాక్రమాలను శ్లాఘించారు. 'భాష కంటే నవ్వులకు తపస్సు లేదు' అన్నారు రాయప్రోలు. భాషయే తపస్సని మొట్ట మొదటగా సూత్రీకరించింది ఆయనే. భాషార్చన కన్నా మిన్న అయిన తపస్సు లేదని తేల్చి చెప్పారు. తెలుగు సాహిత్యంలో లేఖా సాహిత్యం అనే నూతన ప్రక్రియకు శ్రీకారం చుట్టారు. బాపట్లకు చెందిన కనుపర్తి వరలక్ష్మమ్మ, ఎక్కడో ఇంగ్లాండులో వాడకలో ఉన్న లేఖా సాహిత్యాన్ని తెలుగులో ప్రవేశపెట్టారు వరలక్ష్మమ్మ. ఆమె రచించిన శారద లేఖలకు తెలుగు వాఙ్మయంలో ఒక ప్రత్యేక స్థానం ఉంది. వరలక్ష్మమ్మ లేఖలేకాక, దండకాలు, శతకాలు, నాటకం, నవల, వ్యాసం ఇలా అన్ని ప్రక్రియలలో రచనలు చేసి ఖ్యాతి గడించారు. అందరికీ ఓటు విలువ తెలియజెప్పడానికి ఆమె 'ఓటు పురాణం' కూడా రచించారు. ఈ విధంగా ఆమె తెలుగుభాషను సుసంపన్నం చేశారు. ఇక తెలుగు పద్యానికి పట్టాభిషేకం చేశారు. అభినవ తిక్కన తుమ్మల సీతారామమూర్తి. వీరిధి బాపట్ల సమీపంలోని అప్పికట్ల . తెలుగు భాషకు అనేక రకాలుగా సేవలొనర్చి 'తెనుగు లెంక' అయ్యారు తుమ్మల. ప్రాచీన కాలం నుంచి పద్య కవిత్వం సమాజానికి దూరంగానే ఉండిపోయింది. కానీ, తుమ్మల తన పద్యాలను జాతికుపకరించేలా రాశారు. సామాజిక గతిని గాలికి వదిలేసి, కవిత్వం రాస్తే నేలవిడిచి సామే అవుతుందని ఆయన భావించారు. ఎన్నెన్నో పద్యాల్లో ప్రాచీనాంధ్ర దేశ వైభవాన్ని వర్ణించారు. తుమ్మల తెలుగు భాషాభిమాని. తెలుగువారిలో భాషాభిమానం తగ్గిపోవడాన్ని ఆయన గర్హించారు. తెలుగు భాష పెంపు సొంపుల గురించి పలుచోట్ల ప్రస్తావించారు. తెలుగుకవులు, గాయకులు, వీరులు, కళాకారులు, శిల్పుల విశిష్ఠతలను వివరించారు. ఈ విధంగా తెలుగు భాషార్చన చేసి బాపట్ల తెలుగుతల్లికి రుణం తీర్చుకున్నారు.










తాలూకా కార్యాలయ ప్రాంగణంలోని తెలుగుతల్లి విగ్రహం, రాయప్రోలు సుబ్బారావు,కనుపర్తి వరలక్ష్మమ్మ, తుమ్మల సీతారామమూర్తి

‘వనిత’కు వన్నె తెచ్చిన యరపతినేని

● ఒకేసారి 6 వేల వనిత కార్డుల కొనుగోలు
● నియోజకవర్గంలోని నిరుపేదలకు పంపిణీ చేయాలని ఆదేశం
● సుమారు 30 వేల మందికి ప్రయోజనం
● ఏపీఎస్ ఆర్టీసీకీ ఊతం

పిడుగురాళ్ల : గురజాల ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు ఏ నిర్ణయం తీసుకున్నా ప్రజాప్రయోజనం ముడిపడి ఉంటుంది. తాజాగా ఆయన తీసుకున్న మరో నిర్ణయంతో ఆర్టీసీ అధికారులు అవాక్కయ్యారు. ఒకేసారి 6 వేల వనితా కార్డులు కొనుగోలు చేసి అబ్బురపరిచారు. గురజాల నియోజకవర్గంలోని నిరుపేదలకు వాటిని పంపిణీ చేయాలని ఆదేశించారు. ఎమ్మెల్యే తాజా నిర్ణయంతో పిడుగురాళ్ల అర్బన్, పిడుగురాళ్ల రూరల్, మాచవరం, దాచేపల్లి, గురజాల మండలాలకు చెందిన 30 వేల మందికి లబ్ధి చేకూరనుంది. వనిత కార్డు వినియోగించడం ద్వారా బస్‌చార్జీలో పదిశాతం రాయితీ లభించటంతోపాటు, ఒక్కొక్కరికి రూ.లక్ష వరకు ప్రమాద బీమా లభిస్తుంది. వీటిని ఏపీఎస్ ఆర్టీసీ సులభ ఆదాయ, ఆక్యుపెన్సీరేటు (ప్రయాణించేవారి సంఖ్య పెంచటం) పెంచే మార్గాలుగా భావిస్తుంది. ఈ కార్డు విలువ రూ.100లు. ప్రతిడిపోకు ఏటా టార్గెట్లు ఇచ్చి మరీ అమ్మకాలు జరిపిస్తుంటారు. పిడుగురాళ్ల డిపోకు కూడా 6 వేల వనిత కార్డులు విక్రయించాలని అధికారులు లక్ష్యం నిర్దేశించారు. డిపో మేనేజర్ అబ్దుల్ సలాం వనితాకార్డుల ప్రయోజనాన్ని గురజాల ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు దృష్టికి తీసుకొచ్చారు. ప్రజలకు మేలు జరుగుతుందని చెప్పటంతో ఆర్టీసీ అధికారులను సోమవారం గుంటూరులోని తన కార్యాలయానికి రావాలని ఎమ్మెల్యే సూచించారు. కార్యాలయానికి వచ్చిన ఆర్టీసీ అధికారులతో చర్చించిన ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు 6 వేల కార్డులు తానే తీసుకుంటానని, తన పేరుతో ప్రజలకు అందజేయాలని సూచించారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ ప్రజలతోపాటు అన్ని వర్గాలకు చెందిన పేద ప్రజలకు వాటిని అందజేయాలని చెప్పారు. కార్డులు కొనుగోలు చేసేందుకు అవసరమైన రూ.6 లక్షలను ఆర్టీసీ డీఎంకు ఎమ్మెల్యే అందజేశారు.





ఆర్టీసీ అధికారులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే యరపతినేని, (ఇన్‌సెట్‌లో) వనిత కార్డు

ఒకేసారి 6 వేల కార్డులకు ఎమ్మెల్యే నగదు అందజేయటంతో ఆర్టీసీ అధికారులు ఆశ్చర్యం వ్యక్తం చేశారు.

సంస్థకు కూడా ప్రయోజనం..

వనిత కార్డు వినియోగించటం ప్రయాణికుడికి ఎంత లాభమో ఆర్టీసీకి కూడా అంతే ప్రయోజనకరం. నష్టాల బాటలో ఉన్న ఆర్టీసీని గట్టెక్కించేందుకు ప్రయాణికులకు ఈ విధమైన తాయిలాలను సంస్థ అందజేస్తోంది. ప్రయాణ చార్జీల్లో పది శాతం రాయితీ ఇవ్వడంతో ఎక్కువ మంది ఆర్టీసీ బస్సులు ఎక్కేందుకు ఆసక్తి చూపుతారు. గురజాల ఎమ్మెల్యే యరపతినేని నిర్ణయంతో నియోజకవర్గంలోని 6 వేల కుటుంబాలకు ఈ కార్డు అందుబాటులోకి వస్తుంది. ఒక్కొక్క కార్డు కుటుంబంలోని ఐదుగురు సభ్యులు వినియోగించుకునే అవకాశముంది. సుమారు 30 వేల మందికి వనిత కార్డులతో ప్రయోజనం చేకూరనుంది. ఈ విషయాన్ని ఆర్టీసీ అధికారులు వారి ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లారు.

బెదిరించి బస్సులు పెట్టించిన వాళ్లను చూశా కానీ..



నేను ఏపీఎస్ ఆర్టీసీలో అనేక హోదాల్లో పనిచేశా. చాలా మంది నాయకులను చూశా. కొందరు కనీస డిపాజిట్ కూడా చెల్లించకుండా బెదిరించి బస్సులు పెట్టించేవాళ్లు. మొట్టమొదటిసారి ప్రజలకు ఉపయోగపడే పని అని చెప్తే మరో ఆలోచన చేయని నాయకుడిని చూశా. గురజాల ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు సహకారంతో 30 వేల మందికి మేలు జరుగుతుంది.

- ఎస్‌కే అబ్దుల్‌సలాం, పిడుగురాళ్ల డిపో మేనేజర్

సంస్థకు ప్రాణం పోశారు..



నష్టాల ఊబిలో ఉన్న ఆర్టీసీ సంస్థకు గురజాల ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు ప్రాణం పోశారు. వనిత కార్డులు ప్రజలకు ఇవ్వటమంటే బస్సులు ఎక్కమని వారిని ప్రోత్సహించటమే. నియోజకవర్గ ప్రజలకు ఎమ్మెల్యే ఎన్నో మేళ్లు చేశారు. ఈ రోజు వందలాది ఆర్టీసీ కుటుంబాలకు కూడా ఆయన మేలు చేశారు.

- వై.గురవయ్య , డిపో అధ్యక్షుడు, ఎన్‌ఎంయూ

చాలా ప్రయోజనకరమైన నిర్ణయం..



ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు ఒకేసారి 6వేల వనిత కార్డులు కొనుగోలు చేసిన నిర్ణయం మమ్మల్ని ఆశ్చర్యపరిచింది. ఇది ప్రజలతోపాటు, సంస్థకు చాలా ప్రయోజనకరమైన నిర్ణయం. రాజకీయనాయకులందరూ ప్రజలను ఇదే విధంగా ప్రోత్సహించాలి. అప్పుడు మాత్రమే అప్పుల ఊబిలో ఉన్న ఆర్టీసీ లాభాల బాట పడుతుంది.

- బంగారు శ్రీను, ఎంప్లాయీస్ యూనియన్

‘నంద్యాల’ తీర్పు వైసీపీకి చెంపపెట్టు

● ఎమ్మెల్సీ అన్నం సతీష్ ప్రభాకర్



ఎమ్మెల్సీ అన్నం సతీష్ ప్రభాకర్ (ఫైల్)

బాపట్ల : నంద్యాల ఓటరు తీర్పు వైసీపీకి చెంపపెట్టు వంటిదని ఎమ్మెల్సీ అన్నం సతీష్ ప్రభాకర్ అన్నారు. ఆయన సోమవారం విలేకరులతో మాట్లాడుతూ ఇప్పటికైనా జగన్ దొంగల ముఠాకు కనువిప్పు కలగాలని, ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుపై ప్రజలకు ఉన్న విశ్వాసం మరోసారి రుజువైందని అన్నారు. నంద్యాల ఉపఎన్నిక ఫలితాలు నవ్యాంధ్ర భవిష్యత్తుకు సోపానాలన్నారు. ఎన్నికష్టాలు చుట్టుముట్టినా నవ్యాంధ్రను అభివృద్ధిపథంలో నడిపించే సమర్థుడైన నాయకుడు ముఖ్యమంత్రి చంద్రబాబేనని ప్రజలు నమ్మకంగా ఉన్నారని, నంద్యాల విజయమే దీనికి తార్కాణమని చెప్పారు. జగన్ చేసిన దుష్ప్రచారానికి, ముఖ్యమంత్రిపై చేస్తున్న అభియోగాలకు ప్రజలు దీటైన సమాధానం ఇచ్చారన్నారు. టీడీపీ ప్రభుత్వం అందిస్తున్న పారదర్శక పాలనపై ప్రజల నమ్మకానికి ఇంతకంటే నిదర్శనం ఏముంటుందన్నారు. రాబోయే సార్వత్రిక ఎన్నికలలో వైసీపీ ఖాళీ అవుతుందని జోస్యం చెప్పారు. చౌకబారు విమర్శలు, చేష్టలు చూస్తూ ఊరుకోబోమని నంద్యాల ప్రజలు తగిన విధంగా గుణపాఠం చెప్పారన్నారు. అవినీతిపరులను, దొంగల ముఠాను ఓడించిన నంద్యాల ఓటర్లకు కృతజ్ఞతలు తెలుపుతున్నామని ఎమ్మెల్సీ సతీష్ అన్నారు.

మా ప్లాట్లలో గుడిసెలు వేసి బెదిరిస్తున్నారు..

● అర్బన్ ఎస్పీని ఆశ్రయించిన సంగం డెయిరీ ఉద్యోగులు

గుంటూరు: సంగం డెయిరీలో ఉద్యోగం చేస్తూ రూపాయి రూపాయి కూడబెట్టి స్థలాలు కొనుగోలు చేస్తే కొందరు వ్యక్తులు కబ్జా చేసి గుడిసెలు వేసుకున్నారని బాధితులు సీహెచ్ ఆంజనేయమూర్తి రాజు, మాజీ సైనికోద్యోగి వై.శ్రీనివాస్, టి.వెంకటేశ్వరరావు, వై.ఈశ్వర్‌రెడ్డి తదితరులు అర్బన్ ఎస్పీకి ఫిర్యాదు చేశారు. తాము సంగం డెయిరీలో ఉద్యోగం చేస్తూ 2004లో వెలుగొండరాయ హౌసింగ్ వెంచర్‌లో ప్లాట్లు కొనుగోలు చేశామన్నారు. 200 చదరపు గజాల ప్లాట్లను సుమారు 90 నుంచి 100 మంది ఉద్యోగులు కొనుగోలు చేశారని, టింబర్ డిపో నిర్వాహకుడు జార్జి ఒక్కడే ఎక్కువ ప్లాట్లు కొనుగోలు చేశాడన్నారు. తాము కూడా ఆ తరువాత అదనంగా ఒకటి రెండు ప్లాట్లు కొన్నామన్నారు. రిజిస్ట్రేషన్ చేయించుకొని ప్లాట్ల చుట్టూ ఫెన్సింగ్ కూడా వేశామన్నారు. అయితే ఆ తరువాత కొందరు ఆయా ప్లాట్లలో గుడిసెలు వేశారని, అదేమంటే ఎస్సీ, ఎస్టీ కేసులు పెడతామని బెదిరిస్తున్నారని వారు ఆందోళన వ్యక్తం చేశారు. ఒకరిద్దరు వెళితే దౌర్జన్యం చేస్తున్నారని వాపోయారు. ప్లాట్‌కు రూ. 2 లక్షలు ఇస్తే ఖాళీ చేస్తామని బ్లాక్‌మెయిల్ చేస్తున్నారని, కష్టపడి సంపాదించిన సొమ్ముతో ప్లాట్లు కొనుగోలు చేస్తే కబ్జా చేసి బెదిరిస్తున్నారని వారు ఎస్పీకి మొరపెట్టుకున్నారు.

నాలుగు వసంతాల ప్రజ్వలిత

● నేడు తెనాలి కవిరాజా పార్కులోని వీజీకే భవనంలో వార్షికోత్సవం



ప్రజ్వలిత ఆధ్వర్యంలో ఈశాన్య రాష్ట్రాల జానపద కళాకారుల ప్రదర్శన (ఫైల్‌ఫొటో)

తెనాలి కల్చరల్ : కళలకు కాణాచి, రాష్ట్ర సాంస్కృతిక రాజధానిగా పేరుగాంచిన తెనాలిలో ఏర్పాటైన సామాజిక, సాంస్కృతిక, సాహిత్య సంస్థ ప్రజ్వలిత నాలుగు వసంతాలు పూర్తి చేసుకుంది. పట్టణ రంగస్థల కళాకారుల సంఘం మాజీ అధ్యక్షుడు నాగళ్ల వెంకటదుర్గాప్రసాద్ సంస్థ వ్యవస్థాపకుడు. అధ్యక్షుడిగా కొనసాగుతూ పట్టణంలో జాతీయ స్థాయి వర్క్‌షాప్‌లు, సాహితీ ప్రక్రియలు, తెలుగు భాషా వికాసం కోసం రచయితల సమ్మేళనాలు నిర్వహించి నవ సమాజ నిర్మాణం కోసం నేను సైతం అంటూ సేవలందిస్తున్నారు. 2014లో రాష్ట్రవ్యాప్తంగా ఉన్న రచయితలతో సాహితీవేత్తలతో తెలుగు భాషా వికాసం, సాహితీ ప్రక్రియలు సదస్సు నిర్వహించారు. అదే సంవత్సరం రాష్ట్ర భాషా, సాంస్కృతిక శాఖ సహకారంతో ఈశాన్య రాష్ట్రాల జానపద కళారూపాల ప్రదర్శన నిర్వహించారు. 2015లో కథతో ఒక రోజు సాహితీ కార్యక్రమం, పత్రికా రంగ ప్రముఖులు ఖాదర్ మొహీద్దీన్‌కు సాహితీ సేవా మూర్తి పురస్కారం అందజేశారు. వీటితోపాటు వివిధ రంగాల్లో కృషి చేసిన ప్రముఖులను గుర్తించి జీవితకాల సాధన పురస్కారాలను అందించి కవులను, రచయితలను, కళాకారులను ప్రోత్సహిస్తూ సాంస్కృతిక వారసత్వాన్ని ప్రోత్సహిస్తున్నారు. మంగళవారం సాయంత్రం స్థానిక కవిరాజా పార్కులోని వీజీకే భవనంలో ప్రజ్వలిత నాల్గో వార్షికోత్సవం జరగనుంది. వెంకటదుర్గాప్రసాద్ అధ్యక్షతన జరగనున్న ఈ కార్యక్రమానికి సాహితీ, కళారంగ ప్రముఖులు హాజరు కానున్నారు.

ఇక వైసీపీకి పుట్టగతులుండవ్

● ప్రత్తిపాడు ఎమ్మెల్యే రావెల కిషోర్‌బాబు



స్వీట్లు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే రావెల కిషోర్ బాబు

ప్రత్తిపాడు: నంద్యాల ఉప ఎన్నికల ఫలితాలు వైసీపీకి పుట్టగతులు ఉండవని తేటతెల్లం చేస్తున్నాయని మాజీ మంత్రి, ప్రత్తిపాడు ఎమ్మెల్యే రావెల కిషోర్‌బాబు అన్నారు. నంద్యాల ఉప ఎన్నికల్లో టీడీపీ అత్యధిక మెజారిటీ సాధించడంతో ఆ పార్టీ నాయకులు ప్రత్తిపాడులో సంబరాలు చేసుకున్నారు. ప్రధాన రహదారిలో పెద్ద ఎత్తున టపాసులు కాల్చారు. ఎమ్మెల్యే రావెలతో పాటు స్థానిక పార్టీ నాయకులు స్వీట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా రావెల మాట్లాడుతూ రాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలు గమనిస్తున్నారని, జగన్ తన అక్రమార్జనను ఎంత కుమ్మరించినా ప్రజలు తిప్పికొట్టారన్నారు. రానున్న ఎన్నికల్లో వైసీపీకి డిపాజిట్లు కూడా రాకుండా తుడిచిపెట్టుకుపోతుందన్నారు. ఇదే పరిస్థితి కాకినాడ ఎన్నికల్లో కూడా స్పష్టంగా కనిపిస్తుందన్నారు. సీఎం చంద్రబాబు నూతన రాజధానిని నిర్మిస్తూనే అభివృద్ధి, సంక్షేమ పథకాలను అమలు చేస్తూ అందరి మన్ననలు పొందుతున్నారన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ చెన్నుబోయిన శ్రీనివాసరావు, జడ్పీటీసీ డక్కుమళ్ల భాగ్యారావు, జీడీసీసీబీ వైస్ చైర్మన్ కుర్రి సుబ్బారెడ్డి, కాసు పెంటారెడ్డి, కాకాని సురేష్‌బాబు పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

తెలుగు తమ్ముళ్ల విభేదాలతో నిలిచిన రోడ్డు పనులు

● రోడ్డు నిర్మాణం విషయంలో బయటపడ్డ టీడీపీ వర్గ విభేదాలు

భట్టిప్రోలు: రోడ్డు నిర్మాణం విషయంలో తెలుగు తమ్ముళ్ల మధ్య నెలకొన్న ఘర్షణతో పనులు నిలిచిపోయాయి. గ్రామంలోని అద్దేపల్లి అమ్మవారి చెట్టు వద్ద నుంచి రూ.20 లక్షలతో రోడ్డు నిర్మించేందుకు ఉప సర్పంచ్ తూనుగుంట్ల సాయిబాబా, వార్డు సభ్యులు సోమవారం ఉదయం పనులు ప్రారంభించేందుకు పూనుకున్నారు. రోడ్డు పనులు ప్రారంభిస్తున్న విషయాన్ని తెలుసుకున్న టీడీపీ నాయకులు, జడ్పీటీసీ కుమారి భర్త బండారు శ్రీనివాసరావు రూ.11 లక్షల జిల్లా పరిషత్ నిధులతో 15 అడుగుల రోడ్డు నిర్మించేందుకు నిధులు విడుదలయ్యాయని, మీరెలా రోడ్డు నిర్మిస్తారంటూ ప్రశ్నించారు. అమ్మవారి చెట్టు వరకు 15 అడుగుల రోడ్డు వేశారని, ఇప్పుడు మీరు 12.5 అడుగులు వేయవద్దంటూ 15 అడుగుల రోడ్డు నిర్మాణం చేయాల్సిందేనంటూ స్థానికులు కూడా కోరారు. అయితే గ్రామాభివృద్ధిని అడ్డుకోవడం మంచి పద్ధతి కాదని పనులు ప్రారంభించేందుకు పూనుకోవడంతో ఘర్షణ వాతావరణం నెలకొంది. అదే సమయంలో అక్కడకు చేరుకున్న సర్పంచ్ కంభం మరియమ్మ తనకు తెలియకుండా పనులు ఎలా ప్రారంభిస్తారంటూ నిలదీయడంతో ఒక్కసారిగా వివాదం ముదిరి దూషణల పర్వానికి తెరలేచింది.

టీడీపీ మండల కన్వీనర్ యర్రంశెట్టి కరుణ శ్రీనివాసరావు, జిల్లా నాయకులు కె.భూషణరావు తదితర నాయకులు ఇరువర్గాలను సముదాయించి వివాదం నెలకొన్న దృష్ట్యా మంత్రి ఆనందబాబు దృష్టికి తీసుకెళ్లి, ఆయన సూచనల మేరకు నడుచుకుందామని సర్దిచెప్పడంతో రోడ్డు నిర్మాణ పనులు ఎక్కడివక్కడ నిలిచిపోయాయి.

పారిశుధ్యంపై గ్రామ సభలు నిర్వహించండి: కలెక్టర్

రొంపిచర్ల: అన్ని గ్రామ పంచాయతీల్లో మంగళవారం ఆరోగ్యం, పారిశుధ్యంపై గ్రామ సభలు నిర్వహించాలని కలెక్టర్ కోన శశిధర్ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అధికారులను సోమవారం ఆదేశించారు. మంగళవారం మధ్యాహ్నం అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో మండల స్థాయి సమావేశాన్ని నిర్వహించాలన్నారు. తహసీల్దార్, ఎంపీడీవోలు ఈ కార్యక్రమాన్ని పర్యవేక్షించాలన్నారు.

వ్యక్తిగత మరుగుదొడ్ల నిర్మాణాలను ఆర్‌డబ్ల్యూఎస్ అధికారులు పర్యవేక్షించి నిర్మాణాలు ఆగిన వాటిని గుర్తించి, వాటిని పూర్తి చేయించాలని కలెక్టర్ ఆదేశించారు. వీడియో కాన్ఫరెన్స్ కార్యక్రమంలో మండల స్థాయి అధికారులు పాల్గొన్నారు.

వైభవంగా గణపతి ఉత్సవాలు



నరసరావుపేటకాకుమాను వారి వీధిలో గణపతి మండపం వద్ద ఏర్పాటు చేసిన విద్యుత్ కటౌట్

పోటాపోటీగా లడ్డు వేలం

నరసరావుపేట: పట్టణంలో గణపతి ఉత్సవాలు వైభవంగా జరుగుతున్నాయి. మండపాల్లో ప్రతిష్ఠించిన భారీ గణపతి విగ్రహాలకు విశేష పూజలు నిర్వహిస్తున్నారు. భక్తులు అధిక సంఖ్యలో తరలి వచ్చి గణేష్ విగ్రహాలను దర్శించుకొని పూజలు చేస్తున్నారు. శాసన సభ్యుడు డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి మహాత్మాగాంధీ క్లాత్ మార్కెట్, కాకుమాను వారి వీధి, శ్రీరాంపురంలోని వినాయక మండపాలను సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన భారీ గణపతి విగ్రహాలకు పూజలు నిర్వహించారు. ఎమ్మెల్యే గోపిరెడ్డిని ఉత్సవ కమిటీలు సత్కరించాయి.

రామిరెడ్డిపేటలోని పాత హెడ్ పోస్టాఫీసు సెంటర్‌లో గణపతి ఉత్సవాలు నిర్వహిస్తున్నారు. ఈ పందిరిలో స్వామికి ప్రసాదంగా సమర్పించిన లడ్డులకు ఆదివారం రాత్రి వేలం నిర్వహించారు. 25 కేజీల లడ్డు ప్రసాదాన్ని రూ.1.01 లక్షలకు బత్తిని రామ్మోహనరావు వేలంలో దక్కించుకున్నారు. ఈ పందిరిలోనే పది కేజీల లడ్డు కూడా వేలం నిర్వహించగా కాకుమాను అరుణ కుమారి, శ్రీనివాసరావు దంపతులు రూ.58 వేలకు లడ్డును దక్కించుకున్నారు. స్వామి వారికి అలంకరించిన వస్త్రాలకు కూడా వేలం నిర్వహించారు. ఈ పట్టు వస్త్రాలను లీలా కుమారి రూ.21 వేలకు వేలంలో దక్కించుకున్నారు. గణపతి ఉత్సవాల మండపాలను విద్యుత్ దీపాలతో ప్రత్యేకంగా అలంకరించారు. గురజాల వైసీపీ ఇన్‌చార్జ్ కాసు మహేష్‌రెడ్డి గణపతి విగ్రహాన్ని దర్శించుకొని పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యుడు వెంకటేశ్వరరెడ్డి, శ్రీనివాసరావు, రామ్మోహనరావు తదితరులు పాల్గొన్నారు.

బుచ్చిపాపన్నపాలెంలో లడ్డు వేలం రూ.52,116

రొంపిచర్ల: మండలంలోని బుచ్చిపాపన్నపాలెం గ్రామంలో బీసీ కాలనీలో వినాయక చవితి పర్వదినం సందర్భంగా ఏర్పాటు చేసిన గణనాథుని విగ్రహం వద్ద లడ్డును తిరుమలకొండ బాల వెంకటేశ్వర్లు రూ.52,116కు సోమవారం వేలంలో దక్కించుకున్నాడు. అదే విధంగా రొంపిచర్లలో తులసి కోట వద్ద వినాయకుని విగ్రహం వద్ద ఉంచిన లడ్డును గొడవర్తి వెంకట రాకేష్ గుప్తా రూ. 6 వేలుకు వేలంలో దక్కించుకున్నాడు. కర్లకుంట గ్రామంలో లైబ్రరీ వద్ద వినాయక చవితి పర్వదినం సందర్భంగా విగ్రహాన్ని ఏర్పాటు చేశారు. చిన్నారులు కూడా మరో విగ్రహాన్ని ఇదే మండపంలో ఏర్పాటు చేశారు. బీసీ కాలనీలో వినాయకుడు పూజలందుకుంటున్నాడు. రొంపిచర్లలోని తులసి కోట వద్ద ఏర్పాటు చేసిన విగ్రహాలు నిమజ్జనానికి తరలి వెళ్ళాయి. సాయంత్రం వేళల్లో భజనా కార్యక్రమాలను ఏర్పాటు చేస్తున్నారు.

మునగపాడు రూ.25,500

ఫిరంగిపురం: మండలంలోని మునగపాడు గ్రామంలో వినాయక చవితి సందర్భంగా లడ్డు వేలం నిర్వహించగా రూ.25,500లకు గ్రామ మాజీ సర్పంచ్ కట్టా పూర్ణయ్య లడ్డును దక్కించుకున్నాడు. చవితి ఉత్సవానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన శ్రీకృష్ణ చైతన్య విద్యా సంస్థల డైరెక్టర్ కొల్లి బ్రహ్మయ్య లడ్డును పూర్ణయ్యకు అందజేశారు. కార్యక్రమంలో పాల కేంద్రం అధ్యక్షుడు పాటిబండ్ల మస్తాన్‌రావు, కట్టా శ్రీనివాసరావు, కట్టా అశోక్, కన్వీనర్ మణికంఠ, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.



మునగపాడులో గణపతి లడ్డును కట్టా పూర్ణయ్యకు ఇస్తున్న శ్రీకృష్ణ చైతన్య విద్యా సంస్థల డైరెక్టర్ కొల్లి బ్రహ్మయ్య




రామిరెడ్డిపేట పాత పోస్టాఫీసు సెంటర్‌లోని గణపతి విగ్రహం వద్ద లడ్డును వేలంలో దక్కించుకున్న బత్తిని రామ్మోహనరావు, అరుణ శ్రీనివాసరావులను సత్కరిస్తున్న కమిటీ సభ్యులు



కాకుమాను వారి వీధిలో వినాయకుడిని దర్శించుకున్న అనంతరం ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డిని సత్కరిస్తున్న కమిటీ సభ్యులు




రొంపిచర్ల మండలం బుచ్చిపాపన్నపాలెంలో లడ్డును కైవసం చేసుకున్న తిరుమలకొండ బాల వెంకటేశ్వర్లు , రొంపిచర్లలో గొడవర్తి వెంకట రాకేష్ గుప్తా

ఘనంగా ఆర్వో పాఠశాల వ్యవస్థాపక దినోత్సవం

నరసరావుపేట టౌన్: పట్టణంలోని రామకృష్ణ ఓరియంటల్ పాఠశాల 57వ వ్యవస్థాపక దినోత్సవాన్ని సోమవారం ఘనంగా నిర్వహించారు. పాఠశాల అధ్యక్ష, కార్యదర్శులు వీవీ నరసింహాచార్యులు, పూనాటి లక్ష్మీనరసయ్యలు రామకృష్ణమాచార్యులు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. 1961లో రామకృష్ణమాచార్యులు పాఠశాలను స్థాపించారన్నారు. సొంత భవనం ఏర్పాటుకు సభాపతి డాక్టర్ కోడెల శివప్రసాదరావు సహకరించారన్నారు. చక్కని ఫలితాలతో పాఠశాల అభివృద్ధికి కృషి చేస్తున్న ఉపాధ్యాయులను, పాలక వర్గ సభ్యులను అభినందించారు.

కార్యక్రమంలో ప్రధానాచార్యులు వై త్యాగరాజు, పాలక వర్గ సభ్యులు డాక్టర్ వేదాన్తం సత్య శ్రీనివాస అయ్యంగార్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

చంద్రన్న బీమా అందజేత

నకరికల్లు: మండలంలోని కుంకలగుంటకు చెందిన లక్కు కొండారెడ్డి మృతి చెందడంతో ఆయన భార్య లక్కు అరుణకు ఐదువేల రూపాయలను సోమవారం బీమామిత్ర కే సుజాత అందజేశారు. ఆమెతో పాటు ఏపీఎం జీ వాసు బాబు పాల్గొన్నారు.

రొంపిచర్ల మండలంలో...

రొంపిచర్ల: మండలంలోని అన్నవరం గ్రామానికి చెందిన ఏసుదాసు ప్రమాదవశాత్తూ సోమవారం మృతి చెందాడు. కాగా చంద్రన్న బీమా పథకం కింద ఆయన కుటుంబ సభ్యులకు సొసైటీ అధ్యక్షుడు పచ్చవ కోటేశ్వరరావు రూ.5 వేలు నగదు అందజేశారు. ఈ కార్యక్రమంలో బీమా మిత్ర తదితరులు పాల్గొన్నారు.

జొన్నలగడ్డలో రూ. 97 వేలకు లడ్డుల వేలం

నరసరావుపేట రూరల్: మండలంలోని జొన్నలగడ్డలో వినాయక చవితి సందర్భంగా ఏర్పాటు చేసిన లడ్లుకు సోమవారం వేలం నిర్వహించారు. మూడు లడ్లును రూ.97 వేలకు భక్తులు కైవసం చేసుకున్నారు. వీటిలో 39 కేజీల లడ్డును రూ.41వేలకు కొరిటాల కోటేశ్వరరావు, 36 కేజీల లడ్డును రూ.32 వేలకు కొరిటాల నాగ ప్రదీప్, 11 కేజీల లడ్డును రూ,24వేలకు కొరిటాల అజయ్ చౌదరి దక్కించుకున్నారు. ఈ సందర్భంగా గ్రామంలో ఊరేగింపు నిర్వహించారు. సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. గణేషుని విగ్రహాన్ని నిమజ్జనం కోసం సూర్యలంక తరలించారు. ఈ కార్యక్రమంలో భక్తులు, మహిళలు, గ్రామస్థులు పాల్గొన్నారు.



ముఖ్యమైన ఫోన్ నెంబర్లు

శాసన సభ్యుడు	: 9440993399
మునిసిపల్ చైర్మన్	: 9848157403
ఆర్డీవో	: 9849150077
ప్రభుత్వ ఆస్పత్రి సూపరింటెండెంట్	: 9885334747
బ్లడ్ బ్యాంక్	: 08647- 224455
మునిసిపల్ కమిషనర్	: 9849905831
డీఎస్పీ	: 9440796209
నరసరావుపేట తహసీల్దార్	: 9849904024
నరసరావుపేట ఎంపీడీవో	:9849903369
ఆర్టీసీ డీఎం	: 9959225428
వ్యవసాయ అధికారి	: 8886614117
నీటి పారుదల శాఖ ఎస్ఈ	: 9490757900
పబ్లిక్ హెల్త్ ఈఈ	: 9849906229
పౌర సరఫరాల అధికారి	: 9701027286

హలో.. ఆంధ్రజ్యోతి

మీ ప్రాంతంలో సామాజికపరమైన (వ్యక్తిగతమైనవి కాదు) సమస్యలు ఉన్నాయా? అలా ఉన్న సమస్యల గురించి ఫోన్ చేసి ఆంధ్రజ్యోతికి తెలపండి. ఆ సమస్య పరిష్కారానికి సంబంధిత అధికారి దృష్టికి తీసుకువెళ్తాం.

సమయం: ప్రతిరోజు సాయంత్రం 6 నుంచి 8 గంటల మధ్య **సెల్ నెంబర్**: 9985411239

సినిమా గైడ్

ఈశ్వరమహల్	వివేకం
విజేత	ఆనందో బ్రహ్మ
చిత్రాలయ	అర్జున్‌రెడి
శారదాంబ	జయ జానకి నాయక
రవికళామందిర్	ఫిదా
లక్ష్మీనరసింహ	నేనే రాజు...నేనే మంత్రి

నరసరావుపేట
కూరగాయల ధరలు 1 కిలో రూపాయల్లో

టమోటా:45, బెండ:25, గోరుచిక్కుళ్లు:30, వంకాయలు:40, బీర:25, పచ్చిమిర్చి:40, క్యారెట్:60, బంగాళదుంప:25, దోస:15, దొండ:30, క్యాబేజి:30, కాకర:30, బీట్‌రూట్:40, పెద్ద చిక్కుళ్లు:60, క్యాలీఫ్లవర్:50, కీరదోస:30, సొరకాయ(1):15, ములక్కాయ(1):రూ.10

పనిచేసే ప్రభుత్వానికి ప్రజల మద్దతు ఉంటుంది

శాసన సభాపతి డాక్టర్ కోడెల శివప్రసాదరావు



చల్లగుండ్లలో జరిగిన కార్యక్రమంలో మాట్లాడుతున్న శాసన సభాపతి డాక్టర్ కోడెల శివప్రసాదరావు

నకరికల్లు: ప్రజల కోసం నిరంతరం పనిచేసే ప్రభుత్వానికి ప్రజల మద్దతు ఎప్పుడూ ఉంటుందని ఆంధ్రప్రదేశ్ శాసనసభాపతి డాక్టర్ కోడెల శివప్రసాదరావు పేర్కొన్నారు. ప్రభుత్వం పేదల, దళితుల అభివృద్ధి, సంక్షేమ కోసం చేపట్టే కార్యక్రమాల్లో ప్రజలు భాగస్వాములు కావాలని ఆయన పిలుపునిచ్చారు. సోమవారం మండలంలోని చల్లగుండ్ల గ్రామంలో పలు అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొని ఆయన మాట్లాడారు. ప్రభుత్వం త్వరలో మూడో విడత రుణమాఫీని రైతులకు విడుదల చేయనున్నట్లు డాక్టర్ కోడెల ప్రకటించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నాయకత్వంలో అధికారంలోకి వచ్చిన ప్రభుత్వం మూడున్నరేళ్లలో అభివృద్ధి, సంక్షేమం కోసం నిరంతరం పాటుపడుతున్నట్లు డాక్టర్ కోడెల తెలిపారు గుంటూరు-కర్నూలు రోడ్డులో సాతులూరు నుంచి చల్లగుండ్ల సున్నపు బట్టీ వద్ద ఉన్న అద్దంకి-నార్కెట్‌పల్లి రహదారితో కలిపే రోడ్డు విస్తరణ పనులు వేగంగా జరుగుతున్నాయన్నారు. ప్రభుత్వంతో ప్రజలు పని చేయించుకోవాలని డాక్టర్ కోడెల సూచించారు.

చల్లగుండ్లలో రూ. 7 కోట్ల పనులు

ప్రతి గ్రామాన్ని సమగ్రంగా అభివృద్ధి చేయడమే తన ధ్యేయమని, ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి ఇప్పటివరకు చల్లగుండ్ల గ్రామంలో రూ.7.04కోట్లతో అభివృద్ధి పనులు చేపట్టినట్లు సభాపతి డాక్టర్ కోడెల శివప్రసాదరావు తెలిపారు. చల్లగుండ్ల గ్రామ పంచాయతీ ఆవరణలో సోమవారం నిర్వహించిన బహిరంగ సభలో డాక్టర్ కోడెల మాట్లాడుతూ గ్రామంలో పశు వైద్యశాలకు నూతన భవనాన్ని నిర్మిస్తామని ప్రకటించారు. చల్లగుండ్ల శివారులో ఇంటి నివేశన స్థలాలు మంజూరు చేసిన వారికి పొజిషన్ చూపించాలని తహసీల్దార్ ఎంఎల్ సంజీవకుమారిని ఆదేశించారు. రూ.1.06 కోట్లతో రోడ్ల నిర్మాణాలు బీసీ, ఎస్సీ, ఎస్టీ కాలనీల్లో చేపడుతున్నామన్నారు. ఆర్వోఆర్ వాటర్ ప్లాంట్లు ఏర్పాటు చేస్తామన్నారు. తిరుమల తిరుపతి దేవస్థానం కల్యాణ మండపంను త్వరలో ప్రారంభిస్తామన్నారు. తొలుత మండలంలోని చల్లగుండ్లలో నిర్మించిన మూడు అంగన్‌వాడీ భవనాలను డాక్టర్ కోడెల ప్రారంభించారు. ఎన్టీఆర్ గృహనిర్మాణాలకు, సీసీ రోడ్ల నిర్మాణాలకు శంకుస్థాపన, గృహనిర్మాణ శిలాఫలక ఆవిష్కరణ చేశారు.

ఈ కార్యక్రమంలో తహసీల్దార్ ఎంఎల్ సంజీవకుమారి, ఎంపీడీవో ఏ శ్రీనివాసరావు, ఏసీడీపీవో స్వరూపారాణి, హౌసింగ్ డీఈఈ వై వెంకటేశ్వరరావు, ఎంఈవో మన్నెం రామారావు, ఏవో డీ వెంకట్రామయ్య, ఎంపీపీ కొర్రా లక్ష్మీబాయి, మాజీ ఎంపీపీ సాగి కోటేశ్వరరావు, మండల టీడీపీ అధ్యక్షుడు సి ఫకీర్ అహ్మద్, సర్పంచ్ బి వీరాస్వామి తదితరులు పాల్గొన్నారు.

కాశీ విశ్వేశ్వరునికి

మహాన్యాసపూర్వక రుద్రాభిషేకం

నకరికల్లు: భాద్రపద మాసం శుక్లపక్ష సప్తమి సోమవారం మండలంలోని నరసింగపాడు దేవాలయంలో కాశీ విశ్వేశ్వరునికి మహాన్యాసపూర్వక రుద్రాభిషేకం చేశారు. వినాయకచవితి మొదలు నాలుగో రోజు గణపతిపూజ, స్వామి వారికి సహస్ర నామార్చన పూజలు నిర్వహించారు. అన్నపూర్ణాదేవి అమ్మవారికి మహిళలు కుంకుమార్చన చేశారు. పొంగళ్లు చేసి మహిళలు మొక్కుబడులు చెల్లించుకున్నారు.

ఆలయ అర్చకులు కొమ్మవరపు పవన్‌కుమార్ శర్మ పూజా కార్యక్రమాలను నిర్వహించారు.



ప్రత్యేక అలంకరణలో కాశీవిశ్వేశ్వరస్వామి

అభివృద్ధిని ప్రజలు ఆదరించారు

పట్టణ టీడీపీ అధ్యక్షుడు వేల్పుల సింహాద్రి యాదవ్

నరసరావుపేట టౌన్: టీడీపీ అభివృద్ధిని, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సారథ్యాన్ని ప్రజలు ఆదరించారని పట్టణ టీడీపీ అధ్యక్షుడు వేల్పుల సింహాద్రి యాదవ్ అన్నారు. నంద్యాల ఉప ఎన్నికలో టీడీపీ అభ్యర్థి భూమా బ్రహ్మానందరెడ్డి విజయం సాధించిన సందర్భంగా పట్టణంలో ర్యాలీ నిర్వహించి విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సింహాద్రి యాదవ్ మాట్లాడుతూ వైసీపీ అధినేత వైఎస్ జగన్మోహనరెడ్డి టీడీపీలో చేరిన ఎమ్మెల్యేలను రాజీనామా చేయమంటున్నారని, వాళ్లు తిరిగి పోటీ చేసినా ఇదే విజయం పునరావృతం అవుతుందన్నారు. ఈ సందర్భంగా మిఠాయిలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో చిరుమామిళ్ల బ్రహ్మయ్య, రొంపిచర్ల మార్కెట్ యార్డు చైర్మన్ మెట్టు వెంకటేశ్వరరెడ్డి, నరసరావుపేట మండల టీడీపీ అధ్యక్షుడు గంగుల పెద్దిరెడ్డి, పూనాటి శ్రీనివాసరావు, మడకా ప్రసాదు, అభిమానులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



ఫిరంగిపురంలో టపాసులు కాలుస్తున్న టీడీపీ నాయకులు

ఫిరంగిపురంలో...

ఫిరంగిపురం: నంద్యాల ఉప ఎన్నికల్లో టీడీపీ అభ్యర్థి భూమా బ్రహ్మానందరెడ్డి గెలుపుపై మండల టీడీపీ అధ్యక్షుడు డేగల ప్రభాకర్ ఆధ్వర్యంలో విజయోత్సవ ర్యాలీ భారీగా జరిగింది. సోమవారం పెద్ద ఎత్తున బాణా సంచా పేలుస్తూ వందలాది మందితో మండల పరిషత్ కార్యాలయం వద్ద నుంచి అంబేద్కర్ బొమ్మ వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. స్వీట్లు పంపిణీ చేశారు.

ఈ కార్యక్రమంలో పార్టీ నేతలు కే యోహాను, పీ వేళాంగిని, పట్టణ టీడీపీ అధ్యక్షుడు గుండెగ జోజి, మానుకొండ ఆంజనేయులు వందలాది మంది నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఖేల్‌కూద్ విజేతలకు బహుమతుల పంపిణీ



విజేతలకు బహుమతులను అందజేస్తున్న ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి తదితరులు

నరసరావుపేట రూరల్: సాయి తిరుమల ఎన్‌వీఆర్ ఇంజనీరింగ్ కళాశాలలో విద్యా భారతీ, సరస్వతి శిశు మందిర్ ఆధ్వర్యంలో జరుగుతున్న దక్షణ మధ్య క్షేత్ర ఖేల్‌కూద్ మూడు రాష్ట్రాల ఆటల పోటీలలో విజేతలకు బహుమతుల పంపిణీ కార్యక్రమం సోమవారం జరిగింది. ముఖ్యఅతిథిగా హాజరైన ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ ప్రతి విద్యార్థి రోజుకు రెండు గంటలు ఆట పాటల్లో గడపాలని, తద్వారా మానసిక స్థితి బాగుంటుందని చెప్పారు. పీవీ సింధు ప్రపంచ షటిల్ బాడ్మింటన్ పోటీలలో పోరాడి ఓడిందని, ఐనా ఆమె గెలిచినట్టే భావిస్తున్నామన్నారు.

బీజేపీ జిల్లా అధ్యక్షుడు డాక్టర్ నలబోతు వెంకటరావు మాట్లాడుతూ విద్యార్థి దశ నుంచే క్రమశిక్షణ అలవర్చుకోవాలని, ఐక్యతగా ఉండి దేశాన్ని కాపాడుకోవాలన్నారు. దేశభక్తి, సహనం అవసరం అన్నారు. జాతిని నిర్మించుకోవటం కోసం అందరూ ఐక్యంగా ఉండాలని చెప్పారు. విద్యా భారతీ దక్షణ మధ్య క్షేత్ర అధ్యక్షుడు, రిటైర్డు ఐఏఎస్ అధికారి సీ ఉమా మహేశ్వరరావు తెలంగాణా, ఆంధ్రప్రదేశ్, కర్నాటక రాష్ట్రాల నుంచి వచ్చిన క్రీడాకారులను అభినందించారు. లక్ష మంది విద్యార్థులలో కేవలం 450 మంది ఈ స్థితికి వచ్చారంటే ఇక్కడకు వచ్చిన ప్రతి ఒక్కరూ విజేతలేనని చెప్పారు. విజేతలకు బహుమతులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా విద్యార్థినిలు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డిని సరస్వతి విద్యా మందిర్ ప్రతినిధులు, రిటైర్డు ఐఏఎస్ అధికారి ఉమా మహేశ్వరరావు శాలువాలతో సత్కరించారు.

ఈ కార్యక్రమంలో సరస్వతి శిశు మందిరం అధ్యక్షుడు వైఎల్ కాంతారావు, జిల్లా ప్రైవేట్ స్కూల్స్ అసోసియేషన్ అధ్యక్షుడు కొల్లి బ్రహ్మయ్య, మిరియాల నాగ ప్రసాదు, బీజేపీ నియోజక వర్గ కన్వీనర్ చెరుకూరి ప్రసాదు, కళాశాల కార్యదర్శి బీ శౌరిరాజు, విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

కళాశాలల విద్యార్థులకు సాంస్కృతిక పోటీలు

నరసరావుపేట లీగల్: మాతృ భాషా దినోత్సవం సందర్భంగా కళాశాల, పాఠశాలల విద్యార్థినీ విద్యార్థులకు నరసరావుపేట కళా వేదిక ఆధ్వర్యంలో క్విజ్, వక్తృత్వ పోటీలను నిర్వహించినట్లు నిర్వాహకులు సోమవారం తెలిపారు. క్విజ్ పోటీలలో కృష్ణవేణి డిగ్రీ కళాశాల విద్యార్థులు వీ శ్రీనివాసరావు, బాలకృష్ణ ప్రసాదులు, ఎస్ఎస్ఎన్ కళాశాల విద్యార్థులు బీ శివ మహేశ్వరరెడ్డి, ఎం లక్ష్మీనారాయణలు, రెడ్డి కళాశాల విద్యార్థులు జోసెఫ్ అనిత, ధనలక్ష్మిలు వరుసగా ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులు సాధించినట్లు వారు తెలిపారు. వక్తృత్వ పోటీల్లో షేక్ హఫీజా, పీ అశ్విని, ఆర్ విష్ణు సుమాంజలి బహుమతులను సాధించినట్లు నిర్వాహకులు తెలిపారు.

అక్రమ నిర్మాణంపై గ్రీవెన్స్‌లో ఫిర్యాదు

నరసరావుపేట లీగల్: మండలంలోని రావిపాడు పంచాయతీ పరిధిలో గల పోస్టల్ కాలనీలో శ్రీసాయి తిరుమల టవర్స్‌పై నిబంధనలకు విరుద్ధంగా కట్టడాలు నిర్మిస్తున్నారని, ప్లాట్ నెంబర్ 106, 307లకు చెందిన పీవీ భాస్కరరెడ్డి తదితరులు సోమవారం గుంటూరులో నిర్వహించిన గ్రీవెన్స్ సెల్‌లో ఫిర్యాదు అందజేశారు. అప్పటి బిల్డర్, ప్రస్తుత వైసీపీ పట్టణ అధ్యక్షుడు ఎస్‌ఏ హనీఫ్, దొడ్డా బ్రహ్మారెడ్డి, ప్రభుత్వ ఉపాధ్యాయుడు దొండేటి వెంకట కృష్ణారెడ్డి తదితరులు ప్లాట్ ఓనర్స్‌ను బెదిరించి భయపెట్టి కిరాయి మూకలతో భయభ్రాంతులకు గురిచేస్తూ అక్రమ నిర్మాణం చేస్తున్నారని, ఈ విషయాన్ని పంచాయతీ కార్యదర్శికి, నరసరావుపేట ఆర్డీవోకు, జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేసినట్లు వారు తెలిపారు.

నేడు ఇస్కాన్‌లో రాధాష్టమి ఉత్సవం

నరసరావుపేట లీగల్: బరంపేటలోని రాధా గోవింద చంద్ర మందిరంలో మంగళవారం రాధాష్టమి ఉత్సవం జరపనున్నట్లు నిర్వాహకులు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. భాద్రపద శుద్ధ అష్టమి నాడు రాధామాత శుభ జన్మతిథి సందర్భంగా రాధాష్టమి ఉత్సవం జరుపుకుంటామని శ్రీకృష్ణ చైతన్య సంఘం సభ్యులు తెలిపారు. ఉదయం 4:30 రాధాకృష్ణులకు మంగళ హారతి, 8 గంటలకు తులసీ హారతి, 9:30 గంటలకు గోపూజ, 11 గంటలకు శ్రీరాధాకృష్ణులకు 56 పూజా ద్రవ్యాలతో మహాశంఖాభిషేకం, మధ్యాహ్నం 12 గంటలకు శ్రీహరి ప్రభువుతో రాధామాత ఆవిర్భావం, లీలల గురించి ప్రవచనం, ఒంటి గంటకు రాధాకృష్ణులకు 108 రకాల పదార్థాలతో మహా నైవేద్యం, 1-30 గంటలకు భక్తులకు సంపూర్ణ ప్రసాద వితరణ జరుగుతుందని, కార్యక్రమంలో తిరుపతి, కర్నూలు, డోన్ నుంచి ప్రభువులు, భక్తులు పాల్గొంటారని, అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని తీర్థ ప్రసాదాలు స్వీకరించాలని కోరారు.

వైభవంగా నిమజ్జనోత్సవాలు

రొంపిచర్ల: మండలంలోని రొంపిచర్లలో రాజుల కళ్యాణ మండపంలో ఏర్పాటు చేసిన గణనాధుని విగ్రహం సోమవారం మేళ తాళాల మధ్య నిమజ్జనానికి తరలించారు. సంతగుడిపాడులో పాలపర్తి వెంకటేశ్వర్లు స్వామి వారి వద్ద ఉంచిన లడ్డును రూ.29,500లకు, వడ్లమూడివారిపాలెంలో లడ్డును రూ 5,600లకు సత్యనారాయణరెడ్డి వేలంలో దక్కించుకున్నారు.

అసభ్య ప్రవర్తనపై ధర్నా

రొంపిచర్ల చెరువు కట్ట సమీపంలో మహిళ పట్ల ఓ యువకుడు అసభ్యంగా ప్రవర్తించాడంటూ పలువురు చెరువు కట్ట సెంటర్‌లో మూడు గంటలు ధర్నా చేశారు. రూరల్ సీఐ ప్రభాకర్, ఎస్ఐలు ప్రకాశరావు, అనీల్‌లు నచ్చచెప్పటంతో ఆందోళన విరమించారు.



చల్లగుండ్లలో జరిగిన కార్యక్రమంలో మాట్లాడుతున్న శాసన సభాపతి డాక్టర్ కోడెల శివప్రసాదరావు

పనిచేసే ప్రభుత్వానికి ప్రజల మద్దతు ఉంటుంది

శాసన సభాపతి డాక్టర్ కోడెల శివప్రసాదరావు

నకరికల్లు: ప్రజల కోసం నిరంతరం పనిచేసే ప్రభుత్వానికి ప్రజల మద్దతు ఎప్పుడూ ఉంటుందని ఆంధ్రప్రదేశ్ శాసనసభాపతి డాక్టర్ కోడెల శివప్రసాదరావు పేర్కొన్నారు. ప్రభుత్వం పేదల, దళితుల అభివృద్ధి, సంక్షేమ కోసం చేపట్టే కార్యక్రమాల్లో ప్రజలు భాగస్వాములు కావాలని ఆయన పిలుపునిచ్చారు. సోమవారం మండలంలోని చల్లగుండ్ల గ్రామంలో పలు అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొని ఆయన మాట్లాడారు. ప్రభుత్వం త్వరలో మూడో విడత రుణమాఫీని రైతులకు విడుదల చేయనున్నట్లు డాక్టర్ కోడెల ప్రకటించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నాయకత్వంలో అధికారంలోకి వచ్చిన ప్రభుత్వం మూడున్నరేళ్లలో అభివృద్ధి, సంక్షేమం కోసం నిరంతరం పాటుపడుతున్నట్లు డాక్టర్ కోడెల తెలిపారు గుంటూరు-కర్నూలు రోడ్డులో సాతులూరు నుంచి చల్లగుండ్ల సున్నపు బట్టీ వద్ద ఉన్న అద్దంకి-నార్కెట్ పల్లి రహదారితో కలిపే రోడ్డు విస్తరణ పనులు వేగంగా జరుగుతున్నాయన్నారు. ప్రభుత్వంతో ప్రజలు పని చేయించుకోవాలని డాక్టర్ కోడెల సూచించారు.

చల్లగుండ్లలో రూ. 7 కోట్ల పనులు

ప్రతి గ్రామాన్ని సమగ్రంగా అభివృద్ధి చేయడమే తన ధ్యేయమని, ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి ఇప్పటివరకు చల్లగుండ్ల గ్రామంలో రూ.7.04కోట్లతో అభివృద్ధి పనులు చేపట్టినట్లు సభాపతి డాక్టర్ కోడెల శివప్రసాదరావు తెలిపారు. చల్లగుండ్ల గ్రామ పంచాయతీ ఆవరణలో సోమవారం నిర్వహించిన బహిరంగ సభలో డాక్టర్ కోడెల మాట్లాడుతూ గ్రామంలో పశు వైద్యశాలకు నూతన భవనాన్ని నిర్మిస్తామని ప్రకటించారు. చల్లగుండ్ల శివారులో ఇంటి నివేశన స్థలాలు మంజూరు చేసిన వారికి పొజిషన్ చూపించాలని తహసీల్దార్ ఎంఎల్ సంజీవకుమారిని ఆదేశించారు. రూ.1.06 కోట్లతో రోడ్ల నిర్మాణాలు బీసీ, ఎస్సీ, ఎస్టీ కాలనీల్లో చేపడుతున్నామన్నారు. ఆర్వోఆర్ వాటర్ ప్లాంట్లు ఏర్పాటు చేస్తామన్నారు. తిరుమల తిరుపతి దేవస్థానం కల్యాణ మండపంను త్వరలో ప్రారంభిస్తామన్నారు. తొలుత మండలంలోని చల్లగుండ్లలో నిర్మించిన మూడు అంగన్‌వాడీ భవనాలను డాక్టర్ కోడెల ప్రారంభించారు. ఎన్టీఆర్ గృహనిర్మాణాలకు, సీసీ రోడ్ల నిర్మాణాలకు శంకుస్థాపన, గృహనిర్మాణ శిలాఫలక ఆవిష్కరణ చేశారు.

ఈ కార్యక్రమంలో తహసీల్దార్ ఎంఎల్ సంజీవకుమారి, ఎంపీడీవో ఏ శ్రీనివాసరావు, ఏసీడీపీవో స్వరూపారాణి, హౌసింగ్ డీఈఈ వై వెంకటేశ్వరరావు, ఎంఈవో మన్నెం రామారావు, ఏవో డీ వెంకట్రామయ్య, ఎంపీపీ కొర్రా లక్ష్మీబాయి, మాజీ ఎంపీపీ సాగి కోటేశ్వరరావు, మండల టీడీపీ అధ్యక్షుడు సి ఫకీర్ అహ్మద్, సర్పంచ్ బి వీరాస్వామి తదితరులు పాల్గొన్నారు.

కాశీ విశ్వేశ్వరునికి
మహన్యాసపూర్వక రుద్రాభిషేకం

నకరికల్లు: భాద్రపద మాసం శుక్లపక్ష సప్తమి సోమవారం మండలంలోని నరసింగపాడు దేవాలయంలో కాశీ విశ్వేశ్వరునికి మహన్యాసపూర్వక రుద్రాభిషేకం చేశారు. వినాయకచవితి మొదలు నాలుగో రోజు గణపతిపూజ, స్వామి వారికి సహస్ర నామార్చన పూజలు నిర్వహించారు. అన్నపూర్ణాదేవి అమ్మవారికి మహిళలు కుంకుమార్చన చేశారు. పొంగళ్లు చేసి మహిళలు మొక్కుబడులు చెల్లించుకున్నారు.

ఆలయ అర్చకులు కొమ్మవరపు పవన్‌కుమార్ శర్మ పూజా కార్యక్రమాలను నిర్వహించారు.



ప్రత్యేక అలంకరణలో కాశీవిశ్వేశ్వరస్వామి

అభివృద్ధిని ప్రజలు ఆదరించారు

పట్టణ టీడీపీ అధ్యక్షుడు వేల్పుల సింహాద్రి యాదవ్

నరసరావుపేట టౌన్: టీడీపీ అభివృద్ధిని, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సారథ్యాన్ని ప్రజలు ఆదరించారని పట్టణ టీడీపీ అధ్యక్షుడు వేల్పుల సింహాద్రి యాదవ్ అన్నారు. నంద్యాల ఉప ఎన్నికలో టీడీపీ అభ్యర్థి భూమా బ్రహ్మానందరెడ్డి విజయం సాధించిన సందర్భంగా పట్టణంలో ర్యాలీ నిర్వహించి విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సింహాద్రి యాదవ్ మాట్లాడుతూ వైసీపీ అధినేత వైఎస్ జగన్మోహనరెడ్డి టీడీపీలో చేరిన ఎమ్మెల్యేలను రాజీనామా చేయమంటున్నారని, వాళ్లు తిరిగి పోటీ చేసినా ఇదే విజయం పునరావృతం అవుతుందన్నారు. ఈ సందర్భంగా మిఠాయిలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో చిరుమామిళ్ళ బ్రహ్మయ్య, రొంపిచర్ల మార్కెట్ యార్డు చైర్మన్ మెట్టు వెంకటేశ్వరరెడ్డి, నరసరావుపేట మండల టీడీపీ అధ్యక్షుడు గంగుల పెద్దిరెడ్డి, పూనాటి శ్రీనివాసరావు, మడకా ప్రసాదు, అభిమానులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఫిరంగిపురంలో...

ఫిరంగిపురం: నంద్యాల ఉప ఎన్నికల్లో తెలుగుదేశం అభ్యర్థి భూమా బ్రహ్మానందరెడ్డి గెలుపుపై మండల టీడీపీ అధ్యక్షుడు డేగల ప్రభాకర్ ఆధ్వర్యంలో విజయోత్సవ ర్యాలీ భారీగా జరిగింది. సోమవారం పెద్ద ఎత్తున బాణా సంచా పేలుస్తూ వందలాది మందితో మండల పరిషత్ కార్యాలయం వద్ద నుంచి అంబేద్కర్ బొమ్మ వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ నేతలు కే యోహాను, పీ వేళాంగిని, పట్టణ టీడీపీ అధ్యక్షుడు గుండెగ జోజి, మానుకొండ ఆంజనేయులు వందలాది మంది నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఖేల్‌కూద్ విజేతలకు బహుమతుల పంపిణీ



విజేతలకు బహుమతులను అందజేస్తున్న ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి తదితరులు

నరసరావుపేట రూరల్: సాయి తిరుమల ఎన్‌వీఆర్ ఇంజనీరింగ్ కళాశాలలో విద్యా భారతీ, సరస్వతి శిశు మందిర్ ఆధ్వర్యంలో జరుగుతున్న దక్షణ మధ్య క్షేత్ర ఖేల్‌కూద్ మూడు రాష్ట్రాల ఆటల పోటీలలో విజేతలకు బహుమతుల పంపిణీ కార్యక్రమం సోమవారం జరిగింది. ముఖ్యఅతిథిగా హాజరైన ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ ప్రతి విద్యార్థి రోజుకు రెండు గంటలు ఆట పాటల్లో గడపాలని, తద్వారా మానసిక స్థితి బాగుంటుందని చెప్పారు. పీవీ సింధు ప్రపంచ షటిల్ బాడ్మింటన్ పోటీలలో పోరాడి ఓడిందని, ఐనా ఆమె గెలిచినట్టే భావిస్తున్నామన్నారు.

బీజేపీ జిల్లా అధ్యక్షుడు డాక్టర్ నలబోతు వెంకటరావు మాట్లాడుతూ విద్యార్థి దశ నుంచే క్రమశిక్షణ అలవర్చు కోవాలని, ఐక్యతగా ఉండి దేశాన్ని కాపాడుకోవాలన్నారు. దేశభక్తి, సహనం అవసరం అన్నారు. జాతిని నిర్మించుకోవటం కోసం అందరూ ఐక్యంగా ఉండాలని చెప్పారు. విద్యా భారతీ దక్షణ మధ్య క్షేత్ర అధ్యక్షుడు, రిటైర్డు ఐఏఎస్ అధికారి సీ ఉమా మహేశ్వరరావు తెలంగాణా, ఆంధ్రప్రదేశ్, కర్నాటక రాష్ట్రాల నుంచి వచ్చిన క్రీడాకారులను అభినందించారు. లక్ష మంది విద్యార్థులలో కేవలం 450 మంది ఈ స్థితికి వచ్చారంటే ఇక్కడకు వచ్చిన ప్రతి ఒక్కరూ విజేతలేనని చెప్పారు. విజేతలకు బహుమతులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా విద్యార్థినిలు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డిని సరస్వతి విద్యా మందిర్ ప్రతినిధులు, రిటైర్డు ఐఏఎస్ అధికారి ఉమా మహేశ్వరరావు శాలువాలతో సత్కరించారు.

ఈ కార్యక్రమంలో సరస్వతి శిశు మందిరం అధ్యక్షుడు వైఎల్ కాంతారావు, జిల్లా ప్రైవేట్ స్కూల్స్ అసోసియేషన్ అధ్యక్షుడు కొల్లి బ్రహ్మయ్య, మిరియాల నాగ ప్రసాదు, బీజేపీ నియోజక వర్గ కన్వీనర్ చెరుకూరి ప్రసాదు, కళాశాల కార్యదర్శి బీ శౌరిరాజు, విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

వైభవంగా నిమజ్జనోత్సవాలు

రొంపిచర్ల: మండలంలోని రొంపిచర్లలో రాజుల కళ్యాణ మండపంలో ఏర్పాటు చేసిన గణనాధుని విగ్రహం సోమవారం మేళ తాళాల మధ్య నిమజ్జనానికి తరలించారు. సంతగుడిపాడులో పాలపర్తి వెంకటేశ్వర్లు స్వామి వారి వద్ద ఉంచిన లడ్డును రూ.29,500లకు, వడ్లమూడివారి పాలెంలో లడ్డును రూ 5,600లకు సత్యానారాయణరెడ్డి వేలంలో దక్కించుకున్నారు.

అసభ్య ప్రవర్తనపై ధర్నా

రొంపిచర్ల చెరువు కట్ట సమీపంలో మహిళ పట్ల ఓ యువకుడు అసభ్యంగా ప్రవర్తించాడంటూ పలువురు చెరువు కట్ట సెంటర్‌లో మూడు గంటలు ధర్నా చేశారు. రూరల్ సీఐ ప్రభాకర్, ఎస్ఐలు ప్రకాశరావు, అనీల్‌లు నచ్చచెప్పటంతో ఆందోళన విరమించారు.

మహిళలు కుట్టు శిక్షణలో రాణించాలి

చేబ్రోలు: మహిళలకు ఉచితంగా అందిస్తున్న కుట్టు మిషన్ శిక్షణా కేంద్రాల్లో నైపుణ్యాన్ని సాధించాలని మేడిద వెంకయ్య ఎడ్యుకేషన్ సొసైటీ అధ్యక్షుడు మేడిద విజయప్రతాప్ అన్నారు. చేబ్రోలు మేడిద వెంకయ్య ఎడ్యుకేషన్ సొసైటీ ఆధ్వర్యంలో సోమవారం ఉచిత కుట్టు మిషన్ రెండో బ్యాచ్ తరగతులు ప్రారంభించారు. ఈ సందర్భంగా మొదటి బ్యాచ్‌లో కుట్టు శిక్షణలో నైపుణ్యం సాధించిన మహిళలకు ధ్రువపత్రాలను అందచేశారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ బోర్డు మెంబర్ మేడిద వరప్రసాద్, ప్రజా సంఘాల ఐక్యవేదిక అధ్యక్షులు దాసరి థామస్ తదితరులు పాల్గొన్నారు.

పాడి రంగం అభ్యున్నతికి సంగం చేయూత


పాల ఉత్పత్తిదారులకు బోనస్ పంపిణీ చేస్తున్న డైరెక్టర్ రామారావు తదితరులు

పొన్నూరుటౌన్: జిల్లాలో పాడి పరిశ్రమ రంగం అభివృద్ధికి సంగండెయిరీ చేయూత నందిస్తుందని డెయిరీ డైరెక్టర్ బొర్రు రామారావు అన్నారు. మండల పరిధిలోని వల్లభరావుపాలెం, కసుకర్రు, పాతపొన్నూరు, మాచవరం గ్రామాల్లో సోమవారం పాల ఉత్పత్తిదారులకు బోనస్ పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. వల్లభరావుపాలెంలో 57 మంది రైతులకు రూ. 1,21,681 పంపిణీ చేశారు. కసుకర్రులో రూ.1,15,615, పాతపొన్నూరులో రూ.1,20,450, మాచవరంలో రూ.3,50,000 బోనస్‌ను లీటరుకు రూ.3.50 చొప్పున రైతులకు పంపిణీ చేశారు. డెయిరీ డైరెక్టర్ రామారావు మాట్లాడుతూ చైర్మన్ ధూళిపాళ్ళ నరేంద్ర కుమార్ పదవీ బాధ్యతలు స్వీకరించిన నాటినుంచి రైతుల ప్రయోజనాలే లక్ష్యంగా సంగం పాలకవర్గ నిర్ణయాలు తీసుకుంటుందన్నారు. అత్యధికంగా పాల ధరను చెల్లించటంతో పాటు డెయిరీ లాభాలలో అత్యధిక శాతం బోనస్ రూపంలో రైతులకే తిరిగి చెల్లిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రొడక్షన్ మేనేజర్ పాతూరి ఆదినారాయణ, ఫీల్డ్ సూపర్ వైజర్ ఎస్.కె.ఎం.డి. ఇస్మాయిల్, పాల సొసైటీ అధ్యక్షుడు మదమంచి సత్యనారాయణ, మద్దిరాల సీతారామయ్య, జక్కా రవీంద్రనాథ్, కె.వెంకటేశ్వరరావు, యలవర్తి మురళీకృష్ణ, పాల ఉత్పత్తిదారులు, స్థానిక టీడీపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

నైపుణ్యతతోనే ఉద్యోగావకాశాలు


సమావేశంలో మాట్లాడుతున్న నైపుణ్యాభివృద్ధి సంస్థ ట్రైనర్ అరుఫ్‌కుమార్ ముఖర్జీ

పెదనందిపాడు: నైపుణ్యత కలిగిన విద్యార్థులకు ఉద్యోగ అవకాశాలు ఉంటాయని నైపుణ్యాభివృద్ధి సంస్థ ట్రైనర్ అరుఫ్‌కుమార్ ముఖర్జీ అన్నారు. స్థానిక పెదనందిపాడు ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలో సోమవారం ప్రభుత్వ నైపుణ్యాభివృద్ధి సంస్థ ఎంపిక చేసిన సందర్భంగా సోమవారం కళాశాలలో విద్యార్థులకు శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం మన టీవీ ద్వారా డిగ్రీ విద్యార్థులకు నైపుణ్యం పెంపొందించేందుకు క్లాసులు నిర్వహించటం జరుగుతుందన్నారు. నైపుణ్యం కలిగిన విద్యార్థులకు నూరుశాతం జాబ్‌మేళాలో అవకాశాలు కలుగుతాయన్నారు. నైపుణ్యత కలిగిన విద్యార్థులకు అవకాశాలు మెండుగా ఉంటాయని, భారత దేశంలో ఎక్కడకు వెళ్ళినా వారికి తప్పనిసరిగా గుర్తింపు లభిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ ఎం.సుబ్బారావు, వైస్‌ప్రిన్సిపాల్ శ్రీధర్, పాలకవర్గ సభ్యులు లావు ఆదిశేషయ్య తదితరులు పాల్గొన్నారు.

ఆహార సలహా సంఘ సమావేశం


సమావేశంలో మాట్లాడుతున్న తహసీల్దార్ కె.మోహన్‌రావు

పెదనందిపాడు: స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో ఆహార సలహా సంఘ సమావేశం తహసీల్దార్ కె.మోహన్‌రావు అధ్యక్షతన సోమవారం నిర్వహించారు. రద్దైన రేషన్‌కార్డులను తిరిగి మంజూరు చేయాలని కాంగ్రెస్ పార్టీ నాయకులు ధూళిపాళ్ళ మోహన్ రావు తెలిపారు. రేషన్ కార్డులు రద్దు అయిన లబ్ధిదారులు ప్రభుత్వ పథకాలు అందక తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని వెంటనే రేషన్‌కార్డులు మంజూరు చేయాలన్నారు. జన్మభూమిలో పెండింగ్‌లో ఉన్న రేషన్‌కార్డులను లబ్ధిదారులకు అందచేయాలని టీడీపీ మండల అధ్యక్షుడు విక్రయాల సుబ్బారావు కోరారు. సమస్యలను పరిష్కరించేలా కృషి చేస్తామని తహసీల్దార్ తెలిపారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ, ఉద్యాన శాఖ అధికారులు మహేశ్వరి, హారిక, డీలర్ల సంఘ అధ్యక్షులు నల్లమల సుబ్బారావు, సభ్యుడు జాస్తి వెంకటప్పయ్య, డిటి జె.ప్రసాద్‌రావు, ఆర్ఐ దర్యావలి పాల్గొన్నారు.

సినిమా గైడ్

శ్రీలక్ష్మి	వివేకం
పీవీఎస్	నేనే రాజు నేనే మంత్రి
శ్రీనివాస	అర్జున్ రెడ్డి
సుబ్బరాయ	జయ జానకీ నాయక


పెదనందిపాడులో స్వీట్లు పంచిపెడుతున్న టీడీపీ నాయకులు


కొమ్మూరులో స్వీట్లు పంపిణీ చేస్తున్న ఎంపీపీ శైలజ

సీఎం పనితీరుకు నిదర్శనం నంద్యాల విజయం : చైర్‌పర్సన్

పొన్నూరు: నంద్యాలలో తెలుగుదేశం పార్టీ ఘన విజయం సాధించటం ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు చేస్తున్న రాష్ట్ర అభివృద్ధి, పనితీరుకు నిదర్శనమని స్థానిక మున్సిపల్ చైర్‌పర్సన్ డాక్టర్ సజ్జా హేమలత సోమవారం తన అభిప్రాయాన్ని తెలియచేశారు. శాసనసభ్యునిగా ఎన్నికైన భూమా బ్రహ్మానందరెడ్డికి చైర్‌పర్సన్ అభిందనలు తెలిపారు. టీడీపీ సాధించిన ఘన విజయం, పార్టీ విధి విధానాలు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపించటానికి చేపట్టిన అభివృద్ధిని ప్రజలు ఆమోదించారన్నారు.

పొన్నూరుటౌన్: నంద్యాల ఉప ఎన్నికల్లో పార్టీ అభ్యర్థి భూమా బ్రహ్మానందరెడ్డి అఖండ విజయం సాధించటంతో పట్టణంలోని టీడీపీ శ్రేణులు సోమవారం సంబరాలు నిర్వహించారు. పట్టణంలో ఎస్‌పీపీ రోడ్డు మీదుగా ర్యాలీ నిర్వహించి టీడీపీ నాయకులు ఐలాండ్ సెంటర్‌కు చేరుకుని బాణా సంచా పేల్చి తమ హర్షం తెలిపారు. పలువురు నాయకులు మాట్లాడుతూ నంద్యాల విజయం 2019 తెలుగుదేశం పార్టీ తిరిగి అధికారంలోకి రావటానికి నాందిగా పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ, పట్టణ మండల అధ్యక్షులు పఠాన్ అహ్మద్‌ఖాన్, బొర్రు రామారావు, జిల్లా అధికార ప్రతినిధి లక్ష్మీనారాయణచౌదరి, ఎఎంసీ మాజీ చైర్మన్ మాదల వెంకటేశ్వరరావు, బండ్లమూడి బాబూరావు, మున్సిపల్ కౌన్సిలర్లు అనిశెట్టి వీరబాబు, షేక్ కరిముల్లా, నాయకులు ఆరె ప్రసాద్, చలంశెట్టి సీతారామయ్య, షేక్ బాజీసాహెబ్, పఠాన్ ఫైరోజ్‌ఖాన్, ఎస్‌ఎస్ఆర్.ప్రసాద్, బద్దెన మురళీకృష్ణ, గంటా ప్రసాద్, సముద్రాల ఆశీర్వాదం, కరిముల్లా బాజీ తదితరులతో పాటు టీడీపీ నాయకులు, కార్యకర్తలు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు. ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి పనితీరుకు నంద్యాల ఉప ఎన్నిక ఫలితం నిదర్శనంగా నిలుస్తుందని మున్సిపల్ వైస్‌చైర్మన్ ఆకుల సాంబశివరావు సోమవారం అన్నారు. నంద్యాల ఉప ఎన్నికల్లో తెలుగుదేశంపార్టీ ఘన విజయం సాధించటం పట్ల ఆయన హర్షం వ్యక్తం చేశారు.

పెదనందిపాడులో...

పెదనందిపాడు: నంద్యాల భారీ మెజారిటీతో టీడీపీ అభ్యర్థి గెలుపొందటంపై స్థానిక పాత బస్టాండ్ సెంటర్‌లో తెలుగు తమ్ముళ్ళు సోమవారం సంబరాలు చేసుకున్నారు. బాణాసంచా పేల్చి స్వీట్లు పంచిపెట్టారు. టీడీపీ మండల అధ్యక్షుడు విక్రయాల సుబ్బారావు మాట్లాడుతూ ప్రజలు అభివృద్ధికి పట్టం గట్టారన్నారు. కార్యక్రమంలో జిల్లా తెలుగు రైతు కార్యదర్శి మోపర్తి చెంచయ్య, డిసి చైర్మన్ పెద్ది రమేష్, కో-ఆప్షన్ మెంబర్ మాబూఅలీ, మార్కెట్ యార్డు డైరెక్టర్ కనెగంటి చలమయ్య, మండల తెలుగు యువత అధ్యక్షుడు చాగంటి హర్ష, ఉపసర్పంచి కొత్తా శ్రీధర్, టీడీపీ నాయకులు దాసరి వాసు, నిడుమోలు శ్రీనివాసరావు, కమ్మ వీరయ్య, బండారు రాంబాబు, పాటిబండ్ల మురళీ, కేశవరావు, కాండ్రు ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

కొమ్మూరులో...

కాకుమాను: రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధిని దృష్టిలో ఉంచుకుని నంద్యాల ప్రజలు టీడీపీని గెలిపించారని ఎంపీపీ నక్కల శైలజ అన్నారు. మండల పరిధి కొమ్మూరులో సోమవారం భూమా బ్రహ్మానందరెడ్డి గెలుపు సందర్భంగా విజయోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఎంపీపీ మాట్లాడుతూ సిఎం చంద్రబాబు రాష్ట్రాభివృద్ధికి చేస్తున్న కృషిని నంద్యాల ప్రజలు గుర్తించి గెలుపు అందించాలన్నారు. కార్యక్రమంలో పీహెచ్‌సీ అభివృద్ధి కమిటీ చైర్మన్ అగస్టీన్, ఉపసర్పంచి పీరా, మం డవ శ్రీనివాసరావు, అబ్దుల్ నబీ, కార్యకర్తలు పాల్గొన్నారు.

వంగిపురంలో....

ప్రత్తిపాడు: మండల పరిధిలోని వంగిపురంలో టీడీపీ విజయోత్సవాలు అంబరాన్నంటాయి. నంద్యాల ఉప ఎన్నికల్లో టీడీపీ అత్యధిక ఓట్ల మెజారిటీతో గెలుపొందటంతో ఆ గ్రామంలోని తెలుగు యువత నాయకుడు వెంకట శివ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున వేడుకలు నిర్వహించారు. భారీ ఎత్తున బాణా సంచా కాల్చి సంబరాలు చేశారు. అందరికీ స్వీట్లు పంపిణీ చేశారు.

చేబ్రోలులో...

చేబ్రోలు: నంద్యాల ఉప ఎన్నికల్లో టీడీపీ అభ్యర్థి ఘన విజయం సాధించటంపై చేబ్రోలు మండల టీడీపీ కార్యాలయం నుంచి పాత పోలీస్ స్టేషన్ వరకు మండల అధ్యక్షుడు నన్నపనేని కోటేశ్వరరావు, గ్రామ అధ్యక్షుడు వణుకూరి కొండారెడ్డి, ఎఎస్ఆర్ యూత్ ఆధ్వర్యంలో విజయోత్సవ ర్యాలీ నిర్వహించారు. టీడీపీ కార్యాలయం నుంచి డప్పులు వాయిస్తూ బాణా సంచా కాల్చుతూ గ్రామంలో జీబీసీ రోడ్డులో సంబరాలు నిర్వహించారు. ఎన్టీఆర్ విగ్రహానికి ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో టీడీపీ నాయకులు కొక్కిలిగడ్డ సునీల్, బందెల రాంబాబు, కామేశ్వరరావు, తోట రామయ్య, ఆవుల రాజశేఖర్, కస్పర్ రాజు, యలవర్తి రామకృష్ణ, బోడేపూరి రాజేంద్ర, మన్నవ వెంకటేశ్వరరావు, కిరణ్, కారుమూరి రాజశేఖర్, ప్రత్తిపాటి నాగేశ్వరరావు, పుల్లారావు, అద్దంకి అనీల్, మహిమాదాసు, గట్టుపల్లి శ్రీను, కగ్గా శ్రీనివాసరావు, నాగేశ్వరరావు, మేడా శ్రీనివాసరావు, మండలంలోని ఆయా గ్రామాల ప్రజాప్రతినిధులు, సర్పంచులు, నాయకులు పాల్గొన్నారు.


చేబ్రోలులో డప్పులు వాయిస్తున్న తీన్‌మార్ బృందం

గ్రామ సభలో 11 అర్జీల అందజేత


అర్జీని స్వీకరిస్తున్న డిప్యూటీ తహసీల్దార్ జె.ప్రసాద్‌రావు

పెదనందిపాడు: మండల పరిధిలోని కట్రపాడు, నాగులపాడులో రైతు సేవలో రెవెన్యూ శాఖ గ్రామ సభలను సోమవారం నిర్వహించారు. ఈ గ్రామసభల్లో డిప్యూటీ తహసీల్దార్ జె.ప్రసాద్‌రావు పాల్గొని మాట్లాడుతూ రైతులు గ్రామ సభలు సద్వినియోగం చేసుకోవాలని, రైతుల సమస్యలను పరిష్కరించేందుకు ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా గ్రామ సభలు నిర్వహించటం జరిగిందన్నారు. కట్రపాడులో కౌలు రైతు కార్డుల కోసం నాలుగు, అడంగల్ కోసం రెండు, కొత్త రేషన్‌కార్డులు కావాలని మూడు దరఖాస్తులు, నాగులపాడులో ల్యాండ్ సమస్యలను పరిష్కరించాలని రెండు అర్జీలు వచ్చినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామ సర్పంచులు మాదినేని శౌరిబాబు, తాడేపల్లి వెంకటసుబ్బారావు, సర్వేయర్ పున్నమరాజు, ఆర్ఐ పాల్, వీఆర్వో కాలేషావలి పాల్గొన్నారు.

ప్రత్తిపాడు వార్తలు

అంగన్‌వాడీలలో పోస్టుల భర్తీకి నోటిఫికేషన్ విడుదల

ప్రత్తిపాడు: ప్రత్తిపాడు ఐసీడీఎస్ ప్రాజెక్టు పరిధిలోని అంగన్‌వాడీ కేంద్రాల్లో ఖాళీగా ఉన్న పోస్టుల భర్తీకి నోటిఫికేషన్‌ను అధికారులు విడుదల చేశారు. అర్హులైన అభ్యర్థుల నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు సీడీపీవో ఝాన్సీ తెలిపారు. వట్టిచెరుకూరు మండలం కుర్నూతల ఓసీ ఏరియాలో ఉన్న కార్యకర్త, పుల్లడిగుంట ఓసీ ఏరియా లో కార్యకర్త, ప్రత్తిపాడు మండలం తిమ్మాపురం ఎస్సీ ఏరియాలో కార్యకర్త, కొండజాగర్లమూడి ఓసీ సెంటర్‌లో ఆయా, తిక్కిరెడ్డిపాలెం మెయిన్ ఓసీ సెంటర్‌లో ఆయా, గనికపూడి ముస్లిం ఏరియాలోలో బీసీ ఈ కింద ఆయా, ప్రత్తిపాడు ఉప్పరపాలెం బీసీబీ కేటగిరిలో ఆయా పోస్టు, వట్టిచెరుకూరు మండలం చమళ్లమూడి వీఎన్ కాలనీలో ఎస్సీ కేటగిరిలో ఆయా, పుల్లడిగుంట బీసీ ఏ కేటగిరిలో ఆయా పోస్టులకు నోటిఫికేషన్ జారీ చేయడం జరిగిందన్నారు. ఈ పోస్టులకు దరఖాస్తు చేసుకునే అభ్యర్థులు పదవ తరగతి పాసై వుండి, స్థానిక వివాహిత మహిళ అయివుండాలి. వితంతువులైన మహిళలకు మైనర్ పిల్లలు ఉన్నట్లయితే వారికి ప్రాధాన్యం ఇవ్వడం జరుగుతుంది. దరఖాస్తుకు ఆధార్, నివాస, కుల, విద్యార్హత, పుట్టినతేదీ, వంటి ధ్రువీకరణ పత్రాలు జమ చేయవలసి ఉందని, ఆశక్తి గల అభ్యర్థులు సెప్టెంబరు 7వ తేదీలోపు స్థానిక ఐసీడీఎస్ కార్యాలయంలో దరఖాస్తు ఫారాలు అందజేయాలని సీడీపీవో ఝాన్సీ తెలిపారు.

నేడు ఆటోడ్రైవర్లకు ఎల్‌ఎల్‌ఆర్ మేళా


అమర్‌నాయక్

ప్రత్తిపాడు: నాన్ ట్రాన్స్‌పోర్టు ఆటో రిక్షా డ్రైవింగ్ కలిగి, ఒక సంవత్సరం అనుభవం ఉన్న వారికి ట్రాన్స్‌పోర్ట్ ఆటోలు నడుపుటకు బ్యాడ్జి కొరకు 29వ తేదీన చిలకలూరిపేట ఆర్‌టీవో కార్యాలయంలో ఎల్‌ఎల్‌ఆర్ మేళా నిర్వహిస్తునట్లు మోటార్ వెహికల్ ఇన్‌స్పెక్టర్ అమర్‌నాయక్ తెలిపారు. ప్రత్తిపాడు, యడ్లపాడు, నాదెండ్ల, పెదనందిపాడు, చిలకలూరిపేట మండలాల్లోని ఆటో డ్రైవర్లు ఈ సదవకాశాన్ని వినియోగించుకోవాలన్నారు. డ్రైవర్లు తమ ఒరిజినల్ డ్రైవింగ్ లైసెన్సుతో పాటు జిరాక్సు కాపీ, దరఖాస్తు ఫారం 1, ఫారం 1ఏ, ఫారం 2, ఆధార్ ఒరిజనల్‌తో పాటు జిరాక్స్ కాపీ, రెండు పాస్‌పోర్టు సైజు ఫొటోలతో పాటు రూ.260 చెల్లించవలసి ఉంటుందన్నారు.

ప్రజావాణికి 26 అర్జీలు

పొన్నూరుటౌన్: సమస్యల పరిష్కారం కోసం నిర్వహిస్తున్న ప్రజావాణి కార్యక్రమానికి 26 అర్జీలు దాఖలైనట్లు తహసీల్దార్ ఆర్‌వి రమణనాయక్‌తెలిపారు. సోమవారం తహసీల్దార్ కార్యాలయంలో జరిగిన ప్రజావాణిలో రేషన్‌కార్డుల కోసం 11, జాతీయ కుటుంబ ప్రయోజనాల పథకం కోసం 10, ఎన్టీఆర్ గృహ నిర్మాణానికి 2, పెన్షన్ల కోసం 1, ఇతర సమస్యలపై రెండు అర్జీలు దాఖలయ్యాయి.

కాకుమానులో...

కాకుమాను: స్థానిక తహశీల్దార్ కార్యాలయంలో సోమవారం ప్రజావాణి నిర్వహించారు. ఈ కార్యక్రమానికి నాలుగు అర్జీలు వచ్చినట్లు తహశీల్దార్ జగన్మోహన్‌రావు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంఈవో కెన్నడీ, ఈవోపీఆర్డీ వరప్రసాద్, ఏవో ధనరాజ్, ఏపిఓ సుధీర్, ఏపిఎం సంతోష్, వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

కాపు ఉపకార వేతనాలకు దరఖాస్తు చేసుకోవాలి

పొన్నూరుటౌన్: నియోజకవర్గ పరిధిలోని కాపు సామాజిక వర్గానికి చెందిన పేద ప్రతిభావంతులైన విద్యార్థులు ఉపకార వేతనాల కోసం దరఖాస్తు చేసుకోవాలని కాపు సేవా సమితి నాయకులు చందు వెంకటేశ్వరరావు, జి.వెలాంగిణిరాజు సోమవారం తెలిపారు. పదవ తరగతి ఆపై విద్యార్హత కలిగినవారు చందు వెంకటేశ్వరరావు, మంచాల, చేబ్రోలు మండలం గుంటూరు జిల్లా చిరునామాకు తమ దరఖాస్తులను పంపించాలని సూచించారు. అర్హులైన విద్యార్థులకు సెప్టెంబర్ 2వ తేదీన పారిశ్రామికవేత్త తులసీరామచంద్రప్రభు చేతుల మీదుగా ఉపకార వేతనాలను పంపిణీ చేయనున్నట్లు తెలిపారు. ఇతర వివరాల కోసం జివి.రాజు 9989511959, సిహెచ్.పాపారావు 9440531304, ఎ.శ్రీనివాసరావు 9490960484 నెంబర్లలో సంప్రదించాల్సిందిగా సూచించారు.

మాతృభాషలోనే విద్యాబోధన చేయాలి


విద్యార్థులకు వేమన నీతి పద్యాలను నేర్పుతున్న జేవీవీ నాయకులు

కాకుమాను: గిడుగు రామ్మూర్తి పంతులు జయంతి సందర్భంగా ఈ నెల 29 నిర్వహించే తెలుగు భాషా దినోత్సవాన్ని పురస్కరించుకుని కాకుమాను మండల పరిధిలో అప్పాపురం ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు జన విజ్ఞాన వేదిక బాపట్ల డివిజన్ ఆధ్వర్యంలో వేమన పద్యాలు నేర్పించారు. తెలుగు భాష గొప్పతనం, మాధుర్యం గురించి జేవీవీ రాష్ట్ర నాయకులు కోట వెంకటేశ్వరరెడ్డి వివరించారు. ఈ కార్యక్రమంలో హెచ్‌ఎం గేరా మోహన్‌రావు, ఉపాధ్యాయుని పి.శాంతమ్మ, విద్యార్థులు తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

ప్రజానాట్యమండలి కళాకారుడు నాగరాజు మృతి

పొన్నూరు: పట్టణంలోని 23 వార్డుకు చెందిన ప్రజానాట్యమండలి కళాకారుడు, ఎలక్ట్రిషియన్ గేరా నాగరాజు (55) గుండెపోటుతో ఆదివారం సాయంత్రం ఆకస్మికంగా మృతిచెందారు. ప్రజానాట్యమండలి జిల్లా అధ్యక్షుడు ఆరేటి రామారావు, పట్టణ సిపిఐ కార్యదర్శి కీర్తి వెంకటేశ్వర్లు ఆయన భౌతికకాయానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. నివాళులు అర్పించినవారిలో ప్రజానాట్యమండలి పట్టణ అధ్యక్షుడు పి.రాజేంద్రప్రసాద్, ఎం.రమేష్‌బాబు, దేవరకొండ శ్రీనివాస్, షేక్ రహీంసాహెబ్, ఎన్.వెంకటేశ్వర్లు, సైదా ఉన్నారు.

కొనసాగుతున్న చవితి పూజలు


పూజలందుకుంటున్న వీవర్స్‌కాలనీలోని గణనాథుడు

పొన్నూరుటౌన్: పట్టణ, మండలంలోని వినాయక చవితి మండపాల్లో నాలుగో రోజు ప్రత్యేక పూజలు కొనసాగాయి. పట్టణంలోని వీవర్స్‌కాలనీలోని రామమందిరం వద్ద యువత ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన శివుడితో కూడిన గణనాథుని విగ్రహం చూపరులను విశేషంగా ఆకట్టుకుంటుంది. పట్టణంలోని టింబర్ డిపో, సామిల్‌ల అసోసియేషన్ ఆధ్వర్యంలో, పాతపొన్నూరు, తెలగపాలెం, నిడుబ్రోలులో చవితి మండపాలలో పూజలు కొనసాగాయి. మండలంలోని పలు గ్రామాల్లో చవితి పూజలు సోమవారం జరిగాయి.

లడ్డూను కైవసం చేసుకున్న శ్రీరామమూర్తి

స్థానిక తెలగపాలెం రామమందిరం వద్ద ఏర్పాటుచేసిన వినాయక మండపంలోని లడ్డూను సోమవారం జరిగిన వేలంపాటలో 30వ వార్డు కౌన్సిలర్ యరసాని శ్రీరామమూర్తి సొంతం చేసుకున్నారు. తెలగపాలెం యువత ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చవితి మండపంలో నాలుగు రోజుల పాటు ప్రత్యేక పూజలు జరిగాయి. మండప నిర్వాహకులు నిర్వహించిన వేలంపాటలో కౌన్సిలర్ శ్రీరామమూర్తి పాల్గొని పాటలో లడ్డూను కైవసం చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో భక్తులు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.

కాకుమాను మండలంలో...

కాకుమాను: వినాయక చవితి సందర్భంగా ఏర్పాటుచేసి గణనాధుని విగ్రహాలను మండలంలోని గరికపాడు, అప్పాపురం గ్రామాల్లో ప్రవహిస్తున్న కొమ్మమూరు కెనాల్ నిమజ్జనం చేశారు. కాకుమానులో వీర్లంకమ్మ దేవాలయం వద్ద ఏర్పాటు చేసిన విగ్రహం వద్ద లడ్డూ వేలం పాట రూ. 19,500 వచ్చినట్లు నిర్వాహకులు తెలిపారు. ఆదివారం సాయంత్రం గ్రామ పురవీధుల్లో ఊరేగింపు అనంతరం బాపట్ల సూర్యలంకలో నిమజ్జనం చేసేందుకు డప్పు, తీన్‌మార్, వాయిద్యాలతో బాణాసంచా పేలుళ్ళు నిర్వహించి అనంతరం నిమజ్జనం చేశారు.

పెదనందిపాడు మండలంలో...

పెదనందిపాడు: స్థానిక బొడ్డురాయి సెంటర్ వద్ద గణేష్ యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణనాథులు ఊరేగింపుగా తరలివెళ్లారు. డప్పు వాయిద్యాలు, బాజా భజంత్రీలు, బాణా సంచా పేలుళ్ళతో గ్రామంలోని వీధుల్లో ఊరేగించారు. గణపతి చేతిలో ఉంచిన లడ్డును రూ.22 వేలతో గద్దె హరిబాబు కైవసం చేసుకున్నారు. అనంతరం స్వామివారిని బాపట్ల సూర్యలంకలో నిమజ్జనం చేశారు. మండలంలోని కొన్ని గ్రామాల్లోని ఉత్సవ కమిటీవారు ఏర్పాటుచేసిన గణనాధులు గ్రామాల్లో ఊరేగింపుగా తీసుకువచ్చి నిమజ్జనం చేశారు.

వట్టిచెరుకూరు మండలంలో...


నిమజ్జనానికి తరలివెళుతున్న గణనాథుడు

వట్టిచెరుకూరు : మండల వ్యాప్తంగా గ్రామాల్లో సోమవారం 14 వినాయక విగ్రహాలకు నిమజ్జన కార్యక్రమాలు నిర్వహించారు. ఆయా గ్రామాల్లోని నిమజ్జన కార్యక్రమాల్లో స్వామివారిని కనకతప్పెట్లతో ఉరేగింపు నిర్వహించారు. మహిళలు స్వామివారికి కొబ్బరికాయలు కొట్టి హారతులు పట్టారు. మండలంలోని వింజనంపాడు గ్రామ సెంటర్‌లో విఘ్నేశ్వరుని ఆలయం వద్ద ఏర్పాటు చేసిన గణేష్ నిమజ్జనం సందర్భంగా సోమవారం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. గ్రామాల్లో వినాయక నిమజ్జనం సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా వట్టిచెరుకూరు ఎంపీపీ అశోక్ పర్యవేక్షించారు. పోలీసులు ఆయా గ్రామాల్లో నిమజ్జన కార్యక్రమాన్ని సెల్ ఫోన్ ద్వారా వీడియోతీసి పర్యవేక్షించారు.

నేడు పాతరెడ్డిపాలెంలో అన్నదానం

చేబ్రోలు: గణేషుని నిమజ్జనోత్సవాల్లో భాగంగా మంగళవారం పాతరెడ్డిపాలెం రామ మందిరం వద్ద అన్నదానం నిర్వహిస్తున్నట్లు గణేష్ ఉత్సవ నిర్వహణ కమిటీ సోమవారం తెలిపారు. గణనాధుని గ్రామ పురవీధుల్లో ఊరేగించి నిమజ్జనం చేయనున్నట్లుతెలిపారు.

15 మంది జూదరుల అరెస్టు

- రూ. 1.50 లక్షల నగదు స్వాధీనం

పొన్నూరుటౌన్: మండల పరిధిలోని వడ్డిముక్కల గ్రామ పరిసరాల్లో నిర్వహిస్తున్న జూద శిబిరంపై రూరల్ పోలీసులు సోమవారం దాడి చేసి 15 మంది జూదరులను అదుపులోకి తీసుకున్నారు. రూరల్ ఎస్సై మీసాల రాంబాబు కథనం ప్రకారం వడ్డిముక్కల, జడవల్లి, గ్రామాల పరిధిలోని పంట పొలాల్లో పెద్దఎత్తున జూదం నిర్వహిస్తున్నారని విశ్వసనీయ వ్యక్తుల నుంచి సమాచారం అందింది. ఎస్సై రాంబాబు సిబ్బందితో పకడ్బందీగా శిబిరంపై దాడి చేశారు. జూదంలో పాల్గొన్న 15 మందిని అదుపులోకి తీసుకోవటంతో పాటు వారి నుంచి రూ.1,50,500 నగదును స్వాధీ నం చేసుకున్నట్లు ఎస్సై రాంబాబు తెలిపారు.

నంద్యాలలో గెలుపుతో టీడీపీలో ఆనందోత్సాహాలు

వట్టిచెరుకూరు : రాష్ట్రంలోని నంద్యాలలో తెలుగు దేశం ఘన విజయం సాధించడంపై మండలంలోని తెలుగుదేశం నాయకులు, కార్యకర్తలు ఆనందోత్సాహాలు వ్యక్తం చేస్తూ స్వీట్లు పంపిణీ చేసుకున్నారు. మండలంలోని ముట్లూరు గ్రామంలో తెలుగుదేశం నాయకులు తెలుగు యువత, ఆనందోత్సహాలు వ్యక్తం చేశారు. గ్రామ తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు మొవ్వా బుల్లియ్య, మాజీ పార్టీ అధ్యక్షుడు జాగర్లమూడి శ్రీనివాసరావు, గొట్టిముక్కల సుబ్బారావు, అయినంపూడి అప్పయ్య తదితరులు గ్రామ తెలుగుదేశం పార్టీ తరపున ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు శుభాకాంక్షలు తెలిపారు.

ఆపన్నులకు చేరువగా రోటరీ క్లబ్ సేవలు

పొన్నూరు: మారుతున్న సమాజానికి అనుగుణంగా రోటరీ క్లబ్ ఆపన్నులకు సేవలందిస్తుందని రోటరీక్లబ్ డిస్ట్రిక్ట్ ట్రైనర్ రాజశేఖర్‌రెడ్డి అన్నారు. పొన్నూరు రోటరీక్లబ్ ఛార్టర్స్ డే సందర్భంగా పొన్నూరులో ఆదివారం జరిగిన సభలో ఆయన మాట్లాడుతూ పొన్నూరు రోటరీ క్లబ్ నాలుగు దశాబ్దాలుగా పలు సేవా కార్యక్రమాల్లో ముందుందన్నారు. రానున్న కాలంలో మరిన్ని ప్రజా సంక్షేమ కార్యక్రమాల్లో ముందుంటుందని అసిస్టెంట్ గవర్నర్ ఎం.ఎం.సక్సేనా అన్నారు. ఛార్టర్స్ డేను పురస్కరించుకుని కేక్‌ను కట్‌చేసి మిఠాయిలు పంచిపెట్టారు. సభకు అధ్యక్షత వహించిన రోటరీక్లబ్ అధ్యక్షుడు ఎంఎం. ఖుద్దూస్ మాట్లాడుతూ ఎప్పటికీ ప్రజలకు గుర్తుండేవిధంగా శాశ్వతమైన అభివృద్ధి పనులు చేసేందుకు ప్రతిపాదనలు తయారుచేశామన్నారు. కార్యక్రమంలో ఛార్టర్స్ సభ్యులు, రోటరీక్లబ్ కార్యదర్శి ఎం.డి.జిలానీ, డైరెక్టర్లు పి.రవీంద్రనాథ్, భానుప్రసాద్, ఎన్.బాలకృష్ణ, ఎన్.మేఘనాధ్, జిఎంఎస్.గుప్తా, సురేష్, కె.శ్రీనివాసరావు, బీవీ చౌదరి, ఇన్నర్ వీల్ అధ్యక్ష, కార్యదర్శులు కవిత, రవికుమారి, రోటరీ ఇన్నర్‌వీల్ సభ్యులు పాల్గొన్నారు.

అసెంబ్లీని రద్దుచేసి ఎన్నికల్లో పోటీ చేసి గెలవాలి : వైసీపీ

పొన్నూరు: అధికార బలం, అంగబలంతో ప్రజలను భయభ్రాంతులను చేసి నంద్యాల ఉప ఎన్నికల్లో విజయం సాధించటం అభివృద్ధి పనుల ద్వారానే గెలిచామని టీడీపీ నాయకులు డాంబికాలు పలకటం సిగ్గుచేటని వైసీపీ ముస్లిం మైనార్టీ నాయకులు తజ్ముల్ బేగ్ విమర్శించారు.

వైసీపీ కార్యాలయంలో సోమవారం ఏర్పాటుచేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ అసెంబ్లీని రద్దుచేసి వైసీపీ నుంచి టీడీపీలో చేరిన శాసనసభ్యులను రాజీనామా చేయించి తిరిగి ఎన్నికలకు సిద్ధం కావాలన్నారు. వైసీపీ జిల్లా స్థానిక సంస్థల అధ్యక్షుడు బొనిగల వేణుప్రసాద్ మాట్లాడుతూ అధికారంతో అవినీతి అక్రమాలకు పాల్పడి డబ్బులతో సర్పంచులు, కౌన్సిలర్లు, నాయకులను కొనుగోలు చేసి ఎన్నికల్లో గెలిచారని విమర్శించారు. సమావేశంలో వైసీపీ జిల్లా నాయకుడు ఆకుల వెంకటేశ్వరరావు, మున్సిపల్ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ బోయిన శివ నాగరాజు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో గేరా సుబ్బయ్య, బొద్దులూరి రంగారావు, ఎం.సురేందర్‌రెడ్డి, ఎం.జాకబ్‌పాల్, పి.చైతన్య పాల్గొన్నారు.

పెదనందిపాడు ఆర్‌ఐ-1గా దర్యావలి

పెదనందిపాడు: మండల రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ - 1 దర్యావలి సోమవారం పదవీ బాధ్యతలు స్వీకరించారు. ఈయన సత్తెనపల్లిలో పదవీ బాధ్యతలు చేపట్టి బదిలీపై ఇక్కడకు విచ్చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలకు అందుబాటులో ఉండి మెరుగైన సేవలు అందిస్తానని తెలిపారు.

నిర్వాసితులకు న్యాయం చేయాలి: ఏపీ రైతు సంఘం

భట్టిప్రోలు: 216 జాతీయ రహదారి నిర్మాణంలో భూములు కోల్పోతున్న రైతులను ఆదుకోవాలని కోరుతూ ఏపీ రైతు సంఘం ఆధ్వర్యంలో ఆందోళన చేశారు. రైతు సంఘం నాయకులు మాట్లాడుతూ ఎంత నష్టపరిహారం ఇస్తారో తెలపకుండా పంట పొలాల్లో రాళ్ళు వేయడం, హద్దులు నిర్ణయించడం, భూమిని సేకరించడం దుర్మార్గమైన చర్య అన్నారు. ఇప్పటికైనా అధికారులు రైతాంగంతో చర్చలు నిర్వహించి 2013 భూసేకరణ చట్టం ప్రకారం నష్టపరిహారం అందించాలని కోరుతూ భట్టిప్రోలు, ఐలవరం గ్రామాల రైతులు తహసీల్దార్ ప్రసాద్‌కు వినతిపత్రం అందించారు. కార్యక్రమంలో నాయకులు జి.సుధాకర్, జి.నాగరాజు, ఎం.సత్యనారాయణ, డి.సత్యనారాయణ, రైతులు పూర్ణచంద్రరావు, కాళిదాసు, ఎస్.పాండురంగారావు పాల్గొన్నారు.

నంద్యాలలో వైసీపీకి తగిన బుద్ధి చెప్పారు

ఎమ్మెల్యే అనగాని సత్యప్రసాద్



రేపల్లె: నంధ్యాల ఉప ఎన్నికలలో టీడీపీకి ఘన విజయాన్ని కట్టబెట్టిన ప్రజలు వైసీపీ అడ్డగోలు రాజకీయ విధానాలకు తగిన బుద్ధి చెప్పారని ఎమ్మెల్యే అనగాని సత్యప్రసాద్ అన్నారు. సోమవారం స్థానిక పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు చేసిన అభివృద్ధి పనులకు ప్రజలు పట్టం కట్టారన్నారు. ధర్మానికి-అధర్మానికి జరిగిన యుద్ధంలో ధర్మమే ఎప్పటికైనా నెగ్గుతుందనటానికి ఈ ఎన్నికే నిదర్శనమన్నారు. పోలైన ఓట్లలో 56 శాతం పైగా ఓట్లు సాధించి టీడీపీ విజయబావుటా ఎగురవేసిందన్నారు. రాష్ట్రాభివృద్ధి టీడీపీతోనే సాధ్యమన్నారు. కాకినాడ కార్పొరేషన్ ఎన్నికలలో కూడా ఇవే ఫలితాలు పునరావృతమవుతాయని ఆయన జోస్యం చెప్పారు. కార్యక్రమంలో టీడీపీ నాయకులు పాల్గొన్నారు.

ధర్మమే గెలిచింది: ఎంపీపీ పార్వతి

చెరుకుపల్లి: నంధ్యాలలో జరిగిన ఉప ఎన్నికల్లో ధర్మం టీడీపీ పక్షాన నిలిచి భూమా బ్రహ్మానందరెడ్డిని అఖండ విజయంతో గెలిపించిందని ఎంపీపీ పార్వతి అన్నారు. నంధ్యాల ఉప ఎన్నికలలో టీడీపీ భారీ మెజార్టీతో గెలుపొందటంతో సోమవారం స్థానిక పార్టీ కార్యాలయంలో టీడీపీ శ్రేణులు సంబరాలు నిర్వహించి బాణాసంచా పేల్చారు. అనంతరం పార్టీ కార్యాలయం నుంచి ద్విచక్ర వాహనాలతో రాంబొట్ల పాలెం వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలకు ప్రజలు పట్టం కట్టారన్నారు. ప్రతిపక్ష నేత జగన్, రోజా చేసిన అనుచిత వ్యాఖ్యలకు ప్రజలు తగిన గుణపాఠం చెప్పారన్నారు. 2019 ఎన్నికలలో కూడా నంధ్యాల ఎన్నికల ఫలితాలే పునరావృతం కాబోతుందన్నారు. కార్యక్రమంలో జడ్పీటీసీ శ్రీనివాసరెడ్డి, టీడీపీ మండల అధ్యక్ష, కార్యదర్శులు మీర్జా అజీముద్దీన్, మల్లాది రామకృష్ణ, మండల తెలుగు యువత అధ్యక్షులు కె.నాగేశ్వరరావు, దివి రాంబాబు, కె.వెంకటేశ్వరరావు, డి.వెంకట్రావు, డి.శ్రీనివాసరావు, ఎన్.పున్నారావు, ఈ.దుర్గా ప్రసాద్, పి.ధనకుమార్, పి.మున్నా, కృష్ణమోహన్ పాల్గొన్నారు.



చెరుకుపల్లిలో విజయోత్సవ ర్యాలీ చేస్తున్న టీడీపీ శ్రేణులు



ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాల వేస్తున్న ఎంపీపీ సుధ, జడ్పీటీసీ కుమారి

జగన్ అతి ధోరణికి చెంపపెట్టు: జడ్పీటీసీ

మంత్రిపాలెం (నగరం): మూడు సంవత్సరాలుగా చంద్రబాబు చేస్తున్న అభివృద్ధి నంద్యాల ముఖచిత్రాన్ని మార్చి వేసిందని జడ్పీటీసీ మేకా వెంకట శివ రామకృష్ణ అన్నారు. నంధ్యాలలో టీడీపీ భారీ మెజార్టీతో గెలవటం పార్టీ శ్రేణులు 2019 ఎన్నికలకు సమాయత్తం చేయటమేనన్నారు. మంత్రిపాలెంలో గెలుపు సంబరాల సందర్భంగా ఆయన కేక్ కట్ చేసి కార్యకర్తలకు తినిపించారు. అఖిలప్రియ మంత్రివర్గంలో చేరిన క్షణం నుంచి నంద్యాల అభివృద్ధి ఊపందుకుందన్నారు. రెచ్చిపోయిన జగన్‌కు ఓటర్లు తగిన రీతిలో బుద్ధి చెప్పారన్నారు. కార్యక్రమంలో పార్టీ కార్యకర్తలు మల్లికార్జునరావు, భాను, రవి, ఇజ్రాయేల్ పాల్గొన్నారు.



కేక్‌ను టీడీపీ కార్యకర్తలకు తినిపిస్తున్న జడ్పీటీసీ వెంకట శివరామకృష్ణ

భట్టిప్రోలులో...

భట్టిప్రోలు: నంద్యాల ఉప ఎన్నికలో అత్యధిక మెజార్టీతో తెలుగుదేశం పార్టీ విజయం సాధించడంతో ఆ పార్టీ శ్రేణులు సంబరాలు చేసుకున్నాయి. మండల కేంద్రం భట్టిప్రోలులో సోమవారం స్థానిక మార్కెట్‌యార్డు వద్ద గల ఎన్టీఆర్ నిలువెత్తు విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. బాణా సంచా కాల్చి మిఠాయిలు పంచి పెట్టారు.

కార్యక్రమంలో ఎంపీపీ వాకా సుధ, జడ్పీటీసీ బండారు కుమారి, జిల్లా కోశాధికారి తూనుగుంట్ల సాయిబాబా, జిల్లా నాయకులు వి.జగన్నాధరావు, మాజీ ఎంపీపీ వేజళ్ళ సతీష్, ఆయా గ్రామాల పార్టీ అధ్యక్షులు, మండల, గ్రామస్థాయి నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

నిమజ్జనానికి కదలిన గణనాథుడు

చెరుకుపల్లి: వినాయక చవితి పర్వదినాన్ని పురస్కరించుకుని పురవీధులలో ఏర్పాటు చేసిన గణనాథులు సోమవారం ఉదయం నుంచి నిమజ్జనానికి తరలాయి. చెరుకుపల్లి వీరరాఘవపేట జైహింద్ టాకీస్ బజార్‌లో రాఘవ విఘ్నేశ్వర యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణనాథుడి లడ్డూను గాజుల వెంకటేశ్వరరావు 10,616కు దక్కించుకున్నారు. ఎ లక్ష్మీ సరోజ, కే విజయ్‌సాయి, కే వెంకట రమణ, డి ప్రసాద్, గాజులబాబు, జి.జయకృష్ణ కార్యక్రమాలను పర్యవేక్షించారు.

విద్యార్థులకు పుస్తకాల పంపిణీ

రేపల్లె: విద్యార్థులు ఒక లక్ష్యాన్ని ఎంచుకుని విద్యలో రాణించాలని మున్సిపల్ ఛైర్మన్ తాడివాక శ్రీనివాసరావు అన్నారు. సోమవారం స్థానిక 6వ వార్డులోని పటేల్ స్కూల్‌లో పట్టణ ఆదర్శవేదిక ఆధ్వర్యంలో ఒకటి నుంచి 5వ తరగతి వరకు చదివే విద్యార్థులకు పలకలు, పుస్తకాలు, పెన్నులు, పెన్సిళ్ళు అందచేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి విద్యార్థి విద్యలో ప్రణాళికాబద్ధంగా చదువుకుని తల్లిదండ్రులకు పాఠశాలకు పేరు ప్రఖ్యాతులు తీసుకురావాలన్నారు.



విద్యార్థులకు పుస్తకాలు పంపిణీ చేస్తున్న మున్సిపల్ ఛైర్మన్ తాడివాక శ్రీనివాసరావు

కార్యక్రమంలో పట్టణ ఆదర్శ వేదిక కార్యదర్శి యడ్లపల్లి కిషోర్‌బాబు, పాఠశాల ఉపాధ్యాయులు, నాంచారయ్య, మోక్షానందం, సంఘం సభ్యులు మస్తాన్, సాయికృష్ణమాచార్యులు, బాబూరావు, ఎన్.కృష్ణమాచార్యులు, విజయ్ పాల్గొన్నారు.

సినిమా గ్రేడ్

శ్రీకృషా	ఫిదా
బసవేశ్వర	జయ జానకి నాయకా

చేపలు పట్టేందుకు వెళ్లి యువకుడు మృతి

ఈదుపల్లి(నగరం): చేపలు పట్టేందుకు కాలువలో దిగి ఓ యువకుడు మృతి చెందాడు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం ఈదుపల్లి గ్రామానికి చెందిన యెమ్మెల మనోజ్ (25) ఆదివారం గంగోలు కాలువలో చేపలవేటకు దిగి నీటి ఉరవడికి కొట్టుకుపోయాడని అడవులదీవి ఎస్ఐ లక్ష్మారెడ్డి తెలిపారు. కాలువలో గాలించి మృతదేహాన్ని వెలికితీసి రేపల్లె ప్రభుత్వాస్పత్రిలో పోస్టుమార్టం చేసినట్లు తెలిపారు. మనోజ్‌కు భార్య, మూడు నెలల కుమారుడు ఉన్నారు.

గ్రీవెన్స్‌కు మూడు అర్జీలు

చెరుకుపల్లి: తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ శేషకుమార్ అధ్యక్షతన సోమవారం గ్రీవెన్స్ నిర్వహించారు. నివాస స్థలం ఇప్పించాలని చెరుకుపల్లి గ్రామానికి చెందిన కొత్తపల్లి శ్రీవల్లి, పొలం సర్వే నిర్వహించాలని యేమినేనివారిపాలెంకు చెందిన దాసరి సాంబశివరావు, రేషన్ కార్డు ఇప్పించాలని మరో అర్జీ అందినట్లు తెలిపారు. కార్యక్రమంలో ఎంపీడీవో సుభాని, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

ఏడున్నర క్వింటాళ్ళ రేషన్‌బియ్యం పట్టివేత

చెరుకుపల్లి: రాంబొట్లవారిపాలెం రేషన్‌షాపు నెం.28 నుంచి రేషన్ బియ్యం అక్రమంగా తరలిస్తున్నారనే సమాచారంతో గ్రామస్థులు అప్రమత్తమై అక్రమంగా తరలిస్తున్న బియ్యాన్ని పట్టుకుని తహసీల్దార్ కార్యాలయంలో అప్పగించారు. ఏఎస్‌వో యలమందరావు షాపు నెం.28ని తనిఖీ చేసి 750 కేజీలు బియ్యం తక్కువగా ఉన్నట్లు గుర్తించారు. 6 ఏ సెక్షన్ ప్రకారం కేసు నమోదుచేసి జేసీ కోర్టుకు అప్పగించినట్లు తెలిపారు.

నేటి ధర్నాను జయప్రదం చేయండి: ఎస్టీయూ

చినమట్లపూడి(నగరం): సీపీఎస్‌ను రద్దు చేయాలని కోరుతూ మంగళవారం జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద చేపట్టనున్న ధర్నాను విజయవంతం చేయాలని ఎస్టీయూ మండల యూనిట్ అధ్యక్షుడు షేక్ ఇమాముద్దీన్ ఖాద్రి అన్నారు. తొలుత ధర్నా పోస్టర్లు కరపత్రాలను ఆయన ఆవిష్కరించారు.

అగ్రిగోల్డ్ బాధితులకు ప్రభుత్వం న్యాయం చేయాలి

సీపీఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి ముప్పాళ్ళ



సమావేశంలో మాట్లాడుతున్న ముప్పాళ్ళ నాగేశ్వరరావు

రేపల్లె: అగ్రిగోల్డ్ బాధితులకు న్యాయం చేస్తామని ప్రభుత్వం ఇచ్చిన హామీని అమలు చేయకుండా కుంటి సాకులు చెబుతోందని సీపీఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి ముప్పాళ్ళ నాగేశ్వరరావు అన్నారు. అగ్రిగోల్డ్ బాధితులకు న్యాయం చేయాలని డిమాండ్ చేస్తూ అగ్రిగోల్డ్ ఏజెంట్స్ అండ్ కస్టమర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా జరుగుతున్న బస్సు యాత్ర సోమవారం రేపల్లెకు చేరుకుంది. ఈ సందర్భంగా రైలుపేటలో నిర్వహించిన బహిరంగ సభలో ఆయన మాట్లాడుతూ అగ్రిగోల్డ్ బాధితులకు న్యాయం చేస్తామని ప్రభుత్వం ఇచ్చిన హామీని అమలు చేయకుండా కుంటి సాకులు చెబుతుందని ఆరోపించారు. ప్రభుత్వం బాధితులను ఆదుకుంటామని హామీ ఇచ్చి ఆచరణలో నిర్లక్ష్యం వహిస్తోందన్నారు.

కార్యక్రమంలో అసోసియేషన్ గౌరవాధ్యక్షులు జే అజయ్‌కుమార్, సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు పి సాంబశివరావు, కె.కోటేశ్వరరావు, ఏఐఎస్‌ఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు ఎంవీ సుబ్బారావు, సీపీఐ రేపల్లె ఏరియా కార్యదర్శి జి.బాలాజీ, పట్టణ కార్యదర్శి కేరమేష్‌బాబు, అగ్రిగోల్డ్ ఏజెంట్లు కె.శ్రీనివాసరాజు, గోపిరాజు, ఉమామహేశ్వరరావు, రాము పాల్గొన్నారు.

31న పురపాలక సంఘ సమావేశం

సత్తెనపల్లి: పురపాలక సంఘ సాధారణ సమావేశం ఈ నెల 31వ తేదీ గురువారం ఉదయం 11 గంటలకు కౌన్సిల్ హాల్‌లో జరుగుతుందని మున్సిపల్ ఛైర్మన్ యెల్లినేడి రామస్వామి తెలిపారు. కౌన్సిల్‌సభ్యులంతా సమావేశంలో పాల్గొనాలన్నారు.

వెలుగు ఏపీఎంగా రేవతి

సత్తెనపల్లి: డీఆర్‌డీఏ, వెలుగు, సత్తెనపల్లి ఏపీఎంగా వై.రేవతి సోమవారం బాధ్యతలు చేపట్టారు. ఇప్పటివరకు ఏపీఎంగా పని చేసిన పున్నారావును గుంటూరు డీఆర్‌డీఏ, వెలుగు కార్యాలయానికి బదిలీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ స్పీకర్ డాక్టర్ కోడెల శివప్రసాదరావు, ఎంపీపీ బొర్రా కోటేశ్వరరావు, వెలుగు ఉన్నతాధికారుల సహకారంతో మండలంలో డ్వాక్రా గ్రూపుల అభివృద్ధికి కృషి చేస్తామన్నారు.

గ్రామాల్లో మౌలిక సదుపాయాల కల్పనే ప్రభుత్వ ధ్యేయం : కోడెల


ఆర్వో ప్లాంట్ ఏర్పాటుకు మెటీరియల్ పంపిణీ చేస్తున్న స్పీకర్ డాక్టర్ కోడెల శివప్రసాదరావు

సత్తెనపల్లి: పట్టణాలకు దీటుగా నియోజకవర్గంలోని గ్రామీణ ప్రాంతాల్లో కూడా మౌలిక సదుపాయాలు కల్పించటమే ప్రభుత్వ ధ్యేయమని స్పీకర్ డాక్టర్ కోడెల శివప్రసాదరావు అన్నారు. తన కార్యాలయంలో సోమవారం రెండు శుద్ధ జల పథకాల సాగునీటి కేంద్రాలకు యంత్రాల పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సత్తెనపల్లి మండలంలోని భట్లూరు, రాజుపాలెం మండలంలోని ఉప్పలపాడు గ్రామాల్లో ఆర్వో ప్లాంట్లు ఏర్పాటు చేసేందుకు అవసరమైన రూ.5 లక్షల విలువైన యంత్ర పరికరాలను ఆయా గ్రామస్థులకు ఆయన అందజేశారు. ఈ సందర్భంగా ఆయన నాయకులతో మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో అంతర్గత రహదారులన్నీ శాశ్వత రహదారులుగా మరో ఆరు నెలల్లో పూర్తి చేస్తామన్నారు. ప్రభుత్వ పథకాలను అర్హులందరికీ అందించి తద్వారా నిరుపేదలు ఆర్థిక స్వావలంబన సాధించేందుకు కృషి చేస్తామన్నారు. ఎన్టీఆర్ గృహ నిర్మాణ పథకంలో భాగంగా అర్హులందరికీ పక్కా గృహాలు మంజూరు చేశామన్నారు. ఇంకా పక్కా గృహాలు ఎవరికైనా అవసరమైతే వివరాలు అందించాలన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ ఛైర్మన్ యెల్లినేడి రామస్వామి, టీడీపీ మండల, పట్టణ అధ్యక్షుడు మక్కపాటి రామచంద్రరావు, చౌటా శ్రీనివాసరావు, నాయకులు కోమటినేని శ్రీనివాసరావు, మస్తాన్‌వలి, పోపూరి కృష్ణారావు, పూజల చిన్న వెంకటకోటయ్య, భీమినేని వందనాదేవి, కొబ్బరి సుబ్బారావు, బండారుపల్లి నరసింహారావు, వక్కంటి అజయ్, మక్కపాటి రవిచంద్ర, బేళ్ళ చిన్న శ్రీను, యెల్లినేడి శ్రీను, నారాయణ, వీరేంద్ర, దేవతి శివప్రసాద్, రెడ్డి శ్రీను, కరిముల్లా తదితరులు పాల్గొన్నారు.

నేడు సాఫ్ట్ స్కిల్స్‌పై శిక్షణ తరగతులు

సత్తెనపల్లి: శ్రీ బాబా గురుదేవ్ డిగ్రీ, పీజీ కళాశాలలో ఏపీఎస్ఎస్‌డీసీ వారిచే ఈ నెల 29 తేదీ సాఫ్ట్‌స్కిల్స్, పర్సనాలిటీ డెవలప్‌మెంట్, కమ్యూనికేషన్ స్కిల్స్ మీద శిక్షణ తరగతులు నిర్వహించబడతాయని కళాశాల ప్రిన్సిపాల్ కె.శివకుమార్ సోమవారం తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లోని నిరుద్యోగ యువతీ, యువకులు, విద్యార్థినీ, విద్యార్థులు అవకాశాన్ని వినియోగించుకోవాలని కళాశాల కరస్పాండెంట్ మట్టా సుబ్రహ్మణ్యం కోరారు.

నేడు ధూళిపాళ్ళ, భృగుబండలో గ్రామసభ

సత్తెనపల్లి రూరల్: మండలంలోని ధూళిపాళ్ళ, భృగుబండ గ్రామాల్లో ఈ నెల 29వ తేదీ మంగళవారం రైతు సేవలో రెవెన్యూ శాఖ గ్రామసభలు జరుగుతాయని తహసీల్దార్ శంకరబాబు సోమవారం తెలిపారు. గ్రామసభలను రైతులు వినియోగించుకొని భూసంబంధ సమస్యలను పరిష్కరించుకోవాలన్నారు.

డీఎస్పీ మధుసూదనరావుకు సన్మానం


డీఎస్పీ మధుసూదనరావును సన్మానిస్తున్న మథర్‌థెరిసా ఆదరణ సంక్షేమ సంఘం సభ్యులు

సత్తెనపల్లి: సత్తెనపల్లి డీఎస్పీ మధుసూదనరావు అందిస్తున్న సేవలు మరువలేనివని మదర్‌థెరిసా ఆదరణ సంక్షేమ సంఘం నిర్వాహకులు అన్నారు. మధుసూదనరావు ఈ నెల 31వ తేదీ ఉద్యోగ విరమణ చేయనున్న నేపథ్యంలో సోమవారం సంఘం ఆధ్వర్యంలో మధుసూదనరావును పూలమాలలు, దుశ్శాలువలతో ఘనంగా సన్మానించి జ్ఞాపికను అందించారు. ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ డాక్టర్ బీఆర్ అంబేద్కర్, మదర్‌థెరిసా, ఎన్టీఆర్‌ను స్ఫూర్తిగా తీసుకొని మధుసూదనరావు ఈ ప్రాంతంలో సేవలు అందిస్తున్నారన్నారు. కార్యక్రమంలో డేగల రాంబాబు, కావూరి బాబూరావు, పల్లెపోగు రమేష్, సతీష్, కోటయ్య, ప్రసన్నకుమార్, చిలకా జాన్సన్, చిలకా శ్రీనివాసరావు, పాపయ్యశాస్త్రి తదితరులు పాల్గొన్నారు.

మిలీనియం మార్చ్‌ను విజయవంతం చేయాలి


మిలీనియం మార్చ్ పోస్టర్లను ఆవిష్కరిస్తున్న పట్టణ ఎస్ఐ శ్రీహరి, ఉపాధ్యాయులు

సత్తెనపల్లి: సీపీఎస్ విధానం రద్దుకై ఆంధ్రప్రదేశ్ కాంట్రిబ్యూటరీ పెన్షన్ పథక ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో సెప్టెంబర్ 1వ తేదీన విజయవాడలో జరిగే మిలినియం మార్చ్‌లో ఉపాధ్యాయులు, ఉద్యోగులు పాల్గొని విజయవంతం చేయాలని అసోసియేషన్ జిల్లా కార్యదర్శి మురళీమోహన్ పిలుపునిచ్చారు. మిలీనియం మార్చ్ పోస్టర్లను పట్టణ ఎస్ఐ శ్రీహరి, బాలికల ఉన్నత పాఠశాల ఆవరణలో ఉపాధ్యాయులు సోమవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీపీఎస్ రద్దు కోసం ఉద్యోగ, ఉపాధ్యాయ సంఘాలు మరో ఉద్యమానికి సిద్ధమయ్యాయన్నారు. సీపీఎస్ పెన్షన్ పథకాన్ని రద్దు చేసి పాత పెన్షన్ పథకాన్ని అమలు చేయాలన్నారు. కార్యక్రమంలో ఎన్.రమేష్, కె.కిషోర్, కె.బాబూరావు తదితరులు పాల్గొన్నారు.

కట్టడాలను వెంటనే తొలగించాలి : ఆర్ఎం


బస్టాండ్‌లో నిబంధనలకు విరుద్ధంగా నిర్మించిన కట్టడాలను పరిశీలిస్తున్న ఆర్ఎం జ్ఞానంగారి శ్రీహరి

సత్తెనపల్లి: స్థానిక ఆర్టీసీ బస్టాండ్‌లో నిబంధనలకు విరుద్ధంగా నిర్మించిన కట్టడాలను వెంటనే తొలగించాలని ఆర్టీసీ ఆర్ఎం జ్ఞానంగారి శ్రీహరి కాంట్రాక్టర్‌కు ఆదేశాలు జారీ చేశారు. స్థానిక ఆర్టీసి బస్టాండ్‌లో నిబంధనలకు విరుద్ధంగా జరుగుతున్న నిర్మాణాలను సోమవారం ఆ యన పరిశీలించారు. కాంట్రాక్టర్‌కు కొంతమేరకే అనుమతి ఇస్తే అదనంగా నిర్మాణాలు చేపట్టడంపై ఆయన మండిపడ్డారు. డిపో మేనేజర్ వైఫల్యం వల్లే అదనంగా నిర్మాణాలు జరుగుతున్నాయన్నారు. అదనపు నిర్మాణాలను వెంటనే తీసివేయించాలని డీఎంకు కూడా ఆదేశాలు జారీ చేశారు. ఆయన వెంట సీటీఎం వెంకటేశ్వరరావు, డిపో మేనేజర్ మంత్రూనాయక్ కూడా ఉన్నారు.

ఆధార్ అప్‌డేషన్ కేంద్రం ప్రారంభం


ఆధార్ అప్‌డేషన్ కేంద్రాన్ని ప్రారంభిస్తున్న నరసరావుపేట డివిజన్ పోస్టల్ సూపరింటెండెంట్ శ్రీనివాసులు

సత్తెనపల్లి: పట్టణంలోని పోస్టాఫీస్‌లో ఏర్పాటు చేసిన ఆధార్ అప్‌డేషన్ కేంద్రాన్ని పట్టణంలోని ప్రజలు ఉపయోగించుకోవాలని నరసరావుపేట డివిజన్ పోస్టల్ సూపరింటెండెంట్ జె.శ్రీనివాసులు కోరారు. సోమవారం పోస్టాఫీస్‌లో ఆధార్ అప్‌డేషన్ కేంద్రాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో అప్‌డేషన్ కేవలం ప్రైవేటు కేంద్రాల్లో మాత్రమే ఉండేదన్నారు. కేంద్ర ప్రభుత్వం ప్రజల సౌకర్యార్థం ప్రధాన తపాలా కార్యాలయాల్లో అప్‌డేషన్ చేసుకోవటానికి అనుమతి ఇచ్చిందన్నారు. రాబోయే ఆరు నెలల్లో అన్ని ఉప తపాలా కార్యాలయాలు, బ్రాంచి కార్యాలయాలన్నీ ఆన్‌లైన్ చేస్తారని తెలిపారు. మై స్టాంప్ అనే కొత్త స్టాంప్‌ను కూడా ఆయన ప్రారంభించారు.

కూరగాయల ధరలు

టమాటా - 42, వంకాయ-33, బెండకాయ - 12, బీరకాయ - 18-22, కాకరకాయ - 19-23, పచ్చిమిర్చి - 28, క్యారెట్ - 55, క్యాబేజి- 20, గోరుచిక్కుడు - 24, దోసకాయ - 14, పొట్లకాయ - 18, క్యాలీఫ్లవర్ - 30, బంగాళదుంప - 16, బీట్‌రూట్ - 28, కీరదోస - 22, క్యాప్సికం -45, బీన్స్ - 60, చిక్కుడుకాయ - 34, చామదుంప - 26, దొండకాయ - 15-34, ఉల్లిగడ్డలు - 24, అరటికాయ - 5-6, మునగకాయ - 5-6 , ఆకుకూరలు కట్ట - 5 రూపాయలు

సినిమా గైడ్

శ్రీలక్ష్మీ టాకీస్	నేనే రాజు నేనే మంత్రి
ఈశ్వరసాయి	అర్జున్ రెడ్డి
సాయికృష్ణ	జయ జానకి నాయక
నాజ్(పేరేచర్ల)	వివేకం

అంగన్‌వాడీ భవన నిర్మాణ పనులు ప్రారంభం

నందిగామ(సత్తెనపల్లిరూరల్): మండలంలోని నందిగామలో అంగన్‌వాడీ భవన నిర్మాణపు పనులు ప్రారంభమయ్యాయి. సుమారు 7 లక్షల 50 వేల రూపాయల వ్యయంతో నిర్మించనున్న భవనానికి ఇటీవలే టీడీపీ యువనేత డాక్టర్ కోడెల శివరాం శంకుస్థాపన చేశారు. అప్పటి నుంచే గ్రామ టీడీపీ నేత చెంబేటి బొల్లయ్య పర్యవేక్షణలో భవన పనులను చేశారు. శాసనసభ స్పీకర్ డాక్టర్ కోడెల శివప్రసాదరావు ఆదేశాల మేరకు భవన నిర్మాణ పనులను వేగవంతం చేస్తున్నట్లు బొల్లయ్య చెప్పారు. దసరా పండుగ నాటికి భవన నిర్మాణాన్ని పూర్తి చేస్తామని ఆయన చెప్పారు.


నందిగామలో నిర్మాణంలో ఉన్న అంగన్‌వాడీ భవనం

అంగన్‌వాడీ కేంద్రాలకు ప్రభుత్వ ముద్ర ఉన్న బియ్యం పంపిణీ చేయాలి

సత్తెనపల్లిరూరల్: అంగన్‌వాడీ కేంద్రాలకు ప్రభుత్వం ముద్రవేసి ఇచ్చిన బియ్యాన్ని పంపిణీ చేయాలని తహసీల్దార్ శంకరబాబు డీలర్లను ఆదేశించారు. మండల స్థాయి ఆహార సలహా సంఘ సమావేశం తహసీల్దార్ కార్యాలయంలో సోమవారం జరిగింది. ఈ సందర్భంగా డీలర్ల ప్రతినిధులు మాట్లాడుతూ రేషన్‌షాపులకు వచ్చే బియ్యం తూకంలో తరుగు లేకుండా చూడాలని తహసీల్దార్‌ను కోరారు. పూరి గృహాలు ఉన్న వారు గ్యాస్ కనెక్షన్ వద్దని రాత పూర్వకంగా ఇస్తే వారికి కిరోసిన్ ఇవ్వాలని సమావేశం తీర్మానం చేసింది. సమావేశంలో సీఎస్‌డీటీ బాలకృష్ణ, ఆర్ఐ నాగేశ్వరరావు, బీజేపీ నేత శంకరరావు, డీలర్లు గరికపాటి రమేష్, సుభాని తదితరులు పాల్గొన్నారు.

పరిశుభ్రతపై ప్రతి ఒక్కరూ శ్రద్ధ చూపాలి


హ్యాండ్‌వాష్ కిట్‌ను ప్రారంభిస్తున్న ఎంఈవో ఒంగోలు రాజు

ముప్పాళ్ళ: వ్యక్తిగత పరిశుభ్రతపై ప్రతి ఒక్కరూ శ్రద్ధ చూపాలని తద్వారా డయేరియా బారి నుంచి బయటపడే అవకాశం ఉందని ఎంఈవో ఒంగోలు రాజు అన్నారు. మండలంలోని మాదల ఎస్టీ కాలనీలో హ్యాండ్‌వాష్ కిట్‌ను సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా వ్యక్తిగత పరిశుభ్రతపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ మానవ వనరుల అభివృద్ధి సంస్థ మండల కో ఆర్డినేటర్ రవికుమార్, హెచ్‌ఎం వై.తిరుమల, ఎస్‌ఎంసీ ఛైర్మన్ చంద్రిక, సీఆర్‌సీ గాలయ్య తదితరులు ఉన్నారు.

పశువులకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు

కొమెరపూడి(సత్తెనపల్లిరూరల్): ప్రభుత్వం పశు సంవర్ధకశాఖ ద్వారా పశువులకు ఉచితంగా గాలికుంటువ్యాధి నివారణ టీకాలు వేయిస్తుందని కొమెరపూడి పశువైద్యాధికారి ఎం.నాగేశ్వరరావు తెలిపారు. ఈ వ్యాధి వైరస్ ద్వారా వ్యాప్తి చెందుతుందని, ఇది సోకిన పశువుల గిట్టలు, నోట్లో, నాలుక, చిగుళ్ళలో పుండ్లు ఏర్పడతాయన్నారు. పశువు మేత మేయదని, ఆరోగ్యం పూర్తిగా క్షీణిస్తుందన్నారు. పాల దిగుబడి కూడా పూర్తిగా తగ్గిపోతుందన్నారు. దీనివల్ల రైతు ఆర్థికంగా నష్టపోతాడారన్నారు. ఈ నెల 26వ తేదీ నుంచి సెప్టెంబర్ 25 వరకు టీకాలను ఉచితంగా వేస్తామన్నారు. నలుపు, తెలుపు పశువులు కలిగిన రైతులు టీకాలను తప్పని సరిగా వేయించాలన్నారు.

ప్రధానోపాధ్యాయుల పదోన్నతులు పూర్తి చేయాలి

సత్తెనపల్లి: జిల్లాలోని ఎల్ఎఫ్ఎల్ ప్రధానోపాధ్యాయుల పదోన్నతులను జిల్లా విద్యాశాఖ అధికారి వెంటనే పూర్తి చేయించాలని సత్తెనపల్లి ఎస్సీ, ఎస్టీ ఉపాధ్యాయ సంఘ నాయకులు డేగల రాంబాబు సోమవారం ఒక ప్రకటనలో కోరారు. పీఆర్‌సీ బకాయిలను కూడా ప్రభుత్వం వెంటనే చెల్లించాలని ఆయన డిమాండ్ చేశారు. ఎస్సీ, ఎస్టీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు చిలకా అగస్టస్ బాబు, జిల్లా ప్రధాన కార్యదర్శి కె.ఆంజనేయులు, పాలిపోగు రమేష్‌బాబు, పి.సతీష్‌బాబు, కె.బాబురావు తదితరులు ఉన్నారు.

సమ్మెను జయప్రదం చేయాలి

సత్తెనపల్లి: కార్మికుల పొట్టగొట్టే జీవో నెంబర్ 279ని రద్దు చేయాలని కోరుతూ సెప్టెంబర్ 15 నుంచి సమ్మె చేయనున్నట్లు ఏపీ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ సత్తెనపల్లి శాఖ గౌరవ అధ్యక్షుడు మామిడి జగన్నాధరావు, కార్మికులు తెలిపారు. సోమవారం మున్సిపల్ మేనేజర్స్ శివప్రసాద్‌కు ఈ సమ్మె గురించి నోటీసును అందించారు.


వినాయకుని విగ్రహం జరిగిన పూజా కార్యక్రమంలో పాల్గొన్న భక్తులు


సేఫ్ ఫ్యాక్టరీలో వినాయకుని పూజా కార్యక్రమంలో పాల్గొన్న స్పీకర్ డాక్టర్ కోడెల శివప్రసాదరావు

కొనసాగుతున్న గణపతి పూజలు

సత్తెనపల్లి: పట్టణంలోని వివిధ ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన వినాయకచవితి మండపాల వద్ద భక్తులు సోమవారం కూడా ప్రత్యేక పూజలు నిర్వహించారు. సుందరయ్య కాలనీలో ఏర్పాటు చేసిన వినాయకుని విగ్రహం వద్ద అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. మరికొందరు భక్తులు పరివర్తన పాఠశాలలో విద్యార్థులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. గాంధీ బొమ్మల సెంటర్, సీపీఎం ఆఫీస్ వద్ద, రైల్వేస్టేషన్ రోడ్డు, వివిధ ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన వినాయక విగ్రహాల వద్ద భక్తులు పూజలు నిర్వహించారు. నిర్వాహకులు భక్తులకు తీర్థప్రసాదాలను అందించారు. కొత్తపేటలో ఏర్పాటు చేసిన వినాయక విగ్రహాల వద్ద భక్తులు పూజలు నిర్వహించారు. రూ.2 లక్షలతో స్వామివారికి అలంకారం చేశారు. గాంధీ బొమ్మల సెంటర్‌లో ఏర్పాటు చేసిన విగ్రహం వద్ద ఆదివారం రాత్రి భక్తులు దీపాలంకరణ చేశారు.

గాంధీచౌక్‌లో...

గణపతి నవరాత్రుల్లో భాగంగా గాంధీచౌక్‌లోని వినాయక ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మట్టి వినాయకుని విగ్రహం వద్ద సోమవారం స్పీకర్ డాక్టర్ కోడెల శివప్రసాదరావు పూజలు చేశారు. పర్యావరణ పరిరక్షణకు మట్టి వినాయక విగ్రహాన్ని ఏర్పాటు చేసిన నిర్వాహకులను ఆయన అభినందించారు. నిర్వాహకులు స్పీకర్‌ను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో మున్సిపల్ ఛైర్మన్ యెల్లినేడి రామస్వామి, టీడీపీ పట్టణ అధ్యక్షుడు చౌటా శ్రీనివాసరావు, రెడ్డి శ్రీనివాస్, దేవతి శివప్రసాద్, కాపుగంటి మస్తాన్‌వలి, బేళ్ళ చిన్న శ్రీనివాస్‌యాదవ్, యెల్లినేడి శ్రీనివాస్, వక్కంటి అజయ్, లోకేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

పట్టణంలోని 22 వార్డులో ఏర్పాటుచేసిన వినాయకుని విగ్రహం వద్ద 20 కిలోల లడ్డూ రూ.10 వేలకు పులిబండ్ల నారాయణ వేలం పాటలో దక్కించుకున్నారు. 10 కిలోల లడ్డూను వేముల శ్రీను, ఆవుల గురునాధం రూ.6వేలకు దక్కించుకున్నారు. కార్యక్రమంలో పట్టణ టీడీపీ బీసీ సెల్ అధ్యక్షుడు శెట్టి శ్రీనివాసరావు, అబ్దుల్లా, స్వామి, మహంకాళి, ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

గోళ్ళపాడులో...

ముప్పాళ్ళ: మట్టితో తయారు చేసిన వినాయకుని ప్రతిమలకే పూజలు చేయాలని సభాపతి డాక్టర్ కోడెల శివప్రసాదరావు అన్నారు. మండలంలోని గోళ్ళపాడులో సేఫ్ ఫ్యాక్టరీలో మట్టితో తయారు చేసిన వినాయకుని విగ్రహ పూజా కార్యక్రమాల్లో సభాపతి పాల్గొన్నారు. ఈ సందర్భంగా సేఫ్ ఫ్యాక్టరీ ఎండీ డాక్టర్ పూనాటి విజయలక్ష్మిని అభినందించారు. మట్టి వినాయకుణ్ని ఏర్పాటు చేసి ఆదర్శంగా నిలిచారని అన్నారు.

అబ్బూరులో అన్నదానం నేడు

అబ్బూరు(సత్తెనపల్లిరూరల్): వినాయకచవితి నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా మండలంలోని అబ్బూరులో బాపయ్య కొట్టు సెంటర్‌లో ఏర్పాటుచేసిన వినాయకుని విగ్రహం వద్ద ఈ నెల 29వ తేదీ మంగళవారం భారీ అన్నదానం నిర్వహిస్తున్నట్లు విగ్రహ కమిటీ సభ్యులు సోమవారం తెలిపారు.

నంద్యాలలో విజయంపై టీడీపీ శ్రేణుల్లో ఆనందోత్సాహాలు

సత్తెనపల్లి: నంద్యాలలో టీడీపీ అభ్యర్థి విజయం సాధించటంపై తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో సోమవారం పట్టణంలో విజయోత్సవ ర్యాలీ నిర్వహించారు. స్పీకర్ డాక్టర్ కోడెల శివప్రసాదరావు కార్యాలయం వద్ద పార్టీ నాయకులు, కార్యకర్తలు బాణాసంచా కాల్చి స్వీట్లు పంపిణీ చేశారు. ప్రజల్లో తెలుగుదేశం పార్టీపై ఉన్న అభిమానానికి నిదర్శనం ఈ ఎన్నిక అన్నారు. పట్టణంలో ప్రదర్శన నిర్వహించి బాణాసంచా కాల్చారు. మున్సిపల్ ఛైర్మన్ యెల్లినేడి రామస్వామి, టీడీపీ మండల అధ్యక్షుడు మక్కపాటి రామచంద్రరావు, పట్టణ అధ్యక్షుడు చౌటా శ్రీనివాసరావు, నాయకులు కోమటినేని శ్రీనివాసరావు, ఆళ్ళ సాంబయ్య, సయ్యద్ పెదకరిముల్లా, మస్తాన్‌వలి, రాంబోటుడే, నూర్‌బాషా జాన్‌బాబు, వక్కంటి అజయ్, బేళ్ళ శ్రీనివాసయాదవ్, యెల్లినేడి శ్రీనివాస్, రామనాటి రామచంద్రరావు తదితరులు ఉన్నారు.

వావిలాలనగర్‌లో...

వావిలాలనగర్(సత్తెనపల్లిరూరల్): నంద్యాల ఉప ఎన్నికల్లో టీడీపీ అభ్యర్థి విజయం సాధించటంపై మండలంలోని వావిలాలనగర్‌లో టీడీపీ శ్రేణులు సోమవారం సంబరాలు చేశారు. పార్టీ జెండాలను చేతబూని రోడ్లపైకి వచ్చి జై చంద్రబాబు, జై తెలుగుదేశం పార్టీ అంటూ పెద్ద పెట్టున నినాదాలు చేశారు. బాణాసంచా కాల్చి ఆనందం వ్యక్తం చేశారు. కార్యకర్తలకు, అభిమానులకు స్వీట్లు పంపిణీ చేశారు. నంద్యాల ప్రజలు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు నేతృత్వంలో రాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధిని చూసి టీడీపీకి బ్రహ్మరథం పట్టారని మాజీ ఎంపీటీసీ సోలానంబి చెప్పారు.

ముప్పాళ్ల మండలంలో...

ముప్పాళ్ళ: నంద్యాల ఉప ఎన్నికలలో తెలుగుదేశం పార్టీ అత్యధిక మెజార్టీతో గెలుపొందటంతో మండలంలోని టీడీపీ నాయకులు సోమవారం బాణాసంచా కాల్చి సంబరాలు చేసుకున్నారు. తెలుగుదేశం పార్టీ చేపట్టిన సంక్షేమ పథకాలు ప్రజలకు చేస్తున్న సేవలకు గాను టీడీపీకి గెలుపుపట్టం కట్టారని ఎంపీపీ సీహెచ్ ఉమాదేవి అన్నారు. మండల పరిషత్ కార్యాలయాల వద్ద ఉన్న ఎన్టీఆర్ విగ్రహానికి నివాళులర్పించారు. అనంతరం కేక్‌ను కట్ చేసి స్వీట్లను పంచిపెట్టారు. కార్యక్రమంలో ఉప ఎంపీపీ రావిపాటి మధుబాబు, టీడీపీ మండల అధ్యక్షుడు నలబోతు పాపారావు, తెలుగు యువత అధ్యక్షుడు గంగారాం ఖాసిం, ఎంపీటీసీలు యలమంద, అప్పారావు, సర్పంచ్ చెల్లి మునలయ్య, నాయకులు రామ్మోహన్ రెడ్డి, పూర్ణయ్య, రాయిడి కోటయ్య, శ్రీనివాసరెడ్డి, హనుమంతరావు, శిరిగిరి శ్రీను, వెంకటేశ్వరరావు, సైదా ఉన్నారు.


బాణాసంచా కాల్చి ఆనందోత్సవాలు వ్యక్తం చేస్తున్న టీడీపీ శ్రేణులు


ముప్పాళ్లలో స్వీట్లు పంపిణీ చేస్తున్న టీడీపీ నాయకులు


పేరేచర్లలో విజయోత్సవం జరుపుతున్న టీడీపీ మండల నాయకులు

చాగంటివారిపాలెంలో...

నంద్యాలలో టీడీపీ గెలవటంతో మండలంలోని చాగంటివారిపాలెంలో ఆ పార్టీ నాయకులు బాణాసంచా కాల్చి స్వీట్లను పంచిపెట్టారు. కార్యక్రమంలో బేతా వెంకటేశ్వరరెడ్డి, జి.వెంకటరామిరెడ్డి, శివారెడ్డి, సత్యనారాయణరెడ్డి ఉన్నారు.

మేడికొండూరులో...

మేడికొండూరు: నంద్యాల ఉప ఎన్నికలో తెలుగుదేశం పార్టీ అభ్యర్థి భారీ ఆధీక్యతతో విజయం సాధించడంపై మేడికొండూరు తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు, నాయకులు సోమవారం పేరేచర్ల, మేడికొండూరులలో విజయోత్సవాలు జరుపుకున్నారు. మేడికొండూరు పార్టీ కార్యాలయంలో కేక్ కోసి స్వీట్లు పంపిణీ చేశారు. పేరేచర్లలో ర్యాలీ నిర్వహించారు. పలువురు నాయకులు మాట్లాడుతూ ఇది ముఖ్యమంత్రి పని తీరుకు నిదర్శమని చెప్పారు. కార్యక్రమంలో మేడికొండూరు జడ్పీటీసీ గుంటుపల్లి శివన్నారాయణ, మాజీ జడ్పీటీసీ పాములపాటి శివన్నారాయణ, పేరేచర్ల సర్పంచ్ దేవరకొండ వెంకటస్వామి, నాయకులు షేక్ దర్గా అబ్దుల్లా, అప్పికట్ల బాబు, ఖరీదు హరిబ్రహ్మయ్య, సోపల్లి నరశింహారావు, పొందూరి వెంకట్రావు, పాములపాటి శివ పాల్గొన్నారు.

బస్సు యాత్రను జయప్రదం చేయాలి

మేడికొండూరు: అగ్రిగోల్డ్ బాధితులతో కలసి సిపిఐ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న బస్సు యాత్ర మంగళవారం గుంటూరులోని మహిమా గార్డెన్స్‌కు చేరుకుంటుందని, అనంతరం ఈనెల 30వ తేదీన మేడికొండూరు మీదుగా సత్తెనపల్లి చేరుకుంటుందని రాష్ట్ర అగ్రిగోల్డ్, ఏజెంట్స్ అసోసియేషన్ మహిళా సమైఖ్య కమిటీ సభ్యురాలు పాములపాటి సుజాత తెలిపారు. సోమవారం మేడికొండూరులో ఆమె విలేకరులతో మాట్లాడుతూ 120రోజుల వ్యవధిలో చిన్న మొత్తాల చెల్లింపులు మొదలు పెడతామని ముఖ్యమంత్రి ప్రకటించినప్పటికి కార్యరూపం దాల్చలేదని అన్నారు.

నీటి శుభ్రతపై ప్రయాణికులకు అవగాహన



అవగాహన కల్పిస్తున్న డివిజనల్ మెడికల్ ఆఫీసర్ వివేకవర్ధిని

తెనాలి క్రైం : నీరు పరిశుభ్రంగా ఉండేలా చూసుకోవాలని రైల్వే డివిజనల్ మెడికల్ ఆఫీసర్ ఎం.వివేకవర్ధిని పేర్కొన్నారు. స్వచ్ఛ రైల్, స్వచ్ఛభారత్‌లో భాగంగా సోమవారం తెనాలి రైల్వేస్టేషన్‌లో పరిసరాల పరిశుభ్రత, నీటి స్వచ్ఛత చేపట్టారు. ముఖ్యఅతిథి వివేకవర్ధిని అన్ని ప్లాట్‌ఫాంలపై నీటి కుళాయిల శుభ్రత, వెండింగ్ కార్యాలయ నిర్వాహకులకు సూచనలు చేశారు. శుభ్రతకు తెనాలి స్టేషన్ పెద్దపీట వేసేలా ఉద్యోగులు, సిబ్బంది సమన్వయంతో స్వచ్ఛ భారత్ విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో స్టేషన్ మేనేజర్ షేక్ అబ్దుల్ హక్, సిబ్బంది రాజేష్‌కుమార్, నరేష్‌మీనా, మహేష్, సుబ్బారావు, నాయక్ తదితరులు పాల్గొన్నారు.

నిస్వార్థ ప్రజానాయకుడు రామాచార్యులు



నివాళులర్పిస్తున్న స్వరూపరాణి, పార్టీ నాయకులు

తెనాలి రూరల్ : నిస్వార్థ ప్రజాసేవకుడు రామాచార్యులని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు యడ్లపాటి స్వరూపరాణి పేర్కొన్నారు. బీజేపీ కార్యాలయంలో సోమవారం పార్టీ సీనియర్ నేత తమరిశ రామాచార్యులు జయంతి నిర్వహించారు. పేద అర్చకుల సమస్యల పరిష్కారానికి చివరి వరకు పోరాడారని అన్నారు. పలువురు నాయకులు, కార్యకర్తలు రామాచార్యులు చిత్రపటం వద్ద నివాళులర్పించారు. పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి పాటిబండ్ల రామకృష్ణ, ధార్మిక విభాగం కన్వీనర్ అనంతాచార్యులు, నాయకులు యోగానంద్, సాయి, కనకదుర్గ, సతీష్, దిల్‌రాజ్, రమణరాజు, శంకరరావు, కృష్ణకాంత్, సునీతరాయ్, ప్రశాంతి తదితరులు పాల్గొన్నారు.

నంద్యాల ప్రజలు అభివృద్ధికే ఓటు వేశారు

మాజీ ఎంపీ యడ్లపాటి



తెనాలి రూరల్ : నంద్యాల ప్రజలు అభివృద్ధికే ఓటు వేశారని మాజీ ఎంపీ యడ్లపాటి వెంకట్రావు పేర్కొన్నారు. సోమవారం హైదరాబాద్ నుంచి ఆయన ఫోన్‌లో మాట్లాడారు. నంద్యాలలో టీడీపీ గెలుపునకు సీఎం చంద్రబాబునాయుడు పాలనే కారణమన్నారు. 2019 ఎన్నికలలో నిలబెట్టేందుకు జగన్‌కు అభ్యర్థులు కూడా దొరకరని ఎద్దేవా చేశారు. ఇప్పటికైనా జగన్ అనుచిత వ్యాఖ్యలు మానుకుని రాష్ట్రాభివృద్ధిలో భాగస్వాములు కావాలని హితవు పలికారు. అలా కాని పక్షంలో ప్రజలే బుద్ధి చెబుతారని అన్నారు. నంద్యాలలో టీడీపీ విజయం ముందే ఊహించిందని రైతు సంఘ నాయకుడు వీఎస్‌కే ప్రసాద్ అన్నారు.

ఒకే దారి.. నిర్లక్ష్యం ఎందుకోమరి.?

- రోడ్డంతా గుంతలు, బురదమయం
- చిత్తడిలో జారిపడుతున్న జనం
- మంజూరైనా ప్రారంభం కాని పనులు
- అధ్వానంగా జ్యోతిబాపూలేకాలనీ రోడ్డు



అధ్వాన స్థితిలోని జ్యోతిబాపూలేకాలనీ రోడు

తెనాలి రూరల్ : పట్టణంలో 11 వార్డు పరిధిలోని గురవయ్య కాలనీ నుంచి జ్యోతిబాపూలేకాలనీ వరకు రహదారి బురదమయంగా మారింది. అధ్వాన స్థితికి చేరుకుంది. బురదతో చిత్తడిగా మారడంతో వాహనాలు, ప్రజలు రాకపోకలకు పలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. డొంకవాసులు, పురపాలక సంఘ పాత డ్రెయినేజీ వద్ద జ్యోతిబాపూలేకాలనీ వాసులకు పట్టణంలోకి రావడానికి ఈ రోడ్డు ఒక్కటే మార్గం. ఆ మార్గంలో ఎంతో మంది రాకపోకలు సాగిస్తుంటారు. మట్టి రోడ్డు కావడంతో కొద్దిపాటి వర్షం పడినా చిత్తడిగా మారిపోతుంది. ఆ సమయంలో రోడ్డులో ప్రయాణించాలంటే నరకయాతన పడుతున్నారు. ఎప్పటి నుంచో ఇదే పరిస్థితి కొనసాగుతుందని, అయినా ఎవరూ పట్టించుకోవడం లేదని స్థానికులు వాపోతున్నారు. రోడ్డు సరిగా లేకపోవడంతో ఆటోవాలాలు కూడా కాలనీకి రాలేమని అంటున్నారని, రేషన్ బియ్యం, మార్కెట్ నుంచి సరుకులు తెచ్చుకోవాలన్నా కాలిబాటన రావాల్సి వస్తుందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రాత్రివేళల్లో మరింత దారుణంగా ఉంటుందని, రోడ్డుకు ఇరువైపులా జంపని కాల్వలో తీసిన పూడిక మట్టి వర్షానికి కారి రోడ్డుపైకి వస్తుందని అంటున్నారు. రోడ్డంతా గోతులమయంగా మారడంతో వర్షానికి నీరు నిలబడి ఆ గోతులు కనిపించకపోవడంతో వృద్ధులు, పిల్లలు జారి పడిపోతున్నారని అంటున్నారు. ఈ రోడ్డు నిర్మాణానికి ఎస్సీ సబ్‌ప్లాన్ కింద నిధులు మంజూరు చేసి పనులు ప్రారంభించలేదనే ఆరోపణలు ఉన్నాయి. రోడ్డు వేసేందుకు జేసీబీతో చెక్కి అలాగే వదిలి వేశారని స్థానికులు వాపోతున్నారు. పైగా ఇప్పుడు జ్యోతిబాపూలే కాలనీలో ఎన్టీఆర్ గృహ నిర్మాణంలో భాగంగా 1280 గృహాలు పేదల కోసం నిర్మించేందుకు ఇటీవల ఎమ్మెల్యే, మున్సిపల్ అధికారులు శంకుస్థాపన కూడా చేశారు. దీంతో ఈ రోడ్డు నిర్మాణానికి మరింత ఆవశ్యకత పెరిగింది. రోడ్డు సరిగా లేక నానాఇబ్బందులు పడుతున్నామని, ఇప్పటికైనా అధికారులు స్పందించి రోడ్డు నిర్మాణం పూర్తి అయ్యేలా త్వరితగతిన చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

చాలా ఇబ్బందికరంగా ఉంది



రోడ్డంతా బురదమయంగా మారడంతో రాకపోకలకు చాలా ఇబ్బందిగా ఉంది. బురదలో పిల్లలు జారిపడిపోతున్నారు. గోతులలో నీరు నిలబడటం వల్ల వాహనాలపై వెళ్లే వారు కూడా తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. రోడ్డు నిర్మిస్తామని ఎప్పుడో చెప్పారు. కానీ ఇంతవరకు పనులు మొదలు పెట్టలేదు. రోడ్డు వేస్తే ఇబ్బందుల నుంచి బయటపడతాం.

- అంజమ్మ, స్థానికురాలు

త్వరగా పూర్తి అయ్యేలా చూస్తాం



గురవయ్య కాలనీ కల్వర్టు నుంచి జ్యోతిబాపూలే కాలనీ వరకు రోడ్డు నిర్మాణానికి ఎస్సీ సబ్‌ప్లాన్ నిధులు మంజూరు అయ్యాయి. ఈ విషయంపై అధికారులతో మాట్లాడి త్వరగా నిర్మాణం చేపట్టే విధంగా చూస్తాం. జ్యోతిబాపూలే కాలనీలో నిర్మించనున్న ఎన్టీఆర్ గృహ నిర్మాణాలతో ఈ ప్రాంతం మరింత అభివృద్ధి కానుంది. వెంటనే పనులు ప్రారంభించేలా చూస్తాం.

- శైలజ, కౌన్సిలర్

ఆళ్ల 'కవిత'కు రాష్ట్ర స్థాయి బహుమతి



తెనాలి కల్చరల్ : పట్టణానికి చెందిన రచయిత ఆళ్ల నాగేశ్వరరావు రచించిన స్వార్థానికి నిచ్చెనలు కవితకు రాష్ట్ర స్థాయి ప్రత్యేక బహుమతి లభించింది. ఈ నెల 29న బాపట్లలో జరగనున్న తెలుగు బాషా దినోత్సవ సభలో ఆయనకు సాహితీ భారతి నిర్వహకులు బహుమతిని అందజేస్తారు. సోమవారం ఈ మేరకు ధ్రువీకరణ పత్రాన్ని ఆయన అందుకున్నారు. ఆర్టీసీ కండక్టర్‌గా పనిచేస్తూ సాహితీ రంగంలో ప్రతిభను చాటుతున్నారు. పలువురు సాహితీవేత్తలు నాగేశ్వరరావును అభినందించారు.

రోడ్డు ప్రమాదం కేసులో నిందితుడి అరెస్టు

తెనాలి క్రైం : తెనాలి-విజయవాడ ప్రధాన రహదారిపై కఠెవరం సమీపంలో సైకిల్‌పై తెనాలి వెళుతున్న బండికళ్ల సురేష్ అనే యువకుడిని ఈ నెల 25వ తేదీన ఎదురుగా వస్తున్న కారు ఢీకొట్టింది. యువకుడు అక్కడికక్కడే మృతి చెందాడు. పోలీసులు కేసు నమోదు చేశారు. నిందితుడి కోసం గాలింపు చర్యలు చేపట్టారు. మండలంలోని సోమసుందరపాలెం గ్రామానికి చెందిన యనమల శివరామకృష్ణ ఈ ప్రమాదానికి బాధ్యుడిగా గుర్తించారు. తాలూకా పోలీసులు నిందితుడిని అదుపులోకి తీసుకుని సోమవారం అరెస్ట్ చేసి కోర్టులో హాజరు పరిచారు.

దోమలపై దండయాత్ర కరపత్రాల ఆవిష్కరణ

తెనాలి రూరల్ : పరిసరాల పరిశుభ్రతతోనే దోమలను నివారించగలమని, అందుకు అందరూ సహకరించాలని మున్సిపల్ చైర్మన్ పెండేల వెంకట్రావు కోరారు. మున్సిపల్ కార్యాలయంలో సోమవారం దోమల నివారణ చర్యలపై కరపత్రాలను కమిషనర్ శకుంతల, ఎంహెచ్‌వో రమణలు ఆవిష్కరించారు. కార్యక్రమంలో కౌన్సిలర్లు గాయత్రి, కళ్యాణి, జిల్లా కాపు నాడు మహిళా అధ్యక్షులు కమ్మెల రజనీకుమారి, శానిటరీ ఇన్‌స్పెక్టర్ శ్రీనివాసరావు, లక్ష్మీనారాయణ, దారా రాజేష్ తదితరులు పాల్గొన్నారు. చెరువు ప్రాంతాలలో, ఖాళీ స్థలాలలో పెరిగిన పిచ్చి మొక్కలను పురపాలక సంఘ అధికారులు సోమవారం జేసీబీతో శుభ్రం చేయించారు. స్థల యజమానులకు ఫోన్ ద్వారా మాట్లాడి శుభ్రం చేయించినందుకు అయ్యే ఖర్చు చెల్లించాలని సూచించారు.

అంగన్‌వాడీ పోస్టులకు దరఖాస్తులు

అమృతలూరు : అమృతలూరు ఐసీడీఎస్ ప్రాజెక్టు పరిధిలో అంగన్‌వాడీ కార్యకర్తలు, ఆయా పోస్టులకు దరఖాస్తులు కోరుతున్నట్లు సీడీపీవో అనూరాధ సోమవారం తెలిపారు. ప్రాజెక్టు పరిధిలోని అమృతలూరు, కొల్లూరు, వేమూరు మండలాల పరిధిలోని కేంద్రాల పరిధిలోని కేంద్రాల్లో అభ్యర్థులు పనిచేయాలన్నారు. ఆసక్తిగలవారు సెప్టెంబరు 4వతేదీ సాయంత్రం 4 గంటలలోపు అమృతలూరులోని ప్రాజెక్టు కార్యాలయంలో దరఖాస్తులు అందజేయాలని కోరారు. మరిన్ని వివరాలకు 08644 255466 అను ఫోన్‌లో సంప్రదించాలని సూచించారు.

తెనాలి రైతు బజారులో
కూరగాయల ధరలు 1 కిలో రూపాయల్లో

టమాటా- 42, వంకాయ- 22, బెండ-12, మిర్చి-16, కాకర-14, బీర-18, క్యాబేజి-24, క్యారెట్-50, దొండ-20, బంగాళదుంప-15, ఉల్లిపాయలు-25, గోరుచిక్కుడు-26, దోస-12, సొర-12, పొట్ల-06, అరటి(1)-5, చామ-30, పెద్దచిక్కుడు-32, ములక్కాయ-7, ఆకుకూరకట్ట-4, బీట్ రూట్-28, కీర-24, బీన్స్-60, క్యాప్సికం-47, నిమ్మకాయలు (డజను)-15



వైకుంఠపురంలో నేటి కార్యక్రమాలు

తెనాలి: వైకుంఠపురంలోని శ్రీలక్ష్మీ పద్మావతీ సమేత శ్రీవేంకటేశ్వరస్వామివారి దేవస్థానంలో మంగళవారం ఉదయం 5.30 గంటలకు స్వామివారికి బిందె తీర్థం సమర్పించి 6 గంటలకు బాలభోగం, నివేదన చేస్తారు. ఉదయం 10 గంటలకు శాంతి కల్యాణం నిర్వహిస్తారు. 11.30 గంటలకు 50 మందికి అన్నదానం చేస్తారు. మధ్యాహ్నం 12.30 గంటలకు మహా నివేదన అనంతరం ఒంటి గంటకు ద్వార బంధన చేస్తారు. తిరిగి 3.50 గంటలకు ఆలయం తలుపులు తెరిచి రాత్రి 7.30 గంటలకు బాల భోగం, 8 గంటలకు ద్వార బంధనం నిర్వహిస్తారు.

తెనాలి సినిమా గైడ్

పెమ్మసాని- వివేకం, **స్వరాజ్**-నిన్నుకోరి, **వీనస్-** నక్షత్రం, **గెయిటీ** -బాషా, **ప్రియ-** అర్జునరెడ్డి, **శ్రీప్రియ** - లై, **అలంకార్** - ఖైదీరుద్రయ్య, **లక్ష్మి-** ఆనందోబ్రహ్మ, **శ్రీలక్ష్మి** - జయ జానకి నాయక, **సంగమేశ్వర-** నేనే రాజు నేనే మంత్రి, **మినీ సంగమేశ్వర-** వివిపి-2

హలో... ఆంధ్రజ్యోతి

మీ ప్రాంతంలో సామాజికపరమైన (వ్యక్తిగతమైనవి కాదు) సమస్యలు ఉన్నాయా? అలా ఉన్న సమస్యల గురించి ఫోన్‌చేసి ఆంధ్రజ్యోతికి తెలపండి. ఆ సమస్య పరిష్కారానికి సంబంధిత అధికారి దృష్టికి తీసుకువెళ్తాం.

సమయం : ప్రతి రోజు సాయంత్రం 6 నుంచి 8 గంటల మధ్య
ఫోన్ నెంబర్ : 08644-225900

నంద్యాల ఎన్నిక విజయంపై హర్షం





తెనాలిలో బైక్ ర్యాలీ నిర్వహిస్తున్న టీడీపీ శ్రేణులు, కొల్లిపరలో హర్షం వ్యక్తం చేస్తున్న టీడీపీ నాయకులు

ఉప ఎన్నికల్లో పారని జగన్ కుయుక్తి
విజయోత్సవ సంబరాల్లో ఎమ్మెల్యే ఆలపాటి

తెనాలి రూరల్ : నంద్యాల ఉప ఎన్నికలో జగన్ కుయుక్తులు పారలేదని, ప్రజలు టీడీపీకే పట్టం కట్టారని ఎమ్మెల్యే ఆలపాటి రాజేంద్రప్రసాద్ విమర్శించారు. టీడీపీ విజయం సాధించిన సందర్భంగా స్థానిక పార్టీ కార్యాలయంలో విజయోత్సవాల్లో ఆయన పాల్గొన్నారు. జిల్లా టీడీపీ కార్య నిర్వా హక కార్యదర్శి వీరవల్లి మురళి, పట్టణ అధ్యక్షుడు ఖుద్దూస్, కొల్లూరు శ్రీధర్ తదితరులు ఏర్పాటు చేసిన భారీ కేక్‌ను ఆయన కట్ చేశారు. ఎమ్మెల్యే ఆలపాటి మాట్లాడుతూ నంద్యాల ఉప ఎన్నికల్లో బ్రహ్మానందరెడ్డి, శిల్పామోహనరెడ్డి మధ్య జరిగిన పోటీ కాదని, ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, ప్రతిపక్ష నేత జగన్ మధ్య జరిగిన పోటీగా అభివర్ణించారు. తొలుత పట్టణంలో గణేష్ యూత్ ఆధ్వర్యంలో భారీ ర్యాలీ నిర్వహించి బాణసంచా కాల్చారు. కార్యక్రమంలో జడ్పీటీసీ అన్నాబత్తుని జయలక్ష్మి, ఎంపీపీ సూర్యదేవర వెంకట్రావు, మున్సిపల్ చైర్మన్ పెండేల వెంకట్రావు, వంగా సాంబిరెడ్డి, జిల్లా ఎస్సీ సెల్ నాయకుడు సౌపాటి కిరణ్, వంగా సాంబిరెడ్డి, కృష్ణ బలిజ ఫెడరేషన్ చైర్మన్ కావేటి సామ్రాజ్యం, మండల పార్టీ అధ్యక్షుడు కావూరి చంద్రమోహన్, టీడీపీ నాయకులు వసంతం అశోకవర్ధన, బొద్దులూరు వేణు, గడవర్తి సుబ్బయ్య, పలువురు కౌన్సిలర్లు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

టీడీపీ శ్రేణుల బైక్ ర్యాలీ..

తెనాలి క్రైం : నంద్యాల ఉప ఎన్నికల్లో టీడీపీ అభ్యర్థి భూమా బ్రహ్మానందరెడ్డి అఖండ మెజార్టీతో గెలుపొందడంపై సోమవారం టీడీపీ శ్రేణులు అంగలకుదురు నుంచి పట్టణంలోని పార్టీ కార్యాలయం వరకు బైక్ ర్యాలీ నిర్వహించారు. పార్టీ జిల్లా కార్య నిర్వాహక కార్యదర్శి వీరవల్లి మురళి ఆధ్వర్యంలో గ్రామంలోని ఎన్టీఆర్ విగ్రహం వద్ద నుంచి ర్యాలీ ప్రారంభమైంది.



పార్టీ కార్యాలయంలో కేక్ కట్ చేస్తున్న ఎమ్మెల్యే ఆలపాటి

కొల్లిపరలో సంబరాలు..

కొల్లిపర: నంద్యాల ఉప ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ ఘన విజయం సాధించడంతో మండల టీడీపీ నాయకులు హర్షం వ్యక్తం చేశారు. సోమవారం టీడీపీ నాయకులు, కార్యకర్తలు కొల్లిపరలో సంబరాలు నిర్వహించారు. విడిపోయిన రాష్ట్రాన్ని కాపాడే వ్యక్తిగా ఒక్క చంద్రబాబునాయుడుకే సాధ్యపడుతుందని తెలిపారు. నంద్యాల ప్రజలు అభివృద్ధికి పట్టం కట్టినట్లు వివరించారు. హర్షం వ్యక్తం చేసిన వారిలో టీడీపీ మండల అధ్య క్షుడు భీమవరపు చినకోటిరెడ్డి, డీసీ చైర్మన్ కొల్లి రాఘవరెడ్డి, టీడీపీ నాయకులు ఆళ్ళ వీరారెడ్డి, ఆరిమండ రాధాకృష్ణారెడ్డి, బొమ్ము వెంకట్రామిరెడ్డి, భీమవరపు సాంబిరెడ్డి, కంచర్ల అమృతరాజు, ఆరే శేఖర్, కోటా మార్కెండేయులు, బడుగు డేవిడ్ ఈశ్వర్‌లాల్, కొల్లి శివరామిరెడ్డి, జొన్నల నాగిరెడ్డి, పాలడుగు సుబ్బారావు, షేక్ రఫీ, వల్లభాపురం బసవయ్య, జొన్నల బసివిరెడ్డి, సిద్దెల రత్నబాబు, విస్సారపు శ్రీను, సిద్దెల పోతయ్య, బి. చంద్రిక ఉన్నారు.

బక్రీద్ ఏర్పాట్లపై సమావేశం

తెనాలి రూరల్ : సెప్టెంబర్ 2న జరగనున్న బక్రీద్ పండుగ ఏర్పాట్లపై సోమవారం మున్సిపల్ చైర్మన్ చాంబర్‌లో ముస్లిం మత పెద్దలతో సమావేశం నిర్వహించారు. బక్రీద్ పండుగ సందర్భంగా మసీదులు, ఈద్గాల వద్ద తీసుకోవాల్సిన ఏర్పాట్లపై చర్చించారు. కార్యక్రమంలో కమిషనర్ శకుంతల, డాక్టర్ బీవీ రమణ, ముస్లిం మత పెద్దలు పాల్గొన్నారు.

ప్రజావాణిలో ఏడు అర్జీలు



ప్రజావాణిలో ప్రభుత్వ శాఖల అధికారులు

తెనాలి టౌన్ : ఆర్డీవో కార్యాలయంలో సోమవారం జరిగిన ప్రజావాణి కార్యక్రమంలో ఏడు అర్జీలు అందినట్లు ఆర్డీవో జి.నరసింహులు తెలిపారు. అక్రమంగా ఇసుక తవ్వుతున్నారని, భూమి సర్వే, ఇండ్ల స్థలాలు, అక్రమ రోడ్డు నిర్మాణ సంబంధించినవి, అమృతలూరు మండలం అమృతలూరు తన ప్రైవేట్ స్థలంలో రోడ్డు నిర్మాణం చేశారని నాగిడి సుబ్బారావు ఫిర్యాదు చేశారు. గాజుల్లంక వద్ద అక్రమంగా ఇసుక తవ్వుతున్నారని అరన వెంకటరామకృష్ణ ఫిర్యాదు చేశారు. తమ భూములు 22/ఎ కింద ఉన్నాయని, వీటిని సవరించాల్సిందిగా బేతాళ అచ్యుత రామయ్య మరో 10 మంది రైతులు కోరారు. తెనాలి నాజరుపేట నుంచి వెన్నం సునీత తనకు ఇళ్ల స్థలం ఇప్పించాల్సిందిగా కోరారు. వీటిపై ఆర్డీవో నరసింహులు సంబంధిత శాఖలకు పంపించి పరిష్కరిస్తామన్నారు. కార్యక్రమంలో అన్నిశాఖల అధికారులు పాల్గొన్నారు.

31న కౌన్సిల్ సాధారణ సమావేశం

తెనాలి రూరల్ : పురపాలక సంఘ కౌన్సిల్ సాధారణ సమావేశం ఈ నెల 31న ఉదయం 11 గంటలకు జరుగుతుందని చైర్మన్ పెండేల వెంకట్రావు సోమవారం తెలిపారు. కౌన్సిల్ సభ్యులందరూ హాజరుకావాలని ఆయన కోరారు.



సంగంజాగర్లమూడిలో సోమవారం వినాయక పూజల్లో మంత్రి ఆనందబాబు పాల్గొన్నారు.



గంగానమ్మపేట వినాయక మండలంలో సోమవారం అన్నదానం చేస్తున్న మున్సిపల్ చైర్మన్ పెండేల వెంకట్రావు తదితరులు



కొల్లిపరలో ఉప్పరవారి రామాలయం వద్ద సోమవారం వినాయక విగ్రహన్ని ఊరేగింపు నిర్వహిస్తున్న భక్తులు.





షరాఫ్ బజారులో సోమవారం వినాయక విగ్రహ అలంకరణ, ఆటోనగర్‌లో వినాయకుడికి పూజలు నిర్వహిస్తున్న భక్తులు.

ప్రమాదానికి గురైన బాలుడి పరిస్థితి విషమం

కొల్లూరు : కారు ప్రమాదంలో గాయపడిన బాలుడు పరిస్థితి విషమంగా ఉన్నట్లు ఎస్‌ఐ అశోక్‌కుమార్ సోమవారం తెలిపారు. మద్యం మత్తులో కారు నడిపి నలుగురు బాలురను ఢీకొన్న మోహనకృష్ణపై డ్రంక్ అండ్ డ్రైవ్ కేసు నమోదు చేసినట్లు ఎస్‌ఐ పేర్కొన్నారు. ప్రమాదంలో గాయపడిన మాబుసుబాని అనే బాలుడు పరిస్థితి ఆందోళనకరంగా ఉందని తెలిపారు. నాలుగు రోజులు గడిస్తే కానీ చెప్పలేమని వైద్యులు చెప్పారని వివరించారు. మిగిలిన బాధితుల పరిసితి బాగానే ఉందని ఎస్‌ఐ చెప్పారు.

సీజనల్ వ్యాధుల పై దృష్టి పెట్టాలి

టెలి కాన్ఫరెన్స్‌లో జిల్లా కలెక్టర్

వేమూరు : సీజనల్ వ్యాధుల నియంత్రణపై అధికారులు దృష్టి పెట్టాలని జిల్లా కలెక్టర్ శశిధర్ ఆదేశించారు. సోమవారం టెలీ కాన్ఫరెన్స్‌కు మండల స్థాయిలోని 27 శాఖల అధికారులు హాజరయ్యారు. కలెక్టర్ మాట్లాడుతూ వైద్య, పంచాయతీరాజ్ శాఖలు బాధ్యతగా వ్యవహరించాలన్నారు. పారిశుధ్య చర్యలపై అలసత్వం చూపవద్దని ఆదేశించారు. ప్రతి గ్రామంలో వైద్య సిబ్బంది ప్రజలకు అందుబాటులో ఉండాలని, విరేచనాలు, జ్వరం, జలుబు, వాంతుల మందులు, సెలైన్ బాటిల్స్ సిద్ధం చేసుకోవాలని పేర్కొన్నారు. మంచినీటి సరఫరా జాగ్రత్తలు వహించాలని సూచించారు. కాన్ఫరెన్స్‌కు హాజరైన, కాని వారి పేర్లను ఆయన తెలుసుకున్నారు. ఈ సమాచారం తెలుసుకున్న మండల స్థాయి అధికారులు ఒకరిద్దరు ఆలస్యంగానైనా సరే హాజరయ్యారు.

ట్రిపుల్ ఐటీకి చినపరిమి విద్యార్థి



చుండూరు: ట్రిపుల్ ఐటీలో అదనపు సీట్లు పెంపుతో నూజీవీడులో సీటు పొందిన చినపరి మికి చెందిన విద్యార్థిని మల్లెల లిఖిత కీర్తిని పాఠశాల హెచ్‌ఎం ఈమని కృష్ణారెడ్డి సోమవారం పాఠశాలలో అభినందించి సత్కరించారు. పది పరీక్షలలో మండలంలో ద్వితీయ స్థానం సాధించినట్లు ఆయన వివరించారు. విద్యార్థిని భవిషత్‌ను చక్కగా తీర్చిదిద్దుకోవాలని ఆయన కోరారు.

ప్రజావాణికి రెండు అర్జీలు

వేమూరు : స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో సోమవారం ప్రజావాణికి రెండు అర్జీలు అందినట్లు తహసీల్దార్ కోటిరెడ్డి పేర్కొన్నారు. చావలికి చెందిన తరుమణి సుశీలమ్మ వృద్ధాప్య పింఛన్ ఇప్పించాలని అర్జీ సమర్పించింది. వేమూరుకు చెందిన దొడ్డపనేని రవీంద్రబాబు తన పొలంలో భూగర్భ జలాల కోసంగా బోరు ఏర్పాటుకు అనుమతి కోరుతూ అర్జీ పెట్టుకున్నాడు. కార్యక్రమానికి అన్ని శాఖల అధికారులు హాజరయ్యారు.

దుగ్గిరాల: స్థానిక మండల రెవెన్యూ కార్యాలయంలో సోమవారం ప్రజావాణికి ఏడు అర్జీలు వచ్చినట్లు తహసీల్దార్ ఎం.స్వర్ణలత తెలిపారు. ఈమని దళితవాడలో మురుగునీటి పారుదల లేక రోడ్లు బురదమయమై ఇబ్బందులు పడుతున్నామని ఆరుగురు అర్జీలు అందించారని, దుగ్గిరాల దళితవాడలో మురుగు కాల్వలు లేక ఇబ్బందులు పడుతున్నామని ఒక అర్జీ వచ్చినట్లు తహసీల్దార్ తెలిపారు.

చంద్రన్న బీమాకు వినతి

వేమూరు : మండలంలోని బలిజేపల్లి విద్యార్థిని తాడిశెట్టి ప్రత్యూష మే నెల 4న మృతి చెందింది. ఆమె పేరున చంద్రన్న బీమా ఆర్థిక సాయం అందించాలని ఆమె తల్లిదండ్రులు సోమవారం గుంటూరులో మంత్రి నక్కా ఆనందబాబును కలిసి వినతిపత్రం సమర్పించారు. మంత్రి ఏపీఎం జయశ్రీతో ఫోన్‌లో మాట్లాడి బీమా సాయం అందించేందుకు ఆదేశించారు. మంత్రిని కలిసిన వారిలో మిరియాల జాన్ రాజేంద్రబాబు ఉన్నారు.

నేడు తెలుగు బాషా దినోత్సవం

అమృతలూరు : స్థానిక గంధ్రాలయంలో నేడు తెలుగు బాషా దినోత్సవం నిర్వహిస్తున్నట్లు గ్రంథాలయాధికారి నాయుడమ్మ సోమవారం తెలిపారు. గిడుగు వెంకటరామమూర్తి పంతులు జయంతి సందర్భంగా ఉత్సవం నిర్వహిస్తున్నట్లు చెప్పారు. 4, 5వ తరగతి విద్యార్థులకు తెలుగు డిక్టేషన్ పోటీలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

యడవూరులో లడ్డూ వేలం రూ.15,500

యడవూరు(అమృతలూరు): స్థానిక శ్రీకృష్ణ మందిరం సమీప ంలో సోమవారం గణేష్ విగ్రహం వద్ద లడ్డూ వేలంలో బొంతా శ్రీనివాసరావు రూ.15,500కు కైవసం చేసుకున్నారు. కార్యక్రమంలో ఎంపీపీ నాగమల్లేశ్వరి, తదితరులు పాల్గొన్నారు.

లడ్డూ రూ.36 వేలు..



కొల్లూరు: మండలలోని కిష్కింధపాలెంలో వినాయక చవితి ఉత్సవాల్లో భాగంగా సోమవారం స్వామి లడ్డూను కొల్లి రమేష్‌చౌదరి అనే భక్తుడు రూ.36 వేలకు దక్కించుకున్నాడు. గణేష్ విగ్రహాన్ని గ్రామంలో ఊరేగించి ఘనంగా నిమజ్జనం చేశారు.

టీడీపీ శ్రేణుల విజయోత్సవం



వేమూరులో నంద్యాల ఉప ఎన్నిక విజయోత్సవం సందర్భంగా శనివారం ర్యాలీ నిర్వహించిన బాణసంచా కాల్చారు. పార్టీ శ్రేణులు మిఠాయిలు పంచుకున్నారు. కార్యక్రమంలో ఏఎంసీ ఛైర్మన్ విజయబాబు,జిల్లా టీడీపీ ఆర్గనైజింగ్ సెక్రటరీ కోగంటి లవకుమార్, జిల్లా టీడీపీ వాణిజ్య విభాగం ఉపాధ్యక్షుడు ఉప్పు రామ మోహన్‌రావు తదితరులు పాల్గొన్నారు.



అమృతలూరు : నంద్యాలలో అభివృద్ధి అజెండానే గెలుపుగా పనిచేసిందని పలువురు టీడీపీ నాయకులు పేర్కొన్నారు. సోమవారం హర్షం వ్యక్త చేశారు. కార్యక్రమంలో టీడీపీ మండలఅధ్యక్షుడు యలవర్తి బ్రహ్మానందం, రైల్వే జోనల్ కమిటీ సభ్యడు శరణు గిరి, ఎంపీటీసీ అమర్తలూరి ప్రభుదాసు, గ్రామ పార్టీ అధ్యక్షుడు క్రొత్తపల్లి రవీంద్రబాబు పాల్గొన్నారు.



చుండూరు : టీడీపీ విజయఢంకా మోగించిందని జిల్లా కేంద్ర సహకార బ్యాంకు డైరెక్టర్ గుదేటి బ్రహ్మారెడ్డి పేర్కొన్నారు. నంద్యాల విజయం పట్ల భారీ ర్యాలీ నిర్వహించారు. కూర్యక్రమంలో తెలుగు రైతు అధ్యక్షుడు వీఈఎస్‌కే ప్రసాద్, జిల్లా టీడీపీ ఉపాధ్యక్షుడు తమ్మా శివారెడ్డి, కూచిపూడి డీసీ అధ్యక్షుడు కంఠంనేని రాహుల్ శ్రీనివాసరావు పాల్గొన్నారు.



దుగ్గిరాల: రాష్ట్రాన్ని అభివృద్ధిపథంలో నడిపిస్తున్న ముఖ్యమంత్రికి, నంద్యాల అభ్యర్థి బ్రహ్మానందరెడ్డికి విజయాన్ని చేకూర్చా రని మంగళగిరి నియోజక వర్గ టీడీపీ ఇన్‌చార్జి గంజి చిరంజీవి పేర్కొన్నారు. మండల పార్టీ అధ్యక్షుడు గూడూరు వెంకట్రావు, దుగ్గిరాల యార్డు మాజీ వైస్‌చైర్మన్ మొవ్వా చంద్ర శేఖరరావు, సర్పంచ్ మేఘూత్ పార్వతీబాయి తదితరులు పాల్గొన్నారు.



విజయోత్సవ సంబరాలు..

కొల్లూరు : నంద్యాల ఉప ఎన్నికల్లో టీడీపీ విజయంతో సోమవారం కృష్ణా పశ్చిమ డెల్టా ప్రాజెక్టు కమిటీ చైర్మన్ మైనేని మురళీకృష్ణ ఆధ్వర్యంలో పార్టీ కార్యకర్తలు, నాయకులు బస్టాండ్ సెంటర్‌లో సంబరాలు జరుపుకున్నారు. కార్యక్రమంలో గ్రామ పార్టీ అధ్యక్షుడు ధూళిపూడి కృష్ణ, దోనేపూడి పీఏసీఎస్ అధ్యక్షుడు యార్లగడ్డ శ్రీనివాసరావు, వెనిగళ్ల బసవయ్య, మార్గాని భద్రయ్య, పోతార్లంక కుటుంబరావు తదితరులు పాల్గొన్నారు.

నిత్యవసరాలు సక్రమంగా అందాలని సూచన



సమావేశంలో పీసీ చైర్మన్ మైనేని, ఎంపీపీ కనగాల, జడ్పీటీసీ కోసూరి

కొల్లూరు : లబ్ధిదారులకు నిత్యవసర సరుకులు సక్రమంగా అందేలా చర్యలు చేపట్టాలని ఆహార సలహా కమిటీ సభ్యులు అధికారులకు సూచించారు. సోమవారం స్థానిక రెవెన్యూ కార్యాలయంలో తహసీల్దార్ ఎ.శేషగిరిరావు అధ్యక్షతన ఆహార సలహా కమిటీ సమావేశం జరిగింది. సమావేశంలో ఎంపీపీ డాక్టర్ కనగాల మధుసూదనప్రసాద్, పీసీ చైర్మన్ మైనేని మురళీకృష్ణ, జడ్పీటీసీ సభ్యుడు కోసూరి అప్పయ్య, డిప్యూటీ తహసీల్దార్ రమేష్‌బాబు పాల్గొన్నారు.

కుచ్చెళ్లపాడులో పశువుల చావిడి దగ్ధం

చూడి గేదె ఆహుతి



అగ్నికి ఆహుతైన చూడి గేదె

వేమూరు : మండలంలోని కుచ్చెళ్లపాడులో ఆదివారం రాత్రి అగ్ని ప్రమాదం సంభవించింది. రైతు ఆకాశపు శ్రీనివాసరావు తన పశువుల చావిడిలో దోమల నివారణకు ఊక పొగపెట్టాడు. ఊక నిప్పు రాజుకుని చావిడి అంటుకుంది. సమీపంలోని వారు గుర్తించి గేదెలను బయటకు తీసుకువచ్చే ప్రయత్నం చేశారు. అప్పటికే వాటిలోని చూడి గేదె అగ్నికి ఆహుతైంది. మూడు గేదెలను రక్షించగలిగారు. చావిడి పూర్తిగా కాలిపోయింది. రైతుకు రూ.లక్ష నష్టం వాటిల్లిందని అంచనా. ప్రమాదంపై వీఆర్వో సుబ్బారావు, తహసీల్దార్ కోటిరెడ్డికి సోమవారం నివేదిక సమర్పించారు.

ఆర్‌ఎంపీ, పీఎంపీలకు శిక్షణ జీవో విడుదలపై హర్షం

వినుకొండ : ఆర్‌ఎంపీ, పీఎంపీ శిక్షణ ఇవ్వడానికి జీవో విడుదల చేయడంపై యూనియన్ డివిజన్ అధ్యక్షుడు కె.బ్రహ్మానందం హర్షం వ్యక్తం చేశారు. పట్టణ, గ్రామీణ ఆర్‌ఎంపీ, పీఎంపీ వైద్యుల సమావేశం స్థానిక కార్యాలయంలో సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా బ్రహ్మానందం సమావేశాన్ని ఉద్దేశించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో సంఘం కార్యదర్శి పాశం నాగమల్లేశ్వరరావు, వెంకటేశ్వరరెడ్డి, పి.శ్రీనివాస రెడ్డి, హుస్సేన్, నాగమల్లేశ్వరరావు, నరసింహారాజు తదితరులు పాల్గొన్నారు.

కవి దుబ్బల దాసుకు గిడుగు రామ్మూర్తి పురస్కారం



వినుకొండ: సహజ కవి దుబ్బల దాసుకు మంగళవారం విజయవాడలోని తుమ్మలపల్లి కళాక్షేత్రంలో తెలుగు భాషా దినోత్సవాన్ని పురస్కరించుకొని గిడుగు రామ్మూర్తి పురస్కారాన్ని సీఎం నుంచి అందుకోనున్నట్లు ఆయన ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయనను పట్టణ ప్రముఖులు అభినందించారు.

రెవెన్యూ గ్రామసభ

వినుకొండరూరల్: ప్రభుత్వ ఆదేశాల మేరకు రైతు సేవలో రెవెన్యూ శాఖ అనే అంశంపై మండలంలోని కొప్పుకొండ, నడిగడ్డ గ్రామాల్లో గ్రామసభలను సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా డీటీ నరసింహారావు మాట్లాడుతూ రెవెన్యూ శాఖలో రైతులకు ఉన్న సమస్యలను దరఖాస్తు రూపంలో అందజేయాలని రైతులను కోరారు. కొప్పుకొండ గ్రామంలో ఆన్‌లైన్‌లో సవరణలకు సంబంధించి ఒక దరఖాస్తు వచ్చినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్‌ఐ సీహెచ్. మురళీధరరావు, వీఆర్వోలు రమేష్, వీరనారాయణ, జన్మభూమి కమిటీ సభ్యులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

పంచాయతీ ఆడిట్

శావల్యాపురం: స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో సోమవారం 2016-17 ఆర్థిక సంవత్సరం పంచాయతీల ఆడిట్ ప్రారంభమైంది. మండలంలోని గుంటుపాలెం పంచాయతీ నిధులు, ఖర్చుల వివరాలను ఆడిట్ అధికారి ఎస్‌కె. ఖాశీం ఉమర్ ఆడిట్ చేస్తున్నారు. 15 గ్రామపంచాయతీల ఆడిట్ పూర్తయిన వెంటనే వాటి వివరాలను జిల్లా అధికారులకు పంపడం జరుగుతుందని ఆయన తెలిపారు. ఆయన వెంట ఈవోఆర్‌డీ ఫిరోజ్ ఖాన్, పంచాయతీ కార్యదర్శి సురేష్ ఉన్నారు.

ఆహారభద్రత సమావేశం

శావల్యాపురం: స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో సోమవారం మండల ఆహారభద్రత సమావేశం జరిగింది. ఈ సందర్భంగా తహసీల్దార్ కోటేశ్వరరావు మాట్లాడుతూ గ్రామాల్లో ఇప్పటికీ గ్యాస్ కనెక్షన్లు లేని వారు దరఖాస్తు చేసుకోవాలని అన్నారు. ప్రభుత్వపాఠశాలల్లో, అంగన్‌వాడీ కేంద్రాల్లో మధ్యాహ్న భోజనానికి నాణ్యమైన బియ్యాన్ని అందజేసేలా చర్యలు తీసుకుంటున్నట్టు చెప్పారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ యరమాసు అనంతమ్మకోటేశ్వరరావు, జెడ్పీటీసీ రవిటకుమార్, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

నేడు 3కే రన్

శావల్యాపురం: జాతీయ క్రీడాదినోత్సవంలో భాగంగా మంగళవారం జెడ్పీ పాఠశాల విద్యార్థులచే 3కే రన్ నిర్వహించడం జరుగుతుందని ఉపాధ్యాయుడు నాగేశ్వరరావు సోమవారం తెలిపారు. మాతృభాషా దినోత్సవం సందర్భంగా తెలుగు కవులను సన్మానించడం జరుగుతుందన్నారు.

గ్యాస్ ధరపై అధిక వసూలు చేయరాదు

తహసీల్దార్ శివనాగిరెడ్డి

వినుకొండ రూరల్: గ్యాస్ ధర కంటే అధికంగా ప్రజల నుంచి వసూలు చేస్తే కఠినచర్యలు తప్పవని తహసీల్దార్ శనగల శివనాగిరెడ్డి హెచ్చరించారు. తహసీల్దార్ కార్యాలయంలో మండల స్థాయి ఆహార సలహా సంఘం సమావేశాన్ని సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా తహసీల్దార్ శివనాగిరెడ్డి మాట్లాడుతూ కొన్ని గ్యాస్ ఏజెన్సీలు వినియోగదారుల నుంచి రూ.558 ఉన్న గ్యాస్‌బండ ధరను రూ.590 తీసుకుంటున్నారని, ప్రభుత్వం సూచించిన ధరకే అందించాలన్నారు. సినిమా థియేటర్‌ల్లో టిక్కెట్ ధరలు సూచించే బోర్డులను ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. అంగన్‌వాడీ కేంద్రాల్లో అన్న అమృతహస్తం పథకానికి, పాఠశాలల్లో మధ్యాహ్న భోజన పథకానికి, హాస్టళ్లలో భోజనానికి అందించే బియ్యం లావుగా ఉండటం వల్ల విద్యార్థులు, గర్భిణులు ఆసక్తి చూపడం లేదని అన్నారు. ఉన్నతాధికారులను సంప్రదించి ఇక నుంచి నాణ్యమైన బియ్యాన్ని ప్రభుత్వ లోగోలతో ఆయా కేంద్రాలకు సరఫరా చేయడం జరుగుతుందన్నారు. గతంలో వినుకొండ పట్టణంలో 17 రేషన్ దుకాణాలు మాత్రమే ఉండేవని, ప్రస్తుతం 26 వార్డులకు 26 షాపులను ఉంచడం జరిగిందని అన్నారు. ఇప్పటివరకు వినుకొండ మండలం, పట్టణానికి సంబంధించి 30,826 రేషన్‌కార్డులకు సరుకులు అందజేస్తున్నామని, అదనంగా 174 కార్డులను అందజేసినట్టు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సీఎస్‌డీటీ జాన్‌సైదులు, వైసీపీ నాయకులు నరాలశెట్టి శ్రీనివాసరావు, చింతా ఆదిం మాదార్‌వలి, బీజేపీ జగదీష్, ఆనంద్, ప్రకాశ్, గ్యాస్ ఏజెన్సీ సిబ్బంది పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న తహసీల్దార్ శనగల శివనాగిరెడ్డి

31న అగ్రిగోల్డ్ బాధితుల చైతన్యయాత్ర

వినుకొండ: అగ్రిగోల్డ్ బాధితుల సమస్యలపై సీపీఐ రాష్ట్ర సహాయక కార్యదర్శి ముప్పాళ్ల నాగేశ్వరరావు నిర్వహించ తలపెట్టిన చైతన్య యాత్ర ఈ నెల 31న వినుకొండకు రానుందని అందులో భాగంగా నియోజకవర్గంలో గడపగడపకు తిరిగి అగ్రిగోల్డ్ బాధితులను చైతన్యపరచనున్నట్లు సీపీఐ నాయకులు ఉలవలపూడి రాము తెలిపారు. ఈ సందర్భంగా వినుకొండలోని పలు వార్డుల్లో తిరిగి కరపత్రాలను సోమవారం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో అనిత, అనంతలక్ష్మి, ఆర్. శ్రీనివాసరావు, భూలక్ష్మి, శివయ్య, శివ, పాపాయమ్మ, షేక్ సిలార్ తదితరులు పాల్గొన్నారు.



వార్డుల్లో కరపత్రాలు అందజేసి ప్రజలను చైతన్యపరుస్తున్న సీపీఐ నాయకులు

చైతన్యయాత్రను జయప్రదం చేయండి

బొల్లాపల్లి: వినుకొండలో ఈ నెల 31న జరిగే అగ్రిగోల్డ్ బాధితుల చైతన్యయాత్రను జయప్రదం చేయాలని సీపీఐ నాయకులు బూదాల శ్రీనివాసరావు తెలిపారు. మండలంలోని మూగచింతలపాలెం, బొల్లాపల్లి, బండ్లమోటు, రేమిడిచర్ల, పేర్లపాడు, వెల్లటూరు, పలుకూరు తండాల్లో పర్యటించి కరపత్రాలను సోమవారం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఐ నాయకులు బాలోజీసింగ్, ఎ.నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.

అన్ని గ్రామాల్లో పశు వైద్యశిబిరాలు

మార్కెట్ యార్డు కమిటీ సమావేశంలో పలు తీర్మానాలు

వినుకొండరూరల్: మండలంలోని అన్ని గ్రామాల్లో పశు వైద్యశిబిరాలు నిర్వహించి పశు సంపదను పెంచేందుకు చర్యలు చేపట్టాలని మార్కెట్ యార్డు సభ్యులు పేర్కొన్నారు. స్థానిక మార్కెట్‌యార్డులో కమిటీ అత్యవసర సమావేశాన్ని సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా పలు అంశాలపై మార్కెట్‌యార్డు ప్రజాప్రతినిధులు, అధికారులు తీర్మానాలు చేయడం జరిగింది. ఈ సందర్భంగా మార్కెట్‌యార్డు ఛైర్మన్ మాదినేని ఆంజనేయులు మాట్లాడుతూ యార్డులో కోల్ట్ స్టోరేజీ నిర్మాణం చేపట్టాలని, పొలాలకు వెళ్లే లింకురోడ్ల నిర్మాణం చేపట్టాలని తీర్మానించారు. ఈ కార్యక్రమంలో వైస్‌ఛైర్మన్ సనిశెట్టి లక్ష్మీనారాయణ, ఏడీఏ లక్ష్మి, సెక్రటరీ రాజేంద్రప్రసాద్, యార్డు డైరెక్టర్లు పాల్గొన్నారు.



సమావేశంలో పాల్గొన్న మార్కెట్‌యార్డు ఛైర్మన్ మాదినేని, అధికారులు

ఘనంగా నాల్గో రోజు వినాయకచవితి వేడుకలు

వినుకొండ: వినాయకచవితి పురస్కరించుకొని నాల్గో రోజు సోమవారం వేడుకలను పట్టణంలో అంగరంగవైభవంగా నిర్వహించారు. ప్రధానకూడళ్లల్లో భారీ ఎత్తున ఏర్పాటు చేసిన మండపాలలో కొలువు తీరిన గణనాథుడు భక్తుల నుంచి విశేషపూజలను అందుకుంటున్నాడు. సురేష్ మహల్ రోడ్డు, ఫ్యాన్సీ సెంటర్, పాటిమీద బజారు, సీతయ్యనగర్, రంగనాయస్వామి గుడి, బోసుబొమ్మసెంటర్, పెదబోరింగ్ సెంటర్, మార్కాపురం రోడ్డు, అంకాలమ్మ పేట, కొత్తపేట, రెడ్డినగర్, విష్ణుకుండినగర్, క్లాత్‌మార్కెట్ నందు ఏర్పాటు చేసిన గణనాధులకు భక్తులు విశేషపూజలు చేస్తున్నారు. ఈ సందర్భంగా పాటిమీద బజారులో ఏర్పాటు చేసిన వినాయక మండపంలో గణేష్‌ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు.

గణేష్ నిమజ్జనం

శావల్యాపురం: స్థానిక రైల్వేగేటు అవతల ఏర్పాటు చేసిన రెండు గణేష్ విగ్రహాలను సోమవారం మేళతాళాలతో ఊరేగించి కొంకేరు వాగులో నిమజ్జనం చేశారు. వినాయకుని లడ్డూలను మద్దినేని శ్రీనివాసరావు రూ.5,600కు, పూజారి భాస్కరశర్మ రూ.5వేలకు సొంతం చేసుకున్నారు.







వినుకొండ: పాటిమీదబజారులో వినాయకచవితి వేడుకల్లో మహిళలు, కొత్తపేటలో కళాకారులను సన్మానిస్తున్న ఉత్సవ కమిటీ సభ్యులు, శావల్యాపురంలో నిమజ్జనానికి తరలివెళ్తున్న గణనాథుడు

వెల్లటూరులో సంగం డెయిరీ బోనస్ పంపిణీ

బొల్లాపల్లి : మండలంలోని వెల్లటూరు గ్రామంలో సంగం డెయిరీ బోనస్ పంపిణీని మేనేజర్ యలవర్తి యోగేశ్వరరావు సోమవారం పంపిణీ చేశారు. 80మంది పాల ఉత్పత్తిదారులకు రూ.4,25,461 పంపిణీ చేసినట్లు ఆయన తెలిపారు. అదేవిధంగా పేర్లపాడు గ్రామంలో 77మంది పాల ఉత్పత్తిదారులకు రూ.3,62,304 అందించామన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాల ఉత్పత్తిని పెంచుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో గంగినేని హనుమంతరావు, పి.నాగరాజు, ద్రోణాదుల వెంకటరమణ, పాల ఉత్పత్తిదారులు పాల్గొన్నారు.

అంగన్‌వాడీ కార్యకర్తలు, హెల్పర్ల పోస్టులకు దరఖాస్తుల ఆహ్వానం

ఈపూరు/బొల్లాపల్లి: ఈపూరు ఐసీడీయస్ ప్రాజెక్టు పరిధిలోని బొల్లాపల్లి, ఈపూరు మండలాల్లో ఖాళీగా ఉన్న అంగన్‌వాడీ కార్యకర్తలు, హెల్పర్ల పోస్టులకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు సీడీపీవో కే ప్రవీణ సోమవారం తెలిపారు. అంగన్ వాడీ కార్యకర్తల పోస్టులు ఈపూరు(ఎస్‌సీ), కొండ్రముట్ల(ఎస్‌సీ), పేరూరుపాడు (ఎస్‌సీ), హెల్పరు పోస్టులు నల్గొండ తండా(ఎస్‌టీ) గోపువారిపాలెం(బీసీ-బీ) వనికుంట మెయిన్(బీసీ-డీ),పాపయ్యపాలెం(ఎస్‌టీ),వడ్డెంగుంట(బీసీ-డీ)హనుమాపురం(ఎస్‌టీ)షోలాయపాలెం(ఎస్‌సీ)పలుకూరుతండా(ఎస్‌టీ)మగ్రిపాలెం(బీసీ-డీ) ఖాళీగా ఉన్నాయన్నారు. బొల్లాపల్లి మండలంలోని పేర్లపాడు (ఎస్సీ) కార్యకర్త పోస్టు, సహాయకురాలి పోస్టులు పాపాయపాలెం (ఎస్టీ), వడ్డెంగుంట (బీసీ.డీ), హనుమాపురం (ఎస్టీ), పాపాయపాలెం (ఎస్సీ), పలుకూరుతండా (ఎస్టీ)మగ్రిపాలెం (బీసీ-డీ)పోస్టులకు వచ్చే నెల 5వ తేదీలోపల ఈపూరు ప్రాజెక్టు కార్యాలయంలో అర్హులైన వారు దరఖాస్తులు చేసుకోవాలని ఆమె కోరారు.

సినిమా గైడ్

అరుణా	ఆనందో బ్రహ్మ
వెంకటేశ్వర	జయ జానకి నాయక
సురేష్	నేనే రాజు నేనే మంత్రి
కీర్తి	ఫిదా

ముఖ్యమైన ఫోన్ నెంబర్లు

శాసనసభ్యుడు	984950111
వ్యవసాయ శాఖాధికారి	8886614124
మున్సిపల్ కమీషనర్	9849905835
సర్కిల్ ఇన్‌స్పెక్టర్	9440796248
వినుకొండ తహసీల్దార్	9849904030
వినుకొండ ఎంపీడీవో	9849903368
వినుకొండ ఎంఈవో	9704440568
ఆర్టీసీ డీఎం	9959225431
మున్సిపల్ చైర్మన్	9440449361
పౌరసరఫరాల అధికారి	8897509585
ఆర్ అండ్‌బీ డీఈ	9440818328
ఆర్‌డబ్ల్యూఎస్ డీఈ	9100121416

వినుకొండ కూరగాయల ధరలు (రూ.) 1 కిలో

టమోటా:రూ.40, వంకాయలు:రూ.30, బెండ: రూ.30, దొండ:రూ30, క్యారెట్ :రూ.60, క్యాబేజీ: రూ.30, దోస: రూ.20, పచ్చిమిర్చి:రూ.60,బంగాళదుంప: రూ.30, గోరు చిక్కుళ్లు:రూ.30, బీర :రూ.30, కాకర: రూ.30, బీట్‌రూట్: 60, పొట్లకాయ: రూ.30, పెద్ద చిక్కుళ్లు: రూ.60, మునక్కాయ (1): రూ.5, ఆకుకూర కట్ట: రూ.5

హలో.. ఆంధ్రజ్యోతి

మీ ప్రాంతంలో సామాజికపరమైన (వ్యక్తిగతమైనవికాదు) సమస్యలు ఉన్నాయా? అలా ఉన్న సమస్యల గురించి ఫోన్ చేసి ఆంధ్రజ్యోతికి తెలపండి. ఆ సమస్య పరిష్కారానికి సంబంధిత అధికారి దృష్టికి తీసుకువెళ్తాం.

సమయం : ప్రతిరోజు సాయంత్రం 6 నుంచి 8 గంటల మధ్య
ఫోన్ నెంబర్ : 9985411238

నంద్యాల విజయంపై టీడీపీ విజయోత్సవాలు

వినుకొండ: నంద్యాల ఉప ఎన్నికల్లో టీడీపీ అభ్యర్థి భూమా బ్రహ్మానందరెడ్డి అత్యధిక మెజార్టీతో గెలవడంతో పట్టణంలో టీడీపీ నాయకులు విజయోత్సవ వేడుకలను నిర్వహించారు. స్థానిక శివయ్యస్థూపం సెంటర్, బస్టాండ్ సెంటర్ వద్ద ఉన్న ఎన్‌టీఆర్ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించి తెలుగు యువత ఆధ్వర్యంలో పట్టణంలో బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్‌యార్డు చైర్మన్ మాదినేని ఆంజనేయులు, మున్సిపల్ చైర్‌పర్సన్ సమీరాషమీమ్‌ఖాన్, టీడీపీ నాయకులు, తెలుగు యువత నాయకులు పాల్గొన్నారు.



ఎన్టీఆర్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న మున్సిపల్ చైర్‌పర్సన్ సమీరాషమీమ్ ఖాన్, యార్డు చైర్మన్ మాదినేని ఆంజనేయులు, టీడీపీ నాయకులు

● **బొల్లాపల్లి:** మండలంలోని వెల్లటూరు, బొల్లాపల్లి, పేర్లపాడు గ్రామాల్లో టీడీపీ నేతలు సంబరాలు జరుపుకున్నారు. బొల్లాపల్లిలో టీడీపీ నాయకులు పెమ్మసాని నాగేశ్వరరావు, ఆరికట్ల వాసుదేవరెడ్డి, హనుమానాయక్, సుభాని, ఖాశీం, లింగయ్య, దిబ్బయ్యలు ఎన్‌టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. వెల్లటూరులో మండల తెలుగుయువత అధ్యక్షుడు అర్ధలపూడి శ్రీను ఆధ్వర్యంలో కేక్‌ను కట్ చేసి వేడుకలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమాల్లో నీటిసంఘం అధ్యక్షులు బొట్లగుంట నాగేశ్వరరావు, వక్కలగడ్డ కొండలరావు, మేడికొండ శ్రీనివాసరావు, బేతపూడి వెంకటేశ్వర్లు, మేదరమెట్ల వెంకటనారాయణ, చల్లా కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

● **నూజెండ్ల:** నంద్యాల ఉప ఎన్నికలో టీడీపీ ఘనవిజయాన్ని పురస్కరించుకొని మండల పార్టీ అధ్యక్షులు రావుల మల్లేశ్వరరావు ఆధ్వర్యంలో ఎన్‌టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. స్వీట్లు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు నంబుల గుర్నాథరావు, సోమేపల్లి వెంకట్రావు, మురుగుల రవి, లగడపాటి సూరిబాబు, గంగినేని బ్రహ్మానాయుడు, సోమేపల్లి సుబ్బారావు, నంబుల కొండలు తదితరులు పాల్గొన్నారు.

● **శావల్యాపురం:** నంద్యాల ఉప ఎన్నిక లో టీడీపీ విజయం వైసీపీకి చెంపపెట్టని ఎంపీపీ యరమాసు అనంతమ్మ కోటేశ్వరరావు అన్నారు. నంద్యాల ఉప ఎన్నిక టీడీపీ కైవసం చేసుకోవడంతో స్థానిక సెంటర్‌లోని ఎన్‌టీఆర్ విగ్రహానికి టీడీపీ నాయకులు పాలాభిషేకం చేసి పూలమాలలు వేసి నివాళులర్పించారు. 2019 సార్వత్రిక ఎన్నికల్లో విజయాలు పునరావృతం అవుతాయని రాష్ట్ర టీడీపీ పరిశీలకులు ముంద్రు హనుమంతరావు అన్నారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ రవికుమార్, టీడీపీ నాయకులు బోడెపూడి ప్రసాద్, దొడ్డా ఏడుకొండలు, డీసీ కోటి నారాయణ, చౌదరి, గడిపూడి విశ్వనాథం, గోరంట్ల హనుమంతరావు, దివ్యకోలు వెంకయ్య, పాలడుగు ఏడుకొండలు, సత్యనారాయణ, గుంటూరు సాంబశివరావు, జుంజు యోహాను, గోనుగుంట్ల శ్రీనివాసరావు, సోమేపల్లి వెంకట్రావు, గద్దె వీరమస్తాన్‌రావు తదితరులు పాల్గొన్నారు.

● **ఈపూరు:** నంద్యాల ఉప ఎన్నికలలో టీడీపీ ఘన విజయం సాధించడంతో మండల గ్రామాలలో సోమవారం టీడీపీ నాయకులు ఎన్‌టీఆర్ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. కేక్‌లు కట్ చేసి పంచిపెట్టారు. ఈపూరులో జెడ్‌పీటీసీ బందెల కన్నయ్య, టీడీపీ గ్రామ అధ్యక్షుడు రామారావు, బ్రహ్మయ్య, అంగలూరులో సర్పంచ్ గోగుల సుబ్బయ్య, పార్టీ గ్రామ అధ్యక్షుడు మల్లయ్య, పార్టీ నాయకులు రమణయ్య, రాంబాబు, కొచ్చర్లలో సర్పంచ్ ఇత్తడి కోటమ్మఆదెయ్య, సాగునీటి అధ్యక్షుడు అయినాల కోటేశ్వరరావు, పార్టీ గ్రామ అధ్యక్షుడు చెంచయ్య, నాయకులు కాసరగడ్డ వెంకట్రామయ్య, తూమాటి కోటయ్య తదితరులు పాల్గొన్నారు.

ఎస్సీ, ఎస్టీల ఆర్థికాభివృద్ధే ప్రభుత్వ ధ్యేయం
ఏరియా కోఆర్డినేటర్ హనుమానాయక్

శావల్యాపురం: డ్వాక్రా సంఘాల్లోని ఎస్సీ, ఎస్టీ మహిళల ఆర్థికాభివృద్ధే ప్రభుత్వ ధ్యేయమని వెలుగు ఏరియా కోఆర్డినేటర్ హనుమానాయక్ అన్నారు. స్థానిక వెలుగు కార్యాలయంలో సోమవారం ఎస్సీ, ఎస్టీ ఉపప్రణాళికల నిధులు లబ్ధిదారులకు, గ్రామ సమాఖ్య సంఘాల సభ్యులకు శిక్షణ ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సబ్‌ప్లాన్ ద్వారా రూ.14లక్షల నిధులు మండలానికి మంజూరయ్యాయని, ఎస్సీ రూ.10.50లక్షలు, ఎస్టీ రూ.3.50లక్షలు కేటాయించడం జరిగిందని తెలిపారు. సంఘం అధ్యక్షులు ఎస్సీ, ఎస్టీలను గుర్తించి వారికి వస్తువు రూపంగా వడ్డీ లేని రుణాలుగా అందజేయడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీఎం రమేష్, సీసీలు రమణారెడ్డి, రామారావు తదితరులు పాల్గొన్నారు.

యాదవ సంఘం నూతన కమిటీ ఎన్నిక

వినుకొండ: అఖిలభారత యాదవమహాసభ ఆధ్వర్యంలో నియోజకవర్గ నూతన కమిటీని స్థానిక కార్యాలయంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు జిల్లా అధ్యక్షుడు మద్దుల వెంకటకోటయ్య సోమవారం తెలిపారు. ఎన్నికైన కమిటీలో నియోజకవర్గ అధ్యక్షుడిగా బొరిగొర్ల గోవిందరాజులు, ప్రధానకార్యదర్శిగా పాళం శివరామప్రసాద్‌లు ఉన్నారు. ఈ కార్యక్రమంలో ఓంటేరు శ్రీనివాస్, పాపారావు, నారాయణ, యు.గురవయ్య, వెంకయ్య, నర్రా శ్రీను, వై.భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

పాఠశాలకు బెంచీల వితరణ

వినుకొండ: టీడీపీ నాయకులు తిప్పిశెట్టి వెంకటేశ్వర్లు జన్మదిన వేడుకలను పురస్కరించుకొని స్థానిక గిరిజన గురుకుల పాఠశాలకు బెంచీలను అందించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ యార్డు చైర్మన్ మాదినేని ఆంజనేయులు, టీడీపీ నాయకులు గడిపూడి విశ్వనాథం, గద్దె మస్తాన్‌రావు, ప్రిన్సిపాల్ వేణుగోపాలరావు తదితరులు పాల్గొన్నారు.

హింసను ప్రేరేపించేవారిని తుదముట్టించాలి

వినుకొండరూరల్ : సమాజంలో హింసను ప్రేరేపించేవారిని తుదముట్టించాలని చైతన్యస్రవంతి సభ్యుడు గుమ్మడి వెంకటేశ్వరరావు అన్నారు. సమాజంలో స్వామీజీలు ప్రజలను నయవంచనకు గురి చేసి లక్షల కోట్లను అర్జిస్తున్నారని దీనిని ప్రతిఒక్కరూ తిప్పికొట్టాలంటూ అంబేద్కర్ విగ్రహానికి సోమవారం వినతిపత్రం అందజేశారు. ప్రభుత్వ ఆస్తులకు నష్టం చేసిన వారి ఆస్తులను రికవరీ చేయాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు.

దళితులను కాపాడాలంటూ ప్రజాసంఘాల ర్యాలీ, ధర్నా

ఈపూరు: కులం పేరుతో దూషించిన అధికార పార్టీ నాయకుడు కంచేటి చంద్రరావును అరెస్టు చేసి దళితులను అగ్రకులాల దౌర్జన్యం నుంచి కాపాడాలని ప్రజాసంఘాల నాయకులు డిమాండ్ చేశారు. ఈపూరులో సోమవారం దళితులతో కలిసి ప్రజాసంఘాల నాయకులు ర్యాలీగా తహసీల్దారు కార్యాలయానికి చేరుకున్నారు. అనంతరం నిర్వహించిన ధర్నాలో ప్రజా సంఘాల నాయకులు మాట్లాడుతూ వినుకొండ ఇందిరా నగర్‌లో ఎస్సీలపై బీసీలు దాడి చేసిన సంఘటనలో నిందితులను వెంటనే అరెస్టు చేసిన డీఎస్పీ, ముప్పాళ్ల గ్రామానికి చెందిన పచ్చల చౌడయ్యపై దాడి చేసిన అగ్ర కులస్తుడైన కంచేటి చంద్రరావును ఇంతవరకు ఎందుకు అరెస్టు చేయలేదని ప్రశ్నించారు. 1998లో 10 కుటుంబాల ఎస్సీలకు ఎస్సీ కార్పొరేషన్ ముప్పాళ్లకు చెందిన కంచేటి చంద్రరావు, షేక్ జాన్‌సాహెబ్ నుంచి భూమి కొనుగోలు చేసి ఇచ్చింది. ఆ భూమి తమదేనంటూ చంద్రరావు, జాన్‌సాహెబ్ మాదిగలపై దాడులకు దిగుతున్నారన్నారు. అధికారులు స్పందించి ముప్పాళ్ళ ఎస్సీలకు న్యాయం చేయాలని, చంద్రరావును అరెస్టు చేయాలని డిమాండ్ చేస్తూ తహసీల్దారు నాగేశ్వరరావు వినతిపత్రం అందజేశారు. ధర్నాలో ప్రజా సంఘాల నాయకులు వి వెంకటేశ్వర్లు, కె కృష్ణ, ఉన్నం నాగేశ్వరరావు, వెంకటేశ్, సిద్ధి నరసింహారావు, నల్లపాటి రామారావు, గొల్లపూడి చిన్న ప్రసాదు, ఒంటేరు శజవయ్య, మాచిపోగు మరియబాబు, ముంతా రమణయ్య,సాంబశివరావు, ఓర్సు శ్రీనివాసరావు, స్వరూప్ కుమార్, ఉన్నం రాణి,దళిత సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.



ర్యాలీ నిర్వహిస్తున్న ప్రజాసంఘాలు, దళితులు

చైతన్య టెక్నో స్కూల్లో ఎమ్‌పవర్ ఇండియా కార్యక్రమం

వినుకొండరూరల్: స్థానిక కారంపూడి రోడ్డులోని శ్రీచైతన్య టెక్నో స్కూల్ నందు స్మార్ట్ లివింగ్ ప్రోగ్రామ్‌లో భాగంగా ఎమ్‌పవర్ ఇండియా కార్యక్రమాన్ని సోమవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ జి.అనిల్‌రెడ్డి, ఆర్‌ఐ పెద్దిరెడ్డి, ఏజీఎం అంజయ్య, లక్ష్మీప్రసన్న, మహిధర్, సుగుణమ్మ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఇందిరానగర్‌లో అధికారుల పరిశీలన

వినుకొండ: పట్టణంలోని ఇందిరానగర్‌లో డ్వామా పీడీ పులి శ్రీనివాసులు సోమవారం సందర్శించారు. ఇటీవల ఇరువర్గాల మధ్య జరిగిన ఘర్షణలో పలువురు దళితులు గాయపడిన సంఘటన విధితమే. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కలెక్టర్ ఆదేశాల మేరకు సంఘటన జరిగిన ప్రాంతాన్ని పరిశీలించడం జరిగిందన్నారు. బాధితులకు తగిన న్యాయం చేస్తామన్నారు.

బహిరంగ ప్రకటన

మా క్లయింట్ శ్రీరామ్ సిటీ యూనియన్ ఫైనాన్స్ వినుకొండ బ్రాంచి వారి సమాచారం మేరకు ఇందుమూలంగా యావన్మందికి తెలియచేయునది ఏమనగా... ఈ క్రింది షెడ్యూలులో తెలిపిన స్థిరాస్తిని తనఖా చేయించుకొని గుంటూరు జిల్లా, వినుకొండ మున్సిపాలిటీ, వినుకొండ టౌన్, కొత్తపేట, లాయర్స్ స్ట్రీట్ కాపురస్థుడు నరిశెట్టి లక్ష్మి నారాయణ గారి కుమారుడు సుబ్రమణ్యం గారి స్థిరాస్తిని తనఖా పెట్టుకుని రుణం ఇవ్వుటకు శ్రీరామ్ సిటీ యూనియన్ ఫైనాన్స్ వినుకొండ బ్రాంచి వారు నిర్ణయించినారు. సదరు వ్యవహారమునకు సంబంధించి సదరు షెడ్యూలు స్థిరాస్తిపై ఎవరికైనా ఎటువంటి అప్పులు, అగ్రిమెంట్లు, వివాదములు, క్రయములు, అభ్యంతరములు కలిగియున్న యెడల ఈ క్రింది తెలుపబడిన చిరునామాకు ఈ నోటీసు వెలువడిన 7 రోజులలోగా వ్రాతపూర్వకంగా తెలియచేయగలరు. తదుపరి అభ్యంతరములకు మా క్లయింట్ బాధ్యులు కారు. షెడ్యూల్ : గుంటూరుజిల్లా, నరసరావుపేట రి.డి, వినుకొండ సబ్.డి, వినుకొండ మండలం, విఠంరాజుపల్లె గ్రామ పంచాయతీలోని బ్రాహ్మణపల్లి గ్రామ డి.నెం. 212/బి రు యె 3.05 సెంట్లలో నా విక్రయం దాఖలా 278.3 చ.గలలో మీకు విక్రయించిన 278.3 చ.గలకు సరియగు 233.772 చ.మీలు ఖాళీ స్థలమునకు **హద్దులు : తూర్పు** : గాయం శ్రీనివాసరెడ్డి ఇల్లు, స్థలం కొలత 51 లింకులు. **పడమర** : వినుకొండ నుండి నరసరావుపేట పోవు హైవే రోడ్డు. స్థలం కొలత 56 లింకులు. **ఉత్తరం** : పంచాయతీ వారి బజారు. స్థలం కొలత 100లింకులు. **దక్షిణం** : దొండేటి ఆదినారాయణరెడ్డి స్థలం. స్థలం కొలత 115 లింకులు. ఈ హద్దుల మధ్యగల 5750 చ.లింకులు సరియగు 278.3 చదరపు గజముల ఖాళీ స్థలము విక్రయించడమైనది. మామూలు మార్గము హక్కులతో, ఇందులో ఏ విధమైన కట్టుబడులు లేవు. ఖాళీ స్థలమైయున్నది. ఈ ఆస్తికి సంబంధించిన దస్తావేజు నెం. 973/2008

ఇట్లు : నారాయణమూర్తి, అడ్వకేట్
గుంటూరు.

ఉపాధి హామీ రికార్డులను సత్వరమే పూర్తి చేయాలి: ఏపీడీ సురేంద్రబాబు

నూజెండ్ల: ఉపాధి హామీ పథకంలో భాగంగా గ్రామస్థాయిలో 7 రికార్డులను సత్వరమే పూర్తి చేయాలని ఏపీడీ సురేంద్రబాబు అన్నారు. స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో సోమవారం ఉపాధి హామీ సిబ్బందితో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ త్వరలో రాష్ట్ర, జాతీయస్థాయి తనిఖీ బృందాలు రానున్న దృష్ట్యా అధికారులు, సిబ్బంది సమగ్ర వివరాలతో సిద్ధంగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో టి.రవికుమార్, ఏపీవో కె.రామారావు, ఉపాధి హామీ సిబ్బంది పాల్గొన్నారు.